సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 131

మంగళవారం 1-8-2017

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రతి రైతూ పట్టణ ప్రాంత వ్యక్తితో సమానంగా ఆదాయం పొందాలన్నదే నా అభిమతం'



గ్యాస్‌పై ప్రతినెలా రూ.4 వడ్డింపు

ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. సబ్సిడీ తొలగిపోయే వరకు కొనసాగింపు -6లో



ఐటీ రిటర్న్స్‌కు గడువు పెంపు

ఆగస్టు 5వరకు వెసులుబాటు.. పాన్‌కార్డ్ లింక్‌కు 31 వరకు సమయం -బిజినెస్‌లో

సోమవారం హైదరాబాద్‌లో రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్. చిత్రంలో ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్



ప్రతి ఇంటికీ వైఎస్సార్‌సీపీ

60 రోజుల విస్తృత ప్రచార ప్రణాళిక సిద్ధం

జనంలోకి వెళ్లేందుకు మూడంచెల ప్రత్యేక కార్యాచరణ

- సంస్థాగత నిర్మాణంపై పూర్తి స్థాయిలో చర్చ
- ఆగస్టు 11 నుంచి నవరత్నాల సభలు
- సెప్టెంబర్ 11 నుంచి సభ్యత్వ చేర్పింపు
- అక్టోబర్ 2 నుంచి విజయశంఖారావం
- విస్తృతస్థాయి సమావేశంలో శ్రేణులకు జగన్ దిశానిర్దేశం
- కలసి పనిచేద్దాం.. పార్టీని అధికారంలోకి తెద్దాం
- ఎవరు ఏం చెప్పినా విందాం.. నిర్ణయం మనదే..
- సంస్థాగత లోపాలన్నిటినీ అధిగమించాలి

సాక్షి, హైదరాబాద్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే గడపగడప కార్యక్రమం ద్వారా ప్రజలకు బాగా చేరువైన నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్టోబర్‌లో నిర్వహించనున్న పాదయాత్రకు ముందు పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు, ప్రతి ఇంటికి పార్టీని చేర్చేందుకు ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలో ఉన్న రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో 'వైఎస్సార్ గుర్తుగా .. జగనన్నకి తోడుగా..' పేరుతో పార్టీ విస్తృత స్థాయి సమావేశం

మిగతా 5వ పేజీలో ▶

కరువు తీవ్రం.. సాగు ఘోరం

తీవ్ర వర్షాభావం వల్ల కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చక్రాళ్ల గ్రామానికి చెందిన ధనుంజయ అనే రైతు మూడెకరాల పొలంలో వేరుశనగ పంట ఎండిపోవడంతో దున్నేస్తున్న దృశ్యం




ఖరీఫ్‌ను కాటేసిన వర్షాభావం.. 247 మండలాల్లో వర్షపాత లోటు

దారుణంగా పడిపోయిన సాగు.. వర్షం జాడ లేక ఎండిపోతున్న పంటలు

రాయలసీమలో వేరుశనగ పరిస్థితి దారుణం

42.06 లక్షల హెక్టార్లు — ఖరీఫ్ సాగు విస్తీర్ణ లక్ష్యం



14.09 లక్షల హెక్టార్లు — జూలై 26 వరకు సాగైన విస్తీర్ణం

వరుణుడు ఈ ఏడాదీ ముఖం చాటేశాడు. ముందుగానే ఊరిస్తూ వచ్చిన రుతుపవనాలు దారితప్పి ఎటో వెళ్లిపోయాయి. కరువు రక్కసి కరాళనృత్యం చేస్తూ తరుముకొస్తుంటే రైతన్న బిత్తర చూపులు చూస్తూ తల్లడిల్లిపోతున్నాడు. విత్తనం వేయలేక కొందరు, అరకొర వర్షానికి విత్తి.. ఆ తర్వాత వాన జాడ లేక కళ్లెదుటే పంట ఎండిపోతోంటే తట్టుకోలేక మరికొందరు విలవిల్లాడిపోతున్నారు. రాయలసీమలో వేరుశనగపై ఇక ఆశ వదులుకున్నట్లే. ఇక విత్తకండంటూ అధికారులు సూచిస్తుంటే అన్నదాతల గుండెలదురుతున్నాయి. 2లో

రాయలసీమలో వేరుశనగ సాగు వివరాలు (హెక్టార్లలో)

సాగు లక్ష్యం		సాగైంది
6,02,000	అనంతపురం	1,42,000
36,000	వైఎస్సార్	13,219
1,10,124	కర్నూలు	38,778
1,36,000	చిత్తూరు	1,10,000
8,84,124	మొత్తం	3,03,997

అనంతపురంలో వర్షపాతంలోటు 34 శాతం

నేటి నుంచి స్థిరాస్తి

విలువలు పెంపు

- పెంచిన విలువలు 'కార్డ్'లో నమోదు
- పాత విలువలతో చివరి రోజు భారీగా రిజిస్ట్రేషన్లు
- కార్యాలయాలు, బ్యాంకుల కిటకిట

సాక్షి, అమరావతి: భూములు, స్థలాలు, భవనాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ విలువలు నేటి నుంచి పెరగనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలు ప్రాంతాన్ని బట్టి సగటున 20 నుంచి 25 శాతం వరకూ పెరిగాయి. పట్టణాలు, నగరాల్లో స్థలాల

మిగతా 7వ పేజీలో ▶

ఉద్యోగ సంఘాల నేతల్లారా

నోరు విప్పండి

- ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా స్పందించరేం?
- సచివాలయ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బహిరంగ లేఖ

ఉద్యోగులను వేధిస్తే ఊరుకోం

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా హెచ్చరిక

- వివరాలు 7లో

మన వానలను మింగేస్తున్న

చైనా టైఫూన్!

అటు వైపే నైరుతి రుతుపవనాల పయనం

అందుకే మనకు అరకొరగా వర్షపాతం

తుపాన్లు, వాయుగుండాలు ఆలస్యం

స్పష్టంచేస్తున్న వాతావరణ నిపుణులు

- వివరాలు 2లో



సచివాలయంలో పవన్‌కల్యాణ్‌ను సత్కరిస్తున్న సీఎం. చిత్రంలో మంత్రి కామినేని శ్రీనివాస్

చంద్రబాబుతో పవన్ భేటీ

- ఉద్దానంలో కిడ్నీ వ్యాధి నివారణకు నిధులిస్తామన్న సీఎం చంద్రబాబు
- కిడ్నీ సమస్యను మానవీయ కోణంలో చూడాలన్న పవన్

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధక బృందంతో కలసి ఉద్దానం సమస్యపై తమ అధ్యయన నివేదికను సమర్పించి ప్రభుత్వానికి సిఫార్సులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి హార్వర్డ్ నిపుణుల బృందం, పవన్ కల్యాణ్ పలు సూచనలు చేశారు. ఉద్దానంలో కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం తగినన్ని నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని

మిగతా 14వ పేజీలో ▶

అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో

ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ ప్రకటన 14లో



ఇదండీ జగత్



నీళ్లు, దిండ్లు, దుప్పట్లు, ఆహారం అన్నీ ఇంటి నుంచి తెచ్చుకుంటేనే టికెటిస్తామని ఓ లిటిగేషన్ పెడదాం సార్!!



పోలవరం అంచనా వ్యయం రూ.60,431 కోట్లకు..

2010-11 ఎస్ఎస్ఆర్ ప్రకారం అంచనా వ్యయం రూ.16,010.45 కోట్లే..

- 2013–14 రేట్ల ప్రకారం వ్యయాన్ని సవరిస్తూ పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన
- ప్రతిపాదనల్లో పలు లోపాలు ఎత్తిచూపిన పీపీఏ అధికారులు
- 3న సవరించిన ప్రతిపాదనలను అందజేయనున్న పీపీఏ
- నీటిపారుదల కింద రూ.48,231.74 కోట్లు అవసరమని కేంద్రాన్ని కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయం అంతకంతకూ పెరుగుతూ తాజాగా రూ.60,431.19 కోట్లకు చేరుకుంది. ప్రాజెక్టు నీటిపారుదల విభాగానికి తాజా అంచనాల మేరకు రూ.48,231.74 కోట్లు అవసరమంటూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపనుంది. ఈ ప్రతిపాదనలను కేంద్ర జలవనరుల శాఖ, ఆర్థిక శాఖ, నీతి ఆయోగ్ ఆమోదిస్తే కేంద్రం నిధులను మంజూరు చేస్తుంది. 2013–14 నుంచి జీవో–22 (ధరల సర్దుబాటు), జీవో–63 (పరిమాణాల ఆధారంగా బిల్లుల చెల్లింపు)ను వర్తింపజేస్తే పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.65 వేల కోట్లకు చేరుతుందని అధికారవర్గాలు పేర్కొనడం గమనార్హం. 2010–11 స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్ఎస్ఆర్) ప్రకారం పోలవరం అంచనా వ్యయం రూ.16,010.45 కోట్లు. అయితే 2013–14 ఎస్ఎస్ఆర్ ప్రకారం అంచనా వ్యయాన్ని సవరిస్తూ పోలవరం ప్రాజెక్టు అథారిటీకి (పీపీఏ) రాష్ట్ర జలవనరుల శాఖ ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిశీలించిన పీపీఏ.. పలు లోపాలను ఎత్తిచూపుతూ సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనలను పీపీఏ ఆగస్టు 3న రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు జలవనరుల శాఖ ఉన్నతాధికారి ఒకరు 'సాక్షి'కి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు జాతీయ ప్రాజెక్టు పోలవరం

మిగతా 7వ పేజీలో ▶

పంటల సాగు 35% విస్తీర్ణంలోనే

- గత ఏడాది కన్నా 6 లక్షల హెక్టార్లలో సేద్యం తక్కువ
- రూ.100 కోట్లతో మొబైల్ లిఫ్టులు: సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పంటల సాగు కేవలం 35 శాతం విస్తీర్ణంలోనే జరిగిందని, గత ఏడాది కన్నా ఈ ఏడాది ఆరు లక్షల హెక్టార్లలో సేద్యం తక్కువ నమోదైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. వేరుశెనగ సాగు గణనీయంగా తగ్గిపోయిందన్నారు. నీరు–ప్రగతి పురోగతిపై ముఖ్యమంత్రి సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది మొదట్లో వర్షాలు బాగా పడ్డాయని, మళ్లీ ఇప్పుడు వర్షాభావం ఏర్పడిందని చెప్పారు. సాధారణ వర్షపాతం 248 మిల్లీమీటర్లు కాగా ఇప్పటివరకు 228 మిల్లీమీటర్లు నమోదైందని, 5.8 శాతం వర్షపాతం లోటు ఉందని తెలిపారు. 27 మండలాల్లో తీవ్ర లోటు ఉందన్నారు. పంట సంజీవని ద్వారా రూ.100 కోట్లతో మొబైల్ లిఫ్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సెర్ప్ ఆధ్వర్యంలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్, హార్టీ కల్చర్ ప్లాంటేషన్ పనులకు ఉపాధి కూలీలను మళ్లించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.120 కోట్లు నిధులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం కోరారు.

వర్చ్యువల్ సమీక్షకు మంగళం

పోలవరంపై అధికారులే నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశం

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకూ తన డైరీలో సోమవారాన్ని పోలవారంగా మార్చుకుని.. వర్చ్యువల్ రివ్యూల ద్వారా పనుల ప్రగతిని సమీక్షిస్తూ.. వేగవంతం చేస్తానని పదేపదే చెబుతూ వస్తున్న సీఎం చంద్రబాబు తన విధానాన్ని మార్చుకున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే వర్చ్యువల్ రివ్యూలకు మంగళం పాడారు. ఇకపై వారం వారం పోలవరం పనులపై అధికారులే సమీక్షలు నిర్వహించి, పురోగతిని తనకు వివరించాలని ఆదేశించారు. పనుల్లో ఉత్పన్నమయ్యే సమస్యలకు పరిష్కారం సూచిస్తూ మార్గనిర్దేశం చేస్తానని చెప్పారు. అధికారులే సమీక్షలు నిర్వహించి.. వాటి సారాంశాన్ని వివరిస్తే తాను వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, సమయాన్ని ఆదా చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టుల నిర్మాణంలో ఇబ్బందులను తొలగించి పనులు వేగంగా సాగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. పోలవరం, ఇతర ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం ఆయన సమీక్షించారు. పోలవరం పనులు సాగుతోన్న తీరును వర్చ్యువల్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పరిశీలించారు. పోలవరం పురోగతిపై ముఖ్యమంత్రి వర్చ్యువల్ ఇన్‌స్పెక్షన్ చేయడం ఇది 35వ సారి. రాష్ట్రంలో జూలై 21 నుంచి 31 వరకూ 15 మిమీల వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రికి షార్ అధికారులు వివరించారు. ఆగస్టు రెండో వారంలో రాష్ట్రమంతటా మళ్లీ వానలు కురుస్తాయని చెప్పారు.

24 గంటల్లో తేలికపాటి వానలు


సాక్షి, విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం సోమవారం నాటికి బలహీనపడింది. అయితే ఉత్తర కోస్తాంధ్ర పరిసరాల్లో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉంది. మరోవైపు ఒడిశా నుంచి దక్షిణ తమిళనాడు వరకు కోస్తాంధ్ర మీదుగా అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతోంది. ఫలితంగా రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం సోమవారం రాత్రి నివేదికలో తెలిపింది. ఆ తర్వాత వానలు తగ్గుముఖం పట్టొచ్చని అంచనా వేస్తోంది. గత 24 గంటల్లో తొట్టంబేడు, శ్రీకాళహస్తిల్లో 8, ఆరోగ్యవరం, పాకాల, వెంకటగిరి, పలాసల్లో 7, పాలకొండ, గూడూరు, మదనపల్లె, తిరుపతిల్లో 6, పుంగనూరు, చిత్తూరు, తెర్లాం, మెరకముడిదాం, పాలకోడేరు, సాలూరుల్లో 4 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైంది.

కరువు తీవ్రం.. సాగు ఘోరం

ఖరీఫ్‌ను కాటేసిన వర్షాభావం

సాక్షి, అమరావతి

వరుస కరువుల తర్వాత ఆశలు రేకెత్తించిన ఖరీఫ్.. రైతులకు మళ్లీ కష్టాలు, కన్నీళ్లే మిగిల్చింది. జూలై 31తో ఖరీఫ్ సాగు సీజన్ దాదాపు ముగిసినట్లే. (ఇక మిగిలింది లేట్ ఖరీఫే) వేరుశనగ సాగుకు పూర్తిగా అదును దాటిపోయింది. వరుణుడు ముఖం చాటేయడంతో భూములు బీళ్లుగానే మిగిలిపోయాయి. వర్షాభావంతో సాగు ఘోరంగా పడిపోయింది. అరకొరగా సాగైన పంటలు చినుకు జాడ లేక ఎండిపోతున్నాయి. కరువుసీమ రాయలసీమలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అనంతపురం జిల్లాలో ఎండుతున్న పంటలను కాపాడుకునే మార్గం కనిపించక రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో 42.06 లక్షల హెక్టార్లలో పంటల సాగు లక్ష్యం కాగా, జూలై 26వ తేదీ వరకు 14.09 లక్షల హెక్టార్లలో మాత్రమే విత్తనం పడింది. అరకొరగా సాగైన పంటలు కూడా వర్షాభావంతో ఎండిపోతున్నాయి. ప్రభుత్వం రెయిన్‌గన్లతో రక్షక తడులు అందిస్తున్నామని చెబుతున్నా ఇవి రెయిన్ (నీళ్లు) లేని గన్లుగా మిగిలాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో 8.84 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగు కావాల్సి ఉండగా, జూలై 26వ తేదీ వరకూ 3.03 లక్షల హెక్టార్లలో మాత్రమే విత్తనం పడింది. వేరుశనగ సాగు కావాల్సిన దానిలో దాదాపు మూడోవంతే సాగైనట్లు స్పష్టమవుతోంది. ఈ పంట సాగుకు సీజన్ ముగిసిందని, ఇక వర్షాలు పడ్డా విత్తనాలు వేయొద్దని రైతులకు వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. విత్తిన తర్వాత వర్షం పడకపోవడంతో వేరుశనగ మొలకలు ఎండిపోతున్నాయి. అనంతపురం, చిత్తూరు, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో వేరుశనగ ఎండిపోతోంది. అప్పుచేసి సాగు చేసిన పంట వాడిపోతుండటంతో అన్నదాతలు కుమిలిపోతున్నారు. 40 నుంచి 50 శాతం విస్తీర్ణంలో పంట వాడిపోయినట్లు క్షేత్ర స్థాయి సమాచారాన్ని బట్టి స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరులో 75 వేల ఎకరాల్లో (30 వేల హెక్టార్లు), అనంతపురంలో 40 వేల ఎకరాల్లో (16 వేల హెక్టార్లు) వేరుశనగ ఎండిపోతోందని సోమవారం సీఎం చంద్రబాబు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లోనే అధికారులు స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో రెయిన్‌గన్స్ ద్వారా రక్షక తడులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.



అనంతలో లోటు 34%

ఈ సీజన్‌లో (జూన్ ఒకటో తేదీ నుంచి జూలై 30వ తేదీ వరకూ) అనంతపురం జిల్లాలో అత్యధికంగా 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో సగటున 5.6 శాతం లోటు వర్షపాతం రికార్డయింది. కృష్ణాలో 22.4 శాతం, గుంటూరు జిల్లాల్లో 19.7 శాతం అధిక వర్షపాతం నమోదు కావడంతో రాష్ట్రంలో సగటు 5.6 శాతమే లోటు ఉన్నట్లు రికార్డయింది. లేని పక్షంలో ఎక్కువ లోటు ఉండేదని అధికారులు విశ్లేషిస్తున్నారు.

247 మండలాల్లో కరువు కరాళనృత్యం

వాతావరణ శాఖ వర్షపాత గణాంకాల ప్రకారమే జూలై 30వ తేదీ నాటికి రాష్ట్రంలో మూడో వంతుపైగా (670కి 247) మండలాలు కరువు గుప్పెట్లో ఉన్నాయి. కరువు మండలాలు లేని జిల్లా ఒక్కటంటే ఒక్కటి కూడా లేకపోవడం గమనార్హం. 27 మండలాల్లో పెనుకరువు (స్కాంటీ) పరిస్థితి ఉంది. (59 శాతం మించి వర్షపాత లోటును వాతావరణ శాఖ పరిభాషలో స్కాంటీ అంటారు.) 66 మండలాల్లో తీవ్ర కరువు (40 నుంచి 59 శాతం వర్షపాత లోటు) ఉంది. 154 మండలాల్లో కరువు (19 నుంచి 40 శాతం వర్షపాత లోటు) నెలకొంది. రాష్ట్రంలో మొత్తం 670 మండలాలు ఉండగా అందులో 247 మండలాల్లో వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 25 కరువు, 15 తీవ్ర కరువు, ఆరు పెను కరువు మండలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 15 కరువు, 14 తీవ్ర కరువు, 15 పెను కరువు మండలాలు ఉన్నాయి. కురవాల్సిన దాని (సాధారణం) కంటే అనంతపురం జిల్లాలో 34 శాతం, చిత్తూరు జిల్లాలో 27.3, వైఎస్సార్ జిల్లాలో 22, విజయనగరం జిల్లాలో 21.8, కర్నూలు జిల్లాలో 21.4, నెల్లూరులో 12.3, శ్రీకాకుళంలో 6.8, ప్రకాశం జిల్లాలో 5.2 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

విత్తనాలు అమ్ముకుంటున్న రైతులు

జూన్‌లో కురిసిన వర్షాలతో దుక్కి దున్ని విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్న రైతులు వర్షాభావ పరిస్థితులతో ప్రయత్నాన్ని విరమించుకున్నారు. లక్షలాది మంది రైతులు విత్తేందుకు కొనుగోలు చేసిన వేరుశనగ కాయలు వలిచి విత్తనాలు సిద్ధం చేసుకున్నారు. ఇక విత్తే అవకాశం లేకపోవడంతో చాలా మంది నాసిరకం పప్పును వంటలకు ఉంచుకుని, నాణ్యమైన దానిని దుకాణదారులకు తక్కువ ధరకే తెగనమ్ముకుంటున్నారు.

మన వానలను మింగేస్తున్న చైనా టైఫూన్!



- అటు వైపే నైరుతి రుతుపవనాల పయనం
- అందుకే మనకు అరకొర వర్షపాతం
- స్పష్టంచేస్తున్న వాతావరణ నిపుణులు

సాక్షి, విశాఖపట్నం: వర్షాలకు, చైనాకు లింకుందా? మన వానలు చైనా వైపు వెళ్లిపోతున్నాయా? ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఔననే అంటున్నారు వాతావరణ నిపుణులు. చైనా సముద్రంలో కొద్దిరోజుల కిందట టైఫూన్ (దాని పేరు నెసెట్) ఏర్పడింది. అది ఆదివారం తైవాన్ సమీపంలో తీరం దాటింది. నెసెట్ టైఫూన్ చైనాలో పెను ప్రభావం చూపి భారీ వర్షాలు కురిపించింది. ప్రస్తుతం రుతుపవనాల ద్రోణి హిమాలయాల వైపు పయనిస్తోంది. దీంతో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయి. టైఫూన్ శక్తివంతంగా ఉండడంతో రుతుపవనాలు చైనావైపు మళ్లుతున్నాయి. ఈ సీజనులో బంగాళాఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడటంలేదు. జూలై ఆఖరు నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కనీసం రెండు వాయుగుండాలు ఏర్పడి రాష్ట్రంలో భారీ వర్షాలు కురవాలి. జూలై 18న బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడినప్పటికీ ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లపై తప్ప మన రాష్ట్రంపై ప్రభావం చూపలేదు. అప్పట్నుంచి బంగాళాఖాతంలో ఒక్క అల్పపీడనం కూడా ఏర్పడలేదు. ఏప్రిల్ 15న ఒకటి (మారుత), మే 28న మరోటి (మోరా) తుపాన్లు ఏర్పడి వర్షాలు కురిశాయి. జూన్ 12న వాయుగుండం ఏర్పడినా రాష్ట్రంపై ప్రభావం చూపలేదు. జూలై 18 తర్వాత వాయుగుండాల జాడ లేకే వర్షాలు కురవడంలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వర్షాల విరామానికి అదే కారణం

చైనాలో ఏర్పడ్డ టైఫూన్ ప్రభావంతో నైరుతి రుతుపవనాలు హిమాలయాల వైపు పయనిస్తుండడం వర్షాల విరామానికి కారణమవుతోందని రిటైర్డ్ వాతావరణాధికారి రాళ్లపల్లి మురళీకృష్ణ 'సాక్షి'కి చెప్పారు. ఇలాంటి సమయంలో పశ్చిమ మధ్య, నైరుతి బంగాళాఖాతాల్లో ఉపరితల ఆవర్తనాలు ఏర్పడుతుంటాయని, అవి బలపడితేనే అల్పపీడనం, వాయుగుండం ఏర్పడతాయని తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నప్పటికీ దాని శక్తిని చైనాలో ఏర్పడ్డ టైఫూన్ లాక్కోవడంతో ఆవర్తనం బలం పుంజుకోవడంలో ఆలస్యమవుతోందని వివరించారు. టైఫూన్ పూర్తిగా బలహీనపడ్డాక బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఆవర్తనం, అల్పపీడనం బలపడతాయని తెలిపారు. అప్పటిదాకా రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు.

రాబోయే కాలంలో ఈ-ఓటింగ్

హామీలు నెరవేర్చకుంటే ప్రభుత్వాలను నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుంది: భన్వర్‌లాల్



అనంతపురం సప్తగిరి సర్కిల్: రాబోయే కాలంలో ఈ–ఓటింగ్ పద్ధతి ద్వారా ఓటింగ్ ప్రక్రియ అమలవుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ తెలిపారు. ఎన్నికల నమోదు, దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు తదితర అంశాలపై సోమవారం అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 1952లో ఓటింగ్ ప్రక్రియ మొదలయినప్పటి నుంచి అనేక మార్పులు జరిగాయన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల ద్వారా ఓటింగ్ నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని మార్పుల ద్వారా ఈ–ఓటింగ్ అమల్లోకి వస్తుందని తెలిపారు. ఓటు వేసే సమయంలో ఈవీఎంలో ఏ అభ్యర్థికి ఓటు వేశామనడానికి ఆ అభ్యర్థికి ఎదురుగా ఉన్న లైట్ వెలుగుతుందని, దీంతో పాటు బజర్ సౌండ్ వస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బహిరంగ సభల్లో ప్రభుత్వాలను నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, జేసీ రమామణి, ఆర్డీవో మలోలా తదితరులు పాల్గొన్నారు.

కేసింగ్ ఊడిపోయి పైపుద్వారా జగన్ ఛాంబర్‌లోకి నీరు

- అసెంబ్లీ లీకేజీపై సీఐడీ మధ్యంతర నివేదిక
- 55 రోజులుగా సాగదీసిన దర్యాప్తులో నిర్ధారణ
- కేసింగ్ ఎందుకు ఊడిందో విచారణ జరపాల్సి ఉందంటూ ముక్తాయింపు

సాక్షి, అమరావతి: అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఛాంబర్‌లో వాననీటి లీకేజీపై దర్యాప్తు తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందనే విమర్శలకు తావిస్తోంది. 55 రోజులుగా సాగదీసిన సీఐడీ దర్యాప్తు ప్రాథమిక నివేదికను అసెంబ్లీ ప్రత్యేక కార్యదర్శి పీపీకే రామాచార్యులు సోమవారం విడుదల చేశారు. ఏసీ కమ్యూనికేషన్ కేబుల్ వెళ్లే పీవీసీ పైపు ద్వారా వర్షం నీరు లీకైనట్టు నిర్ధారించినట్టు తెలిపారు. కేసింగ్ ఊడిపోవడం వల్లే ఇలా జరిగిందని, ఎందుకు ఊడిందో విచారణ జరపాల్సి ఉందన్నారు. భవన నిర్మాణంలో లోపాలు లేవని తేలిందన్నారు.

కుట్ర, విద్రోహ చర్యలంటూ వ్యాఖ్యలు...

జూన్ 6న అసెంబ్లీలో వర్షం నీరు భారీ లీకేజీతో తొలిచిల్లు పడింది. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఛాంబర్‌లో సీలింగ్ ఊడిపోయి వర్షం నీరు ధారగా పడటంతో సిబ్బంది బక్కెట్లతో ఎత్తిపోశారు. అప్పట్లో ప్రతిపక్షనేత ఛాంబర్లో లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించిన స్పీకర్ కోడెల శివప్రసాద్ కూడా దీనిలో విద్రోహచర్య ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. అదే రోజు సీఐడీ దర్యాప్తునకు ఆదేశించారు. రంగంలోకి దిగిన సీఐడీ అధికారులు సైతం పైపు కట్‌చేసి ఉండటంతో వర్షం నీరు వచ్చిందని, కుట్రకోణంలో కూడా పరిశీలిస్తున్నట్టు ప్రకటించారు. సుమారు రెండు నెలలపాటు సాగిన దర్యాప్తు తరువాత కూడా తొలిరోజున చెప్పినట్టే పైపు వల్ల నీరు లీకైందని పేర్కొనడం గమనార్హం. నిర్మాణలోపాలు లేవని ప్రకటించిన సీఐడీ అసలు లీకేజీకి పీవీసీ పైపు కారణమని, అది ఎలా జరిగిందో ఇంకా నిర్ధారణ కాలేదని పేర్కొన్నారు. తాజాగా ఈనెల 18న కురిసిన వర్షాలకు కూడా సచివాలయంలోని పలు బ్లాకుల్లో లీకేజీలు, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు ఛాంబర్లలోకి వాన నీరు చేరడంతో సిబ్బంది బక్కెట్లతో ఎత్తిపోసిన సంగతి తెలిసిందే. మంత్రులు దేవినేని, గంటా ఆఫీసుల్లో సీలింగ్ రూఫ్ ప్లేట్లు ఊడి కిందపడ్డాయి. అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో వర్షం లీకులను విద్రోహ చర్య అని చెప్పిన ప్రభుత్వానికి సచివాలయంలో లీకులపై సమర్థించుకోవడానికి సాకు దొరకలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సీఐడీ దర్యాప్తు నివేదిక వెలుగు చూడకముందే ఈ బృందానికి నేతృత్వం వహించిన కోటేశ్వరరావును విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్పీగా బదిలీ చేయడం కూడా చర్చనీయాంశమైంది.



అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఛాంబర్‌లో సీలింగ్ నుంచి కారుతున్న వాన నీరు (ఫైల్)



సోమవారం రుషికేశ్‌లోని గంగానది తీరంలో స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీతారామమూర్తి

రుషికేశ్ శారదాపీఠంలో జస్టిస్ సీతారామమూర్తి

గంగానదిలో పవిత్ర స్నానం

పెందుర్తి: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీతా రామమూర్తి సోమవారం రుషికేశ్ లోని శారదా పీఠంను సందర్శించారు. చాతుర్మాస దీక్షలో ఉన్న శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీర్వచనం తీసుకున్నారు. జస్టిస్ సీతారామమూర్తి తొలుత స్వామీజీతో కలిసి పవిత్ర గంగానదిలో స్నానమాచరించి పీఠార్చనలో పాల్గొన్నారు. ఉత్తర పీఠాధిపతి బాల స్వామి, ధర్మాధికారి కామేశ్వరశర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ తిరుమల

- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్
- టీటీడీ అభివృద్ధి పనులకు ఓఎన్‌జీసీ రూ.6.78 కోట్ల సహకారం

తిరుపతి అర్బన్: తిరుమలలో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్‌ను కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేద్దామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. స్వచ్ఛ భారత్‌లో ఆదర్శంగా నిలిచిన తిరుమలలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా టీటీడీకి రూ.6.78 కోట్లు అందించింది. ఈ చెక్కును గ్యాస్ సంస్థ అధికారులు ఈవోకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంవోయూలపై చర్చించేందుకు ఓఎన్‌జీసీ, టీటీడీ అధికారులతో తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో సమావేశం నిర్వహించారు. టీటీడీలో అభివృద్ధి పనుల పరిశీలన కోసం త్వరలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిరుమలకు రానున్నారని ఈవో వెల్లడించారు.



టీటీడీ ఈవో సింఘాల్‌కు చెక్కును అందజేస్తున్న ఓఎన్‌జీసీ అధికారులు

కెల్విన్‌తో సంబంధమేంటి?

- నటుడు తనీష్‌ను ప్రశ్నించిన సిట్
- నేడు సిట్ ముందుకు నందు



సాక్షి, హైదరాబాద్: పబ్బులకు వెళ్లి డ్రగ్స్ అలవాటు చేసుకున్నారా? తరుణ్, నవదీప్‌లతో అంత సాన్నిహిత్యంగా ఉండటానికి కారణమేంటి..? అంటూ వర్ధమాన నటుడు తనీష్‌ను సిట్ ప్రశ్నించింది. డ్రగ్స్ కేసులో భాగంగా 11వ రోజు సోమవారం తనీష్ నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో హాజరయ్యారు. విచారణ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగింది. కెల్విన్‌తో సంబంధంపై సిట్ ఆయన్ను ప్రశ్నించినట్టు తెలిసింది. అతడితో నిత్యం వాట్సాప్ ద్వారా చాటింగ్ చేయడంపై ప్రశ్నించగా.. తన సినిమాలకు కెల్విన్ ఈవెంట్లు చేశాడని, అందువల్లే పరిచయం ఏర్పడిందని సమాధానమిచ్చినట్టు సిట్ వర్గాలు తెలిపాయి. అయితే కెల్విన్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్ చేసి తెప్పించుకున్నట్టు ఆధారాలున్నాయని, అతడు మీ పేరు చెప్పాడని అధికారులు పేర్కొనగా.. 'కెల్విన్‌తో పరిచయం నిజమేకానీ అది కేవలం సినిమా ఫంక్షన్ల వరకే పరిమితం. డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదు' అని తనీష్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. తరుణ్‌తో కూడా సాన్నిహిత్యంగా ఉంటానని, బాలనటులుగా ఇండస్ట్రీకి వచ్చిన తామంతా ఒక గ్రూప్‌గా కలసి ఉంటామని వివరించినట్టు తెలిసింది. అంతేగానీ తాము డ్రగ్స్ తీసుకున్నట్టు వస్తున్న ఆరోపణలు అసత్యమని చెప్పారు. తనీష్‌తోపాటు ఇద్దరు విద్యార్థులు అఖిల్ చౌదరి, నిరుపమ్ రెడ్డిని విచారించినట్టు సిట్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ కేసులో అరెస్టయిన నిఖిల్ షెట్టి ద్వారా వీరు డ్రగ్స్ వాడినట్టు తెలిసిందని, అందులో భాగంగానే విచారించినట్టు సిట్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, డ్రగ్స్ కేసులో తనకెలాంటి సంబంధం లేదని, అసలు ఇందులో తన పేరు ఎలా వచ్చిందో అర్థం కావడం లేదని తనీష్ మీడియాకు తెలిపారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుతో సినీ ప్రముఖుల కుటుంబాలు మొత్తం ఆందోళనలో ఉన్నాయని, మీడియా కాస్త సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వర్ధమాన నటుడు ఆనంద కృష్ణ అలియాస్ నందు మంగళవారం సిట్ ఎదుట విచారణకు హాజరుకానున్నారు.

మా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తున్నారు

హైకోర్టులో ఉండవల్లి గ్రామస్తుల పిటిషన్

సాక్షి, హైదరాబాద్: రాజధాని భూ సమీకరణకు సహకరించడం లేదన్న కక్షతో తమ గ్రామంలో ఏర్పాటు చేయాలనుకున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో గ్రామానికి తరలిస్తున్నా రంటూ గుంటూరు జిల్లా ఉండవల్లి గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి జారీ చేసిన మెమోపై తదుపరి చర్యలు నిలిపివేయాలని కోరుతూ ఉండవల్లి రైతులు కళ్లెం సంజీవరెడ్డి, ఎం.కేశవ నారాయణరెడ్డి, చందు వెంకట రామయ్య సోమవారం హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఇందులో రిజిస్ట్రేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా రిజిస్ట్రార్, సీఆర్‌డీఏ కమిషనర్‌తో పాటు పలు విభాగాల అధికారులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. తమకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సమీకరణకు సహకరించడం లేదన్న కక్షతోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యర్రబాలెం గ్రామానికి మారుస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. కార్యాలయం ఉండవల్లిలో ఉంటేనే పరిసర గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అంతేగాక ఉండవల్లిలో మూడు జాతీయ బ్యాంకులున్నాయని, యర్రబాలెంలో కనీస సౌకర్యాలు కూడా లేవని వివరించారు. సీఆర్‌డీఏ కమిషనర్ ఒత్తిళ్ల వల్లే ఇదంతా జరుగుతోందని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించామని, ముఖ్యమంత్రికి కూడా విజ్ఞప్తి చేశామని, అయినా ఎలాంటి స్పందనా రాలేదన్నారు. కార్యాలయం ఏర్పాటుకు ఉండవల్లిలో తగిన స్థలం లేదని అధికారులు చెబుతున్నారని, గంట సమయమిస్తే తగిన స్థలాన్ని చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని తగిన న్యాయం చేయాలని కోర్టును కోరారు.

మిగిలిన రూ.17.44 కోట్లూ చెల్లించేశాం..

- హైకోర్టుకు నివేదించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి
- రూ.27.44 కోట్లు కనీస ధరగా సదావర్తి భూములు మరోసారి వేలం వేయొచ్చునన్న ధర్మాసనం



సాక్షి, హైదరాబాద్: సదావర్తి సత్రం భూముల వేలం వ్యవహారంలో కోర్టు ఆదేశాల మేరకు చెల్లించాల్సిన మిగిలిన రూ.17.44 కోట్లను దేవాదాయ శాఖ కమిషనర్ పేరు మీద చెల్లించేశానని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం ఉమ్మడి హైకోర్టుకు నివేదించారు. ఇప్పటికే రూ.10 కోట్లు చెల్లించామని, తాజాగా చెల్లించిన రూ.17.44 కోట్లతో కలిపి మొత్తం రూ.27.44 కోట్లు చెల్లించామని ఆళ్ల తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టుకు వివరించారు. ఈ సమయంలో వేలంలో భూములు దక్కించుకున్న వారి తరపు న్యాయవాది స్పందిస్తూ ఈ వ్యవహారంలో తమ వాదనలు కూడా వినాలని, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని కోర్టును కోరారు. ఇందుకు కోర్టు అంగీకరించింది. పిటిషనర్ చెల్లించిన మొత్తం రూ.27.44 కోట్లను కనీస ధరగా తీసుకుని మరోసారి వేలం వేయొ చ్చునని అభిప్రాయపడిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఆగస్టు 7కు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తమిళనాడులో సదావర్తి సత్రానికి చెందిన 83 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు ధరకే కావాల్సిన వారికి అమ్మేసిందని, దీనివల్ల వందల కోట్ల రూపాయల మేర ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని, దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ జరిపింది.

మళ్లీ వేలానికి వెళితే ఎక్కువ ధర..

'వేలం నిర్వహించి ఉంటే రూ.1,000 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉండేదని పిటిషనర్ చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ మేరకు పిటిషనర్ రూ.22 కోట్లకు అదనంగా రూ.5 కోట్లు కలిపి మొత్తం రూ.27.44 కోట్లు చెల్లించారు. కాబట్టి వేలంలో రూ.22 కోట్లు చెల్లించిన వారికి ఆ 86 ఎకరాల భూమి దక్కే అవకాశం లేదు. ఈ రూ.27 కోట్ల కన్నా ఎక్కువ మొత్తాన్ని ఎవరైనా చెల్లిస్తే వారికి భూమి దక్కుతుంది. ఎందుకంటే ఈ 86 ఎకరాల భూమి ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు. ప్రజల ఆస్తి. కాబట్టి.. ప్రస్తుతం పిటిషనర్ చెల్లించిన రూ.27.44 కోట్లను కనీస ధరగా తీసుకుని మళ్లీ వేలానికి వెళితే మరింత ఎక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరుతుంది.' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

203 కేంద్రాల్లో గ్రూప్-3 మెయిన్స్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 1,055 పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి సంబంధించి ఆగస్టు 6, 7 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 మెయిన్స్ ఆన్‌లైన్ (కంప్యూటరాధారిత) పరీక్ష కోసం రాష్ట్ర వ్యాప్తంగా 203 కేంద్రాలను ఏపీపీఎస్సీ ఏర్పాటు చేస్తోంది. ఆగస్టు 6న పరీక్ష జరిగే శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల అభ్యర్థుల కోసం 135 కేంద్రాలు, 7న పరీక్ష జరిగే విజయనగరం, తూర్పుగోదావరి, నెల్లూరు, కర్నూలు జిల్లాల వారికోసం 68 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలను దృష్ట్యా గ్రూప్-3 మెయిన్స్ పరీక్షలను వేర్వేరుగా 6, 7 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో కూడా ఈ పరీక్ష కోసం ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి వస్తువులనూ అనుమతించకుండా స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఎలక్ట్రానిక్ పరికరాలు సహా పెన్నులు, బ్యాగులు వంటివి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమని ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవీఎస్‌టీ సాయి తెలిపారు. అభ్యర్థులందరికీ పరీక్ష కేంద్రాల్లోనే పెన్ను పేపర్‌లను సరఫరా చేస్తామన్నారు.

రెండు వారాల్లో పరిష్కరించండి

దళితులపై దాడులకు సంబంధించి సర్కార్‌కు వామపక్షాలు అల్టిమేటం

సాక్షి, అమరావతి/సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్) గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, సాంఘిక బహిష్కరణలపై పది వామపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. గరగపర్రు సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలను రెండు వారాల్లోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశాయి. లేకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగు తామని హెచ్చరించాయి. దళితులపై దాడులు -కుల వివక్షను ఖండిస్తూ సోమవారం విజయవా డలో పది వామపక్షాలు భేటీ అయ్యాయి. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశాయి. గరగపర్రులో దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణను ఎత్తివేయాలని, వారికిచ్చిన హామీలను 2 వారాల్లోగా అమలు చేయాలని డిమాండ్ చేశాయి. అలాగే కృష్ణా జిల్లాలో దళితులకు ఇచ్చిన 25 వేల ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైందని, దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరాయి. ప్రకాశం జిల్లా దేవరపల్లిలో దళితులు సాగు చేసుకుంటున్న భూములను తీసుకునే విషయంలో వెనక్కి తగ్గకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిం చాయి. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, నాయకులు వై.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి తదితరులు హాజరయ్యారు. గరగపర్రులో సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు అండగా ఉంటామని సీపీఐ నేత కె.రామకృష్ణ చెప్పారు. దళిత హక్కుల పోరాట సమితి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో గరగపర్రు బాధితుల సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నేటి నుంచి ట్రిపుల్‌ఐటీ తరగతులు

నూజివీడు: 2017-18 విద్యాసంవత్సరానికి నేటి నుంచి ట్రిపుల్‌ఐటీ తరగతులు ప్రారంభం కానున్నాయి. నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలకు సంబంధించి పీయూసీ ప్రథమ సంవత్సరంతో పాటు పీ2, ఇంజినీరింగ్ తరగతులు కూడా ప్రారంభం అవుతున్నాయి. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించిన 1,048 మంది విద్యార్థులకు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన 1,001 మందికి నూజివీడు లోనే తరగతులు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ ఏర్పాట్లు పూర్తికానందున ఈ ఏడాదికి ఇక్కడే తరగతులు నిర్వహించాలని ఆర్జీయూకేటీ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిసింది.

వైజాగ్ ఆర్డీవో ఓ రియల్ బ్రోకర్

అనకాపల్లి టీడీపీ ఎమ్మెల్యే పీలా గోవింద్

సాక్షి, విశాఖపట్నం: విశాఖ ఆర్డీవో ఎస్.వెంకటేశ్వర్లు ఓ రియల్ బ్రోకర్ అని.. అలాంటి వారి వల్లే విశాఖలో భూ మాఫియా, రియల్ మాఫియాలు రెచ్చిపోతున్నాయని టీడీపీకి చెందిన అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేనైన తనను, తన కుటుంబ సభ్యులను ఆర్డీవో వెంకటేశ్వర్లు కావాలనే రికార్డుల ట్యాంపరింగ్ కేసులో ఇరికించాడని ఆరోపించారు. ఈ మేరకు ఆర్డీవోపై కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆనందపురం మండలం రామవరం గ్రామంలో 1981 నుంచి జరుగుతున్న భూముల లావాదేవీలకు సంబంధించిన ఆధారాలన్నీ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం ఆర్డీవో వెంకటేశ్వర్లు తన వద్దకు వచ్చి తమ భూములను ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు డెవలప్‌మెంట్ కోసం ఇవ్వాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు.

ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లకు వారంలో టెండర్లు

రాష్ట్రంలో 9 చోట్ల ఏర్పాటు • తొలివిడతలో రూ.4.50 కోట్లు ఇచ్చిన కేంద్రం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌ల నిర్మాణానికి మరో వారంలో టెండర్లు పిలిచేందుకు రవాణా శాఖ సమాయత్తమవుతోంది. త్వరలో టెండర్లలో పాల్గొనే కంపెనీలతో ప్రీ బిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. అనంతపురం, కర్నూలు, చిత్తూరు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్టణం జిల్లాల్లో ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌ల నిర్మాణానికి కేంద్రం గతంలోనే హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలివిడతలో రూ.4.50 కోట్లు కేటాయించింది.

ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ అంటే..

బ్రేక్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో జరిగే పరీక్షలో వాహనాన్ని సరిగా నడపకున్నా రవాణా అధికారులపై ఒత్తిడి తెచ్చి డ్రైవింగ్ లైసెన్సు పొందుతున్నారని ఆరోపణలున్నాయి. ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నిర్మాణం పూర్తయితే కంప్యూటర్ పరీక్ష ద్వారా లైసెన్సులు జారీ కానున్నాయి. అంటే డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లో సీసీ కెమేరాలు, మోషన్ సెన్సార్లు, వెబ్ క్యాస్టింగ్‌తో పరీక్ష మొత్తం రికార్డు చేస్తారు. డ్రైవింగ్ సరిగా చేయకుంటే లైసెన్సు జారీ కాదు. తాను సరిగా వాహనాన్ని నడిపినా లైసెన్సు ఇవ్వలేదని వాహనదారులు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉండదు. ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌ల నిర్మాణంతో అవినీతికి కూడా అడ్డుకట్ట పడుతుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు.

ఏనుగును అపహరించిన యువకుడి అరెస్టు

ఏనుగు యజమానికి అప్పగింత

కేకే.నగర్ (చెన్నై): కేరళ నుంచి ఓ ఏనుగును అపహరించి తమిళనాడులోని నెల్‌లెక్కి తీసుకువచ్చిన ఓ యువకుడిని ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. నెల్‌లై జిల్లా పత్తమడై ముత్తారమ్మన్ వీధికి చెందిన అయ్యప్పన్ (21) కేరళకు చెందిన రవీంద్రన్ వద్ద ఉన్న ఏనుగుకు మావటిగా పనిచేసేవాడు. యజమాని రవీంద్రన్ చర్యలు నచ్చకపోవడంతో కొద్దిరోజుల క్రితం అతని వద్ద పని మానేశాడు. ఈనేపథ్యంలో శనివారం ఏనుగు కనిపించకపోవడంతో రవీంద్రన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయ్యప్పన్ ఏనుగును దాని యజమానికి తెలియకుండా తీసుకువెళ్లినట్లు పోలీసులకు అనుమానం వచ్చింది. కేరళ నుంచి తెన్‌కాశి వెళ్లే రోడ్డుపై ఉన్న పోలీసు స్టేషన్‌కు సమాచారం పంపారు. ఆదివారం తెన్‌కాశి రోడ్డుపై అయ్యప్పన్ ఏనుగుపై షికారు చేస్తూ వెళ్లడం కనిపించింది. వెంటనే అతడిని పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు. ఏనుగును దాని యజమాని రవీంద్రన్ వద్దకు సురక్షితంగా చేర్చారు.

సాక్షి
మంగళవారం, ఆగస్టు 1

'సుప్రీం' మార్గదర్శకాలు

సమాజంలో శతాబ్దాలుగా నెలకొన్న వివక్షను అంతమొందించడానికి జరిగే బహుముఖ ప్రయత్నాల్లో చట్టాలు తీసుకురావడం కూడా ఒకటి. చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం ఒక ఎత్తయితే... అవి దుర్వినియోగం కాకుండా చూడటం మరో ఎత్తు. ఎంతో జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటే తప్ప ఈ రెండూ సక్రమంగా సాగవు. భర్త, అత్తింటివారి వేధింపులకూ, హింసకూ బలవుతున్న మహిళల రక్షణ కోసమని అమల్లోకి తెచ్చిన భారత శిక్షాస్మృతిలోని 498–ఏ సెక్షన్ అమలు విషయంలో, ముఖ్యంగా ఎవరినైనా అరెస్టు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు అనుసరించాల్సిన విధివిధానాల్లో మార్పులు చేస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు జారీచేసింది. ఒక పక్క ఆ సెక్షన్ దుర్వినియోగంపైన గత పదేళ్లుగా అనుకూలంగా, వ్యతిరేకంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. మరోపక్క ఆ సెక్షన్ కింద పడే శిక్షల శాతం గణనీయంగా పడిపోతోంది. 498–ఏ సెక్షన్‌కింద ఆరోపణలొచ్చినవారిని యాంత్రికంగా అరెస్టు చేయడం సరికాదంటూ మూడేళ్ల క్రితం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇప్పుడు మరింత ముందుకెళ్లి జిల్లా న్యాయ సేవా సంస్థల ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేయాలని, ఇలాంటి కేసులన్నిటినీ అవి నెలరోజుల్లో సమీక్షించి నివేదిక ఇచ్చాకే తదుపరి చర్యలు తీసుకోవాలని మూడు రోజులక్రితం ఆదేశాలిచ్చింది. అయితే గాయ పరిచిన, మరణానికి దారితీసిన కేసులకు ఈ వెసులుబాటు వర్తించబోదని చెప్పింది. తాజా మార్గదర్శకాల ప్రకారం తగవుపడుతున్న రెండు పక్షాలతో కుటుంబ సంక్షేమ సంఘాల్లోని సభ్యులు మాట్లాడి నివేదిక రూపొందించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు మాత్రమే కాదు.. కేంద్ర మహిళ, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ సైతం 498–ఏ దుర్వినియోగమవుతున్నదన్న అభిప్రాయంతోనే ఉంది. సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించడానికి ముందు రోజే కేంద్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకాగాంధీ జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు లలితా కుమారమంగళానికి లేఖ రాస్తూ తప్పుడు ఆరోపణలెదుర్కొనే పురుషుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకునే అంశాన్ని పరిశీలించమని కోరారు. తమపై అన్యాయంగా గృహహింస, వరకట్నం వేధింపులు, అత్యాచారాలు వగైరా ఆరోపణలు బనాయించారని పురుషుల నుంచి అసంఖ్యాకంగా లేఖలు వస్తున్నాయని మేనక చెప్పారు. తన సలహా అమలు చేస్తే నిజమైన దోషులు సైతం అమాయకత్వాన్ని నటించే ప్రమాదం లేకపోలేదని ఆమెకు కూడా అనుమానం వచ్చింది. అయితే చట్టం దుర్వినియోగం కాకుండా చూడటం కూడా ముఖ్యమే కదాన్నది ఆమె వాదన. కానీ లలిత కుమార మంగళం ఇది ఆచరణ సాధ్యం కాదంటున్నారు. మహిళలకున్న హక్కుల్ని కాపాడటం, వారికోసం తీసుకొచ్చిన చట్టాలు ప్రభావవంతంగా అమలయ్యేలా చూడటం, మహిళా పరిరక్షణకు రూపొందించిన విధాన నిర్ణయాలు, మార్గదర్శకాలు పాటించేలా చూడటం మాత్రమే తమకప్పగించిన విధులని చెబుతున్నారు. మహిళా కమిషన్ విధుల్ని సవరించాల్సింది కేంద్రమే తప్ప కమిషన్ కాదని మేనకకు తెలియచెప్పారు.

ఈ సంగతలా ఉంచితే ఏదైనా వినియోగంలోకొచ్చినప్పుడు దానివెంబడే దుర్వినియోగం కూడా ఉంటుంది. అయితే దుర్వినియోగం ఏ స్థాయిలో ఉంటున్నదన్నది ముఖ్యం. వ్యక్తిగతంగా వేధించే ఉద్దేశంతో కేసులు పెట్టే ధోరణి పెరిగిందని 2005లో ఒకసారి, 2008లో మరోసారి సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న ఈ స్పర్థల కారణంగా పిల్లలు బాధితులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మూడేళ్లక్రితం మరో కేసుపై తీర్పు వెలువరిస్తూ యాంత్రికంగా అరెస్టులు చేయడాన్ని ఆపి ఐపీసీలోని సెక్షన్ 41కి అనుగుణంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమించాలని చెప్పింది. అంతేకాదు... గృహిణికి రక్షణ కవచంగా ఉండాల్సిన 498–ఏ సెక్షన్ వారికి ఆయుధంగా మారుతున్నదని ఆందోళనపడింది. చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని తెలిసినప్పుడు న్యాయస్థానాలు మౌనంగా ఉండలేవు. అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవడం, మార్గదర్శకాలను జారీ చేయడం కూడా తప్పనిసరి. అయితే ఏం చేసినా చట్టం తీసుకొచ్చిన ఉద్దేశమే తారుమారవకుండా చూడటం అవసరం. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు పైకి చూడటానికి బాగానే ఉన్నా అందువల్ల బాధితులకు సమస్యలెదురయ్యే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా నివేదిక ఇవ్వడానికి కుటుంబ సంక్షేమ సంఘాలకు ఇచ్చిన నెల రోజుల వ్యవధితో అలాంటి ప్రమాదం ఉంది. ఇప్పటికే 498–ఏ కేసుల్లో శిక్షలు పడుతున్న సందర్భాలు గణనీయంగా పడిపోయాయని గణాంకాలు చెబుతున్నాయి. 2006నాటికి శిక్షలు పడిన కేసుల శాతం 21.9 అయితే... 2015నాటికి అది 14.2 శాతం మాత్రమే. ఇది కేసుల దర్యాప్తులో ఏర్పడ్డ నిర్లిప్త ధోరణి వల్లనా లేక తప్పుడు కేసులు పెట్టే ధోరణి పెరగడంవల్లనా అన్నది లోతుగా విశ్లేషించాల్సి ఉంది.

దుర్వినియోగం చేసేవారిని దృష్టిలో ఉంచుకుని చేసే మార్పు నిజమైన బాధితులకు శాపంగా మారకూడదు. మౌలికంగా మనది పురుషాధిక్య సమాజం. ఇక్కడమలయ్యే కట్టుబాట్లు, పరిమితులు స్త్రీలను కట్టిపడేస్తున్నంతగా పురుషులను అదుపు చేయలేకపోతున్నాయి. ఇలాంటి సమాజాల్లో భర్త పెట్టే హింసనూ, అత్తింటిలో తనకెదురవుతున్న సమస్యలనూ మహిళలు అంత త్వరగా చెప్పుకోలేరు. పంటి బిగువన ఎన్నో భరించాక, కాపురం నిలిచేలా లేదన్న నిశ్చయానికొచ్చాక మాత్రమే పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతారు. పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా, చిత్తశుద్ధితో పనిచేస్తే దాఖలైన కేసులోని నిజానిజాలను వెలికితీయడం, తప్పుడు ఆరోపణలుంటే పరిహరించడం అసాధ్యమేమీ కాదు. అందుకు అవసరమైన సున్నితత్వాన్ని, జవాబుదారీతనాన్ని, నిపుణతనూ వారిలో కల్పిస్తే ఈ చట్టం మాత్రమే కాదు...ఏ చట్టమైనా సక్రమంగా అమలవుతుంది. సుప్రీంకోర్టు ఈ కోణంలోనూ దృష్టి సారించి ఉంటే బాగుండేది.



బాధితులకు అంతిమంగా న్యాయం అందించడమే పౌర నాగరికతకు అత్యున్నత ప్రమాణం. దాన్నుంచి పక్కకు పోకుండా చూడటం అవశ్యం.

– ఎడ్మండ్ బర్క్
ఐరిష్ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి శు.నవమి ప.12.38 వరకు, తదుపరి దశమి, నక్షత్రం విశాఖ ప.2.05 వరకు, తదుపరి అనూరాధ, వర్జ్యం సా.6.28 నుంచి 8.15 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు, తదుపరి రా.11.00 నుంచి 11.45 వరకు, అమృతఘడియలు తె.5.04 నుంచి 5.56 వరకు (తెల్లవారితే బుధవారం).


సూర్యోదయం : 5.42
సూర్యాస్తమయం : 6.31
రాహుకాలం : ప 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	4.37	మగ్రీబ్	6.49
జొహర్	12.22	ఇషా	8.07
అసర్	4.51		

ఫిరాయింపులకు రాచబాట



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

మోదీ–అమిత్ షాల కాంబినేషన్‌లో జరుగుతున్న అసలు కుట్ర.. రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్యను పెంచుకోవటం ద్వారా పార్లమెంటు ఉభయ సభలలోనూ తన మెజారిటీని కాపాడుకోవటం, తద్వారా భారత రాజ్యాంగాన్ని 'హిందూ రాష్ట్ర' నిర్మాణం దిశగా, సెక్యులర్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా సెక్యులర్ వ్యవస్థకు వ్యతిరేకంగా సవరణలు త్వరత్వరగా తేవటమే లక్ష్యం. రాజ్యసభలో తన బలాధిక్యానికే గుజరాత్‌లో సహితం బీజేపీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది.

'రాజ్యాంగ సవరణాధికారాన్ని ప్రజలకు దఖలు చేసినప్పుడు, అదే రాజ్యాంగం కింద ఏర్పడిన పార్లమెంట్‌కు (లేదా లెజిస్లేచర్) సంక్రమించిన సవరణాధికారం కన్నా ప్రజల అధికారమే ఎక్కువ అని మరవరాదు. పార్లమెంట్ ఉభయ సభలు లోక్‌సభ, రాజ్యసభలలో మూడింట రెండొంతుల మంది సభ్యులు ఈ దేశంలోని మెజారిటీ ప్రజా బాహుళ్యానికి ప్రాతినిధ్యం వహిస్తారని భావించరాదు. మన ఎన్నికల వ్యవస్థ చట్రం ఎలా తయారైందంటే పార్లమెంట్‌లోని ఆ రెండు సభల సభ్యులలో ఏ సభ నుంచి అయినా మూడింట రెండొంతులకు మించిన సభ్యులను మైనారిటీ ఓటర్లు కూడా ఎన్నుకోవచ్చు. అలాంటిదీ వ్యవస్థ. అందువల్ల యూనియన్ (కేంద్రం), రాష్ట్రాల తరపున వినవస్తున్న వాదన ఏమిటంటే– పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఈ దేశంలోని మొత్తం ప్రజల తరపున మాట్లాడే హక్కు ఉంది అని! కానీ ఈ వాదన అంగీకారయోగ్యమైనది కాదు. అందువల్ల చెల్లదు గాక, చెల్లదు'


– సుప్రీం కోర్టు న్యాయమూర్తులు హెగ్డే, గ్రోవర్
(1973లో మెజారిటీ బెంచ్ తరపున మాట్లాడిన సందర్భంలో)

దేశ ప్రజలందరి తరపున పార్లమెంట్ మాట్లాడుతున్నదన్న అభిప్రాయాన్ని కూడా ఈ న్యాయమూర్తులు ఇరువురు అదే సందర్భంలో ప్రశ్నించారు. ఈ మధ్య తరుచుగా 125 కోట్ల మంది దేశ ప్రజల తరపున అంటూ ప్రధాని నరేంద్ర మోదీ వకాల్తా పుచ్చుకున్నట్టు మాట్లాడుతున్నారు. ప్రజా బాహుళ్యాన్ని, ముఖ్యంగా పేద తరగతి వారిని ఇబ్బందుల పాల్జేసిన పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా మోదీ ఒక ప్రకటన చేశారు. 'నన్ను చంపుతారని తెలుసు. అయినా దేశ ప్రజల క్షేమం కోసమే నోట్ల రద్దును తలపెట్టాను' అని ఆయన ముందస్తు ప్రచార బాణం వదిలారు. కానీ ప్రజానీకం ప్రధాని పట్ల గౌరవ భావంతో ఆయన చిరంజీవిగా ఉండాలని కోరుకోవడం వేరు. పాలకుల అనాలోచిత చర్య మూలంగా తమ ఆర్థిక పరిస్థితికి వాటిల్లే కష్టనష్టాల గురించి ప్రజలు బాధను వ్యక్తం చేయడం వేరు. కానీ నగదు చేతిలో ఆడక, బ్యాంకులు, ఏటీఎంలు లావాదేవీలు జరుపుకోవడానికి సహకరించని ఫలితంగా గంటల తరబడి మండుటెండలో బారులు తీరి ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 125. వీరంతా మోదీ పదే పదే ఉటంకించే 125 కోట్ల జనాభాలోని వారే. నోట్ల రద్దుతో తలెత్తిన అనిశ్చిత స్థితి నేటికీ కొనసాగుతూనే ఉందని ఆర్థిక నిపుణులే కాదు, పలు వ్యవస్థలు, సంస్థల వారు కూడా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. గోరు చుట్టు మీద రోకటి పోటులా మళ్లీ వస్తుసేవల చట్టం పేరుతో ఆచరణలోకి తెచ్చిన జీఎస్టీ కూడా ఆర్థిక రంగ దుస్థితికి తోడైందని మరచిపోరాదు. ఈ మేరకు రిజర్వు బ్యాంక్ మాజీ అధిపతులు, మోదీ విశ్వసించే పెద్ద పెద్ద కంపెనీల వారు, కార్పొరేట్ సంస్థలు కూడా గొణుక్కుంటున్నాయి. దీనిని మోదీ గమనిస్తున్నట్టు లేదు. అన్నిటికీ మించి ఈ విషయంలోనూ జీఎస్టీ ప్రవేశానికి ముందున్న ధరల పరిస్థితిని తలదన్నుతూ సామాన్య ప్రజల నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు ప్రజల గూబలను పగలగొడుతున్నాయి. కానీ జీఎస్టీతో ధరలు తగ్గిపోయాయని భావిస్తూ దేశంలోని 125 కోట్ల మంది కూడా దానిని హర్షిస్తున్నారని మరొక ప్రకటనలో ఆత్మ సంతృప్తిని వెల్లడిస్తున్నారు మోదీ.

బిహార్ పరిణామాలు చెప్పే పాఠం

ఏమైనా మన పార్లమెంటరీ వ్యవస్థ నడుస్తున్న తీరును గురించి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇద్దరూ వ్యంగ్యంగా వ్యక్తం చేసిన ఆవేదనను ప్రతి రాజకీయవేత్త, పాలకుడు గమనించవలసిన తరుణం వచ్చింది. అంతేకాదు, మన

రెండో మాట



పార్లమెంటరీ వ్యవస్థనీ, ఆ పేరుతోనే నడుస్తున్న రాజకీయాల తీరును గురించి, ఈ రాజకీయాల మీద ఆధారపడి అంతా సవ్యంగానే ఉందని భ్రమలలో ఓలలాడే రాజకీయ పార్టీల గురించి ప్రజలు, సామాజిక కార్యకర్తలు కూడా పునరాలోచించుకోవలసిన తరుణం వచ్చింది. గతంలో కన్నా కాంగ్రెస్, బీజేపీల ఆధ్వర్యంలో నడుస్తున్న మిత్ర కూటములలో ఆయారామ్ గయారామ్‌ల సంఖ్య పెరిగింది. రాజకీయ పక్షాలన్నీ కనీస నైతిక విలువలు లేనివిగా మిగిలాయి. బిహార్ పరిణామాలు దీనికి తాజా ఉదాహరణ. మహా ఐక్య కూటమి (17 పార్టీలు) నాయకునిగా ఎంపికై నిన్నటిదాకా ముఖ్యమంత్రి హోదా అనుభవించిన సెక్యులర్ లిబరల్ నాయకునిగా వెలుగొందిన నితీశ్ పతనం అందులో కనిపిస్తుంది. మఖలో పుట్టి, పుబ్బలో అంతరించే పార్టీల మధ్య కలయిక ప్రజాస్వామ్య వ్యవస్థల మౌలిక ప్రయోజనాలకే చేటు అని మరోసారి రుజువైంది. ఈ కూటమిని కేవలం అధికార తాపత్రయంతో ఎలాంటి నైతిక విలువల ప్రమేయం లేకుండా బీజేపీ నడుపుతోంది. కనీసం వాజ్‌పేయి లాంటి నాయక ప్రధానమంత్రులు కూడా వెరపుకొద్దీ వెనక్కి తగ్గి, కొడిగట్టబోతున్న కొన్ని విలువలనైనా కాపాడ్డానికి ప్రయత్నించిన ఉదాహరణ కూడా జ్ఞప్తికి రానీకుండా– వరసబెట్టి ప్రతిపక్షం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల్ని నేటి మోదీ, అమిత్ షాల నాయకత్వంలో ఉన్న బీజేపీ–ఆరెస్సెస్ పాలనా వ్యవస్థ ఎలాంటి వెరపు లేకుండా కూలదోసే ఎజెండాను చేపట్టింది. అందుకోసం ఈశాన్య భారతం నుంచి, ఉత్తర భారత రాష్ట్రాలతో మిగిలిన రాష్ట్రాల నుంచి ఇటు దక్షిణ భారతంలోని కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి, తూర్పు భారతంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలకు కూడా ఎసరుపెట్టి, కూల్చి, సమయం వచ్చినప్పుడు బీజేపీ ప్రభుత్వాల్ని ఏర్పాటు చేస్తేగానీ మోదీ–అమిత్‌షా వర్గం తృప్తిపడేలా లేదు.

బహుశా ఈ విపరిణామాలను గమనించే కాబోలు ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకుడు ఆనంద్ సహాయ్ (31–7–17) ఇలా వ్యాఖ్యానించాడు: ''పాట్నాలో తన ప్రభుత్వాన్ని తానే కూల్చివేసుకునేందుకూ, బిహార్‌లో బీజేపీని మరోసారి బతికించేందుకు గత సంవత్సరం సెప్టెంబర్ నుంచే మోదీతో కలసి 'కుర్సీ' కుమార్ కుట్ర పన్నుతూనే వచ్చాడు. 2014కి ముందు పరిస్థితులు వేరు. అంతకుముందు గుజరాత్‌లో భారీ స్థాయిలో ముస్లిం మైనారిటీలపై మూకుమ్మడి హత్యలు జరిగాయి. ఆ తరువాత అది సమసిపోయింది. 2014 ఎన్నికల్లో మోదీ ప్రధాని అయ్యారు. కనుక గుజరాత్ పాత గాథ ముగిసిన తరువాతనే నితీశ్ కుమార్ తన సహజ మిత్రులైన బీజేపీ వర్గం వైపు మరోసారి మొగ్గిపోయారు'.

ప్రజా విశ్వాసం ముఖ్యం

ఎన్నికలముందు పాలకపక్షం, లేదా ప్రతిపక్షాలు కుదుర్చుకునే పొత్తులు, ఎన్నికల తర్వాత నిలవనప్పుడు, అది ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లే. అలాంటప్పుడు అవి తిరిగి ప్రజల నుంచి తాజాగా అనుమతి పొందాల్సిందే. ఎందుకంటే, అధికారంలోకి రావడానికి ఏర్పరచుకున్న పొత్తు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పొత్తులో చీలికలవల్ల ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసినట్టే పరిగణించాలి లేదా ఎన్నికలైన తర్వాత ప్రజల నుంచి తిరిగి మాండేట్ పొందాలే గానీ పదవులకు అంటకాగకూడదు. ఈ నియమాలకు ఈ నైతికపరమైన కట్టుబాట్లకు పార్టీలను, అభ్యర్థులను శాసించే చట్టాలు లేకపోవడమే సామాన్య ప్రజలకు ఒక సవాలుగా మారింది. అంతేగాదు, మాట నిలకడలేని, ఇచ్చిన హామీలకు కట్టుబడని ప్రతినిధిని శాసనకర్తగా కొనసాగకుండా వెనక్కి పిలిపించే (రీకాల్) హక్కు ప్రజా ప్రాతినిధ్య చట్టంలో లేనందున కూడా ఈ ఆయారాం–గయారాంల నాటకానికి తెరపడడం లేదు. బహుశా ఈ విపరిణామాలవల్లనే బీజేపీ–ఆరెస్సెస్ కూటమిలో అటూఇటుగా 'హిందుత్వ' ముద్రతో కొనసాగుతున్న దాని అనుయాయి శివసేన సహితం 'నేటి రాజకీయాలు నైతిక విలువలకు, ఆదర్శాలకు అంకితమైనవి కావు. ప్రధాని పదవికి ప్రతిపక్షాల తరపున దీటైన అభ్యర్థిగా భావిస్తున్న నితీశ్ కుమార్‌ను ప్రధాని మోదీ గుంజేశాడని' రాసింది. గతంలో బీజేపీ–ఎన్డీఏ పొత్తుకు 'బకెట్ తన్నేసి'నప్పుడు మోదీపైన నితీశ్ చల్లిన బురదను మరచిపోకూడదని ఇదే శివసేన పేర్కొనడం విశేషం.

రాజ్యసభలో బలం కోసమే!

మోదీ–అమిత్ షాల కాంబినేషన్‌లో జరుగుతున్న అసలు కుట్ర.. రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్యను పెంచుకోవటం ద్వారా పార్లమెంటు ఉభయ సభలలోనూ తన మెజారిటీని కాపాడుకోవటం, తద్వారా భారత రాజ్యాంగాన్ని 'హిందూ రాష్ట్ర' నిర్మాణం దిశగా, సెక్యులర్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా సెక్యులర్ వ్యవస్థకు వ్యతిరేకంగా సవరణలు త్వరత్వరగా తేవటమే లక్ష్యం. రాజ్యసభలో తన బలాధిక్యానికే గుజరాత్‌లో సహితం బీజేపీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. గుజరాత్‌లో అధికార పక్షం క్రిమినల్ రాజకీయాల దృష్ట్యా కాంగ్రెస్ చేసిన ఫిర్యాదుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తక్షణం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, కుటుంబాలకు సెక్యూరిటీ కల్పించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. చివరికి గుజరాత్ కాంగ్రెస్ తన శాసనసభ్యుల్ని భద్రత కోసం రాజ్యసభ ఎన్నికలకు (ఆగస్టు 9) ముందే బెంగళూరులోని ఒక ప్రైవేట్ రిసార్ట్‌కు తరలించవలసి వచ్చింది. మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు దాదాపు ప్రతీ రాష్ట్రంలోనూ అలజడులు, అశాంతికి వివిధ రూపాల్లో కారణమవుతోందన్న అభిప్రాయం ప్రజల్లో పాతుకుపోయింది. కాంగ్రెస్‌లో ఫిరాయింపుల్ని ప్రోత్సహించి, ఎరువు తెచ్చుకున్న ఆ బలంతో గుజరాత్ నుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీనీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షానూ రాజ్యసభ బరిలోకి దించింది. బీజేపీ దేశాధికార పగ్గాలు చేపట్టిన మొదటి రెండేళ్లలోనే మత ప్రాతిపదికన పై కొందరి పౌరసత్వ హక్కుల్ని కుదించేయడానికి 2016లోనే రాజ్యాంగానికి బ్రూట్ మెజారిటీతో సవరణ బిల్లు తెచ్చింది.

దేశ విభజన తర్వాత భారతదేశంలోని మైనారిటీల కుటుంబాలకు పరస్పర ఒప్పందాల ప్రకారం వారసత్వంగా సంక్రమించిన ఆస్తిపాస్తులను మైనారిటీల కుటుంబాలకు దక్కకుండా ఉండేలా 2016లోనే మరొక రాజ్యాంగ సవరణను కేంద్రం తెచ్చింది. అన్నిటికన్నా– రాజ్యాంగం ప్రియాంబుల్ నుంచి 'సెక్యులర్, సోషలిస్టు, ప్రజాతంత్ర రిపబ్లిక్' నిర్వచనాన్నే ఎత్తివేయాలని వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలోనే ఒక ప్రయత్నం జరిగింది. ఈ వ్యాసం ప్రారంభంలో సుప్రీం న్యాయమూర్తులిద్దరూ చెప్పినట్టు కొలది వందలమంది పార్లమెంటు సభ్యుల గొంతు, లేదా పార్టీ బ్రూట్ మెజారిటీ 125 కోట్లమంది దేశ ప్రజల నిజమైన వాణిగా భావించి పాలకులు భ్రమించరాదు!

abkprasad2006@yahoo.co.in

భావాలపై ఆంక్షల ఆమ్లవర్షం

మోదీ నోట్ల రద్దును అమర్త్యసేన్ వ్యతిరేకించారు. భారత్‌కు ఏం కావాలో సేన్‌కంటే తనకే అర్థమైందంటూ మోదీ.. తనతో ఒక తార్కిక చర్చలోకి దిగారు. మోదీ పేరు చెబుతున్న సెన్సార్ వాళ్ళు ఈ తర్క సంప్రదాయానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు?



సామాన్య కిరణ్

ప్రఖ్యాత బెంగాలీ దర్శకుడు సుమన్ ఘోష్, నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ మీద ఒక డాక్యుమెంటరీ తీశారు. ఈ డాక్యుమెంటరీలో ఆవు, గుజరాత్, హిందుత్వ వంటి పదాలను తొలగించాలని సెన్సార్ బోర్డు చైర్మన్ పహ్లాజ్ నిహలాని ఆదేశించడం వివాదాస్పదం అయ్యింది. సుమన్ ఘోష్ దర్శకుడు మాత్రమే కాదు.. ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్ కూడా. సుమన్ ఘోష్ ఇంతకు ముందు తీసిన చిత్రాలకు జాతీయ అవార్డులు వచ్చాయి, అంతర్జాతీయ గుర్తింపు కూడా లభించింది. ఆయన ఇటీవల తీసిన సినిమా 'కాదంబరి'. ఇది టాగోర్, కాదంబరి జీవితాలలోకి ఒక సున్నిత ప్రయాణం.

అమర్త్యసేన్ మీద సుమన్ ఘోష్ తీసిన డాక్యుమెంటరీ పేరు ''ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్''. ఇదే పేరుతో అమర్త్యసేన్ ఒక వ్యాసాల సంకలనాన్ని ప్రచురించారు.. కటుతర పరిశోధన నుంచి వెలువడిన ఈ పుస్తకంలో... ప్రాచీన కాలం నుంచి ఇప్పటి వరకు భారతీయులు తర్కం ద్వారా తమను తాము ఎలా మెరుగు పరచుకున్నారో, సుదీర్ఘంగా తర్కించడం అనేది భారతీయుల నరాలలో నిక్షిప్తమై దానిని వారు పారంపర్యంగా ముందు తరాలకు ఎలా అందిస్తూ వస్తున్నారో వివరించారు అమర్త్యసేన్.

లింగం, వర్గం, కులం, మతం అని రకరకాలుగా వేరు బంధాలు ఏర్పర్చుకున్నప్పటికీ భారతీయ సమాజంలో కేవలం ఉచ్ఛవర్గ పురుషులు మాత్రమే ఈ తార్కిక చర్చలలో పాలు పంచుకోలేదనీ, మైత్రేయి, గార్గి, ద్రౌపది లాంటి స్త్రీలు అందులో భాగమయ్యారనీ అమర్త్యసేన్ పేర్కొంటూ, మైత్రేయి తన భర్త యాజ్ఞవల్క్యుడితో ''ఎంత సంపద ఉన్నప్పటికీ ఆ సంపద నాకు అమరత్వాన్ని ఇవ్వలేకపోతే దానిని నేనేం చేసుకుంటాను'' అన్న అద్భుతమైన మాటలు తాను సంక్షేమ ఆర్థిక శాస్త్రం వైపుకు నడవటానికి దోహదం చేశాయని అంటారు. అలాగే కులం గురించి జరిగిన తార్కిక చర్చల గురించి చెబుతూ భారత దేశ చరిత్ర పొడుగునా సాగుతూ వచ్చిన కుల వ్యతిరేక ఉద్యమాలు ఛాందసవాదులను తర్కంతోనే ఎదుర్కొన్నాయని అంటారు.

అయితే దర్శకుడు సుమన్ ఘోష్ అమర్త్యసేన్ పైన తీసిన డాక్యుమెంటరీ సెన్సార్ చట్రంలో చిక్కుకున్న ఈ తరుణంలో భారతీయ మేధావులు అమర్త్యసేన్ నిరూపించిన ''ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్'' సంప్రదాయాన్నీ నిలబెడుతూ ఉన్నారా అన్నది ప్రశ్న.

భావజాల ఘర్షణ మనకు ఎప్పుడూ కొత్త కాదు, నిజానికి మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అనే ప్రాథమిక హక్కుకి నేపథ్యం ఈ ఘర్షణే. చరిత్ర పొడవునా ఈ ఘర్షణే సహనపూరితమైన నాగరికతకు పునాది వేసింది. అక్కడవరకూ ఎందుకూ.. మోదీ నోట్ల రద్దు ప్రకటించినప్పుడు అమర్త్యసేన్ దానిని వ్యతిరేకించారు. కొంత విరామం తరువాత మోదీ స్పందిస్తూ, భారతదేశానికి ఏం కావాలో హార్వర్డ్‌కి (అమర్త్యసేన్)

ఆలోచనం



అర్థం కాలేదు కానీ, తనకి అర్థమయిందని, అమర్త్యసేన్‌తో ఒక తర్కపూరిత సంభాషణలోకి దిగారు. మోదీకి ఉన్న అపార ప్రజాదరణకు కారణం ఇదే. విషయం ఏదయినా మోదీ భారతీయ సమాజంతో చర్చించడం, తర్కించడంలో వెనుకబడిలేరు. ఇప్పుడు ఆయన పేరు చెప్పుకుంటున్న సెన్సార్ వాళ్ళు ఈ తర్క సంప్రదాయానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు? ఆలోచనల మీద ఆంక్షల ఆమ్ల వర్షం ఎందుకు కురిపిస్తున్నారు?

అన్నిసార్లూ, అన్నిచోట్లా మేధావులు ప్రజాఉద్యమాల్లో నిర్ద్వంద్వంగా పాల్గొన్నారని చెప్పలేం. తెలుగులో ప్రఖ్యాత మేధో సాహిత్యకారులమని చెప్పుకునే కొంతమందినే తీసుకుంటే వాళ్ళు అమరావతిలో ముక్కారుపంటలు పండే భూమి నగరీకరణ పేరిట బీడుపడబోతుందని చెప్పడం కంటే వెంకయ్య నాయుడు పక్కన ఫొటోలో కనిపించడమే ప్రాముఖ్యంగా భావిస్తూ వస్తున్నారు. బెంగాల్ సాహిత్యకారులు ఇందుకు భిన్నం. వాళ్ళు ఎప్పుడూ ప్రజాపక్షం వహిస్తూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు. అమర్త్యసేన్ అందుకు భిన్నం కాదు. ఇతర ఆర్థికవేత్తల్లా ఆయన ఆర్థిక శాస్త్రంకి పరిమితమై ఉండలేదు. సమాజ సంబంధి అయి ఉంటూ నిరంతరం మిస్సింగ్ వుమన్ అంటూనో, డెవలప్‌మెంట్ యాస్ ఫ్రీడమ్ అంటూనో ప్రజాపక్షం వహిస్తున్నారు.

మనం నైతిక ప్రశ్నలు అడగవలసిన అవసరం ఉన్నది. మనకి ధనికులుగా ఉండే హక్కు ఉన్నదా? ఇంత పేదరికం, అసమానత్వం ఉన్న సమాజంలో అంతా బాగుందన్నట్టు సంతృప్తిగా జీవించే హక్కు మనకి ఉన్నదా? ఈ ప్రశ్నలు మానవ జీవితానికి అసమానత్వం కేంద్రంగా ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి మనలని ప్రేరేపిస్తాయి అంటూ నిరంతరం నిజమైన చలన శీలిగా ఉంటూ వస్తున్న ఈ 83 ఏళ్ళ యువకుడు, చిన్న వయస్సులోనే నోటి క్యాన్సర్ బారిన పడి మృత్యువునుంచి బయటకు వచ్చాడు. చదవడం, చర్చించడం ఇష్టమని చెప్పే ఆయన నూరు పూవులు వికసించనీ, వేయి ఆలోచనలు సంఘర్షించనీ అన్న భావజాలం మన సంప్రదాయంలో అప్రకటితంగా ఉందని చెప్పడానికి తన పుస్తకంలో ప్రయత్నించారు. మోదీ ఆ తర్క సంప్రదాయాన్ని పార్టీలకు అతీతంగా కొనసాగించడానికి ప్రయత్నించాలి. ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్‌పై సెన్సార్ నిబంధనలు మోదీ స్వయంగా పూనుకుని ఎత్తి వేసేలా చూడాలి. అలాగే మేధావులు కూడా డాక్యుమెంటరీపై సెన్సార్ విధించిన నిబంధనల గురించి తప్పక తర్కించాలి.

వ్యాసకర్త ప్రముఖ రచయిత్రి | 91635 69966

ప్రశ్నార్థకం ముంబై వర్సిటీ

సమస్య, వీసీ భవిత ఏమిటి అనేది కాదు, ముంబై వర్సిటీకి ఏ గతి పట్టనుంది, పర్యవసానంగా విద్యార్థుల పరిస్థితి ఏమౌతుంది అనేదే. ముంబై విశ్వవిద్యాలయానికి ''ఒకప్పటి ప్రధాన విశ్వవిద్యాలయం'' ముద్ర పడటానికి వీల్లేదు.

విశ్లేషణ



మహేష్ విజాపృకర్

దేశంలో తొలుత స్థాపించిన మూడు విశ్వవిద్యాలయాలలో ముంబై విశ్వవిద్యాలయం ఒకటి. ముంబై, చెన్నై, కోల్‌కతా విశ్వవిద్యాలయాలు మూడూ 19వ శతాబ్ది మధ్యలో ఒకటి లేదా రెండేళ్లలోనే ఏర్పాటయ్యాయి. కాబట్టి అవి ప్రాచీన విశ్వవిద్యాలయాలు కావడమే కాదు, తర్వాత ఏర్పాటైన మిగతా వాటికి ఆదర్శ నమూనాలు కావాల్సినవి. కానీ ముంబై విశ్వవిద్యాలయం అలా ఎంత మాత్రమూ నిలవలేదు. కాలక్రమేణా అది అధ్వాన స్థితిలో కొట్టుమిట్టాడే దిగా దిగజారింది.

ముంబై విశ్వవిద్యాలయం ఒకప్పుడు తను పెంపొందింపజేసిన గొప్ప ఉన్నత విద్యాప్రమాణాలతో, తీర్చిదిద్దిన గొప్ప ప్రముఖ విద్యార్థులు, దాన్ని నడిపిన గొప్ప వైస్ చాన్స్‌లర్ల జాబితాతో ఖ్యాతిని గాంచింది. నేడది, నిశితంగా పరిశీలించి, నాటి విద్యా సంస్థను పునరావిష్కరించాల్సిన దశకు చేరింది. ఒక సమయంలో, దాని అనుబంధ కళాశాలలు ఎన్ఏఏసీ రేటింగ్స్‌ను సాధించినా, దానికి మాత్రం దక్కని దుస్థితి కూడా ఏర్పడింది.

తాజాగా ఇప్పుడది ఎన్నడూ లేని విధంగా అతలాకుతలం అవుతోంది. 2016–17 విద్యాసంవత్సర పరీక్షా ఫలితాలనన్నిటినీ ఇప్పటికి కూడా ప్రకటించలేని అశక్తతతో అది ఉంది. చాన్స్‌లర్ అయిన గవర్నర్ ఆందోళనకు గురై, జూలై 31ని తుది గడువుగా నిర్దేశించారు కూడా. ఏవో కొన్ని ఫలితాలను ప్రకటించినా అవి విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్న కోర్సులవే. నాలుగు వారాల క్రితం పెట్టిన ఆ తుది గడువులోగా చేయాల్సిన పని ఇంకా చాలా మిగిలి ఉంది.

డిగ్రీ పరీక్షల ఫలితాలు రాకపోవడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. చదువులను మరెక్కడైనా కొనసాగించడానికి తగ్గ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ సమస్య శాసనసభలో కూడా ప్రస్తావనకు వచ్చింది. విశ్వవిద్యాలయం తీరును ప్రభుత్వం అతి సన్నిహితంగా పరిశీలిస్తోంది. ఈ పనిని వేగవంతం చేయడం కోసం పూణే, నాగపూర్ విశ్వవిద్యాలయాల సిబ్బందిని కూడా రప్పించారు. మూడు వర్సిటీల సిలబస్‌లు వేరైనా ఆ సిబ్బందిని ఉపయోగించాల్సి రావడం దానికి చాలా ఇబ్బందికరమైనదిగా మారింది.

ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్షా పత్రాల మూల్యాంకనానికి పరివర్తన చెందిన ఈ ఏడాదే ఇలా ఎన్నడూ జరగని విపరీత జాప్యాలు జరగడం విశేషం. ఆన్‌లైన్ పద్ధతిలో విద్యార్థుల పరీక్షా పత్రాలను స్కానింగ్ చేసి, కంప్యూటర్లకు ఎక్కించడం ద్వారా ఉపాధ్యాయులు ఒక కేంద్రంలో, అంటే క్యాంపస్‌లో జమ కావాల్సిన అవసరం లేకుండానే మూల్యాంకనం



పూర్తవుతుంది. ఈ సాంకేతికతపై ముందే నిర్ణయం తీసుకున్నా, చాలా ఆలస్యంగా ప్రవేశపెట్టడంతో ఈ సంక్షోభం బద్ధలైంది. పరిష్కారమే ఇప్పుడు సమస్య.

కనీసం ఒకటి రెండు పత్రికలైనా వైస్ చాన్స్‌లర్ సంజయ్ దేశ్‌ముఖ్ ఫొటోను ప్రచురించకుండా ప్రస్తుతం రోజు గడవడం లేదు. ఆయన రాజీనామా చేయాలని కనీసం ఒక పూర్వ వైస్‌ఛాన్స్‌లర్ కోరారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు కూడా ఇప్పుడు అదే కోరుతున్నారు. ఇక ఆయన ఆ పదవిలో కొనసాగాలో లేదో నిర్ణయించాల్సినది వైస్ చాన్సలర్‌గా ఆయనకున్న విశేష అధికారమో లేక దేశ్‌ముఖ్ సొంత విజ్ఞతో మాత్రమే.

అయితే, ముంబై విశ్వవిద్యాలయం, ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడమనే ఈ సంక్షోభంలోకి హఠాత్తుగా పడిపోలేదు. కనీసం గత 15 ఏళ్లుగా సమస్యలు తలెత్తుతుండటంతో ఈ స్థితికి దిగజారిపోతూ వస్తోంది. వాటిలో ఒకటి ప్రశ్నా పత్రాలు లీక్ కావడం. మరొకటి, ఒక వీసీ రాజన్ వేలూకర్ విద్యార్హతలపై ప్రశ్నలు తలెత్తడం. కఠినమైన ఎంపిక క్రమంగా రూపొందించినదని చెప్పే పద్ధతిలో నియమితులైన వారు ఆయన. పలు ఉన్నత స్థానాలు ఖాళీగా పడి ఉండటం మరో సమస్య.

నేడు ఎంపీగా ఉన్న ఒక వీసీ బాలచంద్ర ముంగేకర్ దుబాయ్‌లో కావాల్సినంత పార్కింగ్ స్థలం ఉన్నది కాబట్టి అక్కడ ముంబై విశ్వవిద్యాలయపు విదేశీ కేంద్రాన్ని ఒకదాన్ని ఏర్పాటు చేయటానికి ప్రణాళికను రూపొందించారు. దాన్ని మీడియా వెలుగులోకి తేవడంతో అది ఆగిపోయింది. ముంబై విశ్వవిద్యాలయం నిర్వహణ తీరును చూస్తే.. అందులో తుగ్లక్ పాలన అంశ ఉన్నదని ఎవరికైనా అనిపించవచ్చు. క్యాంపస్‌లోని కళాశాలలకే తగినన్ని సదుపాయాలు లేని స్థితిలో వేలూకర్ ఒక పెద్ద సభా మందిరం (కన్వెన్షన్ సెంటర్) కావాలన్నారు.

సమస్య, దేశ్‌ముఖ్ భవిత ఏమిటి అనేది కాదు, ఈ యూనివర్సిటీకి ఏ గతి పట్టనుంది, తత్పర్యవసానంగా విద్యార్థుల పరిస్థితి ఏమౌతుంది అనేదే. ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు ఎక్కడికక్కడ పుట్టుకురావడానికి ముందే మహారాష్ట్రలో ఉన్నత విద్యావకాశాలు చాలా ఎక్కువగా ఉండేవి. ముంబై వర్సిటీకి ''ఒకప్పటి ప్రధాన విశ్వవిద్యాలయం'' ముద్ర పడటానికి వీల్లేదు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : mvijapurkar@gmail.com



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్

ప్రతి ఇంటికీ వైఎస్సార్‌సీపీ

▶ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. అందరమూ కలసికట్టుగా కష్టపడదామని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకుందామని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వైయస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. పార్టీ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, పార్టీని మరింత పటిష్ట పరచుకోవాలని జగన్ పిలుపునిచ్చారు. పార్టీని ఇంటింటికీ చేర్చేందుకు, కోటి కుటుంబాలకు చేరువయ్యేందుకు ఈ సమావేశంలో 60 రోజుల విస్తృత ప్రచారానికి ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం 'నవరత్నాల సభలు', 'వైయస్ఆర్ కుటుంబం', 'విజయ శంఖారావం' అనే మూడు కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఈ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఆ కార్యక్రమాల వివరాలను పార్టీ సీనియర్ నేత, ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో వివరించారు. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, వారి బృందం కూడా ఈ సమావేశంలో పాల్గొని టెక్నికల్ ఇన్‌పుట్స్ ఇచ్చారు.

నవరత్నాల సభలు (ఆగస్టు 11 నుంచి 29 వరకు)..

ఇటీవల వైయస్ఆర్ సీపీ ప్లీనరీలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆగస్టు 11 నుంచి 29వ తేదీ వరకు నవరత్నాల సభలు నిర్వహించనున్నారు. గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లోని సభ్యులు, ముఖ్యనాయకులు ఈ ప్లీనరీలో పాల్గొంటారు. వీళ్లకు ఇటీవల ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాలను వివరించడమే కాక కరపత్రాలను పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అన్ని కుటుంబాలను కలుస్తారు, వారి సాదక బాధకాలు తెలుసుకొంటారు.

వైయస్ఆర్ కుటుంబం (సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 2 వరకు)...

నవరత్నాల సభల అనంతరం పార్టీ నాయకులు, పోలింగ్ బూత్ స్థాయి నాయకులు, శిక్షణ ఇచ్చిన బూత్ స్థాయి కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరిస్తారు. వారికి ఓ సెల్ నంబర్ ఇస్తారు. ఆ కుటుంబ సభ్యుడు నేరుగా నేను పార్టీ సభ్యుడిగా చేరతానని అంగీకరించి పార్టీ నాయకులు ఇచ్చిన నంబర్‌కు మిస్స్‌డ్ కాల్ ఇస్తే వారికి వైయస్ జగన్ వాయిస్ కాల్ ద్వారా సమాధానం ఇస్తారు. వాయిస్ రిప్లై ఇవ్వడంతోపాటు, వివరాలు సేకరిస్తారు. వెంటనే వారిని వైయస్ఆర్ కుటుంబంలోకి ఆహ్వానిస్తారు. (ఈ కార్యక్రమం వైయస్ఆర్ కుటుంబం పేరుతో జరుగుతుంది.) అటు తర్వాత వెంటనే పార్టీ నాయకులు వారిని సంప్రదించి సభ్యత్వం ఇస్తారు. పార్టీ సభ్యత్వ రుసుం ఉండదు. పార్టీ సభ్యులందరికీ నేరుగా పోలింగ్ బూత్ నాయకులు అందుబాటులో ఉంటారు. ఇందులో భాగంగానే నవరత్నాల కరపత్రాలు కూడా ప్రతి ఇంటికి అందజేస్తారు. గతంలో ఇచ్చిన ప్రజాబ్యాలెట్ పేపర్ కూడా మరోసారి ఇచ్చి చంద్రబాబు పాలనకు మార్కులు వేయిస్తారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విపులంగా తెలియజేస్తారు. సభ్యత్వం పొందిన వారి ఇంటికి పార్టీ స్టిక్కర్ అతికిస్తారు. ఈ కార్యక్రమం అంతా సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతుంది.

విజయ శంఖారావం (అక్టోబర్ 2 నుంచి 25 వరకు)..

నవరత్నాల సభలు, వైయస్ఆర్ కుటుంబం(సభ్యత్వం) పూర్తయిన వెంటనే అక్టోబర్ 2 నుంచి 25వ తేదీ వరకు విజయ శంఖారావం కార్యక్రమాలు చేపడతారు. జిల్లా స్థాయి బూత్ కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం జరుగుతుంది. వైఎస్ జగన్ పాదయాత్రకు ముందే శంఖారావం పూరిస్తారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 నుంచి 25 వరకు నిర్వహిస్తారు.

పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేద్దాం..

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మూడు కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ ప్రశాంత్ కిషోర్‌టీమ్‌లోని సభ్యుడు ఉంటారని ఉమ్మారెడ్డి తెలిపారు. వారి సలహాలు, సూచనలు ఇస్తారని ఆయన వివరించారు. వారి సంప్రదింపులు కూడా ఇందులో ఉంటాయన్నారు. ఈ 60 రోజులు ఈ మూడు కార్యక్రమాలు విజయవంతంగా చేసేందుకు ప్రశాంత్ కిషోర్ బృందం సహకరిస్తుందని ఆయన చెప్పారు.

యాగాలు అభిమానులవే...

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి యాగాలూ చేయటం లేదని ఉమ్మారెడ్డి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అభిమానులు చేసుకొంటున్నారేమోనని అన్నారు. పవన్ కల్యాణ్ అంశంపై ప్రత్యేక కామెంట్లు ఏమీలేవన్నారు. ప్రశాంత్ అంశం గురించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు... ఇళ్లు నిర్మించేటప్పుడు ఆర్కిటెక్చర్ ఉంటారు. అంటే ఇల్లంతా ఆర్కిటెక్చర్ చెప్పినట్లుగా కడతారా అని ప్రశ్నించారు.

ఆనందంగా కన్పించిన పార్టీ నాయకులు..

ఈ విస్తృతస్థాయి సమావేశానికి 13 జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. దీంతో రావి నారాయణ రెడ్డి ఆడిటోరియం కోలాహలంగా కన్పించింది. సమావేశం ముగించుకొని బయటకు వచ్చిన నాయకుల ముఖాల్లో ఆనందం, ఉత్సాహం కన్పించింది. సమావేశం ముగించుకొని బయటకు వచ్చిన పలువురు నాయకులు 2019 ఎన్నికలకు అవసరమైతే ప్రాణాలైనా ఒడ్డుతామని, వైయస్ఆర్ సీపీని అధికారంలోకి తెచ్చేవరకు నిద్రపోమని చెప్పటం విశేషం.

కష్టపడదాం.. జయం మనదే

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

'కింది స్థాయి నుంచి పై దాకా అందరమూ కష్టపడదాం... పార్టీని వచ్చే ఎన్నికల్లో (2019) గెలిపిద్దాం... అనవసరంగా అపోహలొద్దు... కలిసికట్టుగా ముందుకెళదాం...' అని పార్టీ విస్తృత సమావేశంలో ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, సీనియర్ నేతలు, పరిశీలకుల విస్తృతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన జగన్ ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. సంస్థాగతంగా పార్టీ పటిష్టత, వచ్చే ఎన్నికలను ఎదుర్కోవాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారని తెలిసింది. పార్టీ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఇంటింటికీ వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ చేరువ కావాలని కార్యకర్తలకు, నేతలకు పిలుపునిచ్చారు. ఈ మూడు కార్యక్రమాలు మన పార్టీని మరింత పటిష్టపరచుకోవడానికి, పార్టీని విజయంవైపు నడిపించడానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ''మనల్ని గెలిపించడానికి ప్రశాంత్ కిషోర్ సహాయపడుతున్నారు. గతంలో ఈ రంగంలో మంచి అనుభవం ఉంది కాబట్టే ఆయన సలహాలు తీసుకుంటున్నాం. ఆయన ఒక నిర్మాణాత్మకమైన మార్గాన్ని నిర్దేశిస్తున్నారు. ఏ అవకాశాన్నీ మనం వదులుకోకూడదు. పార్టీ పెట్టి ఏడేళ్లయింది. మనకు అన్ని హంగులూ ఉన్నాయి. గత ఎన్నికల్లో కొన్ని సంస్థాగత లోపాలతో విజయానికి దూరం కావలసి వచ్చింది. అవన్నీ సరిచేసుకోవడం కోసం, మన వ్యూహాన్ని మరింత పదునుపెట్టుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రశాంత్‌కు మంచి సాంకేతిక పరిజ్ఞానం, డేటా అనలిటిక్స్ యంత్రాంగం ఉంది. నేటి ఆధునిక రాజకీయాలలో డేటా, డేటా అనాలసిస్, వ్యూహం చాలా అవసరం. దీనిపై ఎవరికీ ఎలాంటి సందేహాలూ ఉండనవసరం లేదు. ప్రశాంత్ కిషోర్ సేవలు మనకు అవసరం. ఆయనేకాదు ఎవరు ఏం చెప్పినా మనం వినాల్సిందే... ప్రశాంత్ కిషోర్ మనకు చెప్పేది చెబుతారు... అంతిమంగా నిర్ణయం తీసుకునే విజ్ఞత (విజ్డమ్) పార్టీ అధ్యక్షునికే ఉంటుంది...ప్రశాంత్ కిషోర్ పాత్రపై ఎవరికీ అపోహలొద్దు...'' అని జగన్ వివరించారు. పార్టీ వ్యవహారాలలో ప్రశాంత్ కిషోర్ జోక్యంపై కొందరు నేతలు ప్రస్తావించిన సందర్భంగా ఆయన ఈ మేరకు వివరించారని తెలిసింది.

నేను ఆర్కిటెక్ట్‌ను అంతే....!

ప్రశాంత్ కిషోర్

తాను కేవలం ఆర్కిటెక్ట్ లాంటి వాడినేనని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఓ ఇంటి నిర్మాణానికి డిజైన్ ఇచ్చినంత మాత్రాన కట్టుకున్న ఇంటికి ఓనర్ (యజమాని) కట్టుకున్న వారే అవుతారు తప్ప అర్కిటెక్ట్ యజమాని కాడు... ప్రజల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ, పని చేసే విధానం, పార్టీ ఆలోచనలు వీటన్నింటి ఆధారంగా మేం విశ్లేషించి సలహాలు, సూచనలు పార్టీకి అందజేస్తాం. అవి పాటించడంలో విజ్ఞత ప్రదర్శించాల్సింది నాయకత్వమే! అంత మాత్రాన మేం(ప్రశాంత్ కిషోర్) పార్టీని నడిపిస్తున్నామనుకోవడం ఎంత మాత్రం సరికాదు. మీ ఆలోచనలను బట్టి మేం సహాయకులుగా పని చేసే వారమే... వనరులు మీవి, నైపుణ్యం మీది, ఆలోచనలు మీవి, అన్నీ మీవే..... మేం వాటి ఆధారంగా పార్టీని పటిష్టంగా చేయడానికి సలహాలు ఇచ్చే వారమే... ' అని పేర్కొన్నారు.. 'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డే మీ పార్టీకి మూల స్తంభం...ఆయన మరణించి ఇన్నేళ్లయినా ఆయన పాలనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. ఏ ఇంటికి వెళ్లినా వైఎస్సార్ వ్యక్తిత్వాన్ని ఇప్పటికీ స్మరించుకుంటున్నారు. అందుకే 'వైఎస్సార్ కుటుంబం' అనే కార్యక్రమాన్ని మీరు గట్టిగా తీసుకోవాలి. జగన్ వంటి సమర్థవంతమైన నాయకత్వం మీకుంది. నిత్యం ప్రజాపోరాటాలతో ఈ పార్టీని రాటుదేల్చారు. పార్టీ ఇప్పటికే బాగా పదునెక్కింది. దీనిని మరింత మెరుగుపరచడానికే నేను ప్రయత్నిస్తున్నాను. ఇలాంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ లోపాలు, ఆయన చేస్తున్న తప్పిదాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లే వ్యవస్థ త్వరలోనే మీకు అందుబాటులోకి వస్తుంది. జగన్ ఇటీవల ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాలు, ఇతర కార్యక్రమాలు మీడియాతో నిమిత్తం లేకుండా... పార్టీ పరంగా ప్రతి గ్రామానికీ, ఇంటింటికీ తీసుకు వెళ్లే విధంగా మేం అందుబాటులోకి తెస్తాం.'' అని ప్రశాంత్ కిషోర్ పార్టీ నేతలకు వివరించారు.

ఉపాధిపై పాలకులు దృష్టి సారించాలి: జేపీ

అచ్యుతాపురం (యలమంచిలి): పాలకులు రాజకీయ నేతల్లా కుళ్లు, కుతంత్రాలు మాని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పాటుపడాలని లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాశ్ నారాయణ సూచించారు. విశాఖ జిల్లాలోని అచ్యుతాపురం బ్రాండెక్స్ అపెరల్ సిటీని ఆయన సోమవారం సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పాలకులు ఉపాధిపై దృష్టి సారించకుండా కులం, మతాలకు ప్రాధాన్యమిస్తూ కాలం వెళ్లదీస్తున్నారన్నారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. ఇంతఖర్చు అవసరమా అని ప్రశ్నించారు.

గ్రూప్-2 స్క్రీన్‌షాట్లపై సైబర్ కేసు

'సాక్షి'తో ఏపీపీఎస్సీ కార్యదర్శి సాయి ● ఏపీ, తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జులై 15, 16 తేదీల్లో నిర్వహించిన గ్రూప్–2 మెయిన్స్ ఆన్‌లైన్ (కంప్యూటర్ ఆధారిత) పరీక్షలో ప్రశ్నలు లీకయ్యాయంటూ బయటకు వచ్చిన స్క్రీన్‌షాట్ల వ్యవహారంలో సైబర్ కేసు నమోదుకు వీలుగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవీఎస్‌టీ సాయి తెలిపారు. ఈ స్క్రీన్ షాట్లు ఫేక్‌వా? నిజమైనవా? ఎవరు తీశారు? వంటి అంశాలను గుర్తించి సంబంధితులపై, ప్రశ్నలు లీకయ్యాయంటూ దుష్ప్రచారం చేస్తున్న వారిపైనా చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. సోమవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేసేందుకు వీలుగా అటు ఏపీతో పాటు తెలంగాణ పోలీసులకు కూడా ఫిర్యాదు అందించినట్లు వివరించారు. 'గ్రూప్2 మెయిన్స్‌లో విశాఖ గీతం వర్సిటీ పరీక్ష కేంద్రంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇందుకు సంబంధించిన మొత్తం డేటాను రప్పించి పరిశీలిస్తున్నాం. ఆరోజు ఇన్విజిలేటర్లపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని చెప్పారు. పరీక్ష ముగిసిన వారం తర్వాత కొందరు గ్రూప్–2 ప్రశ్నల స్క్రీన్‌షాట్లంటూ ప్రచారం చేశారని, వాటి ఆధారంగా పత్రికల్లో వార్తలు ప్రచురించారని తెలిపారు. ఆధారాలు లేకుండా ప్రచురించిన పత్రికలపై కూడా పోలీసులకు ఫిర్యాదులో చేసినట్లు చెప్పారు. గీతం వర్సిటీ పరీక్ష కేంద్రంలో జరిగిన వ్యవహారంపై కొందరు కోర్టులో కేసు వేశారని, పరీక్ష వాయిదా వేయాలని పేర్కొన్నారని, అయితే ఆ రోజు గీతం వర్సిటీలో జరిగిన వ్యవహారం అంతటినీ డేటాను, సీసీ పుటేజీల సమాచారాన్ని కోర్టుకు సమర్పించామని తెలిపారు. ఆ సెంటర్లో కంప్యూటర్ సిస్టమ్‌లు మధ్యలో ఆగిపోతే ఒక ఏడు మంది అభ్యర్థులు గొడవ చేసి అందరినీ బయటకు తీసుకువెళ్లారని, వారిపై చర్యలు తీసుకుంటామని కార్యదర్శి వివరించారు. మాల్‌ప్రాక్టీస్ జరిగిందనో, కాపీయింగ్ జరిగిందనో నిర్దిష్టమైన ఆధారాలు ఇవ్వకపోతే వేలాది గంటలు రికార్డు అయ్యే సీసీటీవీ పుటేజీలు పరిశీలించడం సాధ్యం కాదన్నారు. ఇటీవల కొందరు కొన్ని వివరాలతో వినతిపత్రం ఇచ్చిన అంశాన్ని ప్రస్తావించగా... తనకెలాంటి వినతిపత్రం అందలేదని, ఛైర్మన్‌కు అందించారేమో తెలియదన్నారు.

నేటి నుంచి కొత్త స్కూళ్లలోకి బదిలీ టీచర్లు

సాక్షి, అమరావతి: బదిలీ అయిన టీచర్లందరూ మంగళవారం నుంచి కొత్త స్కూళ్లలో జాయిన్ కానున్నారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఉత్తర్వులు విడుదల చేశారు. బదిలీ ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం ప్రస్తుతం పనిచేస్తున్న స్కూళ్లనుంచి రిలీవ్ అయ్యారని, వీరంతా మంగళవారం నుంచి కొత్త స్కూళ్లలో విధులు నిర్వహిస్తారని పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఎంఫిల్ పార్ట్-1 ఫలితాలు విడుదల

ప్రీ పీహెచ్‌డీ ఫలితాలు కూడా



ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ తదితరులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఎంఫిల్ పార్ట్ –1, ప్రీ పీహెచ్‌డీ పరీక్ష ఫలితాలను సోమవారం వర్సిటీలో వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. ఫలితాలను www.anu.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు. పరీక్షకు 36 సబ్జెక్టుల నుంచి 869 మంది హాజరు కాగా 758 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆయన వెంట రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబ శివరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య విక్టర్‌బాబు, రీసెర్చ్ సెల్ కో– ఆర్డినేటర్ ఆచార్య రత్నషీలామణి, రీసెర్చ్ సెల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజిరెడ్డి, సూపరింటెండెంట్ సబిత, కంప్యూటర్ సెంటర్ ఇన్‌చార్జి రాధాకృష్ణ తదితరులున్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ వర్సిటీ పరిధిలో పరిశోధనా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఏఎన్‌యూ ఆర్‌సెట్(రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నోటిఫికేషన్ కొద్ది రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

రాజధానికి ఆకర్షణగా ప్రత్యేక కాలువ

పరిపాలనా, న్యాయ నగరాల మీదుగా తవ్వకం

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో అందం, ఆకర్షణ కోసం ప్రత్యేకంగా కాలువ తవ్వడానికి సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోంది. కాలువ ఎలా ఉండాలో ఇప్పటికే ఓ అంచనాకు వచ్చిన అధికారులు దీనికి సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆంగ్ల అక్షరం 'డి' ఆకారంలో ఈ కాలువ నిర్మించనున్నారు. పరిపాలన, న్యాయ నగరాల చుట్టూ దీన్ని ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా నది నుంచి ప్రారంభమైన ఈ కాలువ రెండు నగరాల చుట్టూ తిరిగి మళ్లీ నదిలోనే కలిసేలా ఉంటుంది. నది నుంచి కాలువలోకి నీళ్లు పంపేందుకు పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తారు. కాలువ లోతు, వెడల్పు, ప్రవాహ దిశ, నిరంతరం నీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై సర్వే నిర్వహించనున్నారు. కాలువ మధ్యలో క్రాసింగ్‌లు, బ్రిడ్జిలు, జెట్టీలపైనా అధ్యయనం చేస్తున్నారు. కాలువ రాజధానికి ఆకర్షణగా ఉండడమే కాకుండా రవాణాకు సైతం ఉపయోగపడేలా వినియోగించుకునేలా తవ్వనున్నారు. ఈ పనుల పర్యవేక్షణకు కన్సల్టెన్సీని నియమించనున్నారు.

ఆర్జిత సెలవుగా టెన్త్ స్పాట్ బహిష్కరణ రోజు

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో, జాక్టో పిలుపు మేరకు ఏప్రిల్ 11న టెన్త్ క్లాస్ స్పాట్ వేల్యూషన్ బహిష్కరణలో పాల్గొన్న టీచర్లకు ఆ రోజును క్యాజువల్ లీవుగా పరిగణిస్తూ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఆ రోజును ఉపాధ్యాయుని వ్యక్తిగత ఖాతాలోని క్యాజువల్ సెలవు/స్పెషల్ క్యాజువల్ సెలవుగా మంజూరు చేయాలని పేర్కొన్నారు.

ఉద్యోగులను ఇబ్బంది పెడితే సమ్మెబాట

ఉద్యోగ సంఘాల జేఏసీ

గుంతకల్లు టౌన్: అనుభవం లేని ఉద్యోగులను ఇంటికి పంపాలనే దుర్మార్గపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏపీ ఇరిగేషన్, వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఖలందర్, ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ తాలూకా కార్యదర్శి అమర్‌నాథ్ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం జిల్లా గుంతకల్లులో ఉద్యోగ సంఘాల నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలకే ఉద్యోగులను ఇంటికి పంపేందుకు ముసాయిదా తయారైందని ఆధారాలతో 'సాక్షి' ప్రచురించిన వరుస కథనాలు ప్రభుత్వ ఉద్యోగుల్లో అలజడి సృష్టిస్తున్నాయన్నారు. సర్వీసు రూల్స్‌కు విరుద్ధమైన చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ, ఉద్యోగ కార్మిక సంఘాలంతా ఏకతాటిపైకి వచ్చి సమ్మెబాట పడతామని హెచ్చరించారు.

టీటీడీ పాత నోట్లపై పిటిషన్ కొట్టివేత

సాక్షి, న్యూఢిల్లీ: టీటీడీ వద్ద ఉన్న పాత రూ. 500, రూ. వెయ్యి నోట్లను మార్చుకునే అవకాశం కల్పించాలని కోరుతూ వి.వి.రమణమూర్తి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తాము జోక్యం చేసుకోదగిన అంశమేదీ లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

త్వరలో హిజ్రాల కోసం చట్టం: కేంద్ర మంత్రి రాందాస్

హైదరాబాద్: చీదరింపులు, అవమానాలకు హిజ్రాలు అధైర్య పడవద్దని, అందరిలా చదువుకుని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే సూచించారు. హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సదస్సును సోమవారం కేంద్ర మంత్రి ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 450 మంది హిజ్రాలు ఈ సదస్సుకు హాజరయ్యారు. హిజ్రాల రక్షణకు చట్టం రానుందని, ప్రస్తుతం స్టాండింగ్ కమిటీ వద్ద బిల్లు పరిశీలనలో ఉందని రాందాస్ చెప్పారు. హిజ్రాలను హేలన చేస్తే శిక్షలు తప్పవన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

ఎనిమిది మంది దస్తావేజుఖర్లపై కేసు నమోదు

సుండుపల్లి: వైఎస్సార్ జిల్లా సుండుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన కడప ఏసీబీ అధికారులు దస్తావేజుఖర్ల గదుల్లోనూ సోదాలు చేశారు. వారి వద్ద అదనంగా ఉన్న రూ.66వేలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తి పాముల సుబ్రమణ్యంతోపాటు ఎనిమిది మంది దస్తావేజుఖర్లు కలసి సబ్‌రిజిస్ట్రార్‌కు ముడుపులు అందజేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 8 మంది దస్తావేజుఖర్లు, ఓ ప్రైవేటు వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు.

జాంబీ ఎనర్జీ.. ఇంకెన్నాళ్లు..!



₹1.08 లక్షల కోట్లు
శిలాజ ఇంధనాల విద్యుత్ ఉత్పత్తికి ఏటా సబ్సిడీలు

₹9.02 లక్షల కోట్లు
వీటి ఉద్గారాల వల్ల ప్రజ ఆరోగ్యానికి కలుగుతున్న నష్టం

64.5%
సబ్సిడీలు రద్దు చేస్తే వాయు కాలుష్య అకాల మరణాల్లో తగ్గుదల

2013-2014లో శిలాజ ఇంధనాల(ఫాసిల్ ఫ్యూయెల్స్) ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం భారతదేశం సబ్సిడీగా చెల్లించిన మొత్తం రూ.1.08 లక్షల కోట్లు/ఒక ఏడాదికి.

ఇదే సమయంలో శిలాజ ఇంధనాలను కరిగించడం వల్ల ఆరోగ్యపరంగా ఏటా జరుగుతున్న నష్టం రూ.9.02 లక్షల కోట్లు. సబ్సిడీల కంటే ఇది 8 రెట్లు ఎక్కువ.

రూ.1.08 లక్షల కోట్లు. ఈ మొత్తంతో 37.5 కోట్ల గృహాలకు సోలార్ బల్బులను ఇవ్వవచ్చు. అలాగే 32 వేల మంది వైద్యులకు ఎయిమ్స్‌లో శిక్షణ ఇవ్వవచ్చు. శిలాజ ఇంధన సబ్సిడీలను రద్దు చేసి.. ఆయిల్, బొగ్గు, గ్యాస్‌పై పన్నులను సవరిస్తే.. వాయు కాలుష్యం కారణంగా ఏటా సంభవిస్తున్న 14 లక్షల అకాల మరణాల్లో 64.5 శాతాన్ని తగ్గించవచ్చట.


బ్రస్సెల్స్‌కు హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అలయెన్స్(హీల్) అనే స్వచ్ఛంద సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికలో వెల్లడించిన అంశాలివీ. ప్రభుత్వ సబ్సిడీల వల్ల ప్రజారోగ్యానికి జరుగుతున్న నష్టం గురించి ఈ నివేదిక విశ్లేషించింది. శిలాజ ఇంధనాల ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌నే పరిశోధకులు 'జాంబీ ఎనర్జీ'అంటుంటారు. కోల్, ఆయిల్, గ్యాస్ పరిశ్రమలకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలతో ప్రజారోగ్యానికి నష్టం కలుగుతుండటమే దీనికి కారణం. 2012లో ఇండోర్, అవుట్ డోర్ ఎయిర్ పొల్యూషన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా సంభవించిన మరణాల సంఖ్య 65 లక్షలు. మొత్తం మరణాల్లో ఇది 11.6 శాతం.

సబ్సిడీల ఎత్తివేతపై స్పష్టత లేదు..

2014లో జీ20 దేశాలు శిలాజ ఇంధన కంపెనీలకు సబ్సిడీల కోసం వెచ్చించిన మొత్తం రూ.28.47 లక్షల కోట్లు. ఇదే సమయంలో శిలాజ ఇంధనాల వల్ల తలెత్తుతున్న ఆరోగ్య ఖర్చులు రూ.176.93 లక్షల కోట్లు. సబ్సిడీలకు ఇది ఆరు రెట్లు ఎక్కువ. వాయు కాలుష్యం వల్ల జీ20 దేశాల్లో సంభవిస్తున్న అకాల మరణాలు 32 లక్షలకు పైనే. 2009లో జీ20 దేశాలు శిలాజ ఇంధన సబ్సిడీలను దశలవారీగా తగ్గిస్తామని ప్రకటించాయి. 2016 నాటికి అంటే ఏడేళ్ల తర్వాత కూడా దశలవారీగా సబ్సిడీల ఎత్తివేతపై స్పష్టత రాలేదు. ఇప్పటికీ టీ20 దేశాలు 2013–2015 మధ్య ఏటా రూ.4.60 లక్షల కోట్లను సబ్సిడీలుగా చెల్లిస్తున్నాయి.

బొగ్గు నుంచే 75 శాతం విద్యుత్

2014 నాటికి 75 శాతం దేశ విద్యుత్ అవసరాలను తీర్చేది థర్మల్ పవర్ ప్లాంట్లే. 2016 నాటికి ప్రపంచంలో రెండో అతి పెద్ద థర్మల్ పవర్ ఉత్పత్తిదారు, వినియోగదారు భారతే. ఈ విషయంలో చైనా మొదటి స్థానంలో ఉంది. బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల వల్ల వెలువడే ఉద్గారాల్లో నలుసు పదార్థం(పర్టిక్యులేట్ మ్యాటర్–పీఎం), సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ కీలకం. తలవెంట్రుక కంటే 30 రెట్లు చిన్నగా ఉండే నలుసు పదార్థం(పీఎం 2.5) పీల్చడం వల్ల శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. 2015లో పీఎం 2.5 వల్లే భారత్, చైనాలో 50 శాతం మరణాలు సంభవించాయి. చైనాలో 11,08,100 మంది పీఎం 2.5 వల్ల మృత్యువాత పడ్డారు.



గ్యాస్‌పై ప్రతినెలా రూ.4 వడ్డింపు

లోక్‌సభలో కేంద్రం వెల్లడి



న్యూఢిల్లీ: సబ్సిడీపై అందించే వంట గ్యాస్ (ఎల్పీజీ) సిలిండర్ల ధరలను ఇక నుంచి ప్రతి నెలా పెంచనున్నట్లు కేంద్రం ప్రకటించింది. నెలకు రూ.4 చొప్పున పెంచాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు వెల్లడించింది. వచ్చే మార్చి కల్లా ఎల్పీజీపై అన్ని సబ్సిడీలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. '14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్‌పై నెలకు రూ.2 చొప్పున (వ్యాట్ కాకుండా) పెంచాలని ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం కంపెనీలను ప్రభుత్వం గతంలోనే ఆదేశించింది. ఆ ప్రకారం గతేడాది జూలై నుంచి ఎల్పీజీ సిలిండర్ ధర ప్రతినెలా రూ.2 పెరుగుతూ వస్తోంది. ఇప్పుడు ఆ పెంపు మొత్తాన్ని ప్రభుత్వం రూ.4కు పెంచింది. జూన్ 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. సబ్సిడీని పూర్తిగా తొలగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని లోక్‌సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. సబ్సిడీ పూర్తిగా తొలగిపోయే వరకు లేదా మార్చి 2018 వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు గ్యాస్ సిలిండర్లపై ప్రతినెలా రూ.4 పెంపు కొనసాగుతుందని ప్రధాన్ స్పష్టం చేశారు. ఇతర సబ్సిడీ సిలిండర్ల (5 కిలోల) ధర పెంపును ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయన్నారు. ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ ధర ప్రస్తుతం రూ.477.46 గా ఉంది. అదే గతేడాది జూన్‌లో రూ.419.18గా ఉంది. దేశవ్యాప్తంగా సబ్సిడీ గ్యాస్ పొందుతున్న వినియోగదారులు 18.11 కోట్ల మందికిపైగా ఉన్నారు. అందులో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద గత ఏడాది కాలంగా కనెక్షన్లు పొందిన 2.5 కోట్ల మంది మహిళలు కూడా ఉన్నారు. వీరుకాక మరో 2.66 కోట్ల మంది సబ్సిడీయేతర గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. మరోవైపు కేంద్రం నిర్ణయాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా వ్యతిరేకించారు.

12న మానవ చరిత్రలోనే భారీ ఉల్కాపాతం

న్యూఢిల్లీ: మానవ చరిత్రలోనే అత్యంత భారీ ఉల్కాపాతం ఈ నెల 12 రాత్రి కనువిందు చేయనుందని ఖగోళ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఆ రోజు రాత్రి కూడా పగలు వలె కనిపిస్తుందని పేర్కొన్నారు. దాదాపుగా గంటకు 100 వరకు ఉల్కలు నేలరాలతాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. జీవితంలో ఒక్కసారి మాత్రమే ఇలాంటి దృశ్యాలను చూడగలమని అంటున్నారు. 109పీ/స్విఫ్ట్–టట్టెల్ అనే తోకచుక్క నుంచి ఈ ఉల్కలు రాలుతాయని చెప్పారు. ప్రతి ఏడాది జూలై మధ్య నుంచి ఆగస్టు చివరి వరకు ఉల్కలు రాలుతాయనీ, ఆగస్టు మధ్యలో ఓ రెండ్రోజులు ఎక్కువ సంఖ్యలో ఉల్కలు భూ వాతావరణంలోకి ప్రవేశిస్తాయని శాస్త్రజ్ఞులు చెప్పారు. భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు ఉల్కల వేగం గంటకు లక్షా ముప్పైవేల మైళ్లు ఉంటుంది. వెంటనే అవి వాతావరణంలోనే మండిపోతాయి కాబట్టి మానవులకు ఏ ప్రమాదమూ ఉండదు.

పార్టీ అధ్యక్షుడిగా తప్పుకోను

మనస్ఫూర్తిగా, సంతోషంగా పనిచేస్తున్నా: అమిత్ షా



లక్నో: పార్టీ అధ్యక్షుడి పదవి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని బీజేపీ చీఫ్ అమిత్ షా స్పష్టం చేశారు. మూడ్రోజుల పర్యటనకు లక్నోకు వచ్చిన అమిత్ షా.. కేంద్ర మంత్రి పదవి కోసమే తను రాజ్యసభకు వెళ్తున్నట్లు వస్తున్న వార్తలను ఖండించారు. 'రాజ్యసభకు ఎంపికైనంత మాత్రాన పార్టీ అధ్యక్ష స్థానానికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు. పార్టీ అధ్యక్ష పదవి ఓ ముఖ్యమైన బాధ్యత. నేను దాన్ని మనస్ఫూర్తిగా, సంతోషంగా నిర్వహిస్తున్నా. ప్రభుత్వంలో చేరే ఆలోచన లేదు. అని షా వెల్లడించారు. 'వివాద రహిత, అత్యంత ప్రముఖ ప్రధానిగా మోదీ నిలిచారు. మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కారణంగా.. వచ్చే ఎన్నికల్లోనూ 2014 కన్నా ఎక్కువ సీట్లు సంపాదించి అధికారం కొనసాగిస్తాం. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో మా పార్టీ అధికారంలో ఉంది' అని అన్నారు. మన్మోహన్ ప్రభుత్వంలో ఆయన మినహా ప్రతి మంత్రీ తనను తాను ప్రధానిగానే భావించారన్నారు. యూపీఏ హయాంలో పదేళ్లలో 12 లక్షల కోట్ల స్కాంలు జరిగాయని.. మూడేళ్ల ఎన్డీయే పాలనలో ఒక్క అవినీతి మరక కూడా లేదని షా పేర్కొన్నారు.

రెండు గంటల్లోనే ఢిల్లీ నుంచి చండీగఢ్‌కు!

న్యూఢిల్లీ: ఢిల్లీ నుంచి చండీగఢ్ మధ్య ప్రయాణ సమయాన్ని రెండు గంటలకు తగ్గించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన సెమీ– హైస్పీడ్ రైలు ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కనున్నట్లు తెలు స్తోంది. అయితే భూసేకరణ కష్టంగా మారడంతో ప్రాజెక్టు పనుల్లో జాప్యం చోటుచేసుకుంది. తాజాగా భూసేకరణకు బదులుగా రైల్వే భూముల్లోనే పట్టాల్లో కొన్ని మార్పులు చేయడం ద్వారా దీనిని అధిగమించవచ్చని అధికారుల బృందం గుర్తించింది. దీనికి సంబంధించి ఫ్రెంచ్ బృందం సమగ్ర వివరాలతో అక్టోబర్‌లో తుది నివేదిక ఇవ్వ నుంది. ఈ ప్రాజెక్టుకు 200 కి.మీ. దూరానికి రూ.10,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ మార్పులతో ఢిల్లీ, చండీగఢ్ మధ్య (245 కి.మీ) ప్రయాణ వ్యవధి రెండు గంటలు కానుంది.

గృహహింస బాధితురాలికి భత్యం ఇవ్వాల్సిందే..

న్యూఢిల్లీ: భర్త నుంచి విడిపోయిన ఓ మహిళ తన తల్లిదండ్రులతో కలసి ఉంటుందనే కారణంతో ప్రత్యేకంగా ఇంటి భత్యం ఇవ్వాల్సిన అవసరం లేదని ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆర్డర్లను సెషన్స్ కోర్టు కొట్టివేసింది. ఆమెకు నెలవారీ ఇంటి భత్యం కింద రూ.12,000 ఇచ్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా అడిషనల్ సెషన్స్ జడ్జి లోకేశ్ కుమార్ శర్మ మెజిస్ట్రీరియల్ కోర్టుకు సూచించారు. భర్త తనను శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేస్తున్నాడనే కారణంతో ఓ మహిళ తన చిన్నారితో కలసి తన తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. గృహ హింస చట్టం కింద తన భర్త నుంచి నెలవారీ భరణాన్ని ఇప్పించాల్సిందిగా ఫిర్యాదు చేసింది.

వర్ణాంధులకు ఎంబీబీఎస్ అవకాశమిస్తారా?



న్యూఢిల్లీ: ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించినా వర్ణ అంధత్వం ఉన్నవారిని ఎంబీబీఎస్ కోర్సులో చేరడానికి అనుమతిస్తారో? లేదో? తెలపాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)ని సుప్రీంకోర్టు కోరింది. వర్ణాంధత్వమున్న వారికి దశాబ్దాలుగా ప్రతికూలంగా ఉన్న విధానాలను ఎత్తేయాలని సుప్రీంకోర్టు నియమించిన కమిటీ సిఫార్సు చేసిన నేపథ్యంలో జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిసఏఎం ఖాన్విల్కర్‌లతో కూడిన ధర్మాసనం వివరణ కోరింది. దృష్టిలోపం ఆధారంగా వివక్ష చూపడం తగదని ఆ కమిటీ పేర్కొంది. విచారణను కోర్టు సెప్టెంబర్ 12కు వాయిదా వేసింది.

నిండు గర్భిణి.. 20 కి.మీ. నడక!

కట్నీ: అంబులెన్సు సదుపాయం లేక ఒక నిండు గర్భిణి 20 కి.మీ. నడచుకుంటూ వెళ్లి రోడ్డుపైనే ప్రసవించగా, ఆ బిడ్డ చనిపోయిన హృదయ విదారక ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. కట్నీ జిల్లా బర్మానీ గ్రామానికి చెందిన బీనా అనే గర్భిణికి సోమవారం పురిటినొప్పులు మొదలవడంతో అంబులెన్సు కోసం ఫోన్ చేసినా రాలేదు. దీంతో 20కి.మీ. దూరంలోని బర్హి పట్టణ ప్రజారోగ్య కేంద్రానికి ఆమె తన భర్తతో కలిసి నడచుకుంటూ వెళ్తుండగా..బర్హికి చేరుకోగానే రోడ్డుపైనే ఆడ బిడ్డను ప్రసవించగా శిశువు మరణించింది. బిడ్డ రోడ్డుపై పడటం వల్లే చనిపోయిందని కుటుంబసభ్యులు చెబుతుండగా, నెలలు నిండకుండా ఏడో మాసంలోనే కాన్పు కావడం వల్లే పాప మరణించిందని వైద్యులు అంటున్నారు.

'ఇంజనీరింగ్' వేతనాలపై నిర్ణయించండి



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో సిబ్బందికి సమయానికి వేతనాలు చెల్లించే అంశానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు, సాంకేతిక విద్య నియంత్రణ సంస్థ ఏఐసీటీఈని ఆదేశించింది. కొన్ని కళాశాలల్లో వేతనాలు చెల్లించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. ఏఐసీటీఈ చట్టానికి లోబడి సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. కేఎం కార్తీక్ అనే వ్యక్తి దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో... ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో వేతనాలను క్రమబద్ధీకరించి, జాతీయ బ్యాంకుల ద్వారా ఎలక్ట్రానిక్ మార్గాల్లో చెల్లించాలని కోరారు.

ఇరాక్ దౌత్య కార్యాలయంపై ఐఎస్ దాడి

కాబుల్: ఐఎస్ ఉగ్రవాదులు అఫ్గానిస్తాన్ కాబుల్‌లోని ఇరాక్ దౌత్య కార్యాలయం లక్ష్యంగా సోమవారం దాడికి పాల్పడ్డారు. కార్యాలయం గేటు బయట ఒకరు తనను తాను పేల్చేసుకున్న తరువాత ముగ్గురు సాయుధులు లోనికి ప్రవేశించారు. దీంతో 4 గంటల పాటు జరిగిన కాల్పుల్లో భద్రతా బలగాలు ముష్కరులను హతమార్చాయి. ఈ దాడిలో ఇద్దరు ఉద్యోగులు చనిపోగా, ఇద్దరు పోలీసులకు గాయాలయ్యాయి.



మరణశిక్ష పడిన దోషిని బహిరంగంగా తుపాకీతో కాల్చిచంపుతున్న దృశ్యం. యెమెన్‌లోని సనా సిటీలో మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి దారుణంగా చంపేసిన 41ఏళ్ల ముహమ్మద్ అల్ మక్రాబీ శరీరంలోకి పోలీసు అధికారి ఇలా తుపాకీగుళ్ల వర్షం కురిపించారు.

'హద్దు' దాటిన చైనా బలగాలు

- నెల రోజుల్లో రెండుసార్లు చొరబాటు
- 800 మీటర్లు భారత భూభాగంలోకి
- అసాధారణమేం కాదు: ఐటీబీపీ

న్యూఢిల్లీ: ఓ వైపు భారత్, చైనాల మధ్య సిక్కింలోని డోక్లాంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే డ్రాగన్ సైనికులు మన భూభాగంలోకి చొరబడటం ఆగటం లేదు. ఉత్తరాఖండ్ చమోలీ జిల్లాలోని బారాహోతి ప్రాంతంలోకి ఈ నెలలోనే వారు రెండు సార్లు చొచ్చుకొచ్చారు. జూలై 15, 25న జరిగిన ఈ సంఘటనలు తాజాగా వెలుగుచూశాయి. అయితే ఇలాంటివి అసాధారణమేమీ కావని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటీబీపీ)అధికారులు పేర్కొన్నారు. జూలై 25న చైనా సైనికులు బారాహోతిలోకి ప్రవేశించి పశువులను మేపుతున్న కాపరులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని బెదిరించినట్లు వెల్లడించారు. బీజింగ్‌లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశానికి భారత ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ బయల్దేరడానికి ఒక రోజు ముందు ఈ సంఘటన జరిగింది. అంతకు ముందు జూలై 15న కూడా చైనా దళాలు బారాహోతిలోకి చొరబడ్డాయి.



రెండు సందర్భాల్లోనూ సుమారు 15–20 మంది చైనా సైనికులు భారత భూభాగంలో 800 మీటర్ల లోపలికి వచ్చారని అయితే భారత్ నుంచి నిరసన వ్యక్తం కావడంతో రెండు గంటల తరువాత వారు వెనుదిరిగారని అధికారులు చెప్పారు. గతంలోనూ ఇలాంటివి జరిగాయని, వీటికి అంత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. ఇరు దేశాల మధ్య ఉన్న వాస్తవాధీన రేఖపై స్పష్టత లేకపోవడం వల్లే చొరబాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. 'చైనా బలగాలు భారత భూభాగంలోకి వచ్చి వెళ్లడం చాలా ఏళ్లుగా జరుగుతోంది. ఇవి సాధారణం కాకపోయినా అంత అసాధారణమైతే కాదు' అని ఐటీబీపీ సీనియర్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. డోక్లాం నుంచి దృష్టి మరల్చడానికే చైనా ఇతర ప్రాంతాల్లోకి చొరబడుతోందన్న వాదనను తోసిపుచ్చలేమని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



బారాహోతి... మిలిటరీ రహితం

పచ్చిక బీడు ప్రాంతమైన 80 చదరపు కిలోమీటర్ల బారాహోతి ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు సుమారు 140 కి.మీల దూరంలో ఉంది. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లతో కూడిన 'మిడిల్ సెక్టార్'లోని మూడు పోస్టుల్లో ఇదీ ఒకటి. భారత్, చైనా సరిహద్దు రేఖ అయిన మెక్‌మోహన్ రేఖ బారాహోతి గుండా పోతుంది. ఈ ప్రాంతాన్ని మిలిటరీ రహిత ప్రాంతంగా ప్రకటించడంతో ఇక్కడ ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు(ఐటీబీపీ) ఆయుధాలు లేకుండా మఫ్టీలోనే గస్తీ కాస్తున్నారు. 1958లో భారత్, చైనాలు బారాహోతిని వివాదాస్పద ప్రాంతంగా ప్రకటిస్తూ ఇరు దేశాల్లో ఎవరూ కూడా తమ బలగాలను అక్కడ మోహరించరాదని నిర్ణయించాయి. అయితే 1962 యుద్ధం తరువాత ఐటీబీపీ జవాన్లు ఆయుధాలు తమ వెంట తీసుకెళ్లడానికి అనుమతించినా, వాటి వాడకంపై కఠిన నిబంధనలు విధించారు. తుపాకులను నేలకు దించే ఉంచాలని సూచించారు. సరిహద్దు వివాద పరిష్కారం కోసం జరిగిన చర్చల్లో భాగంగా జవాన్లు అసలు ఆయుధాలే తీసుకెళ్లకుండా ఉండటానికి భారత్ 2000 జూన్‌లో అంగీకరించింది. సరిహద్దు గ్రామాల నుంచి భారత పశువుల కాపర్లు, పొరుగున ఉన్న టిబెట్ ప్రజలు తమ పశువులను మేపడానికి బారాహోతి పచ్చిక బయళ్లకు తీసుకొస్తారు.

హిందుస్తాన్.. 'లించిస్తాన్' కాకూడదు!

- లోక్‌సభలో విపక్షాల ఆందోళన
- గోరక్ష దాడులు, గుజరాత్ పరిణామాలపై నిరసన



న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం కూడా గోరక్ష దాడులు, గుజరాత్ రాజకీయాలపై విపక్షాల నిరసనలతో దద్దరిల్లాయి. అధికార, విపక్షాల తీవ్ర వాదోపవాదాలతో పలుసార్లు వాయిదాపడ్డాయి. లోక్‌సభలో జరిగిన చర్చల్లో గోరక్ష దాడులను దాదాపు అన్ని పార్టీలూ ఖండించాయి. దాడులకు పాల్పడుతున్నవారిని బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్, తృణమూల్, లెఫ్ట్, ఎంఐఎం తదితర పార్టీలు ఆరోపించాయి. 'మతం, గోరక్షణ పేరిట దాడులు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మొదలయ్యాయి. హిందుస్తాన్.. లించిస్తాన్(కొట్టి చంపే స్థలం) కాకూడదు. ఈ ప్రభుత్వ దళితులు, మైనారిటీలు, మహిళలకు వ్యతిరేకం. వారే ఎక్కువగా మూకదాడులకు గురవుతున్నారు. ఈ దాడులకు తాను వ్యతిరేకమంటున్న ప్రధాని..వాటి నిరోధానికి ఏ చర్యలు తీసుకున్నారు?' అని కాంగ్రెస్ నేత ఖర్గే ప్రశ్నించారు. విపక్షాల ఆరోపణలపై బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ, '2014లో కేరళలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మతహింస ఎక్కువగా జరిగింది. ఈ విషయంలో 2015లో ఉత్తర ప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. తర్వాత స్థానాల్లో తెలంగాణ, కర్ణాటక ఉన్నాయి. 2016లో ఎస్సీలపై దాడుల్లో యూపీ తొలిస్థానంలో, తర్వాత స్థానాల్లో బిహార్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి' అని తెలిపారు. మోదీ అధికారంలోకి వచ్చాక అవినీతి లేకపోవడంతో విపక్షాలు చేసేదేమీ లేక మూకదాడులపై చర్చిస్తున్నాయని రిజిజు అన్నారు.

రాజ్యసభలో ప్రభుత్వానికి చేదు అనుభవం

- వెనుకబడిన తరగతుల కమిషన్ బిల్లుపై విపక్షాల సవరణలకు ఆమోదం

న్యూఢిల్లీ: జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై సోమవారం రాజ్యసభలో గంటన్నరపాటు హైడ్రామా నడిచింది. బిల్లులోని మూడో క్లాజుకు విపక్షాలు తెచ్చిన నాలుగు సవరణలను సభ ఆమోదించడంతో ప్రభుత్వానికి చేదు అనుభవం ఎదురైంది. తర్వాత 123వ రాజ్యాంగ సవరణ బిల్లు –2017ను భారీ మార్పుతో మూడో క్లాజును తొలగించి ఆమోదించారు. ఈ క్లాజు కమిషన్ రాజ్యాంగం, అధికారాలకు సంబంధించిన 338బీ అనే కొత్త నిబంధన చేర్పుతో ముడిపడినది. అధికారపక్షానికి తగిన సంఖ్యా బలం లేని సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ కావాల్సిన ఈ సవరణ బిల్లును ఓటింగ్‌కు పెట్టగా.. కాంగ్రెస్ సభ్యులు ఈ క్లాజుకు సవరణలను ప్రతిపాదించారు. వీటిని 74–52 ఓట్ల తేడాతో ఆమోదించారు. అయితే బిల్లు ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం కావడంతో ప్రతిష్టంభన నెలకొంది. సవరణను ఆమోదించడంతో ఇక వెనక్కి వెళ్లేది లేదని డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ స్పష్టం చేశారు. తర్వాత మూడో క్లాజును తొలగించి ఓటింగ్ నిర్వహించగా బిల్లు 124–0 ఓట్ల మెజారిటీతో ఆమోదం పొందింది. ఈ సవరణ బిల్లును లోక్‌సభకు పంపుతారు.

మోదీని మించిన నేత లేడు!

- ప్రధానిపై బిహార్ సీఎం నితీశ్ ప్రశంసలు
- గత్యంతరం లేకే మహాకూటమితో తెగదెంపులు



పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రధాని మోదీని ఆకాశానికెత్తేశారు. మోదీతో పోటీపడగల సత్తా ఉన్న నాయకుడెవరూ లేరని ఉద్ఘాటించారు. గత్యంతరం లేకే మహాకూటమి నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. కూటమికి స్వస్తి చెప్పిన తరువాత ఎట్టకేలకు ఆయన ఈ అంశంపై మౌనం వీడారు. ఇంకా అందులోనే కొనసాగితే అవినీతికి మద్దతునిచ్చినట్టవుతుందని, వేరే మార్గం లేకే తెగదెంపులు చేసుకోవాల్సి వచ్చిందని సోమవారం ఇక్కడ జరిగిన విలేకరుల నితీశ్ చెప్పారు. ఇటీవలే మహాకూటమి నుంచి బయటకు వచ్చిన ఆయన ఎన్డీఏతో కలసి బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 'లాలూ, ఆయన కుటుంబంపై అవినీతి ఆరోపణలతో సీబీఐ కేసులు నమోదు చేసింది. దీనిపై సరైన సమాధానం చెప్పాలని మాత్రమే వారిని కోరాను. వివరణ ఇవ్వకపోగా సీబీఐ అధికారివా... లేక పోలీసువా అంటూ నన్ను పరిహసించారు. అవినీతిని సహించనని చెప్పే నేను ఈ పరిస్థితుల్లో చూస్తూ ఎలా కూర్చోగలను'అని నితీశ్ ప్రశ్నించారు. వారి వద్ద కచ్చితమైన సమాధానం లేదని తనకిప్పుడు అనిపిస్తోందన్నారు. ప్రజాస్వామ్య కూటమిని విచ్ఛిన్నం చేయడంపై ఆయన స్పందించారు. వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకోవడమే ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ముందుగా ఇచ్చిన మాటకు కట్టుబడి జేడీయూ కాంగ్రెస్ తదితర పార్టీల అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీకే జేడీయూ మద్దతునిస్తుందని నితీశ్ స్పష్టం చేశారు.

నితీశ్‌పై పిటిషన్: క్రిమినల్ కేసుల వివరాలను నితీశ్ ఎన్నికల సంఘానికి తెలియజేయనందున ఆయన శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది పిటిషన్ వేశారు. 1991నాటి కాంగ్రెస్ నేత సీతారాం సింగ్ హత్య కేసులో నితీశ్ నిందితుడిగా ఉన్నారన్నారు.

ప్రజలు ఆ కూటమికి ఓటేయలేదు: శరద్‌యాదవ్

న్యూఢిల్లీ: 2015 ఎన్నికల్లో జేడీయూ–బీజేపీ కూటమికి ప్రజలు ఓటేయలేదని జేడీయూ అగ్రనేత శరద్‌యాదవ్ స్పష్టం చేశారు. మహాకూటమి విడిపోవడం దురదృష్టకరమని, విచారించాల్సిన అంశమని పార్లమెంటు వెలుపల వ్యాఖ్యానించారు. జేడీయూ–బీజేపీతో జతకట్టిన తరువాత ఆయన కాంగ్రెస్ తదితర ప్రతిపక్ష పార్టీల అగ్ర నాయకులను కలిశారు. దీంతో శరద్‌యాదవ్.. నితీశ్‌తో దోస్తీకి స్వస్తి చెబుతున్నారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే శరద్ అభిప్రాయాన్ని పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో నితీశ్ ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు భిన్నాభిప్రాయాలుంటాయన్నారు. బిహార్ జేడీయూ శాఖ నిర్ణయం మేరకే బీజేపీతో జతకట్టామని ఆయన తెలిపారు. రాష్ట్రపతిగా కోవింద్‌కు మద్దతునివ్వాలన్న జేడీయూ నిర్ణయాన్నీ శరద్‌యాదవ్ వ్యతిరేకించారన్నారు.

అబ్బాసీని వెంటాడుతున్న అవినీతి కేసు



ఇస్లామాబాద్: పాకిస్తాన్ తాత్కాలిక ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న షాహిద్ ఖాకన్ అబ్బాసీని అవినీతి కేసు వెంటాడుతోంది. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సోదరుడు, పంజాబ్ ముఖ్యమంత్రి షెహబాజ్ షరీఫ్ పార్లమెంట్‌కు పోటీ చేసి ప్రధాని పదవిని చేపట్టే వరకు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా కొనసాగుతారు. ఇలాంటి సమయంలో అబ్బాసీని పాకిస్తాన్ నేషనల్ అకౌంటబిలిటి బ్యూరో దాఖలు చేసిన ఒక అవినీతి కేసు వెంటాడుతోంది. లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ దిగుమతి కాంట్రాక్టులో రూ. 22 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ 2015, జూలై 29న ఎన్ఏబీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ దశలో ఉంది.

తదుపరి టార్గెట్.. తమిళనాడు!

- రాష్ట్రంపై పట్టుకు బీజేపీ ప్రయత్నం
- రాజకీయ శూన్యతను అనుకూలంగా మార్చుకునే ప్రణాళిక
- రజనీకాంత్ ఇమేజ్‌పై బీజేపీ ఆశలు
- ద్రవిడ పార్టీల అడ్డాలో కమల వికాసం అంత సులభమా?





సాక్షి నేషనల్ డెస్క్

ఉత్తరాదిన కొనసాగుతున్న కమల వికాసాన్ని దక్షిణాదికీ విస్తరించాలని కృతనిశ్చయంతో పనిచేస్తున్న బీజేపీ అధిష్టానం.. తెలుగురాష్ట్రాలతోపాటుగా తమిళనాడుపైనా ప్రత్యేక దృష్టిపెట్టింది. అందుకే తమిళగడ్డపై జరుగుతున్న ప్రతి రాజకీయ కదలికలోనూ తన ముద్ర ఉండేలా చూసుకుంటోంది. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్మారకం ప్రారంభోత్సవం కోసం రామేశ్వరం వెళ్లిన ప్రధాని మోదీ.. తన ప్రసంగంలో జయలలితను గుర్తుచేసుకోవటం, అమ్మలేని లోటు స్పష్టంగా కనబడుతోందని చెప్పటం తమిళనాడుపై బీజేపీ ఆసక్తిని స్పష్టం చేసింది. జయలలిత కన్నుమూశాక ఎనిమిది నెలల్లో మూడుసార్లు తమిళనాడు వచ్చిన మోదీ.. ఎప్పుడూ అమ్మ గురించి ఇంతలా ప్రస్తావించలేదు. కానీ, ఈసారి జయ, తమిళ ప్రజలపై ఇంతప్రేమను గుప్పించటం, తమిళనాట రాజకీయ గందరగోళాన్ని ప్రస్తావించటం కూడా మోదీ భవిష్యత్ ప్రణాళికలకు సంకేతాలే. బిహార్‌లో ప్రతిష్టాత్మకంగా ఏర్పడిన మహాకూటమిని విజయవంతంగా విచ్ఛిన్నం చేసి జేడీయూని తనవైపు తిప్పుకున్న కాషాయ దళం.. దక్షిణాదిన ద్రవిడ రాష్ట్రం తమిళనాడులో పార్టీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తోంది.

ఏఐఏడీఎంకేలో చీలికలే..

నిజానికి తమిళనాట రాజకీయాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. జయ మరణం తర్వాత ఏఐఏడీఎంకేలో ఆధిపత్యపోరు చీలికలు విపక్షాలు తమ పనిని చక్కబెట్టుకోవటంలో అపారమైన అవకాశాలు కల్పిస్తున్నాయి. విపక్ష డీఎంకే వేగంగా ఓటు బ్యాంకును పెంచుకుంటోంది. డీఎంకే కార్య నిర్వాహక అధ్యక్షుడు స్టాలిన్ విస్తృత పర్యటనలతో ప్రజాభిమానాన్ని పెంచుకుంటున్నారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 37.8 శాతం ఉన్న డీఎంకే ఓటు ఇప్పుడు 54.6 శాతానికి చేరిందని తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి. అన్నాడీఎంకేలో రెండు కూటముల మధ్య వివాదంతో ప్రభుత్వం పనితీరు కూడా మందగించింది. రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు, అన్నాడీఎంకే పార్టీలో నెలకొన్న నిస్తేజం వల్ల రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ శూన్యతను తనకనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. దీంతో రాష్ట్రంలో కేవలం 2.5 శాతం ఓటు బ్యాంకున్న బీజేపీ తన పరిధిని మరింత విస్తృతపరుచుకోవాలని భావిస్తోంది. కేంద్ర పథకాల వల్ల దేశంలో యువత మోదీ వైపు ఆకర్షితులవుతున్నారని బీజేపీ నేతలు పదే పదే చెబుతున్నారు. మార్పుకు సమయం ఆసన్నమైందని ప్రచారం చేస్తున్నారు. ఇటీవలే కోయంబత్తూరులో జరిగిన ఆరెస్సెస్ అఖిలభారతీయ సమావేశాల్లోనూ తమిళనాట పార్టీ విస్తరణపై చర్చ జరిగినట్లు సమాచారం. జూన్‌లో పార్టీ అధ్యక్షుడు అమిత్ షా కూడా తమిళనాడులో రెండ్రోజులు పర్యటించి పార్టీ విస్తరణకు బీజం వేశారు.

రజనీకాంత్‌పై బీజేపీ నమ్మకం

బీజేపీ జాతీయ నాయకత్వం, ఆరెస్సెస్ విస్తృతంగా ప్రయత్నిస్తున్నప్పటికీ రాష్ట్రంలో పార్టీని ముందుండి నడిపే సమర్థుడైన నేత లేకపోవటం బీజేపీకి పెద్ద అవరోధంగా మారింది. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఇమేజీని పార్టీ విస్తరణకు వాడుకోవాలనుకుంటోంది. రజనీ సొంతంగా పార్టీ పెట్టినా బీజేపీకి అనుబంధంగానే ఆ పార్టీ ఉంటుందని ఆరెస్సెస్ సిద్ధాంతకర్త, రజనీ సన్నిహితుడు గురుమూర్తి చెప్పటం గమనార్హం. ద్రవిడ పార్టీలు పాతుకుపోయిన తమిళనాడులో చొచ్చుకుపోవటం బీజేపీకి అంత సులువేం కాదు. దీనికి తోడు హిందీ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నచోట.. ఉత్తరాది పార్టీగా ముద్ర ఉన్న బీజేపీకి అనుకూల వాతావరణం ఉండదు. అందుకే బీజేపీ ఆచితూచి అడుగులు వేస్తోంది. అన్నాడీఎంకేలో చీలికను అడ్డంపెట్టుకుని రాష్ట్ర వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం చేసుకుంటోంది. వీలున్నపుడల్లా తన పార్టీ విస్తృతిని పెంచుకోవాలని యత్నిస్తోంది.



పోలవరం అంచనా వ్యయం రూ.60,431 కోట్లకు..

▶ మొదటి పేజీ తరువాయి

నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికే అప్పగించిన సమయంలో.. కేవలం నీటిపారుదల విభాగానికి అయ్యే ఖర్చును మాత్రమే చెల్లిస్తామని కేంద్రం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు నీటిపారుదల విభాగానికి తాజా అంచనాల మేరకు రూ.48,231.74 కోట్లు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించనుంది. జల విద్యుదుత్పత్తి కేంద్రం అంచనా వ్యయం రూ.4,956.39 కోట్లకు పెంచుతూ జెన్‌కో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తాగునీటి విభాగానికి అయ్యే వ్యయాన్ని మాత్రం యథాతథంగా రూ.2,986.86 కోట్లుగానే ఉంచారు. పోలవరం పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపును ఇచ్చేందుకు కేంద్రం నిరాకరించిన నేపథ్యంలో ఆ పన్ను కింద రూ.4,256.20 కోట్ల భారం పడుతుంది. వీటన్నింటినీ కలిపితే పోలవరం అంచనా వ్యయం రూ.60,431.19 కోట్లకు చేరుకుంది.

2013–14 ఎస్ఎస్ఆర్ ప్రకారం ప్రతిపాదనలు

ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు చేతికి వచ్చిన తదుపరి రోజే.. అంటే సెప్టెంబర్ 8, 2016న పోలవరం హెడ్ వర్క్స్(ప్రధాన పనులు) అంచనా వ్యయాన్ని రూ.4,054 కోట్ల నుంచి రూ.5,535.41 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం పెంచేసింది. ఆ తర్వాత ఎడమ కాలువ అంచనా వ్యయాన్ని రూ.1,954.74 కోట్ల నుంచి రూ.3,645.15 కోట్లకు, కుడి కాలువ అంచనా వ్యయాన్ని రూ.2,240.69 కోట్ల నుంచి రూ.4,375.77 కోట్లకు పెంచుతూ డిసెంబర్ 6, 2016న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మూడు ఉత్తర్వులను 2015–16 ఎస్ఎస్ఆర్ ఆధారంగా జారీ చేయడం గమనార్హం. అయితే భూసేకరణ చట్టం–2013 ప్రకారం భూమిని సేకరించడంతో పాటు నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ అమలుచేయాల్సిన నేపథ్యంలో మరోసారి అంచనా వ్యయాన్ని సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏప్రిల్ 1, 2014 నుంచి ప్రాజెక్టుకు అయ్యే వ్యయాన్ని మాత్రమే ఇస్తామని కేంద్రం ప్రకటించడాన్ని పరిగణనలోకి తీసుకుని.. 2013–14 ఎస్ఎస్ఆర్ ప్రకారం అంచనా వ్యయాన్ని సవరిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించింది. ఆ మేరకు నీటిపారుదల విభాగం (హెడ్ వర్క్స్, కుడి, ఎడమ కాలువ పనులు.. భూసేకరణ, సహాయ పునరావాసం)కు రూ.48,231.74 కోట్లతో సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. భూసేకరణ, పునరావాస వ్యయాన్ని రూ.3,486.83 కోట్ల నుంచి ఏకంగా రూ.32,529.40 కోట్లకు పెంచేసింది.

లోపాలను ఎత్తిచూపిన పీపీఏ

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 1,61,857.01 ఎకరాల భూమిని సేకరించాలి. ఇప్పటికే రూ.4,115.34 కోట్లను పరిహారంగా చెల్లించి 97,269.58 ఎకరాలను సేకరించారు. ఇందులో పోలవరం రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే భూమికి ఎకరం రూ.లక్ష నుంచి రూ.9 లక్షల వరకు పరిహారంగా చెల్లించారు. కుడి కాలువ భూసేకరణలో కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లిలో ఎకరానికి రూ.52.90 లక్షల చొప్పున, పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలంలో ఎకరా రూ.44.90 లక్షల చొప్పున.. ఎడమ కాలువ భూసేకరణలో తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం ఆరెంపూడిలో ఎకరానికి రూ.18 లక్షల చొప్పున పరిహారం చెల్లించి భూసేకరణ చేయడంపై పీపీఏ అభ్యంతరం వ్యక్తంచేసింది. భూసేకరణకు సహకరించకుండా, కుడి కాలువ పనులకు అడ్డుతగులుతూ 2006లో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రైతులకు ఒకలా మిగతా రైతులకు మరోలా పరిహారాన్ని చెల్లించడాన్ని ఎత్తిచూపింది. మిగిలిపోయిన 62,455.33 ఎకరాల భూమికి రూ.7,331.11 కోట్లు అవసరమవుతాయని ఏ ప్రాతిపదికన అంచనా వేశారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టులో మునిగిపోయే 371 గ్రామాలకు చెందిన 1,01,532 కుటుంబాలకు సహాయ, పునరావాస ప్యాకేజీ అమలుకు రూ.20,678.05 కోట్లు అవసరమని పంపిన ప్రతిపాదనలపైనా అనుమానం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సర్కార్ ఇచ్చిన వివరణలపై సంతృప్తి చెందని పీపీఏ.. సవరించిన అంచనాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనుంది.

'2013 చట్టం ప్రకారం పునరావాసం కల్పించడం లేదు'

సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులకు 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం కల్పించడం లేదని బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొన్ని కుటుంబాలకు మాత్రమే నామమాత్రంగా పరిహారం చెల్లించారని, కొందరికి మాత్రమే ఇళ్లు కట్టించారని, భూమికి భూమి ఇవ్వలేదని, ఉపాధి కల్పించలేదని బాధితులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ అమితావరాయ్‌తో కూడిన ధర్మాసనం హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులతో జత చేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కొలిన్ గోన్‌సాల్వేస్, శ్రావణ్‌కుమార్ విన్నవించగా పెండింగ్‌లో ఉన్న కేసులో ఇంప్లీడ్ పిటిషన్ వేసుకోవచ్చని, అయితే ఆ మేరకు ఉత్తర్వులు ఇవ్వబోమని పేర్కొంది.

ఉప ఎన్నిక వస్తే గానీ ముస్లింలు గుర్తుకు రాలేదా?

సీఎంకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ముస్తఫా ప్రశ్న



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక వస్తే గానీ ముస్లింలు గుర్తుకు రాలేదా అని సీఎం చంద్రబాబును వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ముస్తఫా ప్రశ్నించారు. హడావుడిగా ముస్లింలకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులిస్తున్న చంద్రబాబు.. మూడేళ్లయినా ముస్లింలకు మంత్రి పదవి ఎందుకివ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కర్నూలు జిల్లా నంద్యాలలో మీడియాతో మాట్లాడారు. నంద్యాలలో ముస్లింలు అధికంగా ఉన్నందునే.. వారి ఓట్ల కోసం ఫరూక్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారని విమర్శించారు. అలాగే మంత్రివర్గంలోకి ముస్లింలను ఎందుకు తీసుకోలేదని ఓ వ్యక్తి అడిగినప్పుడు.. గత ఎన్నికల్లో ముస్లింలెవ్వరూ టీడీపీకి ఓటు వేయలేదని సీఎం చెప్పారన్నారు. వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన ముస్లిం ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్పించుకొని.. చివరికి వారికి మొండిచేయి చూపించారని దుయ్యబట్టారు. నంద్యాలకు చెందిన టీడీపీ కౌన్సిలర్ ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరితే.. ఆయన్ని కిడ్నాప్ చేసి భయపెట్టి తిరిగి టీడీపీలో చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ముస్లిం, మైనార్టీ నాయకుడు ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

'చక్ర' బంధం



- మద్దతివ్వాలని తమ్ముడిని కోరిన శిల్పా మోహన్ రెడ్డి
- కార్యకర్తలతో మాట్లాడి చెబుతానన్న శిల్పా చక్రపాణి
- వైఎస్సార్‌సీపీలోకి వెళదామని కార్యకర్తల మూకుమ్మడి నిర్ణయం
- చక్రపాణి రెడ్డితో వైఎస్సార్‌సీపీ బృందం భేటీ



సోమవారం టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, సీఈసీ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి, పార్టీ నేత పీపీ నాగిరెడ్డి తదితరులు

సాక్షి ప్రతినిధి, కర్నూలు: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డితో ఆయన అన్న శిల్పా మోహన్‌రెడ్డి భేటీ కావడం, తనకు మద్దతు ఇచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరడంతో టీడీపీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీంతో ఇన్ని రోజులుగా కనీసం పలకరించని అధికారపార్టీ నేతలు ఒక్కొక్కరుగా ఆయన ఇంటికి క్యూ కట్టారు. మొదటగా ఫోన్‌లో మాట్లాడేందుకు ఎంపీ సీఎం రమేష్ ప్రయత్నించారు. ఇందుకు చక్రపాణిరెడ్డి నిరాకరించారు. దీంతో హుటాహుటిన బయలుదేరి నంద్యాలకు చేరుకుని ఆయనతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రి కాల్వ శ్రీనివాసులు కూడా చక్రపాణిరెడ్డితో సమావేశమై పార్టీలోనే కొనసాగాలని అభ్యర్థించారు. ఇన్ని రోజులుగా అధికారపార్టీలో కొనసాగుతున్న తనను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని, తన కార్యకర్తలకు శ్రీశైలం నియోజకవర్గంలో అవమానం జరుగుతోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. తన అన్న పార్టీ మారినప్పటికీ తాను మాత్రం పార్టీలో కొనసాగితే కనీసం మంత్రులు ఫోన్ కూడా ఎత్తకుండా అవమానించిన విషయాన్ని ఆయన వారి దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. సీఎంతో నేరుగా మాట్లాడాలని మంత్రులు ఫోన్ కలిపేందుకు ప్రయత్నించగా... చక్రపాణి రెడ్డి సున్నితంగా తిరస్కరించినట్టు తెలిసింది. జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా తొలగించడంతో పాటు మండలి చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి పట్టించుకోకపోవడం, సీఎం పర్యటన సందర్భంగా ఫ్లెక్సీలలో ఆయన ఫొటోలు లేకపోవడం, శ్రీశైలం నియోజకవర్గంలో తన వర్గాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. మరోవైపు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు తమ పార్టీలో చేరాలని చక్రపాణిరెడ్డిని కోరారు. కార్యకర్తలతో సమావేశం అనంతరం నిర్ణయం ప్రకటిస్తానని ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీలో చేరాల్సిందేనని కార్యకర్తలు తేల్చిచెప్పడంతో ఒకటి రెండు రోజుల్లో ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్టు సమాచారం.

సహకరించాలని కోరా: శిల్పా మోహన్ రెడ్డి

నంద్యాల ఉప ఎన్నికల్లో సహకరించాలని తన తమ్ముడు చక్రపాణి రెడ్డిని కోరానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా తమ్ముడితో భేటీ అయ్యానని, వైఎస్సార్‌సీపీలో చేరాలని కూడా కోరానని చెప్పారు. తనకు కొంత సమయం కావాలని, కార్యకర్తలతో మాట్లాడి చెబుతానని అన్నట్టు తెలిపారు. తమ్ముడు కలిస్తే మరింత బలం పెరుగుతుందన్నారు.

నేడు కార్యకర్తలతో సమావేశం

తన భవిష్యత్తు కార్యాచరణపై మంగళవారం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ శిల్పాచక్రపాణిరెడ్డి తెలిపారు. తాను టీడీపీ కోసం ఎంతో కష్టపడినప్పటికీ గత కొద్దికాలంగా తనను అవమానకరంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తాను చెప్పిన ఏ పనినీ చేయొద్దని అధికారులకు చెప్పడం తనను మరింత బాధకు గురిచేసిందన్నారు. కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో చర్చించిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

రాత్రి 10 తర్వాత ఆ మంత్రిగారెక్కడ?

సాక్షి ప్రతినిధి, కర్నూలు: అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి రాత్రి 10 గంటల తర్వాత అకస్మాత్తుగా మాయమవుతున్నారు. అలా వెళ్లకూడదని సెక్యూరిటీ సిబ్బంది చెబుతుంటే... వారు వెళ్లిపోవాల్సిందేనని హుకుం జారీచేసినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటకు తెలిస్తే తమ ఉద్యోగాలు పోతాయని సెక్యూరిటీ సిబ్బంది ఆందోళనకు లోనవుతున్నారు. దీంతో ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు సమాచారం. అయితే, ఇప్పటివరకు ఉన్నతాధికారులు కూడా ఏమీ పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి మంత్రులకు ప్రభుత్వ సెక్యూరిటీ ఉంటుంది. ఎన్నికల సందర్భంగా అధికారిక కార్యక్రమాలకు హాజరు కాకూడదనే నిబంధన ఉంది కానీ సెక్యూరిటీని పక్కన పెట్టాలని ఎక్కడా లేదు. అయితే, నంద్యాల ఉప ఎన్నికల్లో మాత్రం సదరు మంత్రి రాత్రి 10 గంటల తర్వాత ఎవ్వరికీ చెప్పకుండా సెక్యూరిటీ సిబ్బందిని బలవంతంగా పంపించేసి బయటకు వెళ్లడం హాట్‌టాపిక్‌గా మారింది. నంద్యాల ఎన్నికల సందర్భంగా అక్రమ లావాదేవీల వ్యవహారం బయటకు పొక్కకుండా ఉండేందుకే అలా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

దూకుడుగా మంత్రి వ్యవహారం...!

నంద్యాల ఉప ఎన్నికల్లో సదరు మంత్రి చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. భారీగా ప్రలోభాలు, బెదిరింపులకు దిగి అంతా తానై అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ప్రత్యర్థులు ఎవ్వరూ రాకుండా... ఒంటి చేత్తో మొత్తం వ్యవహారాలను చక్కబెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. సహచర మంత్రులను కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎవ్వరు చెప్పినా పట్టించుకోకుండా ఒంటెత్తు పోకడలతో వ్యవహరిస్తున్న సదరు మంత్రి వ్యవహారశైలిపై అధినేతకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునేందుకు ఆయనా జంకుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉద్యోగ సంఘాల నేతల్లారా నోరు విప్పండి

- ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా స్పందించరేం?
- సచివాలయ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బహిరంగ లేఖ

సాక్షి, అమరావతి: ఉద్యోగుల పనితీరు ఆధారంగా 50 ఏళ్లకే బలవంతంగా పదవీ విరమణ చేయించేలా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు 'సాక్షి' వెలుగులోకి తెచ్చి ముసాయిదా జీవోలు, ఫైలు నెంబర్లతో సహా ప్రచురించినా ఉద్యోగ సంఘాల నేతలు స్పందించకపోవటంపై సచివాలయ ఉద్యోగులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ సంఘాల నేతలు నోరు విప్పాలంటూ సచివాలయ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు కె.వెంకటరామిరెడ్డి సోమవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో ఉద్యోగుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసే విధానాలు రూపొందిస్తున్నా ఉద్యోగ సంఘాల నేతలు ఎందుకు నోరు విప్పడం లేదని నిలదీశారు. 'పదవి అడ్డం పెట్టుకుని అక్రమాలు చేశారా? ప్రభుత్వం వాటిని బయటకు తీస్తుందని భయపడుతున్నారా?' అని లేఖలో ప్రశ్నించారు. ప్రభుత్వం ఏం చేసినా తలూపడమే మీ విధానమా? ఉద్యోగులకు ఏదో ఒకటి స్పష్టంగా చెబితే నేతలను నమ్మకుండా వారే పోరాటం చేసుకుంటారని లేఖలో పేర్కొన్నారు. జూలై నుంచి రావాల్సిన డీఏ కూడా కలిపితే మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నా వాటి గురించి నేతలు మాట్లాడటం లేదని లేఖలో విమర్శించారు. పీఆర్సీ బకాయిలు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు.

6 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఆరు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం జిల్లా రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పైలా వెంకటరమణ, వైస్ చైర్మన్‌గా టి.కన్నం నాయుడు, వైఎస్సార్ జిల్లా కడప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇందిరెడ్డి శివారెడ్డి, వైస్ చైర్మన్‌గా గంధం మోహన్ బాబు, మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భూమిరెడ్డి పెద్దిరెడ్డిగారి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా సయ్యద్‌గౌస్ పీర్, తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముత్యాల వీరభద్రరావు, వైస్ చైర్మన్‌గా ఆచంట రాజన్న, అనంతపురం జిల్లా గుత్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కల్వకుర్తి ప్రభాకర్, వైస్ చైర్మన్‌గా దాసరి వెంకటనారాయణ, గుంతకల్ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా గుమ్మనూరు వెంకటేశులు, వైస్ చైర్మన్‌గా మేకల శివయ్య నియమితులయ్యారు. వీరితో పాటు మరో 17 మంది సభ్యులు ఉంటారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఉద్యోగులను వేధిస్తే ఊరుకోం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా
- 50 ఏళ్లకే ఉద్యోగులను ఇంటికి పంపాలన్నది బాబు కుట్ర
- ప్రభుత్వ కుట్రను 'సాక్షి' బయట పెట్టింది
- మేం ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధం
- యనమల బహిరంగ చర్చకు సిద్ధమా?

సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేకి అని, రాష్ట్రంలో ఉద్యోగ వ్యతిరేక పాలన సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే రోజా మండిపడ్డారు. చంద్రబాబు ఏమాత్రం మారలేదని, గతంలో మాదిరిగానే ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. 50 ఏళ్లకే ఉద్యోగులకు ఇంటికి పంపించే కుట్ర జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ఉద్యోగుల జోలికొస్తే వైఎస్సార్‌సీపీ ఊరుకోబోదని హెచ్చరించారు. ఆమె సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఉద్యోగుల ఫెర్ఫార్మెన్సుకు సంబంధించి ఈ నెల 18న మూడు శాఖలకు ఫైల్ పంపించింది వాస్తవమా? కాదా? మంత్రి వద్దకు వచ్చే ఫైల్‌లో క్యాష్ ఉంటేనే సంతకం పెడుతున్నారా? లేక వెనక్కి పంపిస్తున్నారా? ఇటీవల ప్రభుత్వంతో జరిపిన చర్చల అనంతరం ఉద్యోగ సంఘాలు బయటకు వచ్చి మాట్లాడింది అబద్ధమా? యనమల రామకృష్ణుడి శాఖలో తయారవుతున్న ముసాయిదాలు ఆయనకు తెలియకుండానే బయటకు వస్తున్నాయా? మంత్రులకు తెలియకుండానే జీవోలు విడుదల చేశారా? ఈ ప్రశ్నలకు మంత్రి యనమల రామకృష్ణుడు సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కుట్రను 'సాక్షి' బయటపెట్టిందని, తాము ఆధారాలతో సహా నిరూపిస్తామని చెప్పారు. బహిరంగ చర్చకు యనమల సిద్ధమా? అని సవాలు విసిరారు.



ఉద్యోగులు తిరగబడే రోజులొచ్చాయి...

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఉద్యోగులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని రోజా విమర్శించారు. అందుకే ఇక్కడ పనిచేయలేమని ఐఏఎస్‌లు ఢిల్లీకి పరుగులు తీస్తున్నారని చెప్పారు. ఫిట్‌మెంట్ ఇచ్చామని చెప్పడమే తప్ప ఒక్క ఉద్యోగి ఖాతాలోనైనా ఆ డబ్బులు జమ చేశారా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు డీఏ ఇవ్వడం లేదని, పీఆర్సీ బకాయిలు చెల్లించడం లేదని నిప్పులు చెరిగారు. టీడీపీ పాలనలో ఉద్యోగులకు భద్రత కరువైందన్నారు. మహిళా తహశీల్దార్ వనజాక్షిని టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఇసుకలో వేసి కొడితే ఏం చేశారు? ఐపీఎస్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యంను టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే రోడ్డుపై నిల్చోపెడితే ఏం భరోసా ఇచ్చారు? ఎమ్మెల్యే రాధాకృష్ణ ఎస్ఐని బంధిస్తే ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఇప్పుడు 50 సంవత్సరాలకే పదవీ విరమణ, 30 ఏళ్ల సర్వీస్ అంటూ నిబంధనలు పెడుతూ ఉద్యోగులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు తిరగబడే రోజులు వచ్చాయని రోజా హెచ్చరించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ఉద్యోగులను వేధిస్తే తాము ఊరుకోబోమని, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి వారికి అండగా ఉంటారని భరోసానిచ్చారు.

నిజం చెప్పినందుకు బదిలీ బహుమానం

నంద్యాల నుంచి సాక్షి ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ పెద్దల ఆదేశాల మేరకు నంద్యాల ఉప ఎన్నికలో క్షేత్రస్థాయి సమాచారం సేకరించి వాస్తవాలు వెల్లడించిన ఓ హెడ్ కానిస్టేబుల్.. మంత్రి ఆగ్రహానికి గురయ్యారు. ఆపై బదిలీ ఉత్తర్వులను బహుమానంగా అందుకున్నారు. దీనిపై పోలీసు సిబ్బంది ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా చర్చనీయాంశమైన ఈ ఘటన పూర్వపరాలు ఇలావున్నాయి. నియోజకవర్గంలో క్షేత్రస్థాయి సమాచారం కోసం, ఓటర్ల నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు అధికార పార్టీ నిఘా వర్గాలను, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని రంగంలోకి దింపింది. పార్టీల బలాబలాలు, గ్రామస్థాయిలో నాయకుల పరపతి ఇతర వివరాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు అధికార పార్టీ నేతలకు చేరవేయడం వీరి విధి. ఈ నేపథ్యంలోనే స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఒకరు ఇటీవల నియోజకవర్గంలో పరిస్థితిపై ఓ నివేదికను రూపొందించి ప్రభుత్వ పెద్దలకు అందజేశారు. 'ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కన్పిస్తోంది. మరోవైపు విపక్ష వైఎస్సార్‌సీపీపై గతంలో కంటే మరింత ఎక్కువగా ప్రజాభిమానం వెల్లువెత్తుతోంది. ఓటర్లు ఆ పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారు. ఆ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి వ్యక్తిగతంగానూ ఇమేజ్ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ గెలవడం అసాధ్యం..' అని సదరు హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నట్లు సమాచారం. పై అధికారుల సమావేశంలోనూ తాను రూపొందించిన నివేదికలోని అంశాలను ఆయన వివరించినట్లు తెలిసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పడం ఆయన ఉద్యోగానికే ముప్పు తెచ్చిపెట్టింది. వాస్తవాన్ని జీర్ణించుకోలేని జిల్లాకు చెందిన మంత్రి అఖిలప్రియ హెడ్‌కానిస్టేబుల్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేగాక ఆయన్ను వెంటనే బదిలీ చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రెండురోజుల క్రితం ఆ హెడ్ కానిస్టేబుల్‌ను ఆదోనికి బదిలీ చేస్తూ ఉత్తర్వులందాయి.

పోలీసు శాఖలో చర్చ: ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌ను అర్ధాంతరంగా ఆదోనికి బదిలీ చేసిన విషయం పోలీసుశాఖలో దుమారం రేపుతోంది. 'వాస్తవ పరిస్థితిని తెలియజేస్తే సరి చేసుకోవాల్సింది పోయి సమాచారం ఇచ్చినందుకు బదిలీ చేస్తారా?' అంటూ ఎస్‌బీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గన్నవరం.. ఇక అధికారికంగా అంతర్జాతీయం

విమానాశ్రయం (గన్నవరం): గన్నవరం విమానాశ్రయం అంతర్జాతీయ విమానాశ్రయంగా మంగళవారం నుంచి అధికారికంగా పేరు మార్చుకోనుంది. ఇప్పటి వరకు దేశీయ విమానాశ్రయంగా సేవలందించిన ఈ ఎయిర్‌పోర్టును ఆగస్టు 1వ తేదీ నుంచి అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ జూన్ 12వ తేదీన అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. రాజధాని అమరావతి ఎయిర్‌పోర్టుగా గుర్తింపు పొందిన ఈ విమానాశ్రయం నుంచి గత మూడేళ్లుగా ప్రయాణికుల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. దీనికి తగ్గట్లుగా రూ.162 కోట్లతో నిర్మించిన ట్రాన్సిట్ టెర్మినల్‌ను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఈ ఏడాది ప్రారంభంలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. మరో రూ.100 కోట్ల వ్యయంతో రన్‌వే విస్తరణ పనులు చేపట్టారు.

శివశక్తి సంస్థకే మెగ్నీషియం సల్ఫేట్ టెండర్

సాక్షి, అమరావతి: రైతులకు సబ్సిడీపై సరఫరా చేసే మెగ్నీషియం సల్ఫేట్ టెండర్‌ను టీడీపీ గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శి, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుటుంబానికి చెందిన శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూక్ష్మ పోషకాల సరఫరాకు ఏపీ మార్క్‌ఫెడ్ టెండర్లు పిలిచినప్పటికీ మూడు కంపెనీలు మాత్రమే ముందుకు వచ్చాయని, వాటిల్లో శివశక్తిని ఎంపిక చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జీఎస్టీతో కలిపి కిలో రూ.35 , జీఎస్టీ లేకుండా రూ.28కు మెగ్నీషియం సల్ఫేట్‌ను (9.6 ఫోలియర్)ను సరఫరా చేసేందుకు ఏపీ మార్క్‌ఫెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. గత రెండేళ్లుగా ఇదే కంపెనీ బోరాన్, జింక్, ఫెర్రస్ సల్ఫేట్‌ను సరఫరా చేస్తోంది. ఈ ఏడాది జూలై నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సూక్ష్మ పోషకాలను రాయితీపై సరఫరా చేసేందుకు ప్రభుత్వం రూ.33,97,83,000 అదనంగా కేటాయించింది.

నేటి నుంచి స్థిరాస్తి విలువలు పెంపు



సోమవారం రాత్రి 9 గంటల సమయంలో కూడా కిటకిటలాడుతున్న విజయవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



నెల్లూరులో సోమవారం క్రయవిక్రయదారులతో కిక్కిరిసిన రిజిస్ట్రేషన్ కార్యాలయం

▶ మొదటి పేజీ తరువాయి

మార్కెట్ విలువలు 10 శాతం పెరిగాయి. కట్టడాల రిజిస్ట్రేషన్ విలువలను ప్రభుత్వం పది శాతం పెంచింది. మార్కెట్ విలువల సవరణ కమిటీల ఆమోద ముద్రతో పెరిగిన స్థిరాస్తి విలువలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (కార్డు)లో సోమవారం రాత్రి నమోదు చేశారు. మంగళవారం నుంచి పెరిగిన విలువలే వర్తిస్తాయి. పాత మార్కెట్ విలువల అమలుకు సోమవారమే చివరి రోజు కావడంతో స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ల కోసం పెద్ద సంఖ్యలో జనం వచ్చారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలు కిక్కిరిసిపోయాయి. రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ చెల్లించేందుకు వచ్చిన వారితో బ్యాంకులు కూడా కిటకిటలాడాయి.

₹600 కోట్లు	రిజిస్ట్రేషన్ విలువలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఏటా వచ్చే అదనపు రాబడి
ప్రస్తుతం రిజిస్ట్రేషన్ శాఖ వార్షిక రాబడి	₹4,200 కోట్లు

భారీగా రిజిస్ట్రేషన్లు: పాత విలువలతో స్థిరాస్తులు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు చివరిరోజు కొనుగోలుదారులు బారులుతీరారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుందామని భావించిన వారు కూడా ముందుగానే రావటంతో కార్యాలయాలు కళకళలాడాయి. రాష్ట్రంలో రోజుకు సగటున 5వేల రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. అయితే గత వారం రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపు కంటే పెరిగింది. సగటున నిత్యం 11,000 పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. సోమవారం ఒక్కరోజే 13, 525 రిజిస్ట్రేషన్లు జరగటం గమనార్హం.

జవాను మృతిపై అనుమానాలు

- పోస్టుమార్టం రిపోర్టులో 'అన్‌నోన్ కాజ్'గా పేర్కొన్న వైనం
- సైనిక లాంఛనాలు లేకుండానే అంత్యక్రియలు



తండ్రి చితికి నిప్పంటిస్తున్న కుమారుడు

చుండూరు (అమృతలూరు): రాజస్థాన్‌లోని అల్వార్ సరిహద్దులో విధి నిర్వహణలో శనివారం చనిపోయిన గుంటూరు జిల్లా చుండూరు మండల కేంద్రానికి చెందిన సైనికుడు మోదుకూరి నాగరాజు(29) మృతిపై అతడి కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతికి సంబంధించి సైనికోద్యోగులు అందించిన పోస్టుమార్టం రిపోర్టులో 'అన్‌నోన్ కాజ్' అని ఉండడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నాగరాజుకు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరగకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జవాన్ ఎలా చనిపోయాడనే విషయం గురించి డీఎస్పీ రమణమూర్తి సైతం సైనికోద్యోగులను విచారించినా చెప్పకపోవడంతో అనుమానాలు బలపడుతున్నాయి. మరోవైపు జవాన్ భార్య సీతామహాలక్ష్మి భర్త మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయింది. సొమ్మసిల్లి పడిపోయిన ఆమెను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సోమవారం ఉదయం గ్రామంలోని హిందూ శ్మశాన వాటికలో జవాను మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి కుమారుడు శివకుమార్(3) తండ్రి చితికి నిప్పంటించాడు. కాగా, ఆర్మీ ఉద్యోగులు సీతామహాలక్ష్మితో ఒంటరిగా మాట్లాడారు. వారం రోజుల తర్వాత రిపోర్టు పంపిస్తామని చెప్పినట్లు సమాచారం.

మృతికి గల కారణాలు తెలియాలి..

నాగరాజు ఎలా చనిపోయాడో సైనికోద్యోగులను ఎంతసేపు అడిగినా చెప్పలేదు. వచ్చారు. బాడీ దించి వెళ్లిపోయారు. మృతికి గల కారణాలు తెలియాలి.

– మోదుకూరి సోమయ్య, నాగరాజు తండ్రి

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: ఇండియన్ హిస్టరీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

దరఖాస్తు చేశారా?

- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్-బెల్)లో 50 కాంట్రాక్ట్ ఇంజనీర్ పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 2
- ఎక్స్-సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ (ఈసీహెచ్ఎస్)లో ఓఐసీ, మెడికల్ ఆఫీసర్, మెడికల్ అసిస్టెంట్ తదితర 77 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 2
- ఐఐటీ బాంబేలో 6 ప్రాజెక్ట్ రీసెర్చ్ అసోసియేట్, ఎస్పీఎం, ప్రాజెక్ట్ మేనేజర్ పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 2



కాంపిటీటివ్ కౌన్సెలింగ్

బ్యాంక్ పరీక్షలకు సంబంధించి జనరల్ అవేర్‌నెస్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్, డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ విభాగాలకు ఎలా సిద్ధమవాలి? రిఫరెన్స్ పుస్తకాలను తెలపండి?

– ఎస్.అఖిల, హైదరాబాద్.

- పోటీపరీక్షల ఔత్సాహికులకు వివిధ సామాజిక అంశాలపై ఉన్న అవగాహన స్థాయిని పరీక్షించే ఉద్దేశంతో రూపొందించిన విభాగం జనరల్ అవేర్‌నెస్. బ్యాంకింగ్ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను తెలుసుకోవాలి. ఆర్‌బీఐ విధానాలు; బ్యాంకులు, కంపెనీల క్యాప్షన్లు వంటి వాటిపై అవగాహన తప్పనిసరి. వీటితోపాటు జీకేకు సంబంధించి క్రీడలు–విజేతలు, సదస్సులు–ప్రదేశాలు, అవార్డులు–వ్యక్తులు, వార్తల్లో వ్యక్తులకు సంబంధించిన అంశాలను చదవాలి. కంప్యూటర్ నాలెడ్జ్‌కు సంబంధించి ముఖ్యంగా జనరేషన్స్ ఆఫ్ కంప్యూటర్స్, కంప్యూటర్స్ హిస్టరీ, ఫండమెంటల్స్ ఆఫ్ ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన తప్ప



నిసరి.
- స్వీయ ఆలోచన సామర్థ్యంపై ఆధారపడి సమాధానం ఇచ్చే విభాగం రీజనింగ్. విమర్శనాత్మక, తార్కిక విశ్లేషణ, ప్రశ్నలోని ముఖ్య పదాలను గుర్తించే సూక్ష్మ దృష్టి అవసరం. సిరీస్, అనాలజీ, క్లాసిఫికేషన్స్, డైరెక్షన్స్, బ్లడ్ రిలేషన్స్, ఆల్ఫాబెటికల్ ఆర్డర్స్, నంబర్స్‌పై అవగాహన అవసరం. కోడింగ్, డీ కోడింగ్, ర్యాంకింగ్, ఆర్డర్ ఆఫ్ ఎరేంజ్‌మెంట్‌లపై పట్టు సాధించడం కూడా ముఖ్యమే. ఇంగ్లిష్ అక్షర క్రమంలోని అక్షరాల స్థానాల్ని ముందు నుంచి వెనుకకు, వెనుక నుంచి ముందుకు బాగా కంఠస్తం చేయాలి.
- అర్థమెటిక్ అంశాలపై పట్టు సాధించాలి. స్టేట్‌మెంట్ బేస్డ్ ప్రశ్నలు ఎదురవుతాయి. ఇచ్చిన స్టేట్‌మెంట్స్‌లో సరైనదేదో గుర్తించాల్సి ఉంటుంది. దీనికోసం సునిశిత పరిశీలన, గణితంపై ప్రాథమిక అవగాహన, ప్రాథమిక భావనలపై పట్టు ఉండాలి. అర్థమెటిక్ విభాగంలో పర్సంటేజీ, లాభనష్టాలు, జామెట్రీ, మెన్సురేషన్, సింపుల్ ఈక్వేషన్స్‌పై పట్టు సాధించాలి. గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే.. ప్రశ్నల సరళి ఏ విధంగా ఉందో తెలుస్తుంది.

రిఫరెన్స్ బుక్స్

- ఆబ్జెక్టివ్ అర్థమెటిక్ – ఎస్.ఎల్.గులాటీ
- డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ సఫీషియన్సీ – కిరణ్ పబ్లికేషన్స్
- నాన్ వెర్బల్ రీజనింగ్ – ప్రభాత్ జావేద్
- అనలిటికల్ రీజనింగ్ – ఎం.కె.పాండే

సంపూరక రంగులు అంటే..?

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ సైన్స్

రంగుల రకాలు

- **ప్రాథమిక రంగులు:** కాంతి విశ్లేషణలో ఏర్పడిన రంగుల్లో(ఏడు రంగులు) బ్లూ, గ్రీన్, రెడ్‌లను ప్రాథమిక రంగులు అంటారు. ఎందుకంటే ఇవి ఒకదానిపై మరొకటి ఆధారపడకుండా స్వతంత్రంగా ఉంటాయి.
- **గౌణ రంగులు:** ప్రాథమిక రంగుల్లోని రెండు భిన్న రంగులను ఒకదానితో మరొకటి కలిపితే ఏర్పడే ఫలిత రంగునే గౌణ రంగు అంటారు.

నోట్: ఒక ప్రాథమిక రంగు అదేరకమైన మరొక ప్రాథమిక రంగును తన ద్వారా ప్రసారం చేస్తుంది. కానీ, ఒక ప్రాథమిక రంగు తన ద్వారా ప్రయాణిస్తున్న ఇతర ప్రాథమిక, గౌణ రంగులను శోషణం చేసుకుంటుంది. అందువల్ల మన కంటికి ఎలాంటి కాంతీ చేరదు. కాబట్టి ఆ వస్తువు నలుపు రంగులో ఉన్నట్లు కనిపిస్తుంది.


అనువర్తనాలు:
- తెల్లటి సూర్య కిరణాల సమక్షంలో గులాబీ పుష్పం ఎరుపు రంగులో కనిపిస్తుంది. కానీ, ఆకుపచ్చ రంగులోని గాజుపలక గుండా చూస్తే అది నలుపు రంగులో కనిపిస్తుంది.
- ఎరుపు రంగు కళ్లద్దాలు పెట్టుకున్న వ్యక్తి సూర్యోదయ/సూర్యాస్తమయాలను చూస్తే నలుపు రంగులో కనిపిస్తుంది.
- ఆకుపచ్చ రంగు కళ్లద్దాలను పెట్టుకున్న వ్యక్తి సూర్యోదయం లేదా సూర్యాస్తమయాన్ని చూస్తే నలుపు రంగులో కనిపిస్తుంది.
- ఆకుపచ్చ రంగు కళ్లద్దాల గుండా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను చూస్తే అవి ఆకుపచ్చ, నలుపు రంగుల్లో మారుతున్నట్లు కనిపిస్తాయి.
- ఎరుపు రంగు గాజుపలక గుండా ఒక వస్తువును చూస్తే అది ఎరుపు రంగులో కనిపిస్తుంది. అయితే ఆ వస్తువు అసలు రంగు ఎరుపు లేదా తెలుపు కావొచ్చు.

సంపూరక రంగులు: రెండు లేదా అంతకంటే ఎక్కువ (భిన్నమైన) రంగులు కలసి తెలుపు రంగును ఏర్పరిస్తే వాటిని సంపూరక రంగులు అంటారు.

ఉదా: ప్రాథమిక రంగులను ఒకదానితో మరోదాన్ని సమపాళ్లలో కలిపితే తెలుపు రంగు ఏర్పడుతుంది.
- ప్రాథమిక రంగును గౌణ రంగు(వ్యతిరేక)తో కలిపితే తెలుపు రంగు ఏర్పడుతుంది.

కాంతి పరిక్షేపణం: కాంతి కిరణాలు ప్రయాణ మార్గంలో ఎదురుగా ఉన్న చిన్న వస్తువులను ఢీకొని తిరిగి వేగంలో ఎలాంటి మార్పులేకుండా మరొక దిశలో ప్రయాణిస్తాయి. దీన్నే కాంతి పరిక్షేపణం అంటారు.
- కాంతి పరిక్షేపణం కింది విషయాలపై ఆధారపడి ఉంటుంది.

1. కాంతి కిరణాల కోణం(θ)
2. కాంతి కిరణాల తరంగ ధైర్ఘ్యం.కాంతి పరిక్షేపణం..తరంగ దైర్ఘ్యానికి విలోమానుపాతంలో ఉంటుంది.
3. కాంతి కిరణాలు ఢీకొనే కణాల పరిమాణం



ఉదా: సూర్యుడి నుంచి వచ్చే తెల్లటి కాంతిలోని నీలి రంగు.. వాతావరణంలోని వాయు కణాలను ఢీకొని పరిక్షేపణం చెందడం వల్ల పగటి వేళ ఆకాశం నీలి రంగులో కనిపిస్తుంది.
- సూర్య కిరణాలు లేకపోతే కాంతి పరిక్షేపణం జరగదు కాబట్టి రాత్రి వేళ ఆకాశం నలుపు రంగులో కనిపిస్తుంది.

నోట్: పగలు ఆకాశ ప్రతిబింబం భూమిపై ఉన్న నీటిలో కనిపించడం వల్ల నీరు నీలి రంగులో ఉన్నట్లు అనిపిస్తుంది.
- విశ్వాంతరాళంలో వాతావరణం లేదు. దాంతో అక్కడ కాంతి పరిక్షేపణం జరగదు. కాబట్టి భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న వ్యోమగామికి ఆకాశం (ఎప్పుడూ) నలుపు రంగులో కనిపిస్తుంది.

నోట్: వ్యోమగామి భూగోళాన్ని చూస్తే నీరు, అడవులు, పంటపొలాలతో కూడిన ప్రాంతం నీలి రంగులో, మిగిలిన ప్రాంతం (ఇసుక, మట్టి, రాళ్లతో ఆవరించి ఉన్న ప్రాంతం) వెండి వలే మెరుస్తూ కనిపిస్తుంది.
- భూమిపై గల వాతావరణం అదృశ్యమైతే కాంతి పరిక్షేపణం జరగదు. అప్పుడు ఆకాశం ఎప్పుడూ(పగలు, రాత్రి) నలుపు రంగులో కనిపించడంతోపాటు పగటి వేళలోనూ నక్షత్రాలను చూడొచ్చు.
- చంద్రుడిపై ఎలాంటి వాతావరణం లేదు. కాబట్టి కాంతి పరిక్షేపణం జరగకపోవడం వల్ల పైన పేర్కొన్న పరిస్థితులను అక్కడ చూడొచ్చు.
- పొగమంచు, దుమ్ము, ధూళి కణాల గుండా కాంతి కిరణాలు ఎక్కువగా పరిక్షేపణ చెందడం వల్ల కొంత దూరంలోని వస్తువులను చూడటం వీలుకాదు.
- చిన్న చిన్న గాజు లేదా మంచు ముక్కలపై కాంతి కిరణాలు పతనమైనప్పుడు పరిక్షేపణం చెందుతాయి. దాంతో అవి వెండి వలే మెరుస్తాయి.
- సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్లో ఎరుపు రంగు ఎక్కువగా పరిక్షేపణం వల్ల సూర్యుడు ఎరుపు రంగులో ఉన్నట్లు కనిపిస్తాడు.

రామన్ ఫలితం
- సర్ సి.వి.రామన్ తన రామన్ ఫలితాన్ని నిరూపించేందుకు క్వాంటం సిద్ధాంతాన్ని ఉపయోగించి కాంతి పరిక్షేపణ ధర్మాన్ని అనువర్తింపచేశాడు.
- పారదర్శక ద్రవ పదార్థాల గుండా కాంతి కిరణాలు ప్రయాణించిన తర్వాత వాటి శక్తిలో మార్పురావడాన్ని రామన్ తన ఫలితం ద్వారా 1928, ఫిబ్రవరి 28న ప్రయోగాత్మకంగా నితతతతటఋూపించాడు. దాంతో ఆయనకు 1930లో నోబెల్ ప్రైజ్ లభించింది.

నోట్: దీన్ని పురస్కరించుకుని ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

కాంతి వ్యతికరణం
- రెండు లేదా అంతకంటే ఎక్కువ కాంతి కిరణాలు ఒకదానిపై మరొకటి అధ్యారోపణం చెందినప్పుడు వాటి ఫలిత కాంతి కంపన పరిమితి, తరంగ దైర్ఘ్యాలు మార్పు చెందుతాయి. ఈ ధర్మాన్ని వ్యతికరణం అంటారు.
- కాంతికి గల ఈ ధర్మాన్ని థామస్‌యంగ్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.

అనువర్తనాలు:
- నీటిపై నూనె చల్లితే కాంతి వ్యతికరణం వల్ల భిన్న రంగులు కనిపిస్తాయి.
- సబ్బు బుడగ లేదా సబ్బు నురగపై కాంతి కిరణాలు పతనమైనప్పుడు వ్యతికరణం వల్ల అనేక రంగులు కనిపిస్తాయి.

వివర్తనం:
- రుజుమార్గంలో ప్రయాణిస్తున్న కాంతి కిరణాలు ఎదురుగా ఉన్న చిన్న వస్తువులపై పతనమైనప్పుడు అడ్డుతలాల చుట్టూ వంగి ప్రయాణిస్తాయి. ఈ ధర్మాన్ని వివర్తనం అంటారు. దీన్ని గ్రిమాల్డి అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.

కాంతి వివర్తనం ఆధారపడే అంశాలు

1. కాంతి కిరణాల కోణం
2. కాంతి కిరణాల తరంగ ధైర్ఘ్యం
3. అడ్డుతలాల పరిమాణం

అనువర్తనాలు:
- సంపూర్ణ సూర్యగ్రహణ సమయంలో సూర్యుడి మూడో పొర(కరోనా) కనిపించడానికి కారణం.. కాంతి వివర్తనం.
- సూర్యోదయం లేదా సూర్యాస్తమయ సమయాల్లో వచ్చే సూర్యుడి కాంతి కిరణాలు పర్వత వెనుక భాగంలో వివర్తనం చెందడం వల్ల కాంతి చారలుగా కనిపిస్తుంది.
- మేఘాలు లేదా చెట్టుకొమ్మల గుండా చొచ్చుకొని వచ్చే సూర్యుడి కాంతి కిరణాలు వివర్తనం చెంది వెండి చారల వలే కనిపిస్తాయి.
- సగం మూసిన కళ్లతో వెలుగుతున్న దీపపు ప్రమిదను లేదా క్యాండిల్‌ని చూసినప్పుడు వివర్తనం వల్ల వాటి చుట్టూ అనేక రంగులు కనిపిస్తాయి.
- ఒక వస్త్రానికి ఉన్న సూక్ష్మరంధ్రాల గుండా కొంత దూరంలోని వస్తువును చూసినప్పుడు వివర్తనం వల్ల ఆ వస్తువు చుట్టూ అనేక రంగులు కనిపిస్తాయి.
- వెలుగుతున్న విద్యుత్ బల్బు చుట్టూ పొగమంచు ఉన్నప్పుడు కాంతి కిరణాలు వివర్తనం చెంది బల్బు చుట్టూ అనేక రంగులు కనిపిస్తాయి.
- సీడీ, డీవీడీ, గ్రామ్‌ఫోన్ ప్లేట్లపై కాంతి కిరణాలు పతనమైనప్పుడు వివర్తనం వల్ల అనేక రంగులు కనిపిస్తాయి.
- స్కానింగ్ ప్రక్రియలో శరీర లోపాలను గుర్తించేందుకు ఈ ధర్మాన్ని ఉపయోగిస్తారు.

ధృవణం:
- కాంతి కిరణాల్లో ఉన్న విద్యుత్, అయస్కాంత అంశాలను ఒకదాని నుంచి మరొకదాన్ని వేరుచేయటాన్ని ధృవణం అంటారు.
- కాంతి తరంగాలు మాత్రమే ధృవణం చెందుతాయి. ధ్వని ఈ ధర్మాన్ని ప్రదర్శించదు.

అనువర్తనాలు:
- వేసవిలో ధరించే సన్‌గ్లాసెస్ లేదా కూలింగ్ గ్లాసెస్ వంటివి కాంతి ధృవణ ధర్మం ఆధారంగా పనిచేస్తాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత, పరారుణ కిరణాలను వేరుచేసి, శోషించుకుని మామూలు కాంతి కిరణాలను మాత్రమే కంటిలోకి పంపిస్తాయి. వీటిని విలియం క్రూక్స్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.

హోలోగ్రఫీ
- ఒక వస్తువును 3డీ (3 డైమెన్షల్) పద్ధతిలో ఫోటో తీసే విధానాన్ని హోలోగ్రఫీ అంటారు. ఈ పద్ధతిలో తక్కువ శక్తి కలిగిన లేజర్ కిరణాలను ఉపయోగిస్తారు.
- ఈ విధానాన్ని కనుగొన్నందుకు గేబర్ (1971) అనే శాస్త్రవేత్తకు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.
- త్రీడీ సినిమాలను చూసేందుకు ఉపయోగించే 'పోలరాయిడ్' కళ్లద్దాలు ధృవణం ధర్మం ఆధారంగా పనిచేస్తాయి.

నోట్: కాంతి కిరణాలు, ధ్వని తరంగాల ధర్మాలను పోల్చినప్పుడు ధృవణం అనే ధర్మాన్ని ధ్వని తరంగాలు ప్రదర్శించవు.

ఇంద్రధనుస్సు

- ఒక వ్యక్తి వెనుక భాగం నుంచి వస్తున్న సూర్యుడి కాంతి కిరణాలు ఎక్కువ పరిమాణంలోని నీటి తుంపర్లపై 42 డిగ్రీల కోణంతో పతనమైనప్పుడు వక్రీభవనం, కాంతి విశ్లేషణం, సంపూర్ణాంతర పరావర్తనం అనే ధర్మాల ఆధారంగా అర్ధగోళాకారంలోని ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది. దీనిలోని ఏడు రంగుల్లో (VIBGYOR) ఇండిగో రంగును మన కన్ను గుర్తించలేదు.
- సంపూర్ణ గోళాకారంలో ఉన్న ఇంద్రధనుస్సును గగనతలంలోని విమాన పైలట్ చూడగలడు.
- ఇంద్రధనుస్సు ఎప్పుడూ సూర్యుడికి అభిముఖంగా (ఎదురుగా) ఏర్పడుతుంది.



సి.హెచ్.మోహన్
సబ్జెక్టు నిపుణులు, ఆర్.సి.రెడ్డి స్టడీ సర్కిల్, హైదరాబాద్

ఆదేశిక సూత్రాలు ఎక్కడ ఆవిర్భవించాయి?

కాంపిటీటివ్ గైడెన్స్
ఇండియన్ పాలిటీ

ఆదేశిక సూత్రాలు

భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను 4వ భాగంలో చేర్చారు. వీటి గురించి ఆర్టికల్ 36 నుంచి 51 వరకు తెలియజేస్తాయి. ఇవి మధ్య యుగ కాలంలో రోమ్‌లో ఆవిర్భవించాయి. రోమ్ నుంచి స్పెయిన్, అక్కడి నుంచి ఐర్లాండ్, అక్కడి నుంచి ఇండియా, ఇండియా నుంచి చైనా గ్రహించాయి. ఆదేశిక సూత్రాలను అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలను రాజ్యాంగం నిర్దేశిస్తుంది. వీటి అమలు ద్వారా సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడంతోపాటు ఆర్థిక న్యాయాన్ని, ఆర్థిక సమానత్వాన్ని సాధించొచ్చు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా వీటిని అమలు చేయాలి. ఆదేశిక సూత్రాలను రూపొందించడంలో 1928 నెహ్రూ కమిటీ రిపోర్టు, 1931 కరాచీ కాంగ్రెస్ తీర్మానం, 1945 సప్రూ కమిటీ రిపోర్టు బాగా తోడ్పడ్డాయి. అధికంగా కరాచీ తీర్మానం తోడ్పడింది. కానీ సప్రూ కమిటీ నివేదిక ఆధారంగా వీటిని చేర్చారు.

ఆదేశిక సూత్రాలు - లక్షణాలు

- ఆదేశిక సూత్రాలకు న్యాయస్థానాల ద్వారా రక్షణ లేదు. వీటిని అమలు చేయాలని ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఆదేశించే అవకాశం లేదు.
- ఇవి శ్రేయోరాజ్య స్థాపనకు తోడ్పడతాయి.
- వీటి అమలు ద్వారా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించొచ్చు.
- ఇవి ప్రభుత్వ విధులు, బాధ్యతలను తెలుపుతాయి. కాబట్టి సకారాత్మకమైనవి.
- రాజ్య కార్యకలాపాల పరిధిని విస్తృతం చేస్తాయి.

రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలకు సంబంధించిన ప్రకరణలు

ప్రకరణ-36- రాజ్య నిర్వచనం: రాజ్యం అంటే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు, వివిధ సంస్థలు.

ప్రకరణ-37-ఆదేశిక సూత్రాల అమలు: వీటిని అమలుచేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అమలులో వైఫల్యం చెందితే న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం లేదు. కానీ అమలు కోసం న్యాయస్థానాలు సూచనలు, సలహాలు మాత్రం ఇవ్వగలవు. వీటి అమలు.. ఆర్థిక వనరుల లభ్యత, ప్రభుత్వ అంకితభావం, సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది.

ఆదేశిక సూత్రాల స్వభావాన్ని బట్టి ప్రముఖ పరిపాలనా శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎంపీ శర్మ వాటిని మూడు రకాలుగా విభజించారు. అవి..
1) సామ్యవాద 2) గాంధేయ 3) ఉదారవాద సూత్రాలు

సామ్యవాద సూత్రాలు

ఆర్టికల్ 38, 39, 41, 42, 43(ఎ).

ఆర్టికల్ 38: భారతదేశం ఒక సంక్షేమ రాజ్యం కాబట్టి ప్రజలందరికీ ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయాన్ని అందించాలి.

ఆర్టికల్ 39: ప్రభుత్వ విధాన రూపకల్పనలో ఆదేశిక సూత్రాలను దృష్టిలో ఉంచుకోవాలి.

39(ఎ): స్త్రీ, పురుషులకు సమాన జీవనోపాధి కల్పించాలి.

39(బి): భౌతిక సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేయాలి.

39(సి): సంపదను వికేంద్రీకరించాలి.

39(డి): స్త్రీ, పురుషులకు సమాన జీత భత్యాలను చెల్లించాలి.

39(ఇ): శ్రామికులకు పనికి తగిన వేతనాన్ని చెల్లించాలి. శ్రమ దోపిడీకి గురి చేయకూడదు.

39(ఎఫ్): బాలబాలికల అభివృద్ధికి కృషి చేయాలి. స్త్రీ, పురుషుల సమానత్వానికి 1955లో హిందూ వివాహ చట్టం, 1961లో వరకట్న నిషేధ చట్టం రూపొందించారు. సంపద వికేంద్రీకరణకు 1950లో ప్రణాళికా సంఘం ఏర్పాటు, 1951లో భూ సంస్కరణల చట్టం, 1969లో బ్యాంకుల జాతీయీకరణ మొదలైనవి చేపట్టారు.

ఆర్టికల్ 41: పనిహక్కు. అందరికీ ఉపాధి కల్పించాలి. ఉపాధి లేనివారికి నిరుద్యోగ భృతి చెల్లించాలి. యువతను దుర్వ్యసనాలకు లోనుకాకుండా నియంత్రించాలి. వృద్ధులకు, అనాథలకు చేయూతనివ్వాలి. వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఇందులో భాగంగా 2006లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారు.

ఆర్టికల్ 42: కార్మికులు పనిచేసేందుకు మానవీయ పరిస్థితులు, స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి.
1961లో మాతృత్వ ప్రయోజన చట్టం, 2007లో పితృత్వ ప్రయోజన చట్టాన్ని రూపొందించారు.



ఆర్టికల్ 43(ఎ): పారిశ్రామిక యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి.

గాంధేయ సూత్రాలు

ఆర్టికల్ 40, 43, 43(బి), 46, 47, 48, 48(ఎ), 49.

ఆర్టికల్ 40: స్థానిక ప్రభుత్వాలను స్థాపించాలి. 1952 అక్టోబర్ 2న సమాజ అభివృద్ధి పథకాన్ని, 1953 అక్టోబర్ 2న జాతీయ విస్తరణ పథకాన్ని ప్రవేశపెట్టారు. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫార్సు మేరకు స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. ఎల్ఎం సింఘ్వీ కమిటీ సిఫార్సు మేరకు 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా వీటికి రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.

ఆర్టికల్ 43: గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. వీటి అభివృద్ధికి అఖిల భారత హ్యాండ్లూమ్ బోర్డు, అఖిల భారత ఖాదీ కమిషన్, అఖిల భారత సిల్క్ బోర్డ్ మొదలైనవి ఏర్పాటయ్యాయి.

ఆర్టికల్ 43(బి): సహకార సంఘాలకు రాజ్యాంగ హోదా కల్పించాలి. దీన్ని 2011లో 97వ సవరణ ద్వారా చేర్చి, 12 జనవరి 2012న అమల్లోకి తీసుకొచ్చారు.

ఆర్టికల్ 46: బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. వీరికోసం ఉద్యోగాలు, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి.

ఆర్టికల్ 47: ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి. మద్యపానం, ధూమపానం, మత్తు పదార్థాలను నిషేధించాలి. మద్య నిషేధాన్ని గుజరాత్, బిహార్‌లు అమలు చేస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 1954లో, ఆంధ్రప్రదేశ్‌లో 1994లో మద్యపాన నిషేధం విధించారు.

ఆర్టికల్ 48: వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలి. పశు పోషణను పెంపొందించాలి. గోవధను నిషేధించాలి. ఉత్పాదకతను పెంచేందుకు రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. ఎరువులు, విత్తనాలను పంపిణీ చేయాలి.

ఆర్టికల్ 48(ఎ): వన్యమృగాలను, అడవులను సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాలి. 1974లో కాలుష్య నియంత్రణ చట్టాన్ని, 1980లో అడవుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు.

ఆర్టికల్ 49: భారతదేశ ఉన్నత సంస్కృతిని, వారసత్వాన్ని, చారిత్రక ప్రదేశాలను సంరక్షించాలి. చారిత్రక ప్రదేశాల పరిరక్షణ చట్టాన్ని 1958లో రూపొందించారు. కేంద్ర సంగీత, సాహిత్య అకాడమీలను ఏర్పాటు చేశారు.

ఉదారవాద సూత్రాలు

ఆర్టికల్ 44, 45, 50, 51

ఆర్టికల్ 44: భారతదేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవులందరికీ ఒకే రకమైన.. అంటే ఉమ్మడి పౌరస్మృతిని ఏర్పాటు చేయాలి. దీన్ని అమలు చేయాలని 1952, 1985, 1995, 1997, 2004లో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆజ్ఞాపించింది. కానీ అమలు జరగలేదు. దీన్ని అమలు పరుస్తున్న ఏకైక రాష్ట్రం గోవా. సరళాముద్గల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1995) కేసులో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు తీసుకున్న చర్యలకు సంబంధించి 'అఫిడవిట్' దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆజ్ఞాపించింది.

ఆర్టికల్ 45: ఆరేళ్లలోపు బాలబాలికలకు పౌష్టికాహారం అందించాలి. శిశు, పూర్వ శిశు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దీన్ని 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

ఆర్టికల్ 50: న్యాయశాఖ ప్రతిపత్తిని కాపాడేందుకు కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరు చేయాలి.

ఆర్టికల్ 51: అంతర్జాతీయ శాంతి పరిరక్షణకు కృషి చేయాలి.

51(ఎ): అంతర్జాతీయ శాంతి భద్రతలను పెంపొందించాలి.

51(బి): ఇతర దేశాలతో గౌరవప్రదమైన సత్సంబంధాలను కొనసాగించాలి.

51(సి): అంతర్జాతీయ న్యాయసూత్రాలను, అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించేలా చూడాలి.

51(డి): అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలి. ప్రపంచ శాంతి స్థాపనకు 30-10-1945న ఐక్యరాజ్య సమితిలో 52వ సభ్యదేశంగా, 1949లో కామన్‌వెల్త్‌లో భారత్ చేరింది. ప్రచ్ఛన్న యుద్ధం నుంచి ప్రపంచాన్ని విముక్తం చేసేందుకు 1961 అలీన విధానంలో కీలకపాత్ర పోషించింది. దక్షిణ మధ్య ఆసియా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు 1985లో సార్క్ ఏర్పాటుకు చొరవ చూపింది.

ఆదేశిక సూత్రాల్లో చేర్చిన అదనపు అంశాలు

1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 39(ఎ), 43(ఎ), 48(ఎ) చేర్చారు. 2011లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా 43(బి) చేర్చి సహకార సంఘాలకు రాజ్యాంగ హోదా కల్పించారు.

రాజ్యాంగంలోని ఇతర భాగాల్లో గల ఆదేశిక సూత్రాలు

4వ భాగంలోనే కాకుండా ఇతర భాగాల్లో మరి కొన్ని ఆదేశిక సూత్రాలను చేర్చారు. 16వ భాగంలోని ఆర్టికల్ 335 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించాలి. 17వ భాగంలోని ఆర్టికల్ 350(ఎ) ప్రకారం మాతృభాషలోనే ప్రాథమిక విద్యను అందించాలి. 17వ భాగంలోని ఆర్టికల్ 351 ప్రకారం హిందీని జాతీయభాషగా గుర్తించి అమలు చేయాలి.

గమనిక: ఆదేశిక సూత్రాలు జమ్మూకశ్మీర్‌కు వర్తించవు.

ఆదేశిక సూత్రాలపై ప్రముఖుల వ్యాఖ్యలు

- ఆదేశిక సూత్రాలు సక్రమంగా అమలైతే భారతదేశం అనతి కాలంలోనే భూతలస్వర్గం అవుతుంది. **– ఎంసీ చాగ్లా**
- ఆదేశిక సూత్రాలు ఒక బ్యాంకు తనకు అనుగుణంగా చెల్లించే చెక్కు వంటివి. **– ప్రొ. కేటీ షా**
- అజ్ఞానం, దౌర్జన్యాల నుంచి భారత ప్రజల్ని విముక్తి చేయడమే ఆదేశిక సూత్రాల అంతిమ లక్ష్యం. **– పీబీ గజేంద్ర గడ్కర్**
- ఆదేశిక సూత్రాలు వైవిధ్య సెంటిమెంట్లతో కూడిన ఒక చెత్తబుట్ట వంటివి. **– టీటీ కృష్ణమాచారి**
- ఆదేశిక సూత్రాలు ఆర్థిక ప్రజాస్వామ్యానికి మంచి మార్గం. **– డాక్టర్ బీఆర్ అంబేద్కర్**
- నిర్దేశిక నియమాలు ప్రతి కొత్త సంవత్సరం ప్రారంభం రోజున చేసుకునే తీర్మానాల వంటివి. అవి జనవరి 2వ తేదీనే భంగమవుతాయి. **– నసీరుద్దీన్ షా**
- నిర్దేశిక నియమాలు నైతిక ప్రవచనాలు. అధికారులు, ప్రభుత్వం వీటిని గౌరవించాలి. **– బీఎన్ రావు**



కాంతారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ, హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోలీస్



ఆలోచనకు అండాదండ

☞ ఏఐసీటీఈ కొత్త స్టార్టప్ పాలసీ ☞ అకడమిక్ స్థాయి నుంచే తోడ్పాటు

స్టార్టప్ సంస్థలు, ఎంటర్‌ప్రెన్యూర్ ఔత్సాహికులు.. ఇటీవల విస్తృతంగా వినిపిస్తున్న మాటలు. ముఖ్యంగా.. యువత వినూత్న ఆలోచనలు, విభిన్న వ్యాపార అంశాలతో స్వయం ఉపాధి(స్టార్టప్స్) దిశగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకు తోడ్పడే చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అకడమిక్ స్థాయి నుంచే నైపుణ్యాలు అందించేందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) కొత్త స్టార్టప్ పాలసీని రూపొందించింది. ఆ వివరాలు..

ఇంజనీరింగ్ స్పెషల్

ఇదీ ఉద్దేశం

సరికొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, స్వదేశీ ఉత్పత్తులను పెంచడం, అందులో యువతను భాగస్వాములు చేసి స్వయం ఉపాధి దిశగా వారు అడుగులు వేసేలా చూడడం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్టార్టప్ ఇండియా' లక్ష్యం.

ఇదీ పరిస్థితి

ఐఐటీలు, ఐఐఎంలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్ల విద్యార్థులు మినహా దేశంలో చాలామంది యువతకు 'స్టార్టప్' గురించి పెద్దగా పెద్దగా అవగాహన లేదు. స్టార్టప్స్ ఏర్పాటుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మరికొందరిలో అయోమయం.

ఇదీ కార్యాచరణ

టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్, ప్రధానంగా ఏఐసీటీఈ పరిధిలో దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు స్టార్టప్స్‌పై పూర్తి అవగాహన కల్పించడం. అందుకుతగ్గట్లు విధానపరంగా మార్పుచేర్పులు. తొలి దశలో రూ. 433.53 కోట్ల నిధుల కేటాయింపు.

2025 నాటికి లక్ష సాంకేతిక స్టార్టప్స్

ఏఐసీటీఈ స్టార్టప్ పాలసీ ప్రధాన లక్ష్యం.. 2025 నాటికి జాతీయ స్థాయిలో కనీసం లక్ష సాంకేతిక(టెక్నాలజీ) ఆధారిత సంస్థలు నెలకొల్పేలా చూడటం. తద్వారా పది లక్షల మందికి ఉపాధి కల్పించడం. విద్యా సంస్థలు, విద్యార్థులు ఆసక్తి చూపేలా కరిక్యులం, బోధన విధానం, అకడమిక్ స్ట్రక్చర్‌లో మార్పులను ఏఐసీటీఈ నిర్దేశించుకుంది.

ఆన్-క్యాంపస్ స్టార్టప్స్

స్టూడెంట్ డ్రివెన్ ఆన్-క్యాంపస్ స్టార్టప్స్ రూపొందడం పాలసీలో ప్రధానంగా పేర్కొనాల్సిన అంశం. ఇందుకోసం విద్యార్థులు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను లక్ష్యంగా ఎంచుకునేలా ఇన్‌స్టిట్యూట్స్ ప్రోత్సహించాలి. ప్రస్తుత కరిక్యులం, పెడగాగీలో మార్పులు చేసి స్టార్టప్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం దక్కేలా కొత్త కరిక్యులం తీసుకురావాలి.

కొత్త కరిక్యులం ఇలా

వ్యాపార అవకాశాలను గుర్తించడం.. ఐడియా జనరేషన్, ఐపీఆర్/పేరెంటింగ్ 'లా'స్, స్టార్టప్ ఫైనాన్స్, స్టార్టప్ ఏర్పాటు -మనుగడ కోణంలో సదరు వ్యక్తులకు ఉండాల్సిన సహజ కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాల సమ్మిళితంగా స్టార్టప్ కోర్స్ కరిక్యులం ఉండాలి.

టీబీఐల ఏర్పాటు

ప్రతి ఇన్‌స్టిట్యూట్‌లోనూ ప్రత్యేకంగా టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (టీబీఐ)లు ఏర్పాటు చేయాలి. స్టార్టప్ ఆలోచనలకు.. ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా అనుమతి లభించే విధంగా టీబీఐలు తోడ్పడాలి.

యాక్సలరేటర్స్

ఔత్సాహిక యువతకు ప్రాక్టికల్ నైపుణ్యాలు అందించేందుకు యాక్సలేటర్స్ విధానాన్ని పేర్కొన్నారు. దీనిప్రకారం.. స్టార్టప్ యాక్సలరేటర్స్, మెంటార్స్, ఇతర నిపుణుల నేతృత్వంలో నిర్దిష్ట ప్రోగ్రామ్‌లను రూపొందించడం, మంచి వ్యాపార ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడం చేయాలి.

గుర్తింపు లభించేలా



జాతీయ స్థాయిలో ఉమ్మడి ప్లాట్‌ఫామ్ రూపొందించడం ఔత్సాహికులకు కలిసొచ్చే మరో ముఖ్య విధానం. ఔత్సాహిక విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ రిపోర్ట్స్‌ను ఈ ప్లాట్‌ఫామ్‌లో ఇన్‌స్టిట్యూట్స్ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఒక విద్యార్థి తన ఆలోచనతో రూపొందించిన స్టార్టప్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను ఏంజెల్ ఇన్వెస్టర్స్, వెంచర్ క్యాపిటలిస్ట్‌లు సైతం చూసే అవకాశం లభిస్తుంది.

ప్రత్యేక సబ్జెక్ట్‌లు

కరిక్యులం మార్పులపరంగా బీటెక్ ప్రోగ్రామ్‌లో ఏడాదికో నిర్దిష్ట కోర్సులను బోధించాల్సి ఉంటుంది. ఉదాహరణకు... బీటెక్ మూడో సంవత్సరంలో బేసిక్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు ఉండాలని పేర్కొంది. సంవత్సరాలవారీగా బేసిక్స్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకౌంటింగ్ అండ్ బుక్ కీపింగ్, బేసిక్స్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూరియల్ మార్కెటింగ్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ వంటి అంశాలను వారంలో గరిష్టంగా నాలుగు గంటల వ్యవధిలో బోధించాలి.

స్పెషలైజేషన్‌గా స్టార్టప్ స్ట్రీమ్

స్టార్టప్ స్ట్రీమ్‌ను ఒక స్పెషలైజేషన్‌గా ఎంచుకునే అవకాశం కల్పించడం మరో ముఖ్యాంశం. బీటెక్, బీఆర్క్, పీజీడీఎం, ఎంటెక్, ఎంబీఏ, బీ ఫార్మసీ తదితర ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లలో.. 'స్టార్టప్ : లాంచింగ్ అండ్ సస్టెయినింగ్' పేరుతో ఇన్‌స్టిట్యూట్‌లు స్పెషలైజేషన్ సబ్జెక్ట్‌ను ఆఫర్ చేయాల్సి ఉంటుంది.

వేసవి/శీతాకాల ఇంటర్న్‌షిప్

స్టార్టప్ లాంచింగ్ అండ్ సస్టెయినింగ్ స్పెషలైజేషన్ విద్యార్థులు.. ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే సంస్థలు, పూర్వ విద్యార్థులు నెలకొల్పిన స్టార్టప్ సంస్థల్లో వేసవి లేదా శీతాకాల ఇంటర్న్‌షిప్ చేయడం తప్పనిసరి. దీనివల్ల వారికి ఆర్థిక నిర్వహణ అంశాలపై ప్రాథమిక అవగాహన లభిస్తుంది.

ఐడియా ల్యాబ్స్ ఏర్పాటు

ప్రతి ఇన్‌స్టిట్యూట్‌లోనూ ఐడియా ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలి. బీటెక్ తృతీయ సంవత్సర విద్యార్థులకు అవకాశం కల్పించి, వారి వ్యాపార ఆలోచనలను సంబంధిత నిపుణులు పరిశీలించేలా చూడటం, కార్యాచరణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడం, ఐపీఆర్‌లను దాఖలు చేయడం వంటివి ఈ ఐడియా ల్యాబ్స్ నిర్వహించాలి.


మూక్ నమోదు తప్పనిసరి

విద్యార్థులు తప్పనిసరిగా స్టార్టప్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోర్సును మాసివ్‌లీ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ (మూక్స్) విధానంలో అభ్యసనం చేయాలి. స్టార్టప్స్‌పై అవగాహన కలిగేందుకు ఇది ఉపయుక్తం. ఇందుకోసం ఐఐటీలు, ఇతర ప్రముఖ విద్యాసంస్థలు అందిస్తున్న మూక్స్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి.

ఏంజెల్స్, వీసీస్.. ఇన్‌స్ట్రక్టర్స్‌గా

స్టార్టప్ ఏర్పాటులో అత్యంత కీలకమైనది నిధుల సమీకరణ. నిధుల సమీకరణ కోసం ఎలా వ్యవహరించాలి..? అనే అంశంపై అవగాహన కల్పించేందుకు ఏంజెల్ ఇన్వెస్టర్స్, వెంచర్ క్యాపిటలిస్ట్‌లను పార్ట్ టైం కోర్స్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా రప్పించే ఏర్పాట్లు చేయాలి.

స్టార్టప్-ఫెస్ట్



ఔత్సాహిక యువత, వెంచర్ క్యాపిటలిస్ట్‌లు, ఫండింగ్ ఏజెన్సీలను అనుసంధానం చేసేలా.. ప్రతి ఇన్‌స్టిట్యూట్ స్టార్టప్ ఫెస్టివల్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.

ప్రేరణకు వెబ్‌పోర్టల్

ఔత్సాహికులకు ప్రేరణ లభించేలా ఏఐసీటీఈ ప్రత్యేక వెబ్ పోర్టల్ అందుబాటులోకి తీసుకు రానుంది. తద్వారా విద్యార్థులు మెంటార్స్‌తో అనుసంధానమై సలహాలు, సూచనలు తీసుకునే అవకాశం లభించనుంది. ఈ వెబ్‌పోర్టల్‌లో సబ్జెక్ట్ నిపుణులు, పరిశోధకులు, ఫ్యాకల్టీ, ట్రైనర్స్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

జాతీయస్థాయి ప్రోగ్రామ్

ఇన్‌స్టిట్యూట్ స్థాయిలో స్టార్టప్ ఫెస్టివల్స్‌ను నిర్వహించడమే కాక .. ఏఐసీటీఈ కూడా జాతీయ స్థాయిలో ప్రత్యేక యాక్సలరేషన్ ప్రోగ్రామ్ నిర్వహించనుంది. ఇది నాస్కామ్ 10000 స్టార్టప్స్ ప్రోగ్రామ్ మాదిరిగా ఉంటుంది. దీనిద్వారా ఎంపికైన 50 స్టార్టప్ సంస్థలకు ఏడాదికి రూ. 25 లక్షలు చొప్పున ఏంజెల్ ఫండ్స్ లభిస్తాయి.

ఆలోచన మంచిది

"స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలోనే సాధ్యం అనుకుంటున్న పరిస్థితులున్నాయి. అలాంటిది ఏఐసీటీఈ అనుబంధ కళాశాలల్లో ఔత్సాహికులను ప్రోత్సహించే విధానం తీసుకురావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇన్‌స్టిట్యూట్‌లు తప్పనిసరిగా చొరవ చూపేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఉద్దేశం నెరవేరుతుంది.

– ప్రొఫెసర్ వి.వెంకట రమణ, కో ఆర్డినేటర్, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, హెచ్‌సీయూ

బులెటిన్ బోర్డ్

ఆర్మీలో 'జాగ్' ఎంట్రీ స్కీమ్‌లో 14 ఖాళీలు

ఆర్మీలో జడ్జ్ అడ్వకేట్ జనరల్ బ్రాంచ్ (జేఏజీ) ఎంట్రీ స్కీమ్ ద్వారా 14 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది. ఈ పోస్టులకు పురుషులతోపాటు అవివాహిత స్త్రీలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం పోస్టులు: 14(పురుషులు -10, మహిళలు-4)

కోర్సు పేరు: జాగ్ ఎంట్రీ స్కీమ్ ట్వంటీయత్ కోర్స్ ఏప్రిల్ 2018.

అర్హతలు: 55శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/స్టేట్ గుర్తింపు.

వయోపరిమితి: 21-27 ఏళ్ల లోపు ఉండాలి.

ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ, ఫిజికల్ స్టాండర్డ్స్.

ఫిజికల్ స్టాండర్డ్స్(శారీరక ప్రమాణాలు): ఎత్తు- పురుషులు 157.5 సెం.మీ, మహిళలు 152 సెం.మీ.; బరువు: ఎత్తుకు తగినంత ఉండాలి. దీంతోపాటు తగినంత శారీరక దృఢత్వం, ఆరోగ్యం తప్పనిసరి.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017.

వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

హెచ్ఎంటీ మెషిన్ టూల్స్ లిమిటెడ్‌లో 12 ఉద్యోగాలు

బెంగళూరులోని హెచ్ఎంటీ మెషిన్ టూల్స్ లిమిటెడ్ వివిధ విభాగాల్లోని 12 'మేనేజర్' పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన వెలువరించింది.

పోస్టుల పేరు-ఖాళీలు: అసిస్టెంట్ జనరల్ మేనేజర్(ఏజీఎం)/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(డీఎం)-12.

విభాగం: సేల్స్ అండ్ సర్వీస్

వేతనం: ఏజీఎంకు రూ.14,500-రూ.18,700; మేనేజర్‌కు రూ.13,000-18,250; డీఎంకు రూ.10,750-16,750.

అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో బీఈ/బీటెక్ + ఎంబీఏ(మార్కెటింగ్). దీంతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం.

వయోపరిమితి: ఏజీఎంకు 37 ఏళ్లు, మేనేజర్-35 ఏళ్లు, డీఎంకు 33 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయి.

ఎంపిక విధానం: మెరిట్, సర్వీస్ రికార్డ్, ఇంటర్వ్యూ.

దరఖాస్తు ఫీజు: రూ.500.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలు నింపిన దరఖాస్తు పత్రానికి సంబంధిత ధ్రువపత్రాలు, ఫొటోలు, డీడీ జతచేసి కవరులో ఉంచి 'ది డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఎంపీ/ హెచ్ఆర్), హెచ్ఎంటీ మెషిన్ టూల్స్ లిమిటెడ్, హెచ్ఎంటీ భవన్, నెం.59, బళ్లారి రోడ్, బెంగళూరు-560032' చిరునామాకు గడువులోగా పంపాలి.

దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ఆగస్టు 18, 2017.

వెబ్‌సైట్: www.hmtindia.com

బార్క్‌లో డిప్లొమా కోర్సు

ముంబైలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బీఏఆర్సీ-బార్క్)లో డిప్లొమా కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన వెలువడింది.

కోర్సు: డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్

వ్యవధి: ఏడాది.

మొత్తం సీట్లు: 30.

అర్హతలు: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (ఫిజిక్స్). అలాగే బీఎస్సీ (ఫిజిక్స్ తప్పనిసరిగా ఒక సబ్జెక్ట్)లోనూ 60శాతం మార్కులు వచ్చి ఉండాలి.

వయోపరిమితి: 2017 అక్టోబర్ 1 నాటికి జనరల్-26 ఏళ్లు, ఓబీసీ-29 ఏళ్లు, ఎస్సీ/ ఎస్టీ-31, దివ్యాంగ అభ్యర్థులకు 36 ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీఈటీ), ఇంటర్వ్యూ.

స్టైపెండ్: రూ.9,300.

దరఖాస్తు ఫీజు: రూ.200; ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగ/మహిళ అభ్యర్థులకు ఫీజు లేదు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017.

వెబ్‌సైట్: recruit.barc.gov.in, www.barc.gov.in

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌లో ఎంబీఏ(ఐబీ)

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ).. న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)లోని క్యాంపస్‌ల్లో ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ప్రకటన వెలువరించింది.

అర్హతలు: 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 45శాతం మార్కులు

ఎంపిక విధానం: రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్స్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ.

దరఖాస్తు ఫీజు: రూ.1,550; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.775.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: సెప్టెంబర్ 8, 2017.

వెబ్‌సైట్: www.iift.edu

సులువు కాదుగా.. కొలువు సాధన



ఎంబీఏ స్పెషల్

మేనేజ్‌మెంట్ పట్టభద్రులకు అనేక సవాళ్లు / విషయ పరిజ్ఞానమే విజయ ద్వారం

కార్పొరేట్ ఉద్యోగం.. కళ్లుచెదిరే జీతం.. మరెన్నో ఆర్థిక ప్రోత్సాహకాలు.. ఒక్కసారి కొలువుదీరితే.. వెనుదిరిగి చూసుకోనక్కర్లేదు..!

-ఎంబీఏ పట్టా అందుకునేవారిలో నెలకొనే సర్వ సాధారణ అభిప్రాయం ఇది.

కానీ..

నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ కొలువు సొంతం చేసుకోవడం సవాలే. క్యాంపస్ డ్రైవ్‌లో జాబ్ వచ్చిందా..? సరే..! లేదంటే ఎన్నో కష్టాలు. జాబ్ దక్కినా అందులో కుదురుకోవడంలో.. ఉన్నత స్థానాలకు బాటలు వేసుకోవడంలో మరెన్నో అడ్డంకులు..! ఈ నేపథ్యంలో అభ్యర్థులు కార్పొరేట్ రంగంలో ఉద్యోగాన్వేషణ కు అనుసరించాల్సిన వ్యూహాలపై విశ్లేషణ..

కొత్త టెక్నాలజీ

సంప్రదాయ ఫైనాన్స్, హెచ్ఆర్ వంటి విభాగాల్లో సైతం డిజిటలైజేషన్, ఆటోమేషన్ పరిధి విస్తృతమవుతోంది. ఇదే క్రమంలో కంపెనీలు తమ ఉద్యోగులకు మేనేజ్‌మెంట్ టెక్నిక్స్, సంబంధిత విభాగంలో సమర్థంగా విధులు నిర్వహించగలిగే నైపుణ్యాలను కోరుకుంటు న్నాయి. కార్పొరేట్ రంగ ఉద్యోగాన్వేషణలో ఎదురవుతున్న ప్రధాన సవాలు ఇదే. కొత్త టెక్నాలజీ సంబంధిత మేనేజ్‌మెంట్ టెక్నిక్స్ గురించి తెలియని ఎంబీఏ విద్యార్థులు.. జాబ్ మార్కెట్‌లోకి అడుగుపెట్టాక వాస్తవ పరిస్థితి అర్థమై ఆందోళన చెందుతున్నారు.

వ్యూహ రచనాపరులకే

వ్యాపార వ్యూహాలు రచించడమే కాదు.. దూరదృష్టితో వ్యవహరించడమూ అవసరమే. కోర్సులో భాగంగా 'బిజినెస్ స్ట్రాటజీస్' చదివినా.. ఆ సబ్జెక్ట్ నాలెడ్జ్ వాస్తవ పరిస్థితులకు అన్వయించే స్థాయిలో ఉండటం లేదు. దీనికి పరిష్కారంగా విద్యార్థులు అకడమిక్స్ ద్వారా నేర్చుకున్న బిజినెస్ స్ట్రాటజీస్ కాన్సెప్ట్స్‌ను నేటి కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా మార్చుకునేలా అడుగులు వేయాలి. ఇందుకోసం ప్రముఖ రీసెర్చ్ జర్నల్స్, కేస్ స్టడీస్, కంపెనీలు ప్రకటించే ప్రణాళికలను అధ్యయనం చేస్తుండాలి.

అనలిటిక్స్ సవాలు

వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు కంపెనీలు ప్రతి విభాగంలోనూ బిజినెస్ అనలిటిక్స్, బిగ్ డేటా మేనేజ్‌మెంట్ టూల్స్ వినియోగిస్తున్నాయి. ఎంబీఏ గ్రాడ్యుయేట్లు.. అకడమిక్స్ సిలబస్‌లో డేటా అనలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు అందించేలా పాఠ్యాంశాలు లేకపోవడం... మరోవైపు సర్టిఫికేషన్స్ పొందేలా సరైన వేదికలు అందుబాటులో లేక ఆయా స్కిల్స్ పొందడంలో వెనుకబడిపోతున్నారు. కంపెనీలు మాత్రం తమ ఉద్యోగులకు ఈ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని కోరుకుంటున్నాయి.

ఆ రెండు స్కిల్స్ తప్పనిసరి

ఎంబీఏ కోర్సు పరంగా అభ్యర్థులకు లభించే నైపుణ్యాలంటే.. ఠక్కున గుర్తొచ్చేవి సంక్షోభ పరిష్కారం(ప్రాబ్లమ్ సాల్వింగ్), సరైన నిర్ణయాలు(డెసిషన్ మేకింగ్). అకడమిక్ స్థాయిలో ప్రాక్టికల్ అప్రోచ్ తక్కువగా ఉండటం.. మెంటారింగ్ లేకపోవడంతో ఈ బేసిక్ స్కిల్స్‌లోనూ మన ఎంబీఏలు రాణించలేక పోతున్నారు. కంపెనీలు తమ మేనేజీరియల్ స్థాయి ఉద్యోగులు.. ట్రబుల్ షూటర్లుగా వ్యవహరించే సత్తా కలిగుండాలని భావిస్తున్నాయి. అందుకు మార్గంగా నిలిచే ప్రాబ్లమ్ సాల్వింగ్, డెసిషన్ మేకింగ్ అభ్యర్థుల్లో కొరవడి ఉద్యోగ సాధన సవాలుగా మారుతోంది. కాబట్టి ఈ బేసిక్ నైపుణ్యాలను మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లు అందిపుచ్చుకోవాలి.

క్రిటికల్ థింకింగ్

ఏదైనా టాస్క్ అమలుపరంగా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, ప్రస్తుత పరిస్థితి బేరీజు.. కంపెనీ విధానాలు దానికి తగినట్లు ఉన్నాయా? లేదా?.. ఇవీ క్రిటికల్ థింకింగ్ లక్షణాలు. ఎంబీఏ విద్యార్థుల నుంచి కంపెనీలు ఇప్పుడు ఇదే కోరుకుంటున్నాయి. ముఖ్యంగా సేవారంగ సంస్థలు ఇలా ఆలోచిస్తున్నాయి. తమ వినియోగదారుల అవసరాలు.. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీ విధానాలను అధ్యయనం చేస్తూ... సంస్థ పురోగతికి దోహదపడే ఆలోచనలు చేయాలని కోరుకుంటున్నాయి. అందుకు తోడ్పడే క్రిటికల్ థింకింగ్ ఎక్కువ శాతం మంది ఎంబీఏల్లో లోపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకోవడంలో ప్రధాన అడ్డంకిగా మారుతోంది.

ఉద్యోగాన్వేషణ

ఎంబీఏ గ్రాడ్యుయేట్లు కార్పొరేట్ కొలువులు చేజిక్కించుకోవడంలో స్వీయ అన్వేషణ సాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. టైర్-1 ఇన్‌స్టిట్యూట్స్‌లో.. ప్లేస్‌మెంట్ సెల్స్, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఉద్యోగ సాధనపరంగా సహాయ, సహకారాలు అందిస్తున్నాయి. టైర్ -2, 3 ఇన్‌స్టిట్యూట్‌ల విషయంలో ఈ పరిస్థితి కనిపించడం లేదు. వీటిలో నిబంధనల ప్రకారం- ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నా.. పరిశ్రమలతో అనుసంధానం ఉండటం లేదు. దాంతో కంపెనీల్లో అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన ఉండటం లేదు. అభ్యర్థులు ప్రముఖ జాబ్ సెర్చ్ పోర్టల్స్, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్స్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలి. సోషల్ నెట్‌వర్కింగ్ ద్వారా ఆయా రంగాల నిపుణులను సంప్రదిస్తే ఉద్యోగావకాశాలు తెలవడమే కాక.. అవసరమైన నైపుణ్యాల గురించి అవగాహన ఏర్పడుతుంది.

ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే

ఇటీవలి మరో అనూహ్య పరిణామం.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సొంతం చేసుకున్న చాలామంది ఫ్రెషర్స్ స్థిరంగా ఒక కంపెనీలో ఒకట్రెండేళ్లు కూడా విధులు నిర్వర్తించలేక పోవడం. సంస్థ గురించి, జాబ్ ప్రొఫైల్స్ గురించి ముందుగానే తెలుసుకొని అందుకు అనుగుణంగా మానసికంగా, నైపుణ్యాల పరంగా సిద్ధం కాకపోవడమే దీనికి ప్రధాన కారణం. కాబట్టి ఉద్యోగాన్వేషణ నుంచే జాబ్ ప్రొఫైల్ గురించి అవగాహన పెంచుకోవాలి. ఉద్యోగంలో చేరిన తొలి రోజు నుంచే కంపెనీ వాస్తవ పరిస్థితులు, విభాగాల పనితీరు, అనుసరిస్తున్న విధానాలు తెలుసుకోవాలి. అందులో నైపుణ్యాలు పెంచుకుంటూ నిత్య విద్యార్థిగా అడుగులు వేయాలి. జాబ్ ప్రొఫైల్ ఏదైనా దానికి అనుసంధానంగా ఉన్న టెక్నాలజీలపై అవగాహన ఏర్పరచుకోవాలి. అప్పుడే కంపెనీలో దీర్ఘకాలం మనుగడ సాగించడమే కాక.. ఉన్నత స్థానాలకు చేరుకోవడం సాధ్యమవుతుంది.

మరో మార్గం ఇంటర్న్‌షిప్

ఇంటర్న్‌షిప్స్.. నేటితరం మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగ సాధన సమస్యలను పరిష్కరించే మరో మార్గం. పూర్తి స్థాయి ఉద్యోగం లభించే వరకు సంస్థల్లో ఇంటర్న్‌షిప్స్ చేయాలి. ఆ సమయంలో మంచి నైపుణ్యాలు ప్రదర్శిస్తే అదే సంస్థలో శాశ్వత ఉద్యోగం లభించే అవకాశమూ ఉంటుంది.

స్కిల్స్ నేర్చుకోవాలి

ఎంబీఏ గ్రాడ్యుయేట్ల ఉద్యోగాన్వేషణ ఇబ్బందులకు ప్రధాన కారణం వారి నైపుణ్య స్థాయి. కొత్త టెక్నాలజీలు, స్కిల్స్ తెలుసుకొని వాటిలో శిక్షణ పొందితే స్వీయ అన్వేషణ ద్వారానూ ఉద్యోగ సాధన సాధ్యమవుతుంది. మెరుగైన ఇన్‌స్టిట్యూట్‌లలో శిక్షణ ద్వారా ఇండస్ట్రీ పరంగానూ మంచి గుర్తింపు లభిస్తుంది. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లలో ఎంపికైనవారు సైతం ఉద్యోగ నిర్వహణకే పరిమితం కాకుండా... కంపెనీలోని ఇతర విభాగాలపైనా అవగాహన పెంచుకుంటే మల్టీ డైమెన్షన్ స్కిల్స్ అలవడుతాయి.

– ఎస్.వి.నాథన్, చీఫ్ టాలెంట్ ఆఫీసర్, డెలాయిట్

సాక్షి బిజినెస్
మంగళవారం 1-8-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
205 ▲	63 ▲
32,515	10,077

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండూ రాత్రి 11.30కి)

నాస్‌డాక్	6,347	▼	28
డోజోన్స్	21,921	▲	91
ఎఫ్‌టీఎస్ఈ 100	7,372	▲	4
డాక్స్	12,118	▼	44
షాంఘై	3,274	▲	21
నికాయ్	19,925	▼	35

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.30	64.98
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	82.76	85.61
€	యూరో	ఎస్‌బీఐ	73.90	76.51
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.03	59.05
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	50.17	51.98
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.46	48.04
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.51	18.39
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.88	18.56
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.74	10.94

ఫియట్ ‘జీప్ కంపాస్’ @ రూ.14.95 లక్షలు



ముంబై: ఫియట్ క్రిస్లర్ ఆటోమొబైల్ (ఎఫ్‌సీఏ) ఇండియా తాజాగా తొలి మేడిన్ ఇండియా ‘జీప్ కంపాస్’ ఎస్‌యూవీని దేశీ మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దీని ప్రారంభ ధర రూ.14.95 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్ ఢిల్లీ) ఉంది. కస్టమర్లకు ఆగస్ట్ 6 నుంచి ఈ ఎస్‌యూవీలను డెలివరీ చేస్తామని కంపెనీ తెలిపింది. ‘జీప్ కంపాస్‌కు కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అందుకే ధరను ముందుగానే ప్రకటించాం. దీంతో వారు వారి కొనుగోలు ప్రణాళికలపై అంతిమ నిర్ణయానికి రావొచ్చు’ అని ఎఫ్‌సీఏ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ కెవిన్ ఫ్లైన్ తెలిపారు. కస్టమర్ల నుంచి వచ్చిన ప్రి-బుకింగ్స్ ఆధారంగా ముందుగా డీజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను, తర్వాత దీపావళి పండుగ సమయంలో పెట్రోల్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది చివరకు డీలర్ నెట్‌వర్క్‌ను 60కి పెంచుకుంటామని తెలిపారు. కాగా కంపెనీ పుణే సమీపంలోని రన్‌జన్‌గావ్ ప్లాంటులో జీప్ కంపాస్ మోడల్‌ను తయారు చేస్తోంది.

ఐటీ రిటర్న్‌ల దాఖలుకు గడువు పొడిగింపు

- ఆగస్టు 5 వరకు అవకాశం
- ఆధార్-పాన్ అనుసంధానానికి మరింత సమయం

న్యూఢిల్లీ: ఆదాయపు పన్ను శాఖ తాజాగా 2016-17కు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ (ఐటీఆర్) ఫైలింగ్‌కు గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులకు ఆగస్టు 5 వరకు ఫైలింగ్‌కు వెసులుబాటు కల్పించింది. అలాగే వీరికి ఆధార్ కార్డును పాన్ కార్డుతో అనుసంధానం చేసుకోవడానికి మరింత సమయాన్ని ఇచ్చింది. ఆగస్ట్ 31 చివరి నాటికి అనుసంధాన ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని కోరింది. పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్ ఫైలింగ్‌కు వారి ఆధార్ కార్డును, పాన్‌కార్డును



అనుసంధానం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జూలై 1 నుంచి దీన్ని తప్పనిసరి చేసింది.

‘మామూలుగా ఐటీఆర్ ఫైలింగ్‌కు సోమవారం చివరి రోజు. కానీ చివరి రోజు కావడంతో విపరీతమైన రద్దీ ఉండింది. దీంతో చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఈ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన్ అవ్వలేకపోయారు. దీనికి సంబంధించి మాకు పలు ఫిర్యాదులు అందాయి. అందుకే గడువును ఇంకాస్త పొడిగించాం’ అని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక ప్రకటన విడుదల చేసింది. ఐటీఆర్ ఫైలింగ్‌కు ఆధార్ తప్పనిసరి చేయడం వల్ల కూడా సమస్యలు ఎదురయ్యాయని తెలిపింది. ‘కొన్ని సందర్భాల్లో ఆధార్ కార్డు, పాన్ కార్డు డేటా సరిపోవడం లేదు. అప్పుడు రెండింటి అనుసంధానంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి’ అని పేర్కొంది. ఇప్పుడు ఈ-ఫైలింగ్ రిటర్న్‌కు ఆధార్ నంబర్ లేదా ఆధార్‌కు దరఖాస్తు చేసుకున్న అక్నాలెడ్జ్‌మెంట్ నంబర్ సరిపోతుందని, తర్వాత ఆధార్‌తో పాన్‌ను అనుసంధానం చేసుకోవచ్చని తెలిపింది. కానీ ఈ అనుసంధానం ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగస్టు 31 లోపు పూర్తవ్వాలని పేర్కొంది. ఆధార్, పాన్ అనుసంధానం పూర్తయితేనే రిటర్న్స్ ప్రక్రియ పూర్తవుతుందని హెచ్చరించింది.

ఇక బ్యాంకు ఖాతా నంబరు పోర్టబిలిటీ!

బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ సూచన

ముంబై: మొబైల్ నంబరు పోర్టబిలిటీ తరహాలోనే బ్యాంకు అకౌంటు నంబరు పోర్టబిలిటీని కూడా అందుబాటులోకి తేవడంపై రిజర్వ్ బ్యాంక్ దృష్టి సారించింది. ఇది సాకారమైతే.. ఒక బ్యాంకు సర్వీసులపై అసంతృప్తితో వేరే బ్యాంకుకు మారినా.. లావాదేవీల సౌలభ్యం కోసం పాత ఖాతా నంబరునే కొనసాగించుకునే వెసులుబాటు లభించనుంది. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ తరహాలోనే అకౌంటు నంబరు పోర్టబిలిటీ అమలు చేసే దిశగా బ్యాంకులు కసరత్తు చేయాలని రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ ఎస్ఎస్ ముంద్రా సూచించారు. మరింత పోటీతత్వంతో పనిచేసేందుకు, ఖాతాదారులకు మెరుగైన సర్వీసులు అందించేందుకు ఇది తోడ్పడగలదని పేర్కొన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వార్షిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా ముంద్రా చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ఆర్‌బీఐ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. టెక్నాలజీని విస్తృతంగా వినియోగించే కొత్త తరం ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంపై బ్యాంకులు దృష్టి సారించాలని ఆయన సూచించారు.



సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- స్వల్ప కాలానికి మంచి రాబడినిచ్చే షేర్లు
- జిగేల్మంటున్న పసిడి స్టాక్‌లు
- ఎల్ అండ్ టీ షేర్ కొందామా?
- రేట్ కట్ సమయాన డెట్ ఫండ్స్ మేలు
- స్టాక్ మార్కెట్లో సక్సెస్ కావాలంటే
- జూలైలో 50% రాబడి ఇచ్చిన ఏడు షేర్లు
- ఏడాది గరిష్ట స్థాయి చేరువలో ఎస్‌బీఐ

మరిన్ని ఆసక్తికరమైన కథనాలు, స్టాక్ అప్‌డేట్స్..

WWW.SAKSHIBUSINESS.COM

సేవింగ్స్ వడ్డీకి ఎస్‌బీఐ చిల్లు

- వడ్డీ రేటు అర శాతం తగ్గింపు
- రూ.కోటి లోపు ఇకపై 3.5 శాతమే వడ్డీ
- ఆపై నగదు నిల్వలుంటే 4 శాతం
- లాభాలు పెంచుకునేందుకు తెలివైన నిర్ణయం
- 95% రూ. కోటిలోపు సేవింగ్స్ ఖాతాలే



న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) సేవింగ్స్ ఖాతాల(ఎస్‌బీ) డిపాజిట్లపై వడ్డీ రేటును 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తూ అనూహ్యమైన నిర్ణయం తీసుకుంది. కీలకమైన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ సమీక్షా సమావేశం ముందు రేట్ల తగ్గింపు నిర్ణయాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. జూలై 31 నుంచి అమల్లోకి వచ్చేలా ఎస్‌బీఐ సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లపై రెండు రకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. ఇంతకు ముందు వరకు ఫ్లాట్‌గా 4 శాతం వడ్డీ రేటు అమల్లో ఉండగా, ఇకపై రూ.కోటి పైబడి నగదు నిల్వలపైనే ఈ వడ్డీ రేటును ఆఫర్ చేస్తోంది. రూ.కోటిలోపు ఉన్న నగదు నిల్వలపై వడ్డీ రేటును అర శాతం తగ్గించి 3.5 శాతంగా నిర్ణయించింది. ద్రవ్యోల్బణం రేటు తగ్గడం, అధిక వాస్తవిక వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకుని సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించినట్టు ఎస్‌బీఐ తెలిపింది. దీనివల్ల మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (వ్యయాల ఆధారంగా రుణ వితరణ రేటు, ఎంసీఎల్ఆర్)ను ప్రస్తుత రేటు వద్దే కొనసాగించేందుకు సాధ్యపడుతుందని వివరించింది. కాగా, సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ రేటును అర శాతం తగ్గించడం వల్ల ఎస్‌బీఐ లాభం ఏకంగా 20 శాతం మెరుగుపడుతుందని పలు బ్రోకరేజీ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

ఎస్‌బీ ఖాతాల్లో రూ.9.4 లక్షల కోట్లు...

రుణాలకు డిమాండ్ తగ్గడం, అధిక వాస్తవిక వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకుని సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించినట్టు ఎస్‌బీఐ తెలిపింది. రూ.కోటిలోపు ఉన్న సేవింగ్స్ ఖాతా డిపాజిట్లు రూ.9.4 లక్షల కోట్లుగా ఎస్‌బీఐ ఎండీ (ఇన్‌చార్జ్) రజనీష్‌కుమార్ వెల్లడించడం గమనార్హం. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంసీఎల్ఆర్ పెంపు లేదా సేవింగ్స్ డిపాజిట్ రేట్ల తగ్గింపు.. ఈ రెండు ప్రత్యామ్నాయాలే తమ ముందున్నాయన్నారు. ఎంసీఎల్ఆర్‌ను పెంచితే రుణాలు భారం అవుతాయన్నారు. అయితే, ఎస్‌బీఐ నిర్ణయం కోట్లాది మంది చిన్న ఖాతాదారుల పొదుపుపై ప్రభావం చూపనుంది. ఎస్‌బీఐకి 42 కోట్ల మంది వరకు ఖాతాదారులున్నారు. ఇటీవలి కాలంలో ఖాతాదారుల నుంచి అధిక ఆదాయాలను రాబట్టుకునే పలు నిర్ణయాలకు ఎస్‌బీఐ తెర తీస్తోంది. పొదుపు ఖాతాల్లో కనీస నగదు నిల్వలను పెంచుతూ లోగడ సంచలన నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. విఫలమైతే జరిమానాల బాదుడునూ అమల్లో పెట్టింది. ఇదంతా లాభాలు పెంచుకునే వ్యూహమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మిగిలిన బ్యాంకులూ అనుసరిస్తాయా?

ఎస్‌బీఐ నిర్ణయం మిగిలిన బ్యాంకులను ఈ దిశగా నడిచేందుకు పురికొల్పే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సేవింగ్స్ ఖాతా నిల్వలపై 6% వడ్డీ రేటును ఆఫర్ చేస్తున్న యస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకులు ఈ విధమైన రేట్ల కోత నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఎస్‌బీఐ బాటలోనే హెచ్‌డీఎఫ్ బ్యాంకు అనుసరిస్తే పన్ను ముందస్తు లాభం పెరుగుతుందని, ఐసీఐసీఐ బ్యాంకు లాభం సైతం రూ.1,000 కోట్లు వృద్ధి చెందుతుందని సీఎల్ఎస్ఏ తెలిపింది. సేవింగ్స్ వడ్డీ తగ్గింపుతో మొత్తంమీద బ్యాంకింగ్ రంగ ఆదాయం 11% మెరుగవుతుందని, ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ ప్రయోజనం 24% వరకు ఉంటుందని పేర్కొంది.

బ్యాంకుల్లో ఉన్న సేవింగ్స్ డిపాజిట్ల పరిమాణం...

బ్యాంకు పేరు	సేవింగ్స్ డిపాజిట్లు (%)
ఎస్‌బీఐ	36
పీఎన్‌బీ	34
యూనియన్ బ్యాంకు	28
బ్యాంకు ఆఫ్ ఇండియా	27
కెనరా బ్యాంకు	26
బ్యాంకు ఆఫ్ బరోడా	25
ఓరియెంటల్ బ్యాంకు	22
ఐసీఐసీఐ బ్యాంకు	35
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు	30
యాక్సిస్ బ్యాంకు	30
కోటక్ బ్యాంకు	26
యస్ బ్యాంకు	23
ఇండస్‌ఇండ్ బ్యాంకు	21

రూ.4,500 కోట్ల మేర ప్రయోజనం: మోతీలాల్

కన్సాలిడేటెడ్‌గా చూసుకుంటే రేటు కోత వల్ల ఎస్‌బీఐ పన్ను ముందస్తు లాభం రూ.4,500 కోట్లు పెరుగుతుందని మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్ అనలిస్ట్ అల్పేష్ మెహతా అంచనా వేశారు. తాజా నిర్ణయం నేపథ్యంలో 2017-18 సంవత్సరానికి ఎస్‌బీఐ పన్ను ముందస్తు లాభం అంచనాలను మోతీలాల్ 20 శాతం అధికం చేసింది. 95 శాతం ఖాతాలు రూ.కోటిలోపు బ్యాలెన్స్ ఉన్నవిగా భావించి ఈ అంచనా వేసింది.

మరింత చౌకకే రుణాలు: యాంబిట్ క్యాపిటల్

సేవింగ్స్ డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల రేటు కోత వల్ల ఆదాయంలో 10 శాతం వృద్ధికి వీలుంటుందని యాంబిట్ క్యాపిటల్ అనలిస్ట్ పంకజ్ అగర్వాల్ పేర్కొన్నారు. సేవింగ్స్ రేటు తగ్గింపుతో మరింత తక్కువ రేటుకు రుణాలను ఆఫర్ చేయడానికి అవకాశం ఉంటుందని, దాంతో అతిపెద్ద బ్యాంకుగా ఉన్న ఎస్‌బీఐ తన మార్కెట్ వాటాను పెంచుకోగలదన్నారు.

ఏపీ, తెలంగాణలో ఎలక్ట్రానిక్ క్లస్టర్లకు ఓకే

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ అదనపు సెక్రటరీ అజయ్‌కుమార్ ఈ మేరకు ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో ఏపీఐఐసీ 500 ఎకరాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన క్లస్టర్‌కు అనుమతి లభించింది. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.340 కోట్లు. అలాగే తెలంగాణ ప్రభుత్వం రెండు క్లస్టర్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. వీటిలో హైదరాబాద్ సమీపంలో రావిర్యాల వద్ద టీఎస్ఐఐసీ 600 ఎకరాల్లో నెలకొల్పనున్న ప్రాజెక్టుకు క్లియరెన్సు వచ్చింది. ప్రాజెక్టు వ్యయం రూ.667 కోట్లు. ఇందులో కేంద్రం రూ.240 కోట్లను గ్రాంటు రూపంలో సమకూర్చనుంది.



శంషాబాద్ సమీపంలోని మహేశ్వరం వద్ద మహేశ్వరం సైన్స్ పార్క్ ఏర్పాటుకు సైతం ప్రతిపాదనలు పంపింది. దీనికి అనుమతి రావాల్సి ఉంది. అజయ్ కుమార్ ట్వీట్‌కు స్పందిస్తూ శుభవార్త తెలిపినందుకు కృతజ్ఞతలు అంటూ తెలంగాణ ఐటీ మంత్రి కె.తారక రామారావు ట్వీట్ చేశారు. కాగా, ఎలక్ట్రానిక్స్ దిగుమతుల భారం తగ్గించడానికి దేశీయంగా వీటి తయారీని ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే క్లస్టర్లను నెలకొల్పుతోంది. కేంద్రం నిధులతో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తారు.

మౌలిక రంగం వృద్ధి పేలవం

- జూన్‌లో కేవలం 0.4 శాతం

న్యూఢిల్లీ: ఎనిమిది పరిశ్రమల కీలక గ్రూప్ వృద్ధి రేటు జూన్‌లో పేలవ పనితనాన్ని ప్రదర్శించింది. ఈ నెలలో కేవలం 0.4% వృద్ధి (2016 జూన్ ఉత్పత్తితో పోల్చి- అప్పట్లో వృద్ధి రేటు 7 శాతం) నమోదయ్యింది. ఇదే ఏడాది మే నెలలో ఈ గ్రూప్ వృద్ధి రేటు 4.1%. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 (బొగ్గు, క్రూడ్ ఆయిల్, సహజవాయువు, రిఫైనరీ ప్రొడక్టులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్) పారిశ్రామిక విభాగాల వాటా దాదాపు 37%. బొగ్గు, రిఫైనరీ ప్రొడక్టులు, ఎరువులు, సిమెంట్ రంగాల్లో అసలు వృద్ధిలేకపోగా క్షీణత నమోదుకావడం మొత్తం గ్రూప్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. జూన్‌లో మొత్తం ఎనిమిది రంగాల పనితీరునూ వేర్వేరుగా చూస్తే...



క్రూడ్‌ఆయిల్ ఉత్పాదకత -4.3 శాతం క్షీణత 0.6 శాతం వృద్ధికి మళ్లింది. సహజవాయువు ఉత్పత్తి -4.0 శాతం క్షీణత 6.4 శాతం వృద్ధికి చేరింది. బొగ్గు ఉత్పత్తి 12.1 శాతం వృద్ధి నుంచి -6.7% క్షీణతలోకి జారింది. రిఫైనరీ ఉత్పత్తులు 5.8 శాతం వృద్ధి -0.2 శాతం క్షీణతలోకి దిగింది. ఎరువుల రంగం 5.9 శాతం వృద్ధి -3.6 శాతం క్షీణతలోకి పడిపోయింది. సిమెంట్ రంగం10.5 శాతం వృద్ధి నుంచి -5.8 శాతం క్షీణతలోకి కుంగింది.

మెరుగుపడిన టెక్ మహీంద్రా లాభం

- క్యూ1లో 7% వృద్ధి; రూ.798 కోట్లు

ముంబై: ప్రముఖ ఐటీ కంపెనీ టెక్ మహీంద్రా జూన్ క్వార్టర్లో(క్యూ1) అంచనాలకు తగ్గట్టు మెరుగైన ఫలితాలను ప్రకటించింది. లాభం 6.57% వృద్ధితో రూ.798 కోట్లకు చేరుకుంది. ప్రధానంగా ఇతర ఆదాయం భారీగా పెరగడం మెరుగైన ఫలితాలకు తోడ్పడింది. కరెన్సీ హెడ్జింగ్‌తో 20 మిలియన్ డాలర్లు(రూ.130 కోట్లు), పుణేలో భూమి విక్రయం ద్వారా 9 మిలియన్ డాలర్లు (రూ.58 కోట్లు) రావడంతో మొత్తం మీద ఇతర ఆదాయం ఏకంగా 67% పెరిగి రూ.410 కోట్లకు చేరుకుంది. లాభంలో ఇతర ఆదాయం సగం ఉండడం గమనార్హం. ఇక జూన్ క్వార్టర్లో ఆదాయం సైతం 6% వృద్ధితో రూ.7,336 కోట్లకు చేరుకుంది. ఇక, జూన్ త్రైమాసికం నాటికి నికరంగా 1,713 మంది ఉద్యోగులను సంస్థ



తగ్గించుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను తగ్గించుకోగా, బీపీవో ఉద్యోగులను పెంచుకుంది. అట్రిషన్ రేటు 17 శాతంగా ఉంది. బ్లూ కాలర్డ్ నెట్ వర్క్ వ్యాపారం నుంచి వైదొలగడం, ఉద్యోగులకు కొత్త నైపుణ్యాలపై శిక్షణ వంటి చర్యల ద్వారా నిర్వహణ లాభాన్ని పెంచుకునే క్రమంలో ఉన్నామని కంపెనీ సీఈవో సీపీ గుర్నానీ తెలిపారు. రానున్న నెలల్లో అమెరికాలో 2,000 మందిని నియమించుకుంటామని తెలిపారు. ఇక ఉద్యోగుల వేతన పెంపును రెండో క్వార్టర్‌కు కంపెనీ వాయిదా వేసింది.

ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌కు స్నాప్‌డీల్ నో!!

విలీన చర్చలు నిలిపివేత

- వ్యాల్యుయేషన్, షరతులపై విభేదాలే కారణం
- ఇక ‘స్నాప్‌డీల్ 2.0’ వ్యూహం

న్యూఢిల్లీ: దేశీ ఈ-కామర్స్ విభాగంలోనే అత్యంత భారీ డీల్ కాగలదని భావించిన ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ కథ కంచికి చేరింది. వ్యాల్యుయేషన్, ఫ్లిప్‌కార్ట్ విధిస్తున్న షరతులపై విభేదాల కారణంగా విలీన చర్చలు నిలిపివేస్తున్నట్లు స్నాప్‌డీల్ తెలిపింది. ఇకపై సొంతంగానే కొనసాగాలని, ఆర్థిక పరిపుష్టత సాధించాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ‘స్నాప్‌డీల్ 2.0’ వ్యూహంతో ముందుకెళ్లనున్నట్లు కంపెనీ ప్రతినిధి వివరించారు. ‘గడిచిన కొద్ది నెలలుగా స్నాప్‌డీల్ వివిధ వ్యూహాలు, ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలిస్తూ వస్తోంది. ఇకపై స్వతంత్రంగానే ముందుకు సాగాలని కంపెనీ నిర్ణయించింది. దానికి అనుగుణంగానే వ్యూహాత్మక చర్చలన్నింటినీ నిలిపివేస్తోంది‘ అంటూ ఫ్లిప్‌కార్ట్‌ను ప్రస్తావించకుండా స్నాప్‌డీల్ అధికార ప్రతినిధి ఒక ప్రకటన చేశారు. ఫ్లిప్‌కార్ట్‌తో విలీనంపై చర్చలు మార్చి నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు, స్నాప్‌డీల్ ఇన్వెస్టరు సాఫ్ట్‌బ్యాంక్ దీనిపై స్పందిస్తూ.. ఔత్సాహిక వ్యాపారవేత్తలకు తమ మద్దతు కొనసాగుతుందని పేర్కొంది. స్నాప్‌డీల్‌లో దాదాపు 35 శాతం వాటాలు ఉన్న జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్.. ఈ డీల్‌ను అందరు ఇన్వెస్టర్ల నుంచి ఆమోదించేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ‘సొంతంగా ఎదగాలన్న స్నాప్‌డీల్ నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం. స్నాప్‌డీల్ 2.0 వ్యూహం ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. భారత ఈ-కామర్స్



విభాగంలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తాం‘ అని సాఫ్ట్‌బ్యాంక్ తెలిపింది. స్నాప్‌డీల్ లావాదేవీతో ఫ్లిప్‌కార్ట్‌లో వాటాలు దక్కించుకోవాలనుకుంది సాఫ్ట్‌బ్యాంక్. అయితే, తాజా పరిణామంతో ఫ్లిప్‌కార్ట్‌లో విడిగానే ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

షరతుల కొర్రీ..

నిధుల కొరతతో కటకటలాడుతున్న స్నాప్‌డీల్‌ను కొనుగోలు చేసేందుకు ముందు 800-850 మిలియన్ డాలర్లు ఆఫర్ చేసిన ఫ్లిప్‌కార్ట్ ఆ తర్వాత 950 మి. డాలర్లు (సుమారు రూ. 6,000 కోట్లు) ఇస్తామని ముందుకొచ్చింది. అయితే, ఇందుకోసం డీల్ అనంతరం తలెత్తే పరిణామాల్లో నష్టపరిహారాల బాధ్యత తదితర అంశాలకు సంబంధించి ఫ్లిప్‌కార్ట్ విధించిన షరతులు స్నాప్‌డీల్ వ్యవస్థాపకులకు రుచించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐటీ సంస్థ విప్రో చైర్మన్ అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీఇన్వెస్ట్, రతన్ టాటా వంటి మైనారిటీ ఇన్వెస్టర్ల నుంచి కూడా ఈ డీల్‌కు ఆమోదముద్ర కావాల్సి ఉంది. మైనారిటీ షేర్‌హోల్డర్లు ఈ ఒప్పందానికి అభ్యంతరాలేమి వ్యక్తం చేశారా అన్నది తెలియరాలేదు. ఈ-కామర్స్‌లో ఒకప్పుడు దిగ్గజంగా వెలిగినప్పటికీ.. కొన్నాళ్లుగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి పోటీ పెరుగుతుండటంతో స్నాప్‌డీల్ ప్రాభవం తగ్గుతూ వచ్చింది. గతేడాది ఫిబ్రవరిలో ఏకంగా 6.5 బిలియన్ డాలర్లు పలికిన స్నాప్‌డీల్ వ్యాల్యుయేషన్ ప్రస్తుతం బిలియన్ డాలర్ల స్థాయికి పడిపోయిన సంగతి తెలిసిందే.

ఫ్రీచార్జ్ నిధుల ఊతం..

స్నాప్‌డీల్ తమ గ్రూప్‌లో భాగమైన ఫ్రీచార్జ్, వల్కన్‌లను విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తున్న ప్రస్తుత తరుణంలో .. ఫ్లిప్‌కార్ట్ టేకోవర్ ఆఫర్‌ను తిరస్కరించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫ్రీచార్జ్‌ను యాక్సిస్ బ్యాంక్‌కి విక్రయించగా వచ్చిన రూ. 385 కోట్ల నిధులతో కంపెనీ మరికొంత కాలం కార్యకలాపాలు సాగించడానికి ఉపయోగపడనున్నాయి. మరోవైపు, స్వతంత్రంగానే ముందుకు సాగాల్సి రావొచ్చంటూ స్నాప్‌డీల్ సహ వ్యవస్థాపకుడు కునాల్ బెహల్ గత వారం ఉద్యోగులకు పంపిన ఈమెయిల్‌లోనే ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందం కుదరకపోవచ్చనే సంకేతాలు పంపారు. స్నాప్‌డీల్‌లో ప్రస్తుతం 1,200 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 2.0 వ్యూహంలో భాగంగా సిబ్బంది సంఖ్యను కూడా భారీగా తగ్గించుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. పోటీ తీవ్రంగా ఉన్న దేశీ ఈ-కామర్స్ మార్కెట్లో నిలదొక్కుకునేందుకు స్నాప్‌డీల్ 2.0 వ్యూహం ఎంతో ప్రత్యేకమైనదిగా ఉంటే తప్ప కష్టమని గ్రేహౌండ్ రీసెర్చ్ చీఫ్ అనలిస్ట్ సంచిత్ వీర్ గోగియా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తర్వాత మూడోస్థానానికి తీవ్ర పోటీ ఉందని, పేటీఎంకి కూడా అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.


హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్‌తో
మ్యాక్స్ లైఫ్ విలీనం రద్దు

- తీవ్ర జాప్యమే కారణం
- సొంత కార్యకలాపాల వృద్ధిపై దృష్టి
- మ్యాక్స్ ఇండియా వెల్లడి

న్యూఢిల్లీ: తీవ్ర జాప్యాల కారణంగా హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో మ్యాక్స్ లైఫ్, మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విలీన ప్రతిపాదనను ఉపసంహరిస్తున్నట్లు మ్యాక్స్ ఇండియా వెల్లడించింది. జూలై 31 దాకా వర్తించే ఎక్స్‌క్లూజివిటీ ఒప్పందాన్ని పునరుద్ధరించబోవడం లేదని స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. నెల రోజులుగా ఇరు వర్గాలు పలు ప్రత్యామ్నాయ విధానాలను పరిశీలించాయని, అయితే వీటిని ఖరారు చేయడంలో తీవ్ర జాప్యం జరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు మ్యాక్స్ ఇండియా పేర్కొంది. ఇకపై సొంతంగా కార్యకలాపాల విస్తరణ, కంపెనీల కొనుగోళ్లు తదితర వృద్ధి మార్గాలపై దృష్టి పెట్టనున్నట్లు వివరించింది. ఇటీవలే తాము ఐపీవోకి వెళ్తామని, ఐఆర్‌డీఏ అనుమతులు లభించనందున మ్యాక్స్ లైఫ్ డీల్‌ను తాత్కాలికంగా పక్కన పెడుతున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ ప్రకటించింది.

సంక్లిష్టమైన డీల్..

హెచ్‌డీఎఫ్‌సీ, బ్రిటన్‌కు చెందిన స్టాండర్డ్ లైఫ్ జాయింట్ వెంచర్ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్



లైఫ్. ఇందులో హెచ్‌డీఎఫ్‌సీకి 61.5%, స్టాండర్డ్ లైఫ్‌కి 35% వాటాలున్నాయి. మ్యాక్స్ గ్రూప్‌లో భాగమైన సంస్థ మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్. ఇది మిత్సుయి సుమిటోమో ఇన్సూరెన్స్‌తో ఏర్పాటు చైసిన మ్యాక్స్ లైఫ్‌కి హోల్డింగ్ సంస్థ. మ్యాక్స్ లైఫ్‌లో మ్యాక్స్ ఫైనాన్షియల్‌కి 68%, మిత్సుయి సుమిటోమోకి 26% వాటాలు ఉన్నాయి. ఇక, హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్‌లో విలీన ప్రణాళిక ప్రకారం.. ముందు మ్యాక్స్ లైఫ్‌ని మ్యాక్స్ ఫైనాన్షియల్‌లో విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఆ తర్వాత విలీన సంస్థ నుంచి బీమా వ్యాపారాన్ని విడదీసి హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కలుపుతారు. బీమా చట్టం 1938లోని సెక్షన్ 35 ప్రకారం బీమా సంస్థను బీమాయేతర సంస్థలో విలీనం చేయకూడదని స్పష్టం చేసింది. దీంతో ప్రతిపాదిత ఒప్పందానికి ఐఆర్‌డీఏ ఆమోదం లభించలేదు.




నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్,వ్యాపారస్తులు)	రూ.4,600 (కనిష్టం)	రూ.4,960 (గరిష్టం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.1,700 (కనిష్టం)	రూ.5,400 (గరిష్టం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.4,706 (కనిష్టం)	రూ.6,067 (గరిష్టం) (20న ముగింపు)
ఉల్లి (కర్నూలు)	రూ.260 (కనిష్టం)	రూ.840 (గరిష్టం) (20న ముగింపు)
చక్కెర(చెన్నై)	రూ.4,050	
బియ్యం(కరీంనగర్)	రూ.3,800 (హెచ్ఎంటీ)	
కందిపప్పు(చెన్నై)	రూ.6,000	
సుబాబులు(కృష్ణా)	రూ.4,400 (టన్నుకు) (ప్రభుత్వ మార్కెట్ మద్దతు ధర)	
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	రూ.7,376	











డిక్సాన్ టెక్నాలజీస్ ఐపీవోకు సెబీ ఆమోదం



న్యూఢిల్లీ: కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్, లైటింగ్ ఉత్పత్తుల తయారీదారు డిక్సాన్ టెక్నాలజీస్ ఐపీవోకు సెబీ ఆమోదం లభించింది. దీంతో రూ.600–650 కోట్ల సమీకరణకు మార్గం సుగమమైంది. ఈ కంపెనీ ఐపీవో పత్రాలను మేలో దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా రూ.60కోట్ల విలువైన షేర్లను కంపెనీ తాజాగా జారీ చేయనుండగా, కంపెనీలో ప్రస్తుతం వాటాదారులుగా ఉన్న వారు 37,53,739 షేర్లను ఆఫర్ చేయనున్నారు. ఐపీవో ద్వారా సమకూరే నిధులతో తిరుపతిలో ఎల్ఈడీ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలన్నది కంపెనీ ప్రణాళిక. డెహ్రాడూన్‌లోని లైటింగ్ ఉత్పత్తుల తయారీ సామర్థ్యాలను కూడా ఆధునీకరించాలని అనుకుంటోంది. అలాగే, రుణాల తీర్చేందుకు, కార్పొరేట్ అవసరాలకు కొంత నిధులను వినియోగించనుంది. ఐడీఎఫ్‌సీ బ్యాంకు, ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, యస్ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి

నేటి బోర్డు మీటింగ్స్

- ఈఐహెచ్ ➤ జేఎస్‌డబ్ల్యూ స్టీల్
- మారికో ➤ పవర్ గ్రిడ్ కార్ప్
- తాజ్ జీవీకే హోటల్స్ ➤ టొరెంట్ పవర్
- సెంచురీ ప్లేబోర్డ్స్ ➤ డీసీఎం శ్రీరామ్
- ఓరియెంట్ పేపర్ ➤ పీసీ జువెలర్

కార్పొ బ్రీఫ్..

ఇన్వెకాస్: లాటిస్ సెమికండక్టర్ కార్పొరేషన్‌కు చెందిన హెచ్‌డీఎంఐ డిజైన్ టీమ్‌తోపాటు సింప్లే ల్యాబ్స్‌ను కొనుగోలు చేయనుంది. ఫలితంగా 150 మంది అర్అండ్‌డీ టీమ్‌తోపాటు హైదరాబాద్, యూఎస్, చైనాలోని ల్యాబ్స్, ఇతర ఆస్తులు కంపెనీ ఖాతాలోకి రానున్నాయి.

సూచీల రికార్డు ముగింపు

- 32,500పైన ముగిసిన సెన్సెక్స్
- 10,077 వద్ద నిఫ్టీ క్లోజింగ్
- ఆర్‌బీఐ రేట్ల కోత అంచనాలు
- ప్రపంచ మార్కెట్ల సానుకూల ప్రభావం



ముంబై: రిజర్వ్‌బ్యాంక్ పాలసీ సమీక్షలో వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న అంచనాలు ఊపందుకోవడం, ప్రపంచ మార్కెట్లు సానుకూలంగా ట్రేడ్‌కావడంతో సోమవారం స్టాక్ సూచీలు రికార్డుస్థాయిలో ముగిసాయి. బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీలు గత గురువారం సూచీలు ఇంట్రాడేలో నెలకొల్పిన గరిష్టస్థాయిల్ని ఇంకా అందుకోనప్పటికీ, ముగింపులో కొత్త రికార్డుల్ని నెలకొల్పడం విశేషం. సెన్సెక్స్ 205 పాయింట్లు ర్యాలీ జరిపి 32,515 పాయింట్ల వద్ద క్లోజ్‌కాగా, నిఫ్టీ 63 పాయింట్ల పెరుగుదలతో 10,077 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. జూలై 27న ఇంట్రాడేలో సెన్సెక్స్ 32,672 పాయింట్ల వరకూ ర్యాలీ జరిపినప్పటికీ, ఆ రోజున 32,383 పాయింట్ల వద్ద ముగిసింది. అదేరోజున ఎన్ఎస్ఈ నిఫ్టీ ఇంట్రాడేలో 10,115 పాయింట్ల వరకూ పెరిగినా, 10,020 పాయింట్ల వద్దే క్లోజ్‌కాగలిగింది. ఆ రోజునాటి క్లోజింగ్ రికార్డుల్ని సూచీలు తాజాగా బద్దలు చేశాయి. ఇండెక్స్ హెవీవెయిట్ కంపెనీలు ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాల్ని ప్రకటించడంతో స్టాక్ మార్కెట్లోకి లిక్విడిటీ వెల్లువెత్తుతున్నదని, ఈ నేపథ్యంలో రిజర్వ్‌బ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న అంచనాలు బలపడటంతో పటిష్టమైన ర్యాలీ సాధ్యపడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. మరోవైపు బ్యాంకింగ్ దిగ్గజం పొదుపు డిపాజిట్లపై వడ్డీ రేటును తగ్గించడంతో ఇతర బ్యాంకులు కూడా ఇదేబాటను అనుసరిస్తాయన్న అంచనాలతో బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్లు జరిగాయని ఆయన వివరించారు.

ఎస్‌బీఐ అప్...బ్యాంక్ నిఫ్టీ పరుగు....

ఎస్‌బీఐ నేతృత్వంలో పలు బ్యాంకింగ్ షేర్లు ర్యాలీ జరపడంతో బ్యాంక్ నిఫ్టీ చరిత్రాత్మక గరిష్టస్థాయి 25,168 పాయింట్ల వద్దకు ర్యాలీ జరిపింది. చివరకు 1.18 శాతం పెరుగుదలతో 25,103 పాయింట్ల రికార్డుస్థాయి వద్ద ముగిసింది. రూ. 1 కోటిలోపు వున్న పొదుపు డిపాజిట్లపై వడ్డీ రేటును 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గిస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించడంతో ఆ షేరు భారీ ట్రేడింగ్ పరిమాణంతో 4.5 శాతం ర్యాలీ జరిపి 52 వారాల గరిష్టస్థాయికి సమీపంలో రూ. 312.50 వద్ద ముగిసింది. ఈ రేటు తగ్గింపుతో ఎస్‌బీఐ లాభం వచ్చే ఆర్థిక సంవత్సరంలో 20% పెరుగుతుందని అంచనాలు మార్కెట్లో ఏర్పడిన నేపథ్యంలో ఈ కౌంటర్లో కొనుగోళ్లు జరిగినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఇతర బ్యాంకింగ్ షేర్లు బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కొటక్ బ్యాంక్‌లు 1–2% మధ్య ఎగిసాయి. ఇక సెన్సెక్స్ షేర్లలో గత శుక్రవారం ఫలితాలు వెల్లడించిన ఎల్ అండ్ టీ 2.85 శాతం ఎగిసింది. టాటా స్టీల్, ఓఎన్‌జీసీ, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1–3% మేర పెరిగాయి. మరోవైపు ఫార్మా షేర్లలో డౌన్‌ట్రెండ్ కొనసాగింది. డాక్టర్ రెడ్డీస్, లుపిన్, సన్‌ఫార్మాలు 3–4% మధ్య క్షీణించాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,689
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	28,680
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	3,38,648
ఎఫ్ఐఐ	-1,197
డీఐఐ	1,768

బీఓబీ... 'ఫ్యూచర్స్' సిగ్నల్స్!



ఈ రోజు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో (ఎఫ్అండ్ ఓ) ఏ షేర్లయితే బెటర్? ఆ 'ఫ్యూచర్ సిగ్నల్స్' 'సాక్షి' పాఠకులకు ప్రత్యేకం...

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ)

సోమవారం మార్కెట్ ట్రేడింగ్ సమయంలోనే...పొదుపు డిపాజిట్లపై వడ్డీ రేటును అరశాతం తగ్గిస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించడంతో ఎస్‌బీఐ తర్వాత అధిక ట్రేడింగ్ పరిమాణంతో బాగా పెరిగిన షేరు బ్యాంక్ ఆఫ్ బరోడా. ఇది 2.9 శాతం ఎగిసి ఆరువారాల గరిష్టస్థాయి రూ. 166 వద్ద ముగిసింది. అయితే ఈ షేరు ఫ్యూచర్ కాంట్రాక్టు ధర ప్రీమియం కాస్త తగ్గింది. ఓపెన్ ఇంట్రెస్ట్ (ఓఐ) నుంచి కూడా స్వల్పంగా షేర్లు కట్ అయ్యాయి. అయినా ఈ కాంట్రాక్టులో ఇంకా 5 కోట్ల షేర్ల ఓఐ వుంది. ఇది జూలై సిరీస్ ప్రారంభ దినాలతో పోలిస్తే ఎక్కువే. ప్రీమియం, ఓఐలు తగ్గడం షార్ట్ కవరింగ్‌ను సూచిస్తున్నది. రూ. 170 స్ట్రయిక్ వద్ద పెద్ద ఎత్తున కాల్ రైటింగ్ జరగడంతో 5.39 లక్షల షేర్లు యాడ్ అయ్యాయి. ఈ స్ట్రయిక్ వద్ద ప్రస్తుతం 18.55 లక్షల షేర్ల బిల్డప్ వుంది. ఇదే సమయంలో రూ. 165, రూ. 160 స్ట్రయిక్స్ వద్ద పుట్ రైటింగ్ ఫలితంగా 4.55 లక్షలు, 3.46 లక్షల చొప్పున షేర్లు యాడ్ అయ్యాయి. ఈ స్ట్రయిక్స్ వద్ద 13.54 లక్షలు, రూ.19.09 లక్షల షేర్ల చొప్పున పుట్ బిల్డప్ వుంది. సమీప భవిష్యత్తులో ఈ షేరుకు రూ. 170 స్థాయి అవరోధం కల్పించవచ్చని, ఈ స్థాయిని అధిగమిస్తేనే తదుపరి అప్‌ట్రెండ్ సాధ్యపడుతుందని కాల్ ఆప్షన్ డేటా వెల్లడిస్తుండగా, క్షీణత సంభవిస్తే రూ. 165–160 శ్రేణి మద్దతు కల్పించవచ్చని పుట్ ఆప్షన్ రైటింగ్ సూచిస్తున్నది.

➜ పీటీసీ ఫ్యూచర్ సంకేతాలెలా ఉన్నాయి?

ఈ వివరాలు www.sakshibusiness.comలో

సహారా లైఫ్.. ఐఆర్‌డీఏఐ ఉత్తర్వుపై వారం స్టే!

ముంబై: సహారా ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్ఐఎల్ఐసీ)కి వారం పాటు ఊరట లభించింది. 'సామర్థ్యం' లేదన్న ప్రాతిపదికన ఈ సహారా గ్రూప్ కంపెనీ బిజినెస్‌ను ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు అమ్మివేయాలన్న ఇన్సూరెన్స్ రెగ్యులేటర్– ఐఆర్‌డీఏఐ నిర్ణయంపై సోమవారం సెక్యూరిటీస్ అప్పీలెట్ ట్రిబ్యునల్ (శాట్) వారం పాటు స్టే విధించింది. తదుపరి విచారణను ఆగస్టు 7వ తేదీకి వాయిదా వేసింది. ఐఆర్‌డీఏఐ ఉత్తర్వు చెల్లదని ఎస్ఐఎల్ఐసీ దాఖలు చేసిన పిటిషన్ 'విచారణార్హత'పై తదుపరి వాయిదాలో శాట్ తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతానికి సహారా గ్రూప్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు (అడ్మిట్) స్వీకరించనప్పటికీ, యథాతథ పరిస్థితిని కొనసాగించాలని మాత్రం ఆదేశాలు ఇస్తున్నట్లు జస్టిస్ సీకేజీ నాయర్, జస్టిస్ జోగ్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది.

జీఆర్‌టీకి ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ అవార్డులు



హైదరాబాద్: జీఆర్‌టీ వారి సీజన్ ఆఫ్ లవ్ క్యాంపెయిన్–2017కు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ నుంచి మూడు పురస్కారాలు లభించాయి. '2017 సీజన్ ఆఫ్ లవ్‌లో మహోన్నత మైలురాయిని చేరుకున్నాం. విక్రయ విభాగంలో జాతీయ స్థాయి పురస్కారాన్ని దక్కించుకున్నాం. గిల్డ్ నుంచి మొత్తంగా మూడు పురస్కారాలను అందుకున్నాం' అని జీఆర్‌టీ ఒక ప్రకటనలో తెలిపింది. బంగారు ఆభరణాల వ్యాపారంలో నిర్ణయాత్మక స్థానంలో ఉన్న ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ నుంచి మూడు పురస్కారాలను అందుకోవడం తమకు గర్వకారణమని జీఆర్‌టీ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఆర్. అనంత పద్మనభన్ తెలిపారు. తాజా పురస్కారాల వల్ల నాణ్యత, పరిశుద్ధత విషయంలో తాము సరైన అడుగు వేశామని నిరూపితమైందని పేర్కొన్నారు.

2017-18 క్యూ1 ఆర్థిక ఫలితాలు

కంపెనీ	నికర లాభం(కోట్లలో)			మొత్తం ఆదాయం (కోట్లలో)		
	2017-18	2016-17	వృద్ధి(%)	2017-18	2016-17	వృద్ధి(%)
శ్రీ సిమెంట్	440	508	-13	2,995	2,566	17
బలరాంపూర్ చిని	120	111	8	1,136	827	37
టొరెంట్ ఫార్మా	188	292	-36	1,348	1,513	-11
వి–గార్డ్	23	43	-46	569	561	1.5
శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫై.	449	374	20	--	--	--
ఎస్సార్ షిప్పింగ్	-58	-50	--	188	186	1
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	-412	-397	--	3,210	3,444	-7

ఇండిగో లాభం పైపైకి

క్యూ1లో రూ.811 కోట్లు.. ఒక క్వార్టర్‌లో అత్యధిక లాభం ఇది



న్యూఢిల్లీ: చౌక ధరల విమానయాన సంస్థ ఇండిగో జూన్ త్రైమాసికంలో రూ.811 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో వచ్చిన లాభం రూ.592 కోట్లతో పోలిస్తే 37 శాతం వృద్ధి చెందింది. ఆదాయం సైతం 25 శాతం వృద్ధితో రూ.5,955 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే క్వార్టర్లో ఆదాయం రూ.4,741 కోట్లుగా ఉంది. జూన్ త్రైమాసికంలో పన్ను అనంతరం లాభం ఇప్పటి వరకు కంపెనీ ఓ త్రైమాసికంలో ఆర్జించిన అత్యధిక లాభంగా ఇండిగో ప్రెసిడెంట్ ఆదిత్యఘోష్ పేర్కొన్నారు. నెట్‌వర్క్ వృద్ధిపై తాము మరింత దృష్టిపెట్టేందుకు తాజా ఫలితాలు తోడ్పడతాయన్నారు. ఇక జూన్ త్రైమాసికంలో కంపెనీ వ్యయాలు సైతం 21 శాతం పెరిగి రూ.4,831 కోట్లుగా ఉన్నాయి. జూన్ 30 నాటికి రూ.10,184.7 కోట్ల నగదు నిల్వలు తమ వద్ద ఉన్నాయని కంపెనీ తెలిపింది. మొత్తం రుణం రూ.2,524 కోట్లుగా ఉందని, ఇదంతా కూడా విమానాలకు సంబంధించినదేనని, మూలధనం పరంగా ఎటువంటి రుణభారం లేదని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ నాటికి 40 శాతం మార్కెట్ వాటాతో ఇండిగో దేశంలోనే నంబర్ 1 విమానయాన సంస్థగా ఉంది. కంపెనీ నిర్వహణలో ఎయిర్‌బస్–320 విమానాలు 135 ఉన్నాయి. దేశంలోని 39 ప్రాంతాలు, ఏడు విదేశీ ప్రాంతాలకు విమానాలు నడుపుతోంది.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	28,690	▲	100
బంగారం (99.5, 10గ్రా)	28,540	▲	100
వెండి (కిలో)	38,355	▲	380
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	--		
బంగారం (22 క్యారెట్లు)	27,350	▼	10
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,200	▼	60
బంగారం (22 క్యారెట్లు)	27,300	▼	60
వెండి(కిలో)	38,640	▲	180
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,550	▼	50
బంగారం (22 క్యారెట్లు)	27,460	▲	20
వెండి(కిలో)	39,500	▼	100
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	29,200	▼	430
బంగారం (22 క్యారెట్లు)	27,300	▲	40
వెండి(కిలో)	39,900		0
విజయవాడ (శుక్రవారం ధరలు)			
బంగారం (24 క్యారెట్లు)	29,650		
బంగారం (22 క్యారెట్లు)	27,700		
వెండి(కిలో)	39,300		
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	29,600		
బంగారం (22 క్యారెట్లు)	27,380		
వెండి(కిలో)	39,700		

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	49.42 (రాత్రి 11.30కు)	$49.71 (శుక్రవారం ముగింపు)
బ్రెంట్	51.98 (రాత్రి 11.30కు)	$52.22 (శుక్రవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 01-08-2017

విశాఖ	318-00
చిత్తూరు	365-00
వరంగల్	312-00
ముంబై	360-00
చెన్నై	372-00
విజయవాడ	308-00
గోదావరి	308-00
నమక్కల్	360-00
31-7-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	310-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.70
బెంగళూరు	360-00
ఢిల్లీ	297-00
కోల్‌కతా	345-00

అంతర్జాతీయంగా అప్రమత్తత!

ఆర్థిక అంశాలపై భారత్‌కు ఐఎంఎఫ్ సూచన



న్యూఢిల్లీ: భారత్ ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ ఆర్థిక అంశాల పట్ల అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ సూచించింది. ముఖ్యంగా అంతర్జాతీయ రుణాలు, ఈక్విటీల్లోకి అంతర్జాతీయ నిధుల వంటి అంశాలపై జాగురూకత అవసరమని పేర్కొంది. ఆయా అంశాల పట్ల ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే రీతిలో భారత్ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావాల్సిన అవసరం ఉందని తన తాజా నివేదికలో పేర్కొంది. అయితే 2016–17లో భారత్‌కు సంబంధించి అంతర్జాతీయ ఫైనాన్షియల్ పరిస్థితులు సానుకూలంగానే ఉన్నాయని కూడా నివేదిక వివరించింది. 2013 నుంచీ ఆయా పరిస్థితులు మెరుగుపడుతూ వస్తున్నట్లు పేర్కొంది. మరిన్ని ముఖ్యాంశాలు చూస్తే...

- ➤ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ ద్రవ్య విధానాలను ఊహించినదానికన్నా ముందుగానే సాధారణ పరిస్థితికి (ఉద్దీపనల ఉపసంహరణలు) తీసుకురావాలని భావిస్తున్నాయి. ఇదిలావుంటే, ప్రపంచ ఆర్థిక వృద్ధి కూడా ఇంకా నెమ్మదిగానే ఉంది. ఆయా అంశాలకు లోబడి భారత్ భవిష్యత్ ఆర్థిక వ్యూహాలు రూపొందాల్సి ఉంది.
- ➤ భారత్ ద్రవ్య విధాన ప్రక్రియ, వ్యవస్థ పటిష్టమైంది. అయితే సరఫరాలవైపు సంస్కరణలు ఇంకా బలహీనంగా ఉన్నాయి. అలాగే ద్రవ్యలోటు మరింత దిగువస్థాయిలవైపు పయనించాలి. ఆయా చర్యల ద్వారా ద్రవ్యోల్బణాన్ని దిగువ స్థాయిల్లో కొనసాగించే వీలుంటుంది. అలాగే కరెంట్ అకౌంట్ లోటు కట్టడికి పసిడి దిగుమతులు మరింత తగ్గాలి.
- ➤ వస్తు, సేవల పన్ను మరింత పటిష్టస్థాయిలో అమలు జరగాలి. అలాగే సబ్సిడీల్లో సంస్కరణలు మరింత వేగంగా అమలు జరగాలి.
- ➤ విదేశీ వాణిజ్య రుణ (ఈసీబీ) వ్యవహారాల సరళీకరణ ముమ్ముందు మరింత జాగరూకతతో జరగాలి. కార్పొరేట్ ఒడిదుడుకుల అంశాలు ఇక్కడ పరిశీలించాలి.

జూన్ త్రైమాసికంలో వృద్ధి 6.6 శాతం: నొమురా

కాగా, జూన్ త్రైమాసికంలో భారత్ జీడీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా నమోదవుతుందని జపాన్ బ్రోకరేజ్ సంస్థ– నొమురా అంచనావేసింది. (జనవరి–మార్చిలో ఈ రేటు 6.1 శాతం) వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) అమలు తరువాత దేశంలో ఆర్థిక క్రియాశీలత కొంత మెరుగుపడిందని సంస్థ విశ్లేషించింది. 2017 రెండవ అర్ధభాగంలో వృద్ధిరేటు 7.4 శాతం.

నెక్సాన్‌పై టాటా ఆశలు

సెప్టెంబర్ నాటికి మార్కెట్‌లోకి!!



న్యూఢిల్లీ: దేశీ ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'టాటా మోటార్స్'.. 'నెక్సాన్' మోడల్‌పై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. దీని ద్వారా దేశీ ప్యాసెంజర్ వెహికల్స్ మార్కెట్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలోకి ఎంట్రీ ఇవ్వాలని సన్నద్ధమౌతోంది. నెక్సాన్ మోడల్‌ను సెప్టెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని చూస్తోంది. కాగా ప్రస్తుతం టాటా మోటార్స్.. కొత్త మోడళ్ల ఆవిష్కరణలో జాప్యం, మార్కెట్‌లోకి తెస్తున్న ప్రొడక్ట్‌లకు ఆశించినంత డిమాండ్ లేకపోవడం వంటి పలు గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇండియన్ కార్ల మార్కెట్‌లో కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని టాటా మోటార్స్ ప్రెసిడెంట్ (ప్యాసెంజర్ వెహికల్స్ బిజినెస్ యూనిట్) మాయంక్ పరీఖ్ తెలిపారు. మొత్తం మార్కెట్‌లో ఎస్‌యూవీ వాటా 12 శాతంగా ఉందని పేర్కొన్నారు.

నెక్సాన్‌పై ధీమాగా..

మార్కెట్‌లోకి తీసుకురానున్న నెక్సాన్ మోడల్‌పై పూర్తి ధీమాగా ఉన్నామని మాయంక్ తెలిపారు. నెక్సాన్‌లో ఏబీఎస్, డ్యూయెల్ ఎయిర్‌బ్యాగ్స్, మల్టీమోడ్ డ్రైవ్స్, 8 స్పీకర్స్–4 యాంప్లిఫయర్స్‌తో కూడిన ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 1.5 లీటర్ డీజిల్/1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్స్ వంటి ఫీచర్లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని వివరించారు.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1733.2	1731.2
ADANI PORT	395.9	395.75
AMBUJA CEME	263.15	262.6
ASIAN PAINT	1161.7	1153.25
AXIS BANK L	519.8	515.1
BAJAJ AUTO	2808.55	2828.15
BANK OF BAR	166.05	161.55
BHARTI AIRT	418.95	413.3
BOSCH LIMIT	24178.1	23804.4
BHARAT PETR	471.15	475.6
CIPLA LTD	560.1	566.1
COAL INDIA	249.1	251.55
EICHER MOTO	30081.2	29388.4
GAIL (INDIA	376.75	379.95
HCL TECHNOL	892.9	893.1
HDFC LTD	1789.25	1785.35
HDFC BANK L	1784.4	1778.5
HERO MOTOCO	3655.75	3630.3
HINDALCO I	219.65	215.85
HIND.Unilever	1155.75	1153.85
INDIABULLS	1175.25	1175.5
ICICI BANK	302.6	296.15
INDUSIND BA	1645.75	1628.35
BHARTI INFR	401.4	403.9
INFOSYS LIM	1011.2	997.35
INDIAN OIL	367.65	367.8
ITC LTD	285.25	291.55
KOTAK MAHIN	1021.65	1012.7
LARSEN & TO	1193.95	1161.4
LUPIN LIMIT	1032	1063.9
MAHINDRA &	1403.3	1392.2
MARUTI SUZU	7750.05	7630.45
NTPC LTD	164.2	163.9
OIL AND NAT	169.4	164.75
POWER GRID	223.3	214.65
RELIANCE IN	1615.2	1594.45
STATE BANK	312.5	299.1
SUN PHARMAC	531.65	550.8
TATA MOTORS	444.6	445.85
TATA MOTORS	260.5	261.95
TATA POWER	82	82.15
TATA STEEL	567.1	551.9
TATA CONSUL	2491.8	2484.3
TECH MAHIND	385.85	381.3
ULTRATECH C	4056.9	4024.2
VEDANTA LIM	279.85	274.6
WIPRO LTD	288.45	289.05
YES BANK LI	1809.5	1841.85
ZEE ENTERTA	541.75	540.6

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1421	1418.7
ASHOK LEYLA	109.5	109.4
BAJAJ FINSE	4991.85	4926.3
BAJAJ FINAN	1703.1	1701.35
BHARAT ELEC	178.75	177.9
BHEL	145.1	143.8
BRITANNIA I	3921.6	3906.65
CADILA HEAL	543.65	545.85
COLGATE PAL	1079.55	1070.75
CONTAINER C	1143.85	1141.25
CUMMINS IND	987.75	989.9
DABUR INDIA	310	310.5
DLF LIMITED	193.35	191.25
EMAMI LIMIT	1108.1	1104.55
GLAXOSMITHK	2400.95	2443.15
GLENMARK PH	697.05	717.45
GODREJ CONS	1037.25	1053.55
GLAXOSMITHK	5469.65	5536.05
HAVELLS IND	472.8	478.35
HIND.Petroleum	383.2	374.45
HIND.Zinc	282.9	277.85
ICICI PRU L	458.95	448
IDEA CELLUL	92.45	95.55
INTERGLOBE	1290.75	1286.1
JSW STEEL L	221.25	215.8
LIC HOUSING	690.45	720.9
MARICO LIMI	334.7	332.4
UNITED SPIR	2535.7	2560.1
MOTHERSON S	325	324.9
NHPC LTD	30.35	30.2
NMDC LTD.	126.75	122.9
ORACLE FIN	3622.65	3603.45
OIL INDIA L	287.5	281.75
PIRAMAL ENT	2952.5	2930.7
PETRONET LN	203.95	202.45
POWER FIN C	124.4	123.4
P&G HYGIENE	8041.95	7968.2
PIDILITE IN	795.85	787.9
PUNJAB NATI	162.3	158.85
RURAL ELEC	175.05	175.4
STEEL AUTHO	63.25	62.55
SHREE CEMEN	18601.7	17495.4
SIEMENS LTD	1455.15	1446.3
SHRIRAM TRA	1017	970.1
SUN TV NETW	780.35	797.1
TITAN COMPA	544.25	533.15
TORRENT PHA	1318.05	1245.75
UNITED BREW	820.6	817.2
UPL LIMITED	877.15	868.5

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9.03	9
Alphageo	850.1	851.8
Alu Flouride	59.95	58.85
Amar Raja Bat	834.5	839
And Bank	57	56.7
And Cemen	10.03	9.86
And Paper	321	316.3
And Petro	26.55	26.6
Anjani Portl	223.15	221.75
Aries Agro Ltd	148.1	146.95
Aurobindo Ph	719.4	724.05
Avantel Soft	238	247
Avanti Feeds	1641	1601.3
AvonOrg	5.91	6.11
BN Rathi Sec	36.95	36.9
Balaji Amin	330.2	331.5
Bambino Agro	199	193.85
Bartronics	15.3	15.42
Bhagira Chem	187.2	182.75
Bhagya Nag	24.65	25.05
Bhagya Wood	27.95	28.75
Brilliant Sec	8.1	8.48
CIL Securi	39.6	37.85
Color Chip	51.05	51.6
Cont Coffee	283.8	282.3
CoroFert	448.7	437
Cosboard Ind	38.95	39
Country Club	14.99	14.74
Cubex Tub	18.8	19
Cybermate	3.48	3.36
DR Reddy	2385.5	2462.05
Danlaw Tec	55	49.1
DecCement	1159.95	1169.9
Divi's Lab	671.9	673
Divya Granit	108.3	107.5
Dolphin Medi	1.43	1.39
Dredgin Corp	627.15	640.65
Empee Sugars	5.66	5.81
Everest Org	100	99.5
Fortune Info	111.25	112.15
Four Soft	111	112.4
GMR Ferro	3	3
GMR Infra	18.75	18.85
GVK Power	12.83	12.45
Gati Corpn	120.9	121.45
Gayatri Bio	12.35	13
Gayatri Proj	169.35	167.55
Gayatri Sugrs	10.24	10.34
Gennex Lab	4.47	4.42
GodavDru	40	40.45
Goldstn Tele	70.5	70.85
Goldstone Tech	8.15	7.85
Granules (I)	136.35	138.4
HBL Nife Pow	47.7	48.95
HYDIndus	1165.1	1148.6
Heritage Food	1247	1229.1
HindFlurocarb	15.39	15.39
ICSA Ltd	3.3	2.75
IDL Industrs	440	414.8
IKF Soft	0.68	0.65
IQMS Soft	16.25	16.6
IVRCL Infras	6.77	7.23
Incap	45	44.7
IndoNationl	891	892
Infotech En	523.25	524
Innaredy Com	3.3	2.75
Invinex Lab	131.05	131.05
JSTL	43.05	42.55
KCP LTD	103.75	104.5
KNR Constructio	210.05	208.75
KakatiCem	381.35	385.15
Kallam Spg	28	27.95
Karan Woo-sn	1.09	1.14
Kernex Micro	37	36.9
Krebs Bio	101	100
LGS Global	7.3	7.3
LN Polyester	2.19	2.19
LancoIndus	377	382.1
Laser Dot	8.27	8.7
Lokesh Mach	80.75	81.15
MIC Elec	8.67	8.71
Madhucon Proje	32	32.95
Maytas Infra	47.25	45.2
Medinova Dia	25.1	26.4
Mold-tek	49.8	50.3
Moldtek Plastic	279	279.5
Moschip Semi	46.55	47.5
NCLInd	196.25	204.95
NETTLINX	91.75	93.05
NMDC Ltd	126.75	122.7
NagarAgrich	38.05	38
NagarConst	88.85	89.9
Natco Pharma	973.55	977.75
Nava Bh Ventur	137.1	141.7
Neha Inter	6.09	6.41
Neocure Ther	3.63	3.8
Neuland Lab	1432	1453.5
Nihar Info Glo	17.6	17.5
Nile	623.1	640.65
Oil Country	46.85	46.05
Ortin labs	17.2	16.7
Pankaj Poly	7.49	7.14
Panyam Cemen	66.6	64.9
PennInd	54.7	54.75
PennProf	2.95	3.1
Phytochem I	59.9	58.25
Pitti Lamin	55.3	53.1
Pokarna	1296	1326.75
Prajay Engs	9.59	9.47
PremiExpl	488.5	503
Prism Cement	119	120.05
Raasi Refrac	5.67	5.96
Ragsan Petro	60.2	60.1
Rain Industries	129.9	130
Raj Packagin	60	59.95
Ram Informat	48.3	47.7
Reg.Ceramic	5.7	5.8
Restile Cer	5.5	5.69
Roopa Indus	12.66	13.32
Saamya Biotech	1.8	1.79
Sagar Cem	839	825
Samkrg Pist	300	293.65
Sampre Nutri	46.5	44.3
SangInd	89.5	92.2
Satvah. Ispat	41.8	42.8
Saven Techno	22.8	22.85
Secund	0.96	0.97
Sibar Auto	12.6	13.25
South Bio Tech	3.9	3.83
SrRayAlk	32.9	30.85
Srinivasa Ship	66.5	62.9
Sujana Metal	2.1	1.9
Sujana Towers	4.95	4.95
Sujana Univers	1.29	1.28
Surana Tele	5.11	5.32
Suryachakra Pow	1.68	1.69
Suryalata Sp	143.65	142.75
Suryava Spin	9.28	8.84
SuvarCem	165.3	168.05
Suven Pharma	166.4	168.3
TCI Finance	23.5	23.55
Taj Gvk Hotel	164.45	159.55
Tanla Solutions	39.05	38.7
Tirumala Seu	1.51	1.52
Trans Biotek	2.76	2.9
Transport Co	312.25	311.7
Trendy Knit	0.21	0.21
Usher Agro	8.07	8.07
VBC Ferro	42	43
VST Indus	3094.1	3139.25
Vamshi Rubb	73	68.65
Viceroy Hotels	19.15	19.45
VijayTextil	60	63.15
Vimta Labs	149.2	146.45
Virat Crane	36.5	36.15
Virinchi Con	87.7	87.25
VisakaInd	468.85	482.45
Vision Tech	1.69	1.7
Vista Pharma	32.1	32.95
Vivimed Labs	124.85	125
ZenoTech Lab	54.8	52.2



ఆలయం వద్ద కుటుంబసభ్యులతో భారత లా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీఎస్ చౌహాన్

శ్రీవారిని దర్శించుకున్న లా కమిషన్ చైర్మన్

సాక్షి, తిరుమల: భారత లా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీఎస్ చౌహాన్ సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయానికి వచ్చారు. తొలుత ధ్వజ స్తంభానికి మొక్కుకున్నారు. అనంతరం శ్రీవారిని, వకుళమాతను దర్శించుకుని, హుండీలో కానుకలు సమర్పించారు. రంగనాయక మండపంలో జస్టిస్‌కు వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

జలవనరుల శాఖ ఈఎన్‌సీగా గిరిధర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) చీఫ్ ఇంజనీర్ ఎం.గిరిధర్ రెడ్డికి జలవనరుల శాఖ పరిపాలన విభాగం ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఈఎన్‌సీ)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఈఎన్‌సీ, సీవోటీ కమిషనర్‌గా పనిచేస్తోన్న ఎంవీ రవికుమార్ సోమవారం పదవీ విరమణ చేశారు. దీంతో గిరిధర్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించాలని ఈఎన్‌సీ పంపిన నివేదికపై ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

518 మంది నూతన ఏఈఈలకు శిక్షణ

సాక్షి, అమరావతి: జలవనరుల శాఖలో కొత్తగా ఉద్యోగాలు పొందిన 518 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ)లకు బాపట్లలోని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ ఇవ్వడానికి అనుమతి ఇస్తూ ఆ శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ) ద్వారా జలవనరుల శాఖ నిర్వహించిన నియామక ప్రక్రియలో 518 మంది ఏఈఈలుగా ఎంపికయ్యారు. వీరికి సంబంధించిన అర్హత పత్రాలను ఈఎన్‌సీ (పరిపాలన) తనిఖీ చేసి.. నియామకపత్రాలను అందజేసింది. 2 నెలల శిక్షణ పూర్తయ్యాకే వారికి పోస్టింగ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గంటకు నలుగురు మహిళలు వ్యభిచార కూపంలోకి

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి



చీపురుపల్లి: ఏపీ, తెలంగాణల్లో మహిళల అక్రమ రవాణా 12 శాతంగా ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి చెప్పారు. ప్రతి గంటకు నలుగురు మహిళలు బలవంతంగా వ్యభిచార కూపంలోకి అడుగుపెట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారమిక్కడ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాలో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. టెర్రరిస్టులను సైతం పట్టుకుంటున్న నిఘా వ్యవస్థ.. మహిళలను అక్రమంగా తరలిస్తున్న వారిని మాత్రం పట్టుకోలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వంతో పాటు పోలీసులు, న్యాయ వ్యవస్థ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరముందన్నారు.

'50 ఏళ్లు దాటిన గిరిజనులకు పింఛను ఇవ్వాలి'

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 50 ఏళ్లు పైబడిన గిరిజనులందరికీ వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 500 జనాభా ఉన్న తండాలను, గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని కోరారు. మైదాన ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధికి జిల్లాకో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పోస్టుల్లో గిరిజనులకు స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వర్గీకరణ చేయకుంటే బీజేపీపై తిరగబడతాం

ఏపీ, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘాల హెచ్చరిక

సాక్షి, న్యూఢిల్లీ: ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, లేకుంటే బీజేపీపై తిరగబడతామని ఏపీ, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘాలు హెచ్చరించాయి. రెండు రాష్ట్రాల సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో ఐదు రోజులుగా నిర్వహించిన నిరసన కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. తెలంగాణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాట్లాడుతూ.. పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టకపోతే కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందన్నారు.

ఉద్యోగుల జోలికొస్తే ప్రతిఘటన తప్పదు

ప్రభుత్వానికి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్ హెచ్చరిక



డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జోలికి వస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశాఖలోని యల్లమ్మతోట సీఐటీయూ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. 30 ఏళ్ల సర్వీస్‌కే పనితీరు పేరిట పదవీ విరమణ చేయించాలనే అంశం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇదంతా ప్రతిపక్ష పార్టీకి చెందిన పత్రిక కుట్రగా మంత్రి యనమల రామకృష్ణుడు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఏ జీవో అయినా తుదిరూపం ఇవ్వడానికి ముందు ముసాయిదా రూపంలో తయారవుతుందని, ముసాయిదాలో మంత్రి సంతకం తర్వాత ఆ శాఖ కార్యదర్శి పేరిట తుది జీవో విడుదలవుతుందని యనమలకు తెలియదా? అని ప్రశ్నించారు. 30 ఏళ్ల సర్వీస్ చేసిన వారిని ఉద్యోగాల నుంచి విరమింపజేసే దురాలోచన ఏ స్థాయిలో ఉన్నా ఉద్యోగులు తిప్పికొడతారని హెచ్చరించారు.

వాణిజ్య శాఖలో 20 మందికి పదోన్నతులు

సాక్షి, అమరావతి: వాణిజ్య పన్నుల శాఖలో 20 మందికి పదోన్నతులు కల్పిస్తూ రెవెన్యూ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురు అసిస్టెంట్ కమిషనర్లు కె.శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, వై.భవనమోహన్, వి.ఎస్ కిరణ్ చౌదరి డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతి పొందారు. వీరితో పాటు ఎనిమిది మందికి అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి కల్పించడమే కాకుండా గతంలో అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి పొందని ఎనిమిదిమందికి పోస్టింగ్‌లు ఇస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

గుడ్డులో గుడ్డు!





జూపాడుబంగ్లా: సాధారణంగా కోడి గుడ్లు 50 నుంచి 60 గ్రాముల బరువు ఉంటాయి. అయితే కర్నూలు జిల్లా జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మండడి సతీశ్‌రెడ్డికి చెందిన కోళ్లఫారంలోని ఓ కోడి ఏకంగా 150 గ్రాముల బరువున్న గుడ్డును పెట్టింది. దాన్ని పగలగొట్టి చూడగా అందులో మరో గుడ్డు ఉండడం విశేషం. సాధారణంగా కోళ్లలో రోజుకు ఓ అండం విడుదల అవుతుందని, అయితే హార్మోన్లలో సమతుల్యత లోపించడం వల్ల ఒక్కోసారి రెండు అండాలు కూడా విడుదల అవుతాయని వెటర్నరీ ఏడీ రమణయ్య వివరించారు. స్త్రీలలో ఒక్కో పర్యాయం రెండు అండాలు విడుదలై కవల పిల్లలు ఎలా జన్మిస్తారో.. అలాగే కోళ్లలోనూ రెండు అండాలు విడుదల కావడం వల్ల రెండు గుడ్లు ఉత్పత్తి కావడం లేదా గుడ్డులో గుడ్డు ఏర్పడడం జరుగుతుందన్నారు.

శ్రీముఖలింగంలో వైభవంగా అష్టతీర్థ రాజ మహాయోగం



బిందుతీర్థంలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు

జలుమూరు: ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని శ్రీముఖలింగంలో అష్టతీర్థ రాజ మహాయోగం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. 17 ఏళ్ల తర్వాత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తొలి రోజు జిల్లా నలుమూలలతోపాటు విశాఖపట్నం, కృష్ణా జిల్లా, ఉభయ గోదావరి జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీముఖలింగం మొత్తం శివనామ స్మరణతో మారుమోగింది. కాగా, వేకువ జామున గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. బిందుతీర్థంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు పద్మనాభగిరిపై ఉన్న కృష్ణార్జునులను దర్శించుకున్నారు.

పారిశుధ్యం సైతం ప్రైవేటుపరం!

- రెండు కార్పొరేషన్లు, 22 మున్సిపాలిటీల్లో టెండర్లు
- చక్రం తిప్పుతున్న 2 ప్రైవేటు కంపెనీలు
- వాటికోసం జీవో నంబర్–279 టెండర్ల గడువు పెంపు
- ఓ ఎమ్మెల్యే, మంత్రి, ఉన్నతాధికారి అండదండలు



విశాఖ సిటీ: రాష్ట్రంలో పారిశుధ్య పనులను సైతం ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం తొందర పడుతోంది. రాష్ట్రంలోని రెండు కార్పొరేషన్లు, 22 మున్సిపాలిటీల పారిశుధ్య పనులను ఓ రెండు కంపెనీలకు అప్పగించేందుకు రాజధాని ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే.. రాష్ట్రానికి చెందిన ఓ మంత్రి.. అమరావతి సచివాలయంలోని ఓ ఉన్నతాధికారి కలిసి చకచకా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం జీవో నెంబర్–279 టెండర్ల గడువు పొడిగించారు. ఇప్పటికే నెల రోజుల నుంచి ఈ కంపెనీల ప్రతినిధులు విశాఖలోనే తిష్టవేశారు. గతంలో ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర కార్పొరేషన్లలో అమలు చేసిన విధానాల్ని పొందుపరిచి రూపొందించినదే జీవో నెంబర్–279. అక్కడ ఈ జీవోను అమలు చేసిన కొద్ది రోజులకే పారిశుధ్యం పడకేసింది. అయినప్పటికీ రాష్ట్రంలో రెండు కార్పొరేషన్లు, 22 మున్సిపాలిటీల్లో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.

తెరపైకి రెండు కంపెనీలు...

ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్‌లలో మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ)కు సంబంధించి రూ.282 కోట్లకు టెండర్ ధర నిర్ణయించగా.. గుంటూరు కార్పొరేషన్ సహా 22 మున్సిపాలిటీలకు ఆయా పరిస్థితులు బట్టి టెండర్ ధర నిర్ణయించారు. ఈ పనుల్ని దక్కించుకునేందుకు గుంటూరు జిల్లాకు చెందిన కంపెనీతో పాటు విశాఖకు చెందిన మంత్రి బంధువు కంపెనీ పోటీ పడ్డాయి. కానీ.. తాజాగా మరో రెండు కంపెనీలు అనూహ్యంగా తెరపైకి వచ్చాయి. రెండు కార్పొరేషన్లు సహా.. 22 మున్సిపాలిటీల పనుల్నీ దక్కించుకునేందుకు టెండర్లు దాఖలు చేశాయి. విజయవాడ నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యేతో కలిసి కొబ్బరి బోండాల వ్యాపారం చేసుకునే వ్యక్తి గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని ఓ గ్రామంలో కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మరో వ్యక్తి తమిళనాడుకు చెందిన కంపెనీ పేరుతో టెండర్లు వేస్తున్నారు. వీరికి గతంలో ఈ తరహా కాంట్రాక్టులు చేసే అనుభవం, ఆర్థిక వనరులు లేవనే విమర్శలు వస్తున్నాయి. అలాంటప్పుడు జీవీఎంసీకి చెందిన రూ.282 కోట్లు సహా.. 22 మున్సిపాలిటీల టెండర్లకు ఎలా డబ్బులు సంపాదించారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. విజయవాడ నగరానికి చెందిన ఎమ్మెల్యే.. మంత్రి, సంబంధిత విభాగానికి చెందిన ఓ ఉన్నతాధికారి కలిసి వీరిని రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఎలాగైనా ఈ పనులన్నింటినీ ఈ రెండు కంపెనీలకే అప్పగించేందుకు సిద్ధమవుతున్నారు. అందుకోసమే గురువారంతో ముగిసిన జీవీఎంసీకి చెందిన టెండర్ దాఖలు గడువును వారం రోజులు పెంచారు. గడువు పెంచడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌ను ప్రశ్నించగా.. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు పెంచామని బదులివ్వడం గమనార్హం.

జీవో వద్దంటూ వీఎంసీ కమిషనర్ లేఖ?

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడు నెలల కిందట ట్రయల్ బేస్ మీద ఈ జీవోను అమలు పరిచారు. సాధారణంగా పారిశుధ్య నిర్వహణకు వీఎంసీకి రూ.72 కోట్లు ఖర్చయ్యేది. ఈ విధానం ద్వారా రూ.210 కోట్ల భారం పడుతోంది. దీనికి తోడు కార్మికులకు జీతాలివ్వడంలో జాప్యంతో పాటు పీఎఫ్ విధానం కూడా సరిగా అమలు చేయడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి. దీంతో ఈ విధానం విజయవాడ కార్పొరేషన్ లో అమలు చెయ్యొద్దంటూ వీఎంసీ కమిషనర్ ప్రభుత్వానికి కొద్ది రోజుల కిందట లేఖ రాసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా.. టీడీపీ అధికారంలో ఉన్న వివిధ మున్సిపాలిటీల ఛైర్మన్లు కూడా జీవో నెంబర్–279ను అమలు చెయ్యొద్దంటూ ముఖ్యమంత్రికి చెప్పినట్లు సమాచారం. ఇంత వ్యతిరేకత వస్తున్నా.. ప్రభుత్వం మాత్రం సదరు ఎమ్మెల్యే, మంత్రి, ఉన్నతాధికారికి ఒత్తిళ్లకు తలొగ్గుతూ జీవోను అమలు చేసేందుకు విఫలయత్నం చేస్తుండటం గమనార్హం. ఈ జీవో అమలైతే కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై మూడు రెట్లు అదనపు భారం పడే అవకాశముంది. ప్రతి ఇంటిపై యూజర్ ఛార్జెస్ పేరుతో నెలకు 30 రూపాయల అదనపు భారం పడుతుంది. మరోవైపు కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి.

తిరుమల ఘాట్‌లో కూలిన కొండ చరియలు



సాక్షి, తిరుమల: తిరుమలలో సోమవారం భారీ స్థాయిలో కుంభవృష్టి కురిసింది. ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి సోమవారం ఉదయం 8 వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే రెండో ఘాట్‌రోడ్డులో భారీగా కొండ చరియలు కూలాయి. ఘాట్‌లోని చివరి ఐదు మలుపుల్లో రెండో మలుపు వద్ద ఈ ఘటన జరిగింది. ఈ సమయంలో వాహనాలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మిగిలిన మలుపుల వద్ద కూడా చిన్నపాటి కొండరాళ్లు పడ్డాయి. ఘాట్‌రోడ్డు ఇంజనీరింగ్ సిబ్బంది రాళ్లను తొలగించారు.

రంగస్థల నటుడు మద్దాల ఇకలేరు



మద్దాల రామారావు (ఫైల్)

తాడేపల్లిగూడెం: ప్రఖ్యాత రంగస్థల నటుడు నటరత్న మద్దాల రామారావు (90) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య నాగరత్నమ్మ, నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆరేళ్లుగా రంగస్థలానికి ఆయన దూరంగా ఉంటున్నారు. 84 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఆయన నాటకాలు వేశారు. రావణ, మైరావణ వంటి పాత్రలకు మద్దాల పెట్టింది పేరు. భూకైలాస్ నాటకంలో మద్దాల పాత్రను చూసి దివంగత నందమూరి తారకరామారావు స్వయానా మద్దాలను ఆయన ఇంటికి తీసుకెళ్లి ఆ పాత్ర డైలాగులు విన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో మద్దాల నాటకాన్ని రూ.150 టికెట్ పెట్టి కొని మరీ ప్రేక్షకులు తిలకించేవారంటే అతిశయోక్తి కాదు. 32 రోజులు, 32 గ్రామాలలో నాటకాలాడిన చరిత్ర మద్దాలది. ఒడిశా, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోనూ మద్దాల నాటకాలను ప్రదర్శించారు.

మద్యం దుకాణాలపై మహిళల దాడి

- కర్నూలులో ఫర్నిచర్‌ను కాల్చి నిరసన
- ఆదోనిలోనూ ఆందోళనలు



కల్లూరు వక్కెర వాగు వద్ద మద్యం దుకాణంపై దాడి చేస్తున్న మహిళలు

కల్లూరు/ఆదోని టౌన్: మద్యం దుకాణాలపై మహిళలు కన్నెర్ర చేశారు. మహిళలు, విద్యార్థులు, పాదచారులకు ఇబ్బందికరంగా కర్నూలు వక్కెర వాగు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణంపై అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు సోమవారం దాడి చేసి రాళ్లతో తలుపులు పగలగొట్టారు. ఫర్నిచర్‌ను రోడ్డుపైకి విసిరేసి దహనం చేశారు. అనంతరం నిరసనకారు లు కర్నూలు కొత్త బస్టాండ్ సమీపంలోని ఈద్గా వద్దకు చేరుకుని రాస్తారోకో చేశారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి జి.రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేత ఫిరోజ్, ఐద్వా నాయకురాలు నిర్మల, బీజేపీ నాయకుడు జగదీష్ తదితరు లను పోలీసులు అరెస్టు చేసి తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టులకు నిరసనగా మరోసారి మద్యం దుకాణం వద్దకు ర్యాలీగా చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మద్యం దుకాణాలను దూరంగా తరలించాలని నేతలు డిమాండ్ చేశారు.

ఆదోని పట్టణంలో: నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దంటూ ఆదోని ఇందిరానగర్‌లో మహిళలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేశారు. ఇళ్ల మధ్య మద్యం దుకాణాలను తొలగించాలని మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సుజ్ఞానమ్మ, వైఎస్సార్‌సీపీ నేత చలపతి తదితరులు డిమాండ్ చేశారు.

కులమతాల మధ్య 'కాషాయ' చిచ్చు

సీపీఐ నేత నారాయణ ధ్వజం



కొరిటెపాడు(గుంటూరు): బీజేపీ అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ కాషాయ ముసుగులో దళితులు, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని.. కులమతాల మధ్య చిచ్చుపెడుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు కె.నారాయణ ధ్వజమెత్తారు. సీపీఐ అనుబంధ విభాగాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 15న ప్రారంభమైన బస్సు యాత్ర సోమవారం గుంటూరుకు చేరింది. ఈ సందర్భంగా మహిమా గార్డెన్స్‌లో నిర్వహించిన సభలో నారాయణ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వంతపాడుతూ సామాన్యుల నడ్డివిరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కుట్రలను తిప్పికొట్టేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, నంద్యాలలో సీపీఐ పోటీ చేయదని చెప్పారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇద్దరు కొత్త భిక్షగాళ్లు వచ్చారని, వారు ఎప్పుడేం మాట్లాడతారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.

బకాయిలు ఇవ్వకుంటే షాపులు నిర్వహించలేం

పౌరసరఫరాల సంస్థ ఎండీతో రేషన్ డీలర్లు

సాక్షి, అమరావతి: డీలర్లకు కమీషన్ రూపంలో ఇవ్వాల్సిన పెండింగ్ మొత్తాన్ని ఇవ్వకపోతే ముందు ముందు రేషన్ షాపులు నిర్వహించలేమని డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలామాధవరావు, ప్రధాన కార్యదర్శి పి.చిట్టిరాజులు సోమవారం పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.రాంగోపాల్‌ను కలసి సమస్య తీవ్రతను వివరించారు. 2015 డిసెంబర్ నుంచి రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు పంపిణీ చేస్తున్నందుకు, ఆహార భద్రత చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బకాయిలు, మధ్యాహ్న భోజన పథకం కోసం సరుకులు సరఫరా చేసినందుకు రూ.100 కోట్లకుపైగా కమిషన్ రూపంలో ఇవ్వాలని గుర్తు చేశారు. రేషన్ డీలర్లు నష్టపోకుండా మండల స్థాయి స్టాక్ పాయింట్లలోనూ ఈ–పాస్ విధానం ద్వారానే బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బకాయిల విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే విడుదలకు కృషి చేస్తామని రాంగోపాల్ వారికి హామీ ఇచ్చారు.

స్టార్టప్ ఇండియాలోనే ఎంఎస్ఎంఈలు

లోక్‌సభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈలు)ను స్టార్టప్ ఇండియా మిషన్ నుంచి వేరు చేయలేదని సంబంధితశాఖ మంత్రి హరిభాయ్ పార్తీభాయిచౌదరి తెలిపారు. లోక్‌సభలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన రాతపూర్వక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. రూ.25 కోట్ల టర్నోవర్‌కు లోబడి ఉన్న సంస్థలు స్టార్టప్ ఇండియా మిషన్‌లో ఉంటాయని చెప్పారు.

విద్యారంగ సేవలపై జీఎస్టీ మినహాయింపు : విద్యా రంగం అందిస్తున్న సేవల నుంచి జీఎస్టీకి మినహాయింపు ఉందని కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖ సహాయ మంత్రి మహేంద్రనాథ్ పాండే తెలిపారు. లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. విద్యా సంస్థలకు కల్పించే సేవలను మాత్రం జీఎస్టీ నుంచి మినహాయించలేదన్నారు.

రూసా కింద రూ.26.95 కోట్లు విడుదల: రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.26.95 కోట్లు విడుదల చేసినట్టు కేంద్ర సహాయ మంత్రి మహేంద్రనాథ్ పాండే తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 2014–15లో ఈ పథకం కింద ఏపీకి నిధులేమీ ఇవ్వలేదని, 2015–16లో రూ.37.25 కోట్లు, 2016–17లో రూ.7.45 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

తెలంగాణలో 8, ఏపీలో 3 జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యం
దేశవ్యాప్తంగా జాతీయ రహదారులకు చెందిన రూ.4 లక్షల కోట్ల విలువగల 1,457 ప్రాజెక్టులు ప్రస్తుతం అమల్లో ఉన్నాయని, అయితే వీటిలో పలు ప్రాజెక్టుల అమల్లో వివిధ కారణాల వల్ల జాప్యం జరుగుతోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ సహాయ మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయ తెలిపారు. సోమవారం రాజ్యసభలో ఎంపీలు ధర్మపురి శ్రీనివాస్, టీజీ వెంకటేశ్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. తెలంగాణలో 8, ఏపీలో 3 ప్రాజెక్టుల అమల్లో ఆలస్యమవుతోందని తెలిపారు. భూసేకరణ, కాంట్రాక్టర్ల పనితీరు, పర్యావరణ అనుమతులు, రైల్వేకు సంబంధించిన అంశాలు, ప్రజాందోళనలు జాప్యానికి కారణమవుతున్నాయని వివరించారు.

సింగరేణి కాలరీస్ నుంచి ఆ ప్రాంతాలను తొలగించలేం: పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో బొగ్గు వనరులు గల ప్రాంతాలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నుంచి తొలగించి ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను కోల్ మైనింగ్ కంపెనీగా మార్చాలని ఏపీ ప్రభుత్వం నుంచి ప్రతిపాదన వచ్చిందని, అయితే కేంద్రం ఇందుకు అంగీకరించలేదని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. సోమవారం రాజ్యసభలో ఎంఏ ఖాన్ అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఉప్పుడు బియ్యంతో తప్పుడు వ్యాపారం

- తమిళనాడు నుంచి తెచ్చిన ఉచిత ఉప్పుడు బియ్యంతో కోట్లు ఆర్జిస్తున్న అక్రమార్కులు
- నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- కిలో రూ.5 కు కొనుగోలు చేసి రూ.18 వరకు విక్రయిస్తున్న వైనం
- అక్రమార్కులను నియంత్రించలేని విధంగా నిత్యావసర వస్తువుల చట్టం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: తమిళనాడు రాష్ట్రంలోని చౌక డిపోల్లో ఉచితంగా ఇచ్చే ఉప్పుడు బియ్యం రాష్ట్రంలో అక్రమార్కులకు కాసులు పంట పండిస్తోంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట, నాయుడుపేట కేంద్రంగా తమిళనాడు నుంచి తెచ్చిన ఉప్పుడు బియ్యాన్ని పాలిష్ పట్టి రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ కోట్లు గడిస్తున్నారు. పొరుగు రాష్ట్రంలో కిలో రూ.5కు కొనుగోలు చేసి వాటిని కిలో రూ.14 నుంచి రూ.18 వరకు అమ్ముతున్నారు. తమిళనాడు నుంచి సూళ్లూరుపేటకు వచ్చే సబర్బన్ రైలుతో పాటు బస్సుల్లో అధికంగా బియ్యం దిగుమతి అవుతున్నాయి. రోజూ 5 నుంచి 6 టన్నుల వరకూ దిగుమతి అవుతున్నట్లు అంచనా. ఆటోలు, మినీ వ్యాన్ల ద్వారా తడ, సూళ్లూరుపేట, నాయుడుపేటలకు తరలించి పాలిష్ పడుతున్నారు. సూళ్లూరుపేట పోలీస్‌స్టేషన్‌కు పక్కనే ఓ వ్యక్తి ఉప్పుడు బియ్యాన్ని కొనుగోలు చేసి సూళ్లూరుపేట, కోటలో స్టాకు పాయింట్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని చేస్తున్నారని తెలిసింది.

రాయలసీమతో పాటు ఇతర రాష్ట్రాలకు..

ఉప్పుడు బియ్యం వాడకం రాష్ట్రంలోని నెల్లూరు, తిరుపతితో పాటు రాయలసీమ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. కర్ణాటకతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా వినియోగిస్తున్నారు. తడ, సూళ్లూరుపేటకు చెందిన అక్రమార్కులు గ్రూపులుగా ఏర్పడి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం విషయం పౌరసరఫరాలశాఖ అధికారులకు, పోలీసులకు తెలిసినా మామూళ్లతో వారు మిన్నకుండిపోతున్నారు. తడ పోలీస్‌స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న తడకండ్రిగ పంచాయతీ మదీనా కుప్పంలో బియ్యం స్మగ్లింగ్ కేంద్రం కొన్నేళ్లుగా సాగుతోంది. దారి మధ్యలో అన్ని స్టేషన్లకు మామూళ్లు చెల్లిస్తూ వెళ్తుంటారు. 200 బస్తాల లారీలోడు వెళితే కనీసం రూ.2 లక్షలు దాకా లాభం వస్తుందని తెలిసింది.



తమిళనాడు నుంచి వచ్చిన ఉప్పుడు బియ్యాన్ని స్మగ్లింగ్ పాయింట్లో దించేందుకు సిద్ధంగా ఉన్న దృశ్యం

చట్టం లేదు.. కేసులు లేవు

పౌరసరఫరాశాఖ పంపిణీ చేసే బియ్యం సాధారణంగా అన్ని రాష్ట్రాల్లో గన్నీ బ్యాగుల్లో బ్యాచ్ నంబర్, కస్టమ్ మిల్లింగ్ రైస్ వివరాలతో ఉంటుంది. అయితే అక్రమ దిగుమతి అంతా ప్లాస్టిక్ బస్తాల్లోనే వస్తుండటంతో అవి ఉచిత బియ్యం అని నిర్ధారించే ఆధారాలు ఏమీ ఉండటంలేదు. దీంతో ఇక్కడ వారిపై 6ఏ కింద కేసులు నమోదు చేయటానికి చట్టం వర్తించదు. రాష్ట్రంలోని చౌక డిపోల సరుకుకు మాత్రమే ఇక్కడ నిత్యావసరాల వస్తువుల చట్టం 1955 అమలవుతుంది. మన చట్టం ప్రకారం శిక్షించాలి అన్నా కుదరదు. ఎందుకంటే ఉప్పుడు బియ్యం మన రాష్ట్రంలో నిత్యావసర సరుకుల జాబితాలో లేకపోవడం కారణం. అయితే మన రాష్ట్ర పోలీసుల అనుమతితో తమిళనాడు పోలీసులు, విజిలెన్స్ అధికారులు కేసులు నమోదు చేస్తే మాత్రం శిక్ష పడుతుంది. ఇలా ఒక ఏడాదిలో రెండు మూడు కేసులే నమోదవుతున్నాయి. గత నెల తడ స్టేషన్ వెనుక తమిళనాడు అధికారులు ఒక లారీ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఐదుగుర్ని అరెస్ట్ చేశారు.

పింఛను ఇవ్వడంలేదని ఆత్మహత్యాయత్నం

చిత్తూరు కలెక్టరేట్ భవనంపైనుంచి దూకిన యువకుడు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉమామహేశ్వర్

చిత్తూరు కార్పొరేషన్: తనకు పింఛను ఇవ్వాలని నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి ఆదేశించినా అమలు కాకపోవడంతో ఆవేదన చెందిన ఓ యువకుడు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చిత్తూరు జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లె గ్రామంలోని ఎగువ కమ్మపల్లెకు చెందిన ఉమామహేశ్వర్ తనకు పింఛను మంజూరు చేయలేదని జిల్లా కలెక్టరేట్ భవనం రెండవ అంతస్తు నుంచి దూకాడు. వెంటనే 108లో అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పారు. బాధితుడి కథనం మేరకు.. మతిస్థిమితం బాగాలేని తనకు పింఛను ఇవ్వాలని గతంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని కోరాడు. ఆయన ఆదేశించినా.. తాను పలుమార్లు జిల్లా, మండల స్థాయి అధికారులకు దరఖాస్తు చేసినా పింఛను మంజూరు కాలేదు. తన తల్లికి పింఛను ఇస్తున్న కారణంగా తనకు పింఛను ఇవ్వలేమని అధికారులు చెప్పడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

సాక్షి స్పోర్ట్స్
మంగళవారం 1-8-2017




మరో నాకౌట్ విజయం సాధిస్తా: విజేందర్

తన ప్రొఫెషనల్ కెరీర్‌లో ఇప్పటివరకు ఎనిమిది బౌట్‌లలో పోటీపడి ఏడింటిలో నాకౌట్ ద్వారా విజయాలు సాధించిన భారత స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్ అదే జోరును కొనసాగిస్తానని అన్నాడు. ముంబైలో శనివారం జరిగే బౌట్‌లో జుల్పికర్ మైమైతియాల్ (చైనా)తో విజేందర్ తలపడనున్నాడు. విజేందర్ ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ చాంపియన్ కాగా... జుల్పికర్ డబ్ల్యూబీఓ ఒరియంటల్ సూపర్ మిడిల్ వెయిట్ చాంపియన్. ఈ బౌట్‌లో గెలిచిన బాక్సర్‌కు ఏకకాలంలో రెండు టైటిల్స్ లభిస్తాయి. 'నా కోసం ప్రార్థించండి. మరో నాకౌట్ విజయం కోసం వంద శాతం కృషి చేస్తాను. సాధ్యమైనంత తొందరగా బౌట్‌ను ముగిస్తాను' అని విజేందర్ ధీమా వ్యక్తం చేశాడు.

ప్రణయ్, కశ్యప్‌లపై దృష్టి

నేటి నుంచి న్యూజిలాండ్ ఓపెన్ టోర్నీ


కశ్యప్


గోవర్ధన్

ఆక్లాండ్: గతవారం యూఎస్ ఓపెన్ గ్రాండ్‌ప్రి గోల్డ్ టోర్నీ విన్నర్, రన్నరప్‌లు హెచ్‌ఎస్ ప్రణయ్, పారుపల్లి కశ్యప్ మరో టోర్నమెంట్‌లో సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం మొదలయ్యే న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్‌ప్రి గోల్డ్ టోర్నీలో ప్రణయ్, కశ్యప్‌లతోపాటు అజయ్ జయరామ్, సిరిల్ వర్మ, సౌరభ్ వర్మ, ప్రతుల్ జోషి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఈ టోర్నీలో పాల్గొంటున్న భారత బృందానికి హైదరాబాద్‌కు చెందిన గోవర్ధన్ రెడ్డి కోచ్‌గా వ్యవహరిస్తారు. మంగళవారం జరిగే పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో హయోమ్ రుంబాకా (ఇండోనేసియా)తో కశ్యప్; రుస్తావితో (ఇండోనేసియా)తో ప్రణయ్; చియా హుంగ్ లు (చైనీస్ తైపీ)తో అజయ్ జయరామ్; డాక్సన్ వోంగ్ (న్యూజిలాండ్)తో ప్రతుల్ జోషి; నాథన్ టాంగ్ (న్యూజిలాండ్)తో సౌరభ్ వర్మ; రియాంతో సుబగ్జా (ఇండోనేసియా)తో సిరిల్ వర్మ తలపడతారు.

పారిస్‌లో 2024 ఒలింపిక్స్

లుసానే (స్విట్జర్లాండ్): 2024, 2028లలో జరిగే ఒలింపిక్స్ క్రీడల వేదికలను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సోమవారం ప్రకటించింది. 2024లో ఈ క్రీడలకు పారిస్ (ఫ్రాన్స్), 2028లో లాస్ ఏంజిల్స్ (అమెరికా) నగరాలు ఆతిథ్యమిస్తాయి. గతంలో పారిస్‌లో రెండుసార్లు (1900, 1924)లో ఒలింపిక్స్ జరిగాయి. సరిగ్గా వందేళ్ల తర్వాత ఈ 'సిటీ ఆఫ్ లవ్' మళ్లీ ఒలింపిక్స్ కోసం సిద్ధం కానుండటం విశేషం. లాస్ ఏంజిల్స్ (1932, 1984) కూడా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌ను నిర్వహించింది. 2020లో జపాన్ రాజధాని టోక్యోలో ఒలింపిక్స్ జరగనున్న సంగతి తెలిసిందే.

అగ్రస్థానానికి హరికృష్ణ



న్యూఢిల్లీ: బీల్ ఓపెన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్ మాస్టర్ పెంటేల హరికృష్ణ సంయుక్తంగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. డేవిడ్ నవారా (చెక్ రిపబ్లిక్)తో సోమవారం స్విట్జర్లాండ్‌లో జరిగిన ఏడో రౌండ్ గేమ్‌ను హరికృష్ణ 24 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. ప్రస్తుతం హరికృష్ణ 4.5 పాయింట్లతో బాక్రోట్ (ఫ్రాన్స్), హూ ఇఫాన్ (చైనా), జార్జియాడిస్ (స్విట్జర్లాండ్)లతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్లు పోటీపడుతున్న ఈ టోర్నీలో మరో రెండు రౌండ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంగళవారం జరిగే ఎనిమిదో రౌండ్‌లో పొనోమరియోవ్ (ఉక్రెయిన్)తో హరికృష్ణ ఆడతాడు.

సుధ ఆశలు ఆవిరి



న్యూఢిల్లీ: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత అథ్లెట్ల జాబితాలో తన పేరు ఉండటంతో సంతోషంలో మునిగిన 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ అథ్లెట్ సుధా సింగ్ ఆశలు ఆవిరయ్యాయి. తాజాగా ఆమె పేరును అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య (ఐఏఏఎఫ్) తొలగించింది. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో సుధా సింగ్ స్వర్ణం సాధించినప్పటికీ ఐఏఏఎఫ్ అర్హత ప్రమాణాలను అందుకోలేకపోయింది. ఇదే కారణంతో భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్‌ఐ) ఆమెను ఈ పోటీలకు ఎంపిక చేయలేదు. అయితే శుక్రవారం ఐఏఏఎఫ్ భారత జట్టు జాబితా వెల్లడించగా దాంట్లో సుధా సింగ్ పేరు ఉండటం ఆశ్చర్యపరిచింది. దీంతో భారత జట్టు తరపున ఆమె ప్రాతినిధ్యం వహించడం లేదని ఏఎఫ్‌ఐ.. ఐఏఏఎఫ్‌కి లేఖ రాయడంతో తాజాగా సుధా పేరును తొలగించారు.



కొత్త కబడ్డీ లోకం...

ఒక్కసారిగా ఆటకు పెరిగిన ఆదరణ
కార్పొరేట్ స్కూల్స్‌లోనూ టోర్నీలు
ప్రొ కబడ్డీ లీగ్ మహత్యమే

పాఠశాల స్థాయిలో పీఈటీ ఆటలో ఓనమాలు నేర్పించే సమయంలో సాధారణంగా చిన్నారులను అడిగే ప్రశ్న... గ్రామీణ క్రీడలు అంటే ఏమిటి? దానికి ఒక రొటీన్ సమాధానం కూడా కబడ్డీ, ఖోఖో తదితర క్రీడలు అని! భారీ క్రీడల సామగ్రి అందుబాటులో లేకపోయినా... షూస్, జెర్సీలు వేసుకోకపోయినా ఈ ఆటలు ఆడేందుకు గ్రామాల్లో అవేమీ అడ్డు రాలేదు. మన ఆటలో అన్నీ చల్తా హై అనే ధోరణి అది. అయితే ఇక ముందు ఆ ప్రశ్నలోనూ, సమాధానంలోనూ కబడ్డీ గురించి చెప్పేటప్పుడు కాస్త ఆలోచించాల్సిందే. ఎందుకంటే ఇప్పుడు కబడ్డీ కొత్తగా రూపు మార్చుకుంటోంది. గ్రామీణ క్రీడ స్థాయి దాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆట ఇప్పుడు ఒక్కసారిగా ఆదరణలో కూడా మేటిగా మారిపోయింది. విప్లవంలా దూసుకొచ్చిన ప్రొ కబడ్డీ లీగ్ పుణ్యమా అని ఈ ఆట కోసం ఆసక్తిగా ఎదురు చూడటం కోట్లాది మంది ప్రేక్షకులకు అలవాటుగా మారిపోయింది.

సాక్షి క్రీడా విభాగం

హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్ ఇటీవలే కొత్తగా తమ స్కూల్ నుంచి కబడ్డీ జట్టును ప్రకటించింది. ఇంటర్ స్కూల్ పోటీల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, టీటీలాంటి ఆటలకే ఇప్పటి వరకు పరిమితమైన ఈ పాఠశాల తొలిసారి కబడ్డీ వైపు మరలింది. తమకు సమర్థులైన కోచ్‌లు కావాలని, సాంకేతిక అంశాల పరంగా తగిన సూచనలు ఇవ్వాలంటూ స్కూల్ యాజమాన్యం తెలంగాణ కబడ్డీ సంఘం ప్రతినిధులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే పోటీల్లో విజేతగా నిలవాలన్నదే తమ లక్ష్యమని వారు చెప్పడం విశేషం. ఈ ఆట గురించి మారుతున్న ఆలోచనలకు, పెరిగిన మక్కువకు ఇది నిదర్శనం.



> కబడ్డీ క్రేజ్ ఇంతటితో ఆగిపోదు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాలు దీనిని ఇష్టపడుతున్నారు. నలభై నిమిషాల వ్యవధిలో ఎంతో ఉత్కంఠ, ఆసక్తికర మలుపులు ఉండటం ఆటకు అనూహ్య స్పందన తెచ్చి పెడుతోంది. కబడ్డీ క్రీడను అందరికీ చేరువ చేయాలని దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నా అది సాధ్యం కాలేదు. ఒలింపిక్స్ ప్రయత్నాలు చేసీ చేసీ అలసిపోయాం. ఇప్పుడు ప్రొ కబడ్డీతో అంతా మారిపోయింది. జట్ల పేర్లే కాకుండా ఆటగాళ్లందరినీ జనం గుర్తు పడుతున్నారు. ఇటీవలే ఒక కార్పొరేట్ సంస్థలో ఆటవిడుపు కోసం ఇతర ఆటలన్నింటినీ పక్కన పెట్టి కబడ్డీలోనే పోటీలు నిర్వహించారు. దానికి నేను అతిథిగా హాజరయ్యాను. మా గ్రామీణ క్రీడ ఇంతగా ఎదగడం గర్వంగా అనిపిస్తోంది.
>
> – జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ కబడ్డీ సంఘం కార్యదర్శి

మట్టి నుంచి మ్యాట్‌కు...

కబడ్డీ ఆడితే సహజంగానే దెబ్బలు తగులుతాయనే భయం అందరిలోనూ ఉండేది. పిల్లలే కాదు పెద్దలు కూడా మట్టిపై ఆడేందుకు సంకోచించాల్సిన పరిస్థితి. అయితే ఇప్పుడు మ్యాట్ రాకతో ఆలోచనలు మారిపోయాయి. భారత కబడ్డీ సమాఖ్య అధికారికంగా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ నేషనల్స్‌ను పూర్తిగా మ్యాట్‌పైనే నిర్వహించాలని కూడా కొన్నాళ్ల క్రితమే నిర్ణయించింది. కబడ్డీని కెరీర్‌గా ఎంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్న ఆటగాళ్లు దానికి తగినట్లుగానే తమ ప్రాక్టీస్‌లో మార్పులు చేసుకుంటున్నారు. 'కబడ్డీకి ఒక్కసారిగా ప్రాచుర్యం రావడానికి గల కారణాల్లో మ్యాటింగ్ కూడా ఒకటి. కాస్త ఖరీదు ఎక్కువ కావడంతో ఇప్పుడు కొన్ని చోట్ల మాత్రమే ఈ సౌకర్యం ఉన్నా... గతంతో పోలిస్తే చాలా బాగుంది. పెద్ద సంఖ్యలో కబడ్డీని కూడా ఆడేందుకు ఇష్టపడుతుండటం మంచి పరిణామం' అని తెలంగాణ కబడ్డీ సంఘం కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ చెప్పారు.

సీనియర్ నేషనల్స్‌లోనూ...

2014లో తొలిసారి ప్రొ కబడ్డీ లీగ్ టోర్నీ జరిగింది. అప్పుడు అందరిలో ఆసక్తి రేపిన ఈ లీగ్ రెండో సీజన్ 2015లో సూపర్ డూపర్ హిట్ అనిపించుకుంది. దాంతో ఈ ప్రభావం రెగ్యులర్ కబడ్డీపై కూడా పడింది. గతంలో ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు గెలిచినా, ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించినా పెద్దగా పట్టించుకోని ప్రజలు... సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో కబడ్డీ పోటీలను చూసేందుకు జనం ఎగబడ్డారు. ఈ మూడేళ్లలో ఎక్కడ టోర్నీ జరిగినా దానికి బ్రహ్మరథం పట్టారు. గత ఏడాది రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన పోటీలకు అనూహ్యంగా ప్రేక్షకులు రావడంతో అదుపు చేయలేక నిర్వాహకులు చేతులెత్తేశారు. 2017 సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్ డిసెంబర్‌లో హైదరాబాద్‌లోనే జరగనుంది. పెరిగిన క్రేజ్ నేపథ్యంలో తాము ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని రాష్ట్ర సంఘం భావిస్తోంది. ఇక టీవీల్లోనైతే ప్రత్యేకంగా ప్రొ కబడ్డీ మ్యాచ్‌లను చూసేందుకు వేచి చూస్తున్నవారి సంఖ్యకైతే లెక్కే లేదు.

గతంలో విఫల ప్రయత్నం...

ప్రస్తుతం ప్రొ కబడ్డీ లీగ్ ప్రైజ్‌మనీ రూ. 8 కోట్లు. వేలంలో నితిన్ తోమర్ అత్యధికంగా రూ. 93 లక్షలకు అమ్ముడుపోయాడు. అయితే ఈ హంగామాకు ముందు ఒకసారి భారత కబడ్డీ సమాఖ్య కబడ్డీలో లీగ్ ప్రయత్నం చేసింది. కబడ్డీ ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) పేరుతో ఎనిమిది జట్లతో 2011లో విజయవాడలో దీనిని నిర్వహించారు. మొత్తం ప్రైజ్‌మనీ రూ. 10 లక్షలు కాగా, అత్యధికంగా భారత్ తరపున ఆడిన ఆటగాడికి రూ. 50 వేలు చెల్లించారు! అప్పుడు స్టేడియంలో చూసేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపకపోగా... టీవీ ప్రసారాన్ని అయితే పట్టించుకునేవాడే లేకపోయాడు. దాంతో ఒక్క సీజన్‌కే దాని పని ముగిసింది. అయితే ఆ తర్వాత కొత్త ఆలోచనలతో ఫెడరేషన్ చేసిన ప్రయత్నం నాలుగేళ్ల తర్వాత సాకారమై 2014 నుంచి భారత అభిమానులకు కొత్త కబడ్డీని రుచి చూపించింది.

అలా మొదలై...

భారత్‌లో ఒక్కసారిగా కబడ్డీ క్రేజ్ పెంచిన ప్రొ కబడ్డీ లీగ్ వ్యూయర్‌షిప్ గణాంకాలు అందరినీ హాశ్చర్యపరిచేవే! తొలి సీజన్‌తో పోలిస్తే నాలుగో సీజన్ వచ్చేసరికి టీవీ వీక్షకుల సంఖ్య ఏకంగా 51 శాతం పెరిగింది. ఆనంద్ మహీంద్రాకు చెందిన మషాల్ స్పోర్ట్స్ తొలి సీజన్‌కు మాత్రం పూర్తి స్థాయిలో లీగ్‌కు యజమానిగా వ్యవహరించింది. అప్పుడు లీగ్‌కు ఒక్క స్పాన్సర్ కూడా లేరు! కానీ ఆ తర్వాత స్టార్ స్పోర్ట్స్ అందులో అధిక భాగం వాటా తీసేసుకున్న తర్వాత దాని స్థాయి మరింత పెరిగింది. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ప్రసారమవుతున్న లీగ్‌కు పెద్ద సంఖ్యలో స్పాన్సర్లు అండగా నిలుస్తున్నారు. తాజాగా ఐదో సీజన్‌లో టైటిల్ స్పాన్సర్‌షిప్ కోసం వివో మొబైల్స్ రూ. 300 కోట్లు (ఐదేళ్లకు) చెల్లిస్తుండగా... అసోసియేషన్ స్పాన్సర్లు రూ. 12–15 కోట్ల మధ్యలో ఇస్తున్నాయి. టీవీఎస్, బజాజ్, క్యాస్ట్రాల్ తదితర సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. మరో మాటకు తావు లేకుండా అత్యంత ప్రజాదరణ పొందుతున్న క్రీడల్లో క్రికెట్ తర్వాత ఇప్పుడు కబడ్డీ రెండో స్థానంలో నిలిచింది. ప్రొ కబడ్డీ స్పాన్సర్‌షిప్ ఆదాయం ఏకంగా 320 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాల అంచనా. మహా నగరాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు అన్ని వర్గాలను ఆకర్షించగలగడం ఈ లీగ్‌తో పాటు కబడ్డీ ఆట సాధించిన ఘనతగా చెప్పవచ్చు.

ఇంగ్లండ్ ఘనవిజయం

- మూడో టెస్టులో ఓడిన దక్షిణాఫ్రికా
- మొయిన్ అలీ హ్యాట్రిక్

లండన్: దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లండ్ 239 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. ఓవల్ వేదికపై జరిగిన ఈ వందో టెస్టును స్పిన్నర్ మొయిన్ అలీ (4/45) హ్యాట్రిక్‌తో ముగించడం విశేషం. 492 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా ఓవర్‌నైట్ స్కోరు 117/4తో చివరి రోజు ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 77.1 ఓవర్లలో 252 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ ఎల్గర్ (136; 20 ఫోర్లు) సెంచరీ సాధించగా, బవుమా 32 పరుగులు చేశాడు. మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. ఇన్నింగ్స్ 76వ ఓవర్ చివరి రెండు బంతులకు ఎల్గర్, రబడా (0)లను ఔట్ చేసిన మొయిన్ అలీ తన తర్వాతి ఓవర్ తొలి బంతికి మోర్నీ మోర్కెల్ (0)ను ఔట్ చేయడంతో సఫారీ పరాజయం ఖాయమైంది. వంద టెస్టుల ఓవల్ గ్రౌండ్‌లో ఇదే తొలి హ్యాట్రిక్ కాగా... 79 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ స్పిన్నర్ తీసిన మొదటి హ్యాట్రిక్ కూడా ఇదే కావడం విశేషం. రొలాండ్ జోన్స్ 3, బెన్ స్టోక్స్ 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 175 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌ను 313/8 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. బెన్ స్టోక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి టెస్టు ఈ నెల 4 నుంచి మాంచెస్టర్‌లో జరుగుతుంది.


మొయిన్ అలీ

భారత్‌లో మరో రెండు కొత్త వేదికలు

త్వరలో ఆసీస్, కివీస్, లంక జట్ల పర్యటన

న్యూఢిల్లీ: భారత్‌లో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు కొత్తగా మరో రెండు వేదికలు సిద్ధమయ్యాయి. కేరళలోని తిరువనంతపురం, అస్సాంలోని బర్సాపర స్టేడియాలకు టెస్టు హోదా ఇవ్వనున్నారు. అధికారికంగా వెల్లడించనప్పటికీ ఈ రెండు వేదికల్లో ఇప్పటికే టెస్టు మ్యాచ్‌ల నిర్వహణకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. త్వరలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు రానున్నాయి. ఆ రెండు జట్లూ భారత్‌లో పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో పాల్గొంటాయి. కోల్‌కతాలో నేడు సమావేశమయ్యే బీసీసీఐ పర్యటనల కమిటీ అధికారికంగా ఈ సిరీస్‌ల వివరాలు వెల్లడించనుంది. బోర్డు వర్గాల సమాచారం మేరకు ముందుగా ఆస్ట్రేలియా సెప్టెంబర్ నుంచి అక్టోబర్ రెండో వారం వరకు భారత్‌లో పర్యటిస్తుంది. ఇందులో ఐదు వన్డేలు, మూడు టి20 మ్యాచ్‌లాడుతుంది. అనంతరం కివీస్‌తో మూడు వన్డేలు, టి20లు ఆడే అవకాశముంది. అక్టోబర్ చివరి వారం నుంచి నవంబర్ తొలి వారంలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం లంకతో పూర్తిస్థాయి సిరీస్‌లో పాల్గొంటుంది. మొత్తం మీద భారత్‌లో కేవలం నాలుగు నెలల వ్యవధిలోపే రికార్డు స్థాయిలో ఏకంగా 23 వేదికల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లు జరుగనున్నట్లు తెలిసింది.

ప్రొ కబడ్డీ లీగ్‌లో నేడు

గుజరాత్ జెయింట్స్ x దబంగ్ ఢిల్లీ
రాత్రి గం. 8.00 నుంచి

తెలుగు టైటాన్స్ x యూపీ యోధ
రాత్రి గం. 9.00 నుంచి

వేదిక: గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం
స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం


ప్రసాద్

ఆ ఇద్దరిపై ఆలోచించి నిర్ణయం

ప్రపంచకప్ జట్టులో ధోని, యువరాజ్ స్థానాలపై చర్చించాలి

యువ ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలిస్తాం • సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్

కొలంబో: జాతీయ క్రికెట్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెస్కే ప్రసాద్ ఏడాది పదవీకాలం విజయవంతంగానే గడిచిందని చెప్పుకోవచ్చు. జట్టు ఎంపికలో ఎమ్మెస్కే నేతృత్వంలోని కమిటీ ఏకాభిప్రాయంతో ముందుకెళుతూ ఇప్పటికే అద్భుత ఫలితాలను చూపించింది. టెస్టుల్లో భారత్ నంబర్‌వన్ జట్టుగా నిలిచింది. ఇక 2019లో జరిగే వన్డే ప్రపంచకప్ కోసం సమర్థులైన ఆటగాళ్లను ఎంపిక చేసే అతి కీలక బాధ్యత సెలక్షన్ కమిటీపై ఉంది. ప్రస్తుతం జట్టుతో పాటు శ్రీలంకలోనే ఉన్న ఎమ్మెస్కే.. భారత క్రికెట్ ప్రయాణం... ధోని, యువరాజ్ కెరీర్‌లపై సంగ్రహంగా మాట్లాడారు.

టీమిండియాతో పాటే ఓ సెలక్టర్ విదేశాల్లో పర్యటించడాన్ని మీరెలా భావిస్తారు?

జట్టుతో పాటు విదేశాలకు వెళ్లినా సెలక్టర్ చేసేది పెద్దగా ఏమీ ఉండదని ఎక్కువ మంది అభిప్రాయపడుతుంటారు. కానీ జట్టుతో పాటు సెలక్టర్ ఉంటే అసలేం జరుగుతుందో తెలుస్తుంది. టీవీల్లో అన్నీ చూడలేం.. తెలుసుకోలేం. ముఖ్యంగా సెలక్టర్ వారితో పాటే ఉంటే టీమ్ మేనేజ్‌మెంట్‌కు, సెలక్షన్ కమిటీకి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చినట్టవుతుంది. ఆలోచనలను పంచుకుంటూ ఏకాభిప్రాయాన్ని సాధించవచ్చు. భారత్‌లో ఆడినప్పుడు టీమ్ మేనేజ్‌మెంట్‌తో ఎక్కువ మాట్లాడలేం. అదే బయట చాలా ఎక్కువ సమయం ఉంటుంది కాబట్టి తుది జట్టు ఎంపికలో కూడా పాలుపంచుకోవచ్చు.

ఇటీవలి కాలంలో తమ గాయాల గురించి ఆటగాళ్లు నిజాయితీగా వెల్లడిస్తున్నారు. ఈ మధ్య మురళీ విజయ్ కూడా ఇలాగే చేశాడు. గతంలో ఇలాంటి పరిస్థితి కనిపించేదా?

వాస్తవానికి 2000లో ఆసీస్ పర్యటన తర్వాత నేను గాయం కారణంగా ఎనిమిది నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. అయితే నా చికిత్స వివరాలను ఎవరికీ చెప్పలేదు. చివరికి కార్యదర్శి దగ్గర కూడా రహస్యంగానే ఉంచాను. అలాగే బీసీసీకి కూడా తెలపలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. దీనికి ఆటలో విపరీతమైన డబ్బు ప్రవహించడం కూడా కారణం. అలాగే కాంట్రాక్ట్ పద్ధతి కూడా వారికి భరోసానిస్తోంది. ఐపీఎల్ ద్వారా వారు ఆర్థిక పరంగా సురక్షితంగానే ఉన్నారు. కచ్చితంగా ఆడాల్సిన పరిస్థితైతే లేదు. ఈ నేపథ్యంలోనే ఇంతకు ముందుతో పోలిస్తే గత పదేళ్ల నుంచి భారత క్రికెట్ నిలకడగా విజయాలు సాధిస్తోంది.

రెండేళ్లలోపే వన్డే ప్రపంచకప్ రాబోతోంది. ఇప్పటి నుంచే దీనికి తగిన ప్రణాళికలను ప్రారంభించారా?

నిస్సందేహంగా... ఇటీవలి చాంపియన్స్ ట్రోఫీ మాకు అనేక విధాలుగా తోడ్పడింది. మా అసలు బలమేమిటో తెలిసి వచ్చింది. వాస్తవంగా భారత జట్టు అద్భుతంగా ఆడింది. మేం గుర్తించిన కొన్ని లోపాలను వచ్చే 20 నెలల్లో సరిచేసి ప్రపంచకప్‌కు సిద్ధమవుతాం. ప్రతీ బెర్త్‌పై మాకు స్పష్టత ఉంది. మా ఆలోచనల్లో ఉన్న ఆటగాళ్లకు మరింత అనుభవం కోసం ఎక్కువ అవకాశాలను కల్పిస్తాం.

ధోని, యువరాజ్ ఇప్పటికే 35 ఏళ్ల వయస్సు దాటారు. 2019 ప్రపంచకప్ జట్టులో ఈ ఇద్దరు కూడా ఉంటారా?

ఈ విషయంలో మేం చర్చించాల్సి ఉంది. మున్ముందు ఏ నిర్ణయం తీసుకుంటామో వేచి చూడాలి. జట్టులో వారి స్థానాలపై అవగాహనకు రావాల్సి ఉంది. అయితే ఎప్పుడు ఎలాంటి చర్య తీసుకోవాలో మాకు తెలుసు. హఠాత్తుగా తీసుకోవాల్సిందేమీ లేదు. పూర్తి సమతూకంతో జట్టును రూపొందించాల్సి ఉంటుంది. ఏ నిర్ణయం తీసుకున్నా ఆచితూచి వ్యవహరిస్తాం.

జట్టు ఎంపికలో కెప్టెన్ అభిప్రాయాలతో కమిటీ ఏకీభవించకపోతే తుది నిర్ణయం ఎవరిది?

జట్టు ఎంపికపై పూర్తి నిర్ణయం సెలక్షన్ కమిటీదే. ధోని సమయంలోనూ ఇప్పుడు కోహ్లితోనూ మా చర్చలు సానుకూలంగానే సాగుతున్నాయి. అప్పుడు ధోని... ఇప్పుడు కోహ్లి జట్టును ఎంపిక చేసుకుంటున్నారని అందరూ అనుకుంటారు. కానీ అది నిజం కాదు. వారు కెప్టెన్ హోదాలో సమావేశంలో కూర్చుంటారు కానీ తుది నిర్ణయం మాదే.



మిథాలీ రాజ్‌కు పదోన్నతి

మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాను ఫైనల్‌కు తీసుకెళ్లి సత్తా చాటిన భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మిథాలీ రాజ్‌కు దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ సోమవారం పదోన్నతి కల్పించారు. దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ విభాగంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా పదోన్నతి పత్రాలను ఆయన అందజేశారు.

గంటల కొద్దీ టీవీ.. మధుమేహానికి దారి!

పిల్లలు గంటల కొద్దీ టీవీ, కంప్యూటర్లు చూసేస్తున్నారా? అయితే కొంచెం జాగ్రత్త! ఎందుకంటే.. చిన్నతనంలోనే వారు మధుమేహం బారిన పడే అవకాశాలు పెరుగుతాయంటున్నారు సెయింట్ జార్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. లండన్, బర్మింగ్‌హామ్, లీచెస్టర్ ప్రాంతాల్లోని తొమ్మిది పదేళ్ల



వయసున్న దాదాపు 5 వేల మంది పిల్లలను పరిశీలించి ఈ అంచనాకు వచ్చినట్లు డాక్టర్ క్లెయిర్ నైటింగేల్ తెలిపారు. టీవీ, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ముందు ఈ పిల్లలు రోజులో ఎంత సమయం గడుపుతున్నారనే వివరాలను మూడేళ్ల పాటు సేకరించి విశ్లేషించగా రోజుకు 3 గంటల కంటే ఎక్కువ సమయం ఎలక్ట్రానిక్ వస్తువుల ముందు కూర్చున్న వారిలో మధుమేహాన్ని సూచించే లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమైంది. తెరముందు గడిపే సమయం పెరుగుతున్న కొద్దీ శరీరంలోని లెప్టిన్ (ఆకలిని, ఇన్సులిన్ నిరోధకతలను నియంత్రించే హార్మోన్) ఎక్కువ అవుతున్నట్లు గుర్తించారు. పిల్లలు ఆటలతో గడిపే సమయాన్ని, తద్వారా ఖర్చయ్యే కేలరీలను పరిగణనలోకి తీసుకున్నా వారిలో టైప్–2 మధుమేహ లక్షణాలు కనిపించడం గమనార్హం.

అక్రూట్లతో మరో లాభం!

అక్రూట్లను తింటే ఆరోగ్యం మెరుగవుతుందని చాలామందికి తెలుసు. దాంట్లో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, పీచుపదార్థాలు, యాంటీయాక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం దీనికి కారణం. వీటితో పాటు ఇంకో అంశమూ ఆరోగ్యానికి



దోహదపడుతుందని చెబుతోంది న్యూఓర్లియాన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్. ఇవి తినడం వల్ల మన కడుపుల్లో ఉండే సూక్ష్మజీవుల్లో మెరుగైన మార్పులు కనిపిస్తాయని ఇటీవల జరిపిన పరిశోధనల ద్వారా తెలిసింది. అక్రూట్లను కలిపిన ఆహారాన్ని కొన్ని ఎలుకలకు ఇచ్చినప్పుడు కడుపులో మేలు చేసే బ్యాక్టీరియా ఎక్కువ కావడమే కాకుండా బ్యాక్టీరియా పనితీరులోనూ మెరుగుదల కనిపించింది. లాక్టోబాసిల్లస్ వంటి బ్యాక్టీరియా ఎక్కువవుతోంది కాబట్టి అక్రూట్లు ప్రొబయాటిక్‌గా పని చేస్తాయని ఈ పరిశోధన గుర్తించింది. అక్రూట్లు గుండె సంబంధిత సమస్యలకూ, కేన్సర్ కణితుల పెరుగుదలను మందగింపజేసేందుకు పనికొస్తుందని జంతువులపై జరిగిన ప్రయోగాలు ఇప్పటికే నిరూపించాయి.

విద్యుత్ వాహనాలకు చార్జింగ్ ఫ్రీ!

విద్యుత్‌తో నడిచే వాహనాలకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ ప్రభుత్వం ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. దాదాపు 1,600 కిలోమీటర్ల తీర ప్రాంత రహదారి వెంబడి వాహనాలన్నింటికీ ఇంధనం ఉచితం అని ప్రకటించింది. అయితే పెట్రోలు, డీజిళ్లతో నడిచే వాహనాలకు మాత్రం కాదు.. పూర్తిగా విద్యుత్తుతో



నడిచే వాటికి మాత్రమే. పెట్రోలు, డీజిల్ వాహనాల వల్ల పర్యావరణానికి జరుగుతున్న హానిని గుర్తించిన ప్రపంచదేశాలు అనేకం పొగ వదలని వాహనాలపై దృష్టి పెట్టాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వాహనాలకు ప్రోత్సాహం కల్పించేందుకు క్వీన్స్‌ల్యాండ్ ప్రభుత్వం ఇటీవలే ఈ వినూత్న పథకాన్ని ప్రకటించింది. సముద్రతీరం వెంబడి గోల్డ్‌కోస్ట్ నుంచి కెయిన్స్ వరకూ రహదారిలో బోలెడన్ని చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనుంది. తొలిదశలో వచ్చే 6 నెలల్లోనే 18 చోట్ల ఈ ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. విద్యుత్ వాహనంతో అటుగా వెళితే వీటిల్లో ఫ్రీగా ఛార్జ్ చేసుకోవచ్చు. వీలైనంత ఎక్కువ మందిని పెట్రోలు, డీజిల్ కార్లకు దూరం చేయాలన్నదే ఈ ప్రాజెక్టు ఉద్దేశమని, కొంత కాలం తర్వాత చార్జీలు వసూలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని క్వీన్స్‌ల్యాండ్ పర్యావరణ శాఖ మంత్రి స్టీవెన్‌మైల్స్ చెబుతున్నారు.

భూమికి చేరువగా గ్రహశకలం..

ఈ ఏడాది అక్టోబర్‌లో ఓ గ్రహశకలం భూమికి అతిదగ్గరగా రాబోతోంది. ఇది భూమిని ఢీకొట్టే ప్రమాదం లేనప్పటికీ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఈ సంఘటనను ఒక అవకాశంగా మలుచుకుంటోంది. భూమివైపు దూసుకొచ్చే గ్రహశకలాలను పసిగట్టేందుకు అభివృద్ధి చేసిన టెక్నాలజీని



పరీక్షించేందుకు సిద్ధమవుతోంది. విశ్వం నుంచి నిత్యం అనేకానేక గ్రహశకలాలు దూసుకొస్తూంటాయని.. కొన్ని భూమికి దగ్గరగా వెళతాయని మనందరికీ తెలుసు. వీటిని గమనించేందుకు నాసా ఆధ్వర్యంలోని ప్లానెటరీ డిఫెన్స్ కో ఆర్డినేషన్ ఆఫీస్ పనిచేస్తోంది. తాజాగా 2012 టీసీ4 అని పేరు పెట్టిన ఓ గ్రహశకలం భూమికి కేవలం 6,800 కిలోమీటర్ల దూరం నుంచి దూసుకెళ్లనుంది. ఈ గ్రహశకలాన్ని తాము 2012లోనే గుర్తించామని అయితే అప్పట్లో ఇది వారం రోజుల పాటే పరిశీలనలకు అందుబాటులో ఉందని అరిజోనా యూనివర్సిటీ శాస్త్రవేత్త విష్ణురెడ్డి తెలిపారు. ఇప్పుడు దీన్ని మరింత క్షుణ్నంగా అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు.

అరెస్టయిన రెండు నెలల తర్వాత సస్పెన్షనా!

ఏసీబీ అరెస్ట్ చేసిన అధికారిని రెండునెలల దాకా సస్పెండ్ చేయని వైనం

సాక్షి, అమరావతి: ఏసీబీ అరెస్టు చేసిన ప్రభుత్వ ఉద్యోగిని సంబంధిత విభాగం 24 గంటల్లోనే విధుల నుంచి సస్పెండ్ చేయాలనే నిబంధన పరిశ్రమలశాఖ కమిషనరేట్‌లో ఓ ఉన్నతాధికారి విషయంలో అమలుకాలేదు. రాష్ట్ర పరిశ్రమలశాఖలో అదనపు డైరెక్టర్‌గా పనిచేస్తున్న బి.సురేష్‌బాబు ఇళ్లపై మేలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్టు గుర్తించారు. ఈ కారణంగా మే 31వ తేదీన ఆయనను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులు రేడియో మెసేజ్ ద్వారా పరిశ్రమలశాఖకు పంపాల్సి ఉంటుంది. అదే రోజు తాము సమాచారం ఇచ్చామని ఏసీబీ అధికారులు అంటున్నారు. ఇది తమకు అందలేదని పరిశ్రమలశాఖ చెబుతోంది. ఆలస్యంగా కళ్లు తెరిచిన అధికారులు సురేష్‌బాబును సస్పెండ్ చేస్తూ సోమవారం జీవోఇచ్చారు.



అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి..

- సీఎంతో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ ప్రకటన
- కాపుల సమస్యలో ఎవరికీ అన్యాయం జరగకూడదు
- నంద్యాల ఉప ఎన్నికపై త్వరలో ప్రకటన చేస్తాం

సాక్షి, అమరావతి: అక్టోబర్ నుంచి పూర్తి స్థాయిలో ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటానని సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చెప్పారు. సోమవారం వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సుదీర్ఘ భేటీ అనంతరం విజయవాడ చేరుకుని అక్కడ ఒక హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి దాకా తాను ఎక్కువ సమయం రాజకీయాలకు కేటాయించడంలేదని, అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఉన్న సమయంలో రెండు, మూడొంతుల భాగం రాజకీయాలకు వెచ్చిస్తానని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేయాలని 2014లోనే అనుకున్నప్పటికీ, తాను రోడ్డు మీదకు వస్తే అభిమానులు తన కారును ముందుకు కదలనిచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ, ఎక్కువగా ప్రజలతో సమావేశమవుతూ సమస్యలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

కాపుల సమస్యలపై రెచ్చగొట్టే రాజకీయాలొద్దు

కాపుల రిజర్వేషన్ల అంశంపై రెచ్చగొట్టే రాజకీయాలకు పాల్పడవద్దని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. 'కాపుల అంశం సున్నితమైంది. నేను కాపు కులం వాడ్నే. అయితే చిన్నప్పుడు కులం గురించి పట్టించుకోలేదు. సినిమాల్లో కులం అవసరం రాలేదు. రాజకీయాల్లో కులాల వారీగా అవగాహన ఉండాలి. ఈ సమస్యను ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం సామరస్య పూర్వకంగా పరిష్కారించాలి' అని పవన్ అన్నారు. కాపుల రిజర్వేషన్ల అంశం తాను ప్రతిపాదించినది కాదన్నారు. హింసకు దారితీయకుండా పాదయాత్ర చేయాల్సిన అవసరం ఉందని, కాకపోతే హింస జరిగిన చరిత్ర ఉందన్నారు. అహింసాయుత పాదయాత్రకు ముందుకొస్తే ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికపై జనసేన పార్టీ ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచన చేయలేదని, దీనిపై రెండు రోజుల్లో ఒక ప్రకటన చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేనకు కేవలం ఒకటిన్నర శాతం ఓట్లు వస్తాయని తెలంగాణ సీఎం కేసీఆర్ చెప్పడంపై స్పందిస్తూ.. అన్ని ఓట్లు అయినా వస్తాయన్నందుకు సంతోషం అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమతో కలిసి పోటీ చేస్తుందని అనుకోవడం లేదని చెప్పారు.

మా భేటీలో రాజకీయాలేమీ లేవు

చంద్రబాబుతో జరిగిన భేటీలో రాజకీయ అంశాలేమీ చర్చకు రాలేదని పవన్ చెప్పారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై చర్చించడానికే సమయం సరిపోయిందన్నారు. జీఎస్టీ అమలు వల్ల చేనేత రంగంపై భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్టు చెప్పారు. గరగపర్రులో ఒక వర్గం ప్రజలను సాంఘిక బహిష్కరణ చేయడాన్ని ఖండిస్తున్నానన్నారు. రాజకీయ నేతలు గాంధీజీని వెశ్యడిగా అభివర్ణిస్తే సామాన్యులు అదే ఆలోచనతో ఉంటారని చెప్పారు. గోదావరి ఆక్వా పార్కు నిర్మాణంలో కాలుష్య నియంత్రమండలి నిబంధనలు పాటించలేదనేది తన అభిప్రాయమన్నారు. చంద్రబాబుకు పవన్ రహస్య మిత్రుడని ప్రచారం జరుగుతుందన్న ప్రశ్నకు.. రహస్యమేమిటి? గడిచిన ఎన్నికల్లో టీడీపీ–బీజేపీలకు బహిరంగంగానే మద్దతిచ్చానని బదులిచ్చారు.

చంద్రబాబుతో పవన్ భేటీ

▶ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రూ. 15 కోట్లతో శ్రీకాకుళంలో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఇప్పటికే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధికి సరైన కారణాలను ఇంతవరకు కనుగొనలేకపోయారని సీఎం అన్నారు. కిడ్నీ వ్యాధితో మరణించిన వారి పిల్లల కోసం అనాథ బాలల సంరక్షణ కేంద్రం ఉద్దానంలో ఏర్పాటు చేస్తామన్నారు.

పరిష్కారం దొరికే వరకూ ప్రభుత్వంతో కలసి పనిచేస్తా..

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని చెప్పారు. మిగిలిన సమస్యలతో పోల్చితే ఈ సమస్యను మానవీయ కోణంలో ఆలోచించి తక్షణం పరిష్కారం కనుగొనాలని చెప్పారు. ఉద్దానం ప్రాంత ప్రజలు తమకు 50 శాతం వ్యాధి ముదిరిన తరువాత సమస్యను గుర్తిస్తున్నారని, అలా కాకుండా ముందస్తుగా వ్యాధిని పసిగట్టే సాధనాలను ఏర్పాటు చేయాలని పవన్ సూచించారు. ఉద్దానం పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వైద్యపరమైన కోర్సులను పూర్తి చేసిన 900 మందిని కిడ్నీ సమస్య పరిష్కార కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని కోరారు.

ఏడు మండలాల్లో వ్యాధి తీవ్రంగా ఉంది

శ్రీకాకుళం జిల్లాలోని ఏడు మండలాల్లోని 231 గ్రామాల్లో కిడ్నీ వ్యాధి తీవ్రంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య సమావేశంలో వివరించారు. ఏప్రిల్ వరకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో 13,093 మందికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. వీరిలో 7,032 మంది పురుషులు, 6003 మంది మహిళలున్నారని చెప్పారు. ఉద్దాన ప్రాంతంలో మూడు ప్రత్యేక డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మరో 14 సెంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నీటిలో సిలికా, స్ట్రాటియం, గ్యాలియం శాతం ఎక్కువగా ఉండటం వ్యాధికి ఒక కారణంగా ప్రాథమికంగా గుర్తించినట్లు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి జవహర్‌రెడ్డి తెలిపారు.

జీవన్‌దాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా పవన్

జీవన్‌దాన్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలని పవన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరగా.. దానికి పవన్ అంగీకారం తెలిపారు.

ఆ రైళ్లకు ఇక కేటరింగ్ ఆప్షన్

సాక్షి, హైదరాబాద్: రాజధాని, శతాబ్ది, దురంతో రైళ్లలో ప్రయాణించే వారు ఇప్పటివరకు టికెట్ చార్జీతో పాటు కేటరింగ్ చార్జీని తప్పనిసరిగా చెల్లించాల్సి వచ్చేది. ఇకపై ఆ ఇబ్బందికి రైల్వే బోర్డు చెక్ చెప్పింది. ప్రయాణికులు ఆహారం అవసరమైతేనే కేటరింగ్ చార్జీలు చెల్లించాలి. ఆగస్టు 1 నుంచి చేసుకునే అడ్వాన్స్ బుకింగ్‌లకు ఇది వర్తిస్తుంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్–లోకమాన్యతిలక్ (ముంబై) టెర్మినల్ (12219/12220), సికింద్రాబాద్–హజ్రత్ నిజాముద్దీన్ (12285/12286) దురంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఇది వర్తిస్తుంది. మొదట మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసి ప్రయాణికుల అభిప్రాయం మేరకు మార్పులు చేయనున్నట్లు సీపీఆర్వో ఎం.ఉమాశంకర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.


భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో బోర్డులు తొలగించాలి

ఏపీ ఎన్జీవో సంఘ భవనంపై హైకోర్టు కీలక తీర్పు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో కొన్ని గదుల్ని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం వినియోగించడంపై ఏపీ ఎన్జీవో సంఘం సవాల్ చేసిన కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గదుల తాళాలు తీసి, అక్కడి బోర్డులను తొలగించి ఆ సంఘానికి అప్పగించాలని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘాన్ని ఆదేశించింది. ఏపీ ఎన్జీవో సంఘానికి బకాయి పడిన వార్షిక సభ్యత్వం రుసుమును 2 వారాల్లో చెల్లించాలని, చందా చెల్లించిన సభ్యులకు ఏపీ ఎన్జీవో సభ్యులకు ఉన్న సౌలభ్యాలు భవన్‌లో కల్పించాలని ఆ సంఘాన్ని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ తెల్లప్రోలు రజనీల ధర్మాసనం తీర్పునిచ్చింది.

ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

- పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి
- రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చలో వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వి.విజయసాయిరెడ్డి కేంద్రాన్ని కోరారు. రాజ్యసభలో బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించేందుకు తెచ్చిన 123వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సోమవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 'జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన అధికారాలు కలిగిన జాతీయ కమిషన్ లేని లోటును ఈ బిల్లు తీరుస్తున్నందున ఇది చారిత్రక బిల్లుగా మారింది. రాజ్యాంగబద్ధమైన అధికారాలు లేకపోవడంతో ప్రస్తుతం ఉనికిలో ఉన్న జాతీయ బీసీ కమిషన్ కేవలం బీసీ జాబితా నుంచి కులాల చేర్పు, తొలగింపునకు పరిమితమైంది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా చేపట్టిన సామాజిక, ఆర్థిక కుల గణన జాతీయ బీసీ కమిషన్‌కు అందుబాటులోకి తెస్తే బీసీలకు మరింత న్యాయం చేకూరుతుంది. అలాగే కమిషన్‌లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మరో ముగ్గురు సభ్యులు ఉంటారని ప్రతిపాదిత బిల్లు చెబుతోంది. అయితే ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌కు తోడుగా ఇందులో ఒక సోషల్ సైంటిస్ట్, బీసీ తరగతుల అంశాలపై నిపుణులైన ఇద్దరు సభ్యులు ఉంటే బాగుంటుంది. ఓబీసీలకు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేయాలని చాలా సుదీర్ఘమైన డిమాండ్ ఉంది. దీనిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. పదోన్నతుల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. అలాగే న్యాయవ్యవస్థలో కూడా ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలి..' అని కోరారు.

తుందుర్రు ఆక్వా పార్కు కేంద్రం పరిధిలోకి రాదు

సాక్షి, అమరావతి: ఏపీలోని తుందుర్రు మెగా ఆక్వా ఫుడ్ పార్కు నిర్మాణం వంద ఎకరాలకు లోబడే ఉంది కనుక దానికి అనుమతులు ఇచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పర్యావరణ నియంత్రణ బోర్డు పరిధిలోకే వస్తుందని, కేంద్రం పరిధిలోకి రాదని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్ వెల్లడించారు. వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సోమవారం రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ మొగల్తూరులోని ఆనంద్ సీ ఫుడ్స్‌లో విషవాయువుల కారణంగా ఐదుగురు కార్మికులు మృత్యువాత పడిన విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు.

కమాండ్ కంట్రోల్ రూమ్‌ల మూసివేత

- అక్కడి ఉద్యోగులు 100 మందిని తొలగించిన ప్రభుత్వం
- కంప్యూటర్లు అమరావతికి తరలింపు



సాక్షి, అమరావతి: ఏడాది కిందట రూ.5 కోట్లకుపైగా నిధులు ఖర్చుచేసి అట్టహాసంగా ప్రారంభించిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మూసివేసింది. వీటి స్థానంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్లను ప్రారంభించనున్నది. కృష్ణా పుష్కరాల సమయంలో ముఖ్యమంత్రి భవానీపురంలో మొదటిసారిగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచే పుష్కర ఏర్పాట్లు పర్యవేక్షించారు. తర్వాత లబ్బీపేటలోని పోలీస్‌గ్రౌండ్స్ ఆవరణలో మరొటి ప్రారంభించారు. ఇక్కడ పనిచేసేందుకు ప్రముఖ ఐటీ సెంటర్లలో పనిచేస్తున్న నిపుణులను తీసుకున్నారు. వీరంతా వివిధ జిల్లాల నుంచి వచ్చిన డేటాను రాష్ట్ర ప్రభుత్వానికి అందించేవారు. సీఎం కోర్ డేష్ బోర్డుకు వీరిచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఫీడ్ చేసేవారు. వారిచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకున్న సందర్భాలు లేకపోలేదు. అక్కడి నుంచే వీడియో కాన్ఫరెన్స్‌లు, టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. ప్రారంభంలో వారంలో రెండు మూడుసార్లు ఈ సెంటరులోనే సమావేశాలు, సమీక్షలు నిర్వహించిన ముఖ్యమంత్రి ఆ తర్వాత క్రమంగా రావడం మానేశారు. వీటి స్థానంలోనే రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్లను ఏర్పాటుచేసే క్రమంలో లబ్బీపేటలోని కమాండ్ కంట్రోల్ సెంటరులోని కంప్యూటర్లు, వీడియో కాన్ఫరెన్స్‌కు వినియోగించిన ఖరీదైన కెమేరాలు, ఇతర హార్డ్‌వేర్ ఎక్విప్‌మెంట్‌ను సోమవారం అమరావతికి తరలించారు. సెంటరు నుంచి కంప్యూటర్లు తరలించే సమయంలో ప్రభుత్వం తొలగించిన ఉద్యోగుల్లో కొందరు అక్కడకు చేరుకుని నిరసన వ్యక్తంచేశారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ముఖ్యమంత్రి 100 మంది ఉద్యోగులను ఆకస్మికంగా ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ప్రముఖ కంపెనీల్లో పనిచేసిన అనుభవం ఉన్న తమను ప్రారంభం కానున్న ఐటీ కంపెనీల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

విదేశీ బొగ్గు కొనవద్దు

రాష్ట్రానికి కేంద్ర ఇంధనశాఖ స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: విదేశీ బొగ్గు దిగుమతిని ఇకనుంచీ సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం స్పష్టం చేసింది. దేశంలో బొగ్గు నిల్వలు సరిపడా ఉన్నాయని, వీటినే వినియోగించుకోవాలని సూచిస్తూ కేంద్ర ఇంధనశాఖ రాష్ట్ర విద్యుత్ సంస్థలకు తాజాగా లేఖ రాసింది. రాష్ట్రంలో జెన్‌కో ప్రాజెక్టులకు స్వదేశీ బొగ్గును అందించే మహానది కోల్‌ఫీల్డ్స్(ఎంసీఎల్), సింగరేణి సంస్థల నుంచేగాక కొంతమేరకు విదేశీ బొగ్గు తీసుకోవాలన్న రాష్ట్ర నిర్ణయం సరైంది కాదని తెలిపింది. నెల్లూరు జిల్లా దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం(కృష్ణపట్నం)లో 70 శాతం స్వదేశీ బొగ్గు, 30 శాతం విదేశీ బొగ్గు వినియోగించాల్సి ఉంటుంది. ఇటీవల కేంద్రప్రభుత్వ రంగ సంస్థ 'సింఫర్' బొగ్గు నాణ్యతను పరిశీలిస్తోంది. ఈ సంస్థ ఇచ్చిన నివేదికను పరిశీలించిన కేంద్ర ఇంధనశాఖ ఎంసీఎల్ బొగ్గును వాష్ చేసిన తర్వాత నాణ్యత పెరుగుతోందని పేర్కొంది. అదేవిధంగా సింగరేణి నుంచి వచ్చే బొగ్గులో మంచి ఉష్ణశక్తి ఉందని వెల్లడించింది. విదేశీ బొగ్గు నాణ్యతతో పరిశీలిస్తే వాష్డ్‌కోల్ జీసీవీ ఆశించిన మేరకు ఉందని, కాబట్టి స్వదేశీ బొగ్గుకే అత్యధిక ప్రాధాన్యమివ్వాలని తెలిపింది.

ఈ-వేబిల్లు పరిమితిపై బంగారం వ్యాపారుల ఆందోళన

నేటి నుంచి రూ.50 వేలు దాటిన వస్తువుల రవాణాకు ఈ–వేబిల్లు తప్పనిసరి

బంగారం విషయంలో దీన్ని రూ.1.50 కోట్లకు పెంచాలని డిమాండ్

సాక్షి, అమరావతి: రూ.50 వేలు దాటిన సరకు రవాణా చేయడానికి ఈ–వే బిల్లును తప్పనిసరి చేయడంపై బంగారం వర్తకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 1 నుంచి జీఎస్టీ పరిధిలోకి వచ్చే ఏ సరుకు విలువైనా రూ.50 వేలు దాటితే ఈ–వే బిల్లు తప్పనిసరిగా జతచేయాల్సి ఉంటుంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీలో పన్ను పెంపుతో ఇప్పటికే దెబ్బతిన్న బంగారు పరిశ్రమపై ఈ–వే బిల్లు పిడుగుపాటే అవుతుందని వ్యాపారస్తులు వాపోతున్నారు. బంగారాన్ని ఆభరణాలు తయారు చేసేటప్పుడు ఒక చోట నుంచి మరో చోటికి అనేక సార్లు తీసుకెళ్లాల్సి ఉంటుందని, అదే విధంగా కొన్నిసార్లు మోడల్స్‌ను కూడా ఒక షాపు నుంచి మరో షాపునకు తీసుకెళ్లాల్సి ఉంటుందని ఇలాంటి ప్రతీ సందర్భంలో ఈ–వేబిల్లు తీసుకోవడం ప్రయాసతో కూడిన వ్యవహారమని వ్యాపారులు వాపోతున్నారు. బంగారం విషయంలో ఈ పరిమితిని కనీసం రూ.1.50 కోట్లకు పెంచాల్సిందిగా ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యూవెలరీ ట్రేడ్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆగస్టు 5న జరిగే జీఎస్టీ కౌన్సిల్లో దీనిపై చర్చిస్తామన్నారు. ఈ వాదనను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కొట్టిపారేస్తున్నారు. ప్రతీ కమోడిటీకీ పరిమితి మార్చలేమని వాణిజ్య పన్నుల శాఖలోని ఒక కీలక అధికారి వ్యాఖ్యానించారు.

నేటి నుంచి తప్పనిసరి: రాష్ట్రంలో మంగళవారం నుంచి రూ.50 వేలు విలువ దాటిన వస్తువులను ఒక చోట నుంచి మరో చోటకు తీసుకు వెళ్లాలంటే ఈ–వే బిల్లును తప్పనిసరిగా జత చేయాల్సి ఉంటుందని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ (స్టేట్ ట్యాక్స్) జే.శ్యామలరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవేళ ట్రాన్స్‌పోర్టర్ ద్వారా సరుకు రవాణా చేస్తున్నప్పుడు వాహనం నెంబర్ తెలియకపోతే ఆ ట్రాన్స్‌పోర్టర్ డిక్లరేషన్ జత చేయాలని, అదే విధంగా సరుకు రవాణా చేసే వాహనం బ్రేక్ డౌన్ అయ్యి సరుకును వేరే వాహనంలోకి మార్చితే ట్రాన్స్‌షిమెంట్ డిక్లరేషన్ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

సారీ.. రిపోర్టులు పోయాయ్

- పోలీస్ సిబ్బంది వైద్య పరీక్షల నివేదికలు మాయం
- ఆరా తీసిన డీజీపీ.. మరోసారి నిర్వహిస్తున్న వైనం

సాక్షి, అమరావతి: అందరికీ రక్షణ కల్పించే పోలీస్ సిబ్బందికి నిర్వహించిన వైద్య పరీక్షలకే రక్షణ కరువైంది. పోలీస్ శాఖ సిబ్బంది వైద్య పరీక్షల రిపోర్టులు పలు జిల్లాల్లో కనిపించకుండా పోయినట్టు విశ్వసనీయ సమాచారం.

'పశ్చిమ'లో 280 మందికి మళ్లీ పరీక్షలు

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 54,083 మంది పోలీస్ యంత్రాంగానికి ఈ ఏడాది మార్చిలో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. స్క్రీనింగ్ టెస్ట్‌లో ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్టు నిర్ధారణ అయితే మెరుగైన చికిత్స కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే కానిస్టేబుళ్లకు కేవలం వైద్య పరీక్షలతో సరిపెడుతున్నారని, మెరుగైన చికిత్స అందించడంలేదని 'సాక్షి' ఇటీవల ప్రచురించిన ప్రత్యేక కథనంపై స్పందించిన డీజీపీ నండూరి సాంబశివరావు... తీవ్ర అనారోగ్యం బారిన పడిన పోలీసులకు ఒత్తిడితో కూడిన విధులు అప్పగించడంలేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వైద్య పరీక్షల తీరుపై డీజీపీ శాఖాపరంగా ఆరా తీసినట్టు తెలిసింది. అయితే పలు జిల్లాల్లో వైద్య పరీక్షల రిపోర్టులు కనిపించకుండా పోయినట్టు వెలుగులోకి రావటంతో హడావుడిగా మరోసారి నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాల్లో 280 మంది పోలీసులకు మళ్లీ వైద్య పరీక్షలు చేశారు. పలు జిల్లాల్లో మొక్కుబడిగా పరీక్షలు చేసి కనీసం రిపోర్టులు కూడా సిద్ధం చేయలేదని కానిస్టేబుళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయం ఉద్యోగుల కోసం నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

సాక్షి, అమరావతి: సచివాలయం ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం మంగళ, బుధవారాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్డియాలజీ, గైనకాలజీ, యూరోలజీ, థైరాయిడ్ సమస్యలపై ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సచివాలయంలోని మూడో బ్లాక్‌లో ఉన్న ఉద్యోగుల అసోసియేషన్ హాల్‌లో ఈ వైద్య శిబిరాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

రీ 'ఇంజనీరింగ్'!

- ఇంజనీరింగ్ కోర్సుల కరికులమ్‌లో సమూల మార్పులు
- అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నిర్ణయం
- మోడల్ కరికులమ్ సిద్ధం చేస్తున్న ఏఐసీటీఈ
- ప్రాజెక్టులకే అధిక ప్రాధాన్యం.. విద్యార్థులపై తగ్గనున్న ఒత్తిడి



సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కోర్సుల విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) నిర్ణయించింది. ఇందులో భాగంగా మోడల్ కరికులమ్‌ను సిద్ధం చేస్తోంది. త్వరలోనే దీన్ని ఖరారు చేయనుంది. ప్రాజెక్టు కార్యకలాపాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా సిలబస్‌లో సమూల మార్పులు తీసుకురాబోతోంది. థియరీ విభాగాన్ని తగ్గించి ప్రాజెక్టులు, ప్రాక్టికల్స్‌ను ఎక్కువగా ప్రవేశ పెట్టడం ద్వారా విద్యార్థులపైనా ఒత్తిడిని తగ్గించవచ్చని యోచిస్తోంది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని భావిస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 7 వేల ఇంజనీరింగ్ కాలేజీల్లో ఏటా 15 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నా ఉద్యోగ అవకాశాలు 40 శాతానికి మించడం లేదు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, సబ్జెక్టు పరమైన జ్ఞానం పెద్దగా లేకపోవడమే ఇందుకు కారణంగా ఏఐసీటీఈ భావిస్తోంది. దీంతో ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా కొత్త సిలబస్‌ను తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ఇండక్షన్ ట్రెనింగ్‌ను ప్రవేశ పెట్టేందుకు చర్యలు చేపట్టింది.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి..


దేశవ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి కరికులమ్‌లో మార్పులను పక్కాగా అమలు చేసేందుకు ఏఐసీటీఈ కసరత్తు చేస్తోంది. థియరీ పరీక్షల్లోనూ క్రెడిట్స్‌ను (మార్కులకు పాయింట్లు) తగ్గించి, ప్రాజెక్టులకే క్రెడిట్స్‌ను పెంచేలా కొత్త కరికులమ్‌ను సిద్ధం చేస్తోంది. ఇది ట్రెనింగ్ ఓరియెంటెడ్‌గా, డిజైన్ ఓరియెంటెడ్‌గా ఉంటుంది. ఈ మేరకు సమగ్ర వివరాలను త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ఏఐసీటీఈ ఏర్పాట్లు చేస్తోంది. విశ్లేషణ సామర్థ్యాలు పెంపు, ల్యాబ్‌లలో శిక్షణ, ప్రాక్టికల్స్, డిజైన్, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ప్రధానంగా కొత్త కరికులమ్‌ను ప్రస్తుతం వివిధ సబ్జెక్టుల్లో 12 కమిటీలు రూపొందిస్తున్నాయి.

రాష్ట్రాలకు 20 శాతం వెసలుబాటు

జాతీయ స్థాయిలో ఒకేలా సిలబస్ ఉండేలా ఏఐసీటీఈ చర్యలు చేపట్టినా, రాష్ట్రాలకు 20 శాతం వెసలుబాటు కల్పించేందుకు ఆలోచనలు చేస్తోంది. రాష్ట్రాల్లో పరిస్థితులు, స్థానిక అవసరాలకు అనుగుణంగా కరికులమ్‌లో మార్పులు చేసుకునే వీలు కల్పించేలా చర్యలు చేపడుతోంది. కొన్ని రాష్ట్రాల్లో అగ్రికల్చర్‌కు సంబంధించిన అంశాల్లో ప్రాధాన్యం ఉండగా, కొన్ని రాష్ట్రాల్లో ఆటోమొబైల్ ఇంజనీరింగ్, ఇంకొన్ని రాష్ట్రాల్లో టెక్స్‌టైల్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు ఆయా రంగాలకు సంబంధించిన సిలబస్‌లో 20 శాతం వరకు మార్పులు చేసుకునే వీలు కల్పించాలని నిర్ణయించింది.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
మంగళవారం, 1-8-2017



డ్రగ్స్ గురించి చాలా మాట్లాడుకున్నాం...
ఎన్నో జాగ్రత్తలూ చెప్పుకున్నాం!
మాదకద్రవ్యాల కంటే ముందు అలవాటయ్యేది మందు
అని అధ్యయనాలు చెప్తున్నాయ్!
మనదేశంలోని నగరాల్లో ఇప్పటికే స్కూల్ పిల్లలు కూడా
మద్యం సేవిస్తున్న కేసులెన్నో బయటపడ్డాయ్!
పేరెంట్స్‌గా మనం పిల్లలకు ఏ కూల్‌డ్రింక్
అయితే బెటర్ అని చర్చిస్తున్న సమయంలో
కొందరు పిల్లలు ఆల్రెడి హాట్ డ్రింక్స్‌ను
స్కూల్‌దాకా తెచ్చేస్తున్నారు!
ఈ స్కూల్‌డ్రింక్ అలవాట్లతో జాగ్రత్త!!

స్కూల్ డ్రింక్స్

క్రైమ్ & పేరెంటింగ్

'ఒరేయ్... మొత్తం తాగేస్తావా? ఇటివ్వరా..?' అంటూ గుసగుసలోనే స్వర తీవ్రతను పెంచి అశ్విన్ చేతిలోంచి బాటిల్ లాక్కోబోయింది శ్రుతి.

'ష్.. వెయిట్.. విల్ గివ్...' అదే విస్పరింగ్‌తో ఆన్సర్ చేసి బాటిల్‌లో ఉన్న దాన్ని ఇంకొంచెం సిప్ చేయసాగాడు అశ్విన్.

'అశ్విన్.. దిస్ ఈజ్ అన్‌ఫెయిర్ యార్.. గివ్ ఇట్ టు అజ్.. ' అని అశ్విన్ చేతిలోంచి బాటిల్ లాక్కోబోయాడు రుత్విక్.

'హే.. రుత్విక్.. ఇట్స్ మై టర్న్ నౌ' అంటూ రేచల్ కూడా ఆ బాటిల్‌ను లాక్కోబోయింది. ఆ కీచులాటలో బాటిల్ కిందపడిపోయింది.

ఆ డిస్టర్బెన్స్ మ్యాథ్స్ టీచర్‌తోపాటు క్లాసంతటి ఏకాగ్రతనూ చెదరగొట్టింది. నుదురు చిట్లించిన మ్యాథ్స్ టీచర్.. 'వాట్స్ హ్యాపెనింగ్ దేర్?' కటువుగా ప్రశ్నించింది అంతరాయానికి కారణమైన ఆ విద్యార్థులనుద్దేశించి.

గభాల్న లేచారు ఆ నలుగురు... 'సారీ.. మామ్' బెదురుతూ చెప్పారు ముక్తకంఠంతో.

ఆ మాట వినిపించుకోకుండా అదే కోపంతో క్లాస్‌లో లాస్ట్ బెంచ్‌లో ఉన్న వాళ్ల దగ్గరకు వచ్చింది టీచర్.

కిందపడ్డ బాటిల్‌ను పైకి తీసి 'ఏంటి...' అని ఆమె అడగబోతుంటేనే గుప్పున వాసన కొట్టింది. టీచర్ కళ్లు ఎర్రబడ్డాయి ఆగ్రహంతో. ఆ నలుగురు వణికిపోయారు. టీచర్.. ప్లస్ నిలబడ్డ ఆ పిల్లల మొహాల్లోని భావాలతో విషయమేంటో క్లాస్ అంతటికీ అర్థమైంది. అధికారికంగా ప్రిన్స్‌పల్ నోటీస్‌కి వెళ్లింది.

నేను నమ్మను..

'నా కొడుకు అలాంటి వాడు కాదు. అరే... పట్టుమని పదహారేళ్లు లేవు వాడికి.. ఇలాంటి అభాండాలేస్తారా? జస్ట్ వాడు స్కూల్ గోయింగ్ కిడ్ దినేష్... వాడు ఇలా చేశాడంటే నేను నమ్మను' అవమానం, బాధ, విచారం కలగలసిన గొంతుతో అంది ఆముక్త.

'ఆముక్తా... అవన్నీ నాకు తెలియదు. ప్రిన్సిపల్ కాల్ చేశారు. మనం వెళ్లాలి. అక్కడ మాట్లాడితే తెలుస్తుంది కదా.. పద.. టైమ్ లేదు' హడావిడిగా అన్నాడు భర్త. నిజానికి ఆయన మనసులోనూ ఆముక్త బయటికి చెప్పినలాంటి భావనే మెదులుతోంది. వాడు మందు కొట్టడమేంటి? మిగిలిన ముగ్గురు పిల్లల తల్లిదండ్రులూ ఇంచుమించు ఇదే అభిప్రాయంతో స్కూల్ చేరుకున్నారు.

అవును తీసుకున్నాం..

క్లాస్‌లో ఏం జరిగిందో ప్రిన్స్‌పల్ సమక్షంలో పిల్లల తల్లిదండ్రుల ముందు చెప్పింది మ్యాథ్స్ టీచర్. ఇంకో మాట లేకుండానే.. నలుగురూ తప్పు ఒప్పేసుకున్నారు. 'అవును.. అది వోడ్కా. రుత్విక్ తెచ్చాడు. ఈ ఒక్కసారే కాదు.. చాలాసార్లు తెచ్చాడు. తాగాం' అని చెప్పేశారు. పేరెంట్స్ తలదించుకున్నారు. ఏమని రాసిస్తారు ఎక్స్‌ప్లనేషన్? పేరెంటింగ్ లోపమని రాసిచ్చి, వాడిపోయిన ముఖాలతో పిల్లలతో ఇళ్లకు చేరారు.

ఎలా అలవాటైంది?

ఇంటికెళ్లాక అందరూ తమ పిల్లలను అడిగిన ప్రశ్న ఇదే..' ఎలా అలవాటైంది?' అని! 'లాస్ట్‌టైమ్ సందీప్ వాళ్లింట్లో స్లీప్ ఓవర్ పెట్టుకున్నప్పుడు వాటర్ బాటిల్లో వోడ్కా పోసుకొని తెచ్చాడు రుత్విక్. అప్పటికే సందీప్, రేచల్ వాళ్లందరికీ వోడ్కా టేస్ట్ తెలుసుట. నన్ను బలవంతపెట్టారు 'టేస్ట్ చెయ్ బాగుంటుంది' అని. చేశాను. ఆ తర్వాత టూ, త్రీ టైమ్స్ ఫ్రెండ్స్ గ్యాదరింగ్స్‌లో తీసుకున్నా. టెన్త్ రిజల్ట్స్ వచ్చాక కూడా మందు పార్టీ చేసుకున్నాం. అప్పటినుంచి సెలవుల్లో రెగ్యులర్‌గా ఫ్రెండ్స్‌తో కలిసినప్పుడల్లా ఇలా వాటర్ బాటిల్స్‌లో ఎవరో ఒకళ్లు తెస్తూనే ఉన్నారు.. వి ఆల్ ఆర్ హావింగ్. అయితే స్కూల్‌కి తెమ్మని రుత్విక్‌ని ఇన్‌సిస్ట్ చేసింది నేనే' లెవెంత్‌క్లాస్ స్టూడెంట్ అశ్విన్ కన్‌ఫెషన్ అమ్మానాన్న దగ్గర.

ఫ్యామిలీ ఫంక్షన్స్‌లో...

'మన ఫ్యామిలీ ఫంక్షన్స్‌లో మీ పెద్దాళ్లంతా బిజీగా ఉంటే.. డ్రింక్స్ సెక్షన్‌లో పిల్లలమంతా చేరి కోక్‌లో డ్రింక్ కలుపుకొని తాగేవాళ్లం మమ్మీ.. యాక్చువల్‌గా ఫస్ట్ నేను సరదాకే చేశాను. కాని తర్వాత అది కంటిన్యూ అయింది. అలా అలవాటైపోయింది.. రోజూ తాగాలనిపిస్తోంది.. సారీ నా అలవాటు.. మార్చుకుంటాను' రేచల్ ఏడ్చేసింది.

మజా కోసం...

'డ్రింక్ తాగితే ఉండే మజాను మా ఫ్రెండ్స్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తుంటే.. ఎలా ఉంటుందో నాకూ తెలుసుకోవాలనిపించింది. అందుకే ట్రై చేశా. నిజంగానే గుర్రం మీద స్వారీకి వెళ్తున్నట్టు.. గాల్లో తేలిపోతున్నట్టూ అనిపించింది. ఆ ఎక్స్‌పీరియెన్స్ మళ్లీ కావాలనిపించి తాగడం స్టార్ట్ చేశా' శ్రుతి వెర్షన్.

డాడీ తాగుతుంటే..

'ఇంట్లో డాడీ వాళ్ల ఫ్రెండ్స్‌తో డ్రింక్ తీసుకుంటుంటే నాకు టేస్ట్ చేయాలనిపించింది ఒకసారి. దొంగతనంగా తాగాను. నచ్చింది. అప్పటినుంచి ఎవ్రీ డే వాటర్ బాటిల్‌లో డ్రింక్ పోసుకొని తాగుతున్నా... డాడీ తాగితే తప్పు లేదు కాని నేను తాగితే తప్పా?' ఎదురు తిరిగాడు రుత్విక్!

పిల్లల జవాబులకు అవాక్కయ్యారు పెద్దలు!

మందు... మంచి నీళ్లే!

ఈ నాలుగు కుటుంబాలు సాధారణ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతికి చెందినవే. ఒక తండ్రి ప్రభుత్వోగి. ఇంకో తండ్రి ప్రైవేట్ ఎంప్లాయ్, మరో తండ్రిది బిజినెస్, నాలుగో వ్యక్తి కాంట్రాక్టర్. పార్టీలు, వ్యాపారాలు, ఉద్యోగ ధర్మం కింద క్లయింట్లను కలవడం.. వంటి రరకరకాల కారణాలతో వీరందరికీ మందుతో సహవాసం ఉంది. ఆ వాసనను ఇంట్లో ఆస్వాదించే లక్షణమూ అలవడింది. తల్లుల్లో ఇద్దరు ఉద్యోగస్తులు, ఇద్దరు ఇంట్లోనే ఉంటారు. కొలువుకెళ్లే అమ్మలకు పిల్లల తీరుతెన్నులు గమనించే తీరిక లేదు. మిగిలిన ఇద్దరూ టీవీ సీరియల్స్‌తో బిజీ. ఎవరు ఏ వ్యాపకంతో తలమునకలైనా పిల్లలను పట్టించుకునే కామన్ పాయింట్ వాళ్ల తిండి, మార్క్స్ లిస్ట్ మాత్రమే. పిల్లలు వోడ్కా మత్తులో తేలియాడుతూ చదువును నిర్లక్ష్యం చేశారు. మార్క్స్‌లిస్ట్‌తో పిల్లల చదువును బేరీజు వేసి ట్యూషన్ పెట్టి సవరించాలనుకున్నారు. కాని వాళ్లను జాగ్రత్తగా కనిపెట్టాలనే ఆలోచనే చేయలేదు. తెలిసే నాటికి పిల్లలకు వోడ్కా మంచినీళ్ల ప్రాయమైంది.

పిల్లలను స్కూల్ నుంచి నెలరోజులు సస్పెండ్ చేశారు. తండ్రులు తలలు పట్టుకుంటే.. తల్లులు తలలు కొట్టుకుంటూ ఏడ్చారు. పరిస్థితి చేయిదాటకముందే కౌన్సెలింగ్‌కి తీసుకెళ్లమని స్కూల్ సిబ్బందే సూచించారు. ఇప్పుడు ఆ నలుగురూ కౌన్సెలింగ్ సెషన్స్‌లో ఉన్నారు.

ఇది నిజంగా జరిగిన సంఘటనే. పేర్లు మార్చాం అంతే! ఇప్పుడు మన తెలుగు సమాజం మాదకద్రవ్యాల గురించే మాట్లాడుతోంది తప్ప చాపకింద నీరులా పారుతున్న మద్యపాన ప్రమాదాన్ని పసిగట్టలేకపోతోంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్స్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసిడి) నివేదిక చూస్తే మత్తు వదులుతుంది. గతంతో పోలిస్తే మన దేశంలో పదిహేనేళ్లలోపు మగపిల్లల్లో మద్యపానం అలవాటు ఇప్పుడు పద్నాలుగు శాతం పెరిగిందట. ఇదే వయసున్న అమ్మాయిల్లో 31 శాతం పెరిగిందని ఓఈసిడి అధ్యయనం. కారణాలు.. మద్యం తక్కువ ధరకు, తేలికగా అందుబాటులో ఉండడం, ఇళ్లల్లో కూడా దొరకడం, ఎలా ఉంటుందో రుచి చూడాలన్న కుతూహలం, తోటి వాళ్ల ఒత్తిడి, సహవాసం, జీవన శైలి ఇందుకు కారణం అని చెప్తోంది ఈ తాజా అధ్యయనం.

చాలామంది టీనేజర్స్‌లో 'ఒక్కసారి ట్రై చేయ్ చాలా బాగుంటుంది' అనే స్నేహితుల ఒత్తిడితో మద్యపానం అలవడుతుందని చెప్తున్నారు ముంబైకి చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ అవినాష్ డిసౌజా. 'చాలా సందర్భాల్లో లిక్కర్ తీసుకోవడాన్ని స్టేటస్ సింబల్‌గానే పరిగణిస్తున్నారు. మగ పిల్లలయితే ఆల్కహాల్ తీసుకోవడమంటే వాళ్ల సామర్థ్యాన్ని అంచనా వేసుకోవడంగా భావిస్తున్నారు' అంటున్నారు డిసౌజా. 'హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో తల్లిదండ్రులు పిల్లలతో చాలా లిబరల్‌గా ఉంటున్నారు. పిల్లలతో స్నేహితుల్లా మెలగాలనే తపన ఎక్కువవుతోంది వాళ్లలో. దాంతో వారంలో ఒకసారి బ్రీజర్ లాంటివి తీసుకోమ్మని పెద్దాళ్లే పిల్లలకు పర్మిషన్ ఇచ్చేస్తున్నారు.

పిల్లలు ఇంకాస్త ముందుకు వెళ్లి విస్కి లాంటి హార్డ్ డ్రింక్స్‌నూ తాగుతున్నారు. ఈ విషయం పేరెంట్స్‌కి తెలిసినా ఎలా కంట్రోల్ చేయాలో అర్థం కావట్లేదు. తల్లిదండ్రులు.. పిల్లలకు స్నేహితులుగా ఉండడం మంచిదే.

మరి పేరెంట్స్‌గా ఎవరు బిహేవ్ చేస్తారు? పేరెంటింగ్ కూడా ఇంపార్టెంటే కదా. మెట్రో సిటీస్‌లోనైతే అత్యంత ఆవశ్యకం కూడా' అని చెప్తున్నారు ఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్స్ స్కూల్ ప్రిన్సిపల్ అమీతా వత్తల్.

ఏది ఏమైనా.. నేటి పిల్లలే రేపటి దేశభవిష్యత్తు. పెద్దల నేటి తప్పటడుగే పిల్లల బంగారు భవితను నాశనం చేస్తుంది. వాళ్లు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మన సమాజమూ బాగుంటుంది.

- శరాది

> **తల్లిదండ్రులు.. పిల్లలకు స్నేహితులుగా ఉండడం మంచిదే. మరి పేరెంట్స్ పేరెంట్స్‌లా ఉండాలి కదా! పేరెంటింగ్ కూడా ఇంపార్టెంట్ కదా!**

గుర్తించడం ఎలా?



పిల్లల్లో తాగుడు అలవాటును గుర్తించడం చాలా కష్టం. తల్లిదండ్రులు ఎప్పుడూ వారిని ఓ కంట కనిపెట్టి ఉండాలి. అంటే వాళ్ల మీద నిఘా పెట్టి, గూఢచర్యం చేయమని కాదు దానర్థం. కాని టీన్స్‌లోకి వచ్చాక వాళ్ల ప్రవర్తనలో వచ్చే ఆకస్మిక మార్పులను, అసాధారణంగా ప్రవర్తించడాన్ని కొంచెం అనుమానంతోనే గమనించాలి. మన పిల్లలకు అలాంటి అలవాట్లు ఉండవనే నమ్ముతాం. తప్పులేదు. కాని మన పిల్లలూ అలాంటి అలవాట్లకు లోనయ్యే అవకాశం ఉంది అని కూడా ఆలోచించాలి. రాత్రిళ్లు ఎక్కువగా బయటకు వెళ్తున్నారా అని గమనించాలి. ఒకవేళ పదకొండు దాటిన తర్వాత కూడా ఇంటికి రాకపోతే అనుమానించాలి. బయట తిరిగే వేళల మీద కర్ఫ్యూ విధించాలి. అలాగే మన పిల్లల సహవాసం ఎలా ఉందో చూడాలి.. ఎలాంటి ఇన్‌ఫ్లుయెన్స్ చూపిస్తుందో దృష్టిపెట్టాలి. రాత్రంతా ఇంటికి రాకపోతే ఇండెక్స్ ఆఫ్ సస్పిషన్ హైలో ఉన్నట్లే. ఇలాంటివి రిపీటెడ్‌గా జరుగుతుంటే ఆరా తీయాల్సిందే. ఇప్పుడు అందరి దగ్గరా స్మార్ట్ ఫోన్స్ కాబట్టి మన పిల్లల స్నేహితుల తల్లిదండ్రుల వాట్సప్ గ్రూప్ ఒకటి ఏర్పాటు చేసుకోవాలి. అలా పిల్లల వేర్ ఎబౌట్స్ తెలుసుకునే వీలుంటుంది. వాళ్లు ఆల్కహాల్ తీసుకొని వస్తే వాసనతో పసిగట్టవచ్చు. అంతేకాదు, ఒక్కసారిగా వారి ప్రవర్తనలో అసాధారణమైన మార్పులు తలెత్తినా, స్కూల్లో గ్రేడ్స్ సడెన్‌గా పడిపోయినా, చదువు మీద హఠాత్తుగా ఫోకస్ తగ్గినా.. ఇవన్నీ అనుమానించదగ్గ అంశాలే. అయితే పిల్లలను విపరీతంగా భయపెడితే విషయాలను రాబట్టలేం కాబట్టి పేరెంట్స్ ఓపెన్‌గానే ఉండాలి. ఏం జరిగినా పిల్లలు నిజాలే చెప్పగలిగే చనువు పెద్దవాళ్లు ఇవ్వాలి. ఒకవేళ నిజం చెబితే కఠినంగా శిక్షించకూడదు. అలా శిక్షించడం వల్ల భయపడిపోయి అబద్ధాలు చెప్పే ప్రమాదం ఉంటుంది. అందుకే కొంచెం ఓపికగా, సహనంగానే డీల్ చేయాలి.

- డాక్టర్ పద్మ పాల్వాయి, చైల్డ్ సైకియాట్రిస్ట్, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

ఆత్మీయం


సర్దుకుపోవడమే సంసారం



మనిషి నైతికతను, మంచితనాన్ని గ్రహించడానికి అసలైన గీటు రాయి గృహజీవితమే. ఎందుకంటే గృహజీవితంలోనే మానసిక, నైతిక, ఆర్థిక సంబంధమైన ప్రతి అంశం ముందుకొస్తుంది. కుటుంబం పట్ల మంచి నడవడి, ఔదార్యం, ప్రేమ, దయ కలిగి ఉండి, కుటుంబానికి మానసిక తృప్తినీ, ప్రశాంతతను కలిగిస్తూ ప్రేమాభిమానాలతో ప్రవర్తించినప్పుడే మనిషి తాను నమ్మిన విశ్వాసంలో పరిపూర్ణుడవుతాడు. ప్రతి మనిషిలో ఏదో ఒక బలహీనత ఉంటుంది. అది మానవ సహజం. ఎవరూ దీనికి మినహాయింపు కాదు. చిన్న చిన్న విషయాలను భూతద్దంలో చూసి రాద్ధాంతం చెయ్యకూడదు. భార్యలో ఏవైనా చిన్నా చితకా లోపాలు కనిపిస్తే భర్త సహనం వహించాలి. అలాగే భార్య కూడా చిన్న చిన్న విషయాలకే మూతి ముడుచుకోవడం, సూటిపోటి మాటలు అనడం, సాధించడం తగదు. లోపాన్ని ఎంచే బదులు సుగుణాన్ని గుర్తుకు తెచ్చుకుని ఔదార్యం ప్రదర్శించాలి. దాంపత్యంలో అలకలు, గిల్లికజ్జాలు, బతిమాలుకోవడాలూ సహజం. ఇవి లేకపోయినా సంసారం నిస్సారమవుతుంది. సర్దుకుపోవడమే సంసార రహస్యం. చిన్న చిన్న విషయాలకే మనసు పాడుచేసుకుంటే కుటుంబాల్లో సుఖసంతోషాలు కనుమరుగైపోతాయి. అందుకని స్త్రీలను గౌరవించాలి. ముఖ్యంగా వారి వ్యక్తిత్వాన్ని గుర్తించాలి. అన్నివిషయాల్లోనూ పరస్పర అవగాహన అత్యంత అవసరం. అప్పుడే జీవితం సుఖమయం.

బ్యూటిప్స్

కప్పు పాలతో కళ కళ...



- వేడినీటిలో కప్పు పాలను కలిపి స్నానం చేస్తే చర్మ లావణ్యం పెరుగుతుంది. పొడిబారిన చర్మానికి మాయిశ్చరైజింగ్ ట్రీట్‌మెంట్లు చేయడం సాధ్యం కానప్పుడు ఇలా చేయవచ్చు. ఇది అన్ని రకాల చర్మతత్త్వాలకు చక్కగా పనిచేస్తుంది.
- పొడిచర్మానికి ఈ కాలంలో సబ్బు కూడా శత్రువుగా మారుతుంది కాబట్టి సున్ని పిండి వాడకం ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు సున్నిపిండిలో పాలు పోసి పేస్టులా చేసుకుని ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల చర్మం తేమను కోల్పోదు. అంతేకాకుండా సహజమైన నూనె అందడం వల్ల మృదువుగా మారుతుంది.
- కోడిగుడ్డు తెల్లసొనను బాగా చిలికి ముఖానికి ప్యాక్ వేసి ఆరిన తర్వాత చన్నీటితో కడగాలి. ఇది జిడ్డు, సాధారణ చర్మాలకు బాగా పని చేస్తుంది. పొడిచర్మానికి మంచి ఫలితాలనివ్వదు. కోడిగుడ్డు తెల్లసొన నాచురల్ బ్లీచ్‌గా పనిచేసి చర్మాన్ని తెల్లబరుస్తుంది కాని జిడ్డును తొలగించడం ద్వారా చర్మాన్ని మరింత పొడిబారేలా చేస్తుంది.
- తేనె, చక్కెర సమపాళ్లలో తీసుకుని బాగా కలిపి ముఖానికి, మెడకు అప్లయ్ చేసి వలయాకారంగా మర్దన చేయాలి (కళ్ల చుట్టూ మినహాయించాలి). ఇది నాచురల్ స్క్రబ్. చర్మానికి నునుపుదనం తీసుకురావడంతోపాటు మృతకణాలను తొలగిస్తుంది. మొటిమలతో గుంతలు పడిన చర్మానికి తరచుగా ఈ ట్రీట్‌మెంట్ చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది.

ట్రెండ్

పెరుగుతున్న పండుటాకులు!



ఇంట్లో నాయనమ్మ, అమ్మమ్మ, తాతయ్యలు, అమ్మా నాన్నలు.. పిల్లలకు భారంగా మారారు. ఆరు పదుల వయసు దాటిన వారి హక్కులను విస్మరించడమే గాక కనీస అవసరాలను కూడా తీర్చడం లేదు. కుటుంబసభ్యులు వృద్ధులను వదిలివేయడం లేదంటే వృద్ధులే కుటుంబాల నుంచి బయటకు రావడం ప్రస్తుత సమాజంలో ప్రధానంగా కనిపిస్తున్న సమస్య. ఇది మన దేశ సామాజిక అభివృద్ధికి గొప్ప ముప్పు అని జాతీయకమిషన్ పేర్కొంటుంది.

కిందటి జూన్, జూలై నెలల వయోవృద్ధుల సంక్షేమ పట్టికను పరిశీలిస్తే 50,000 మంది పెద్దలు తమ కుటుంబాల నుంచి విడిపోయి ఒంటరి జీవితం గడుపుతున్నారు. గతంతో పోల్చితే తమను సరిగా చూడటం లేదని కుటుంబంలోని వ్యక్తుల మీద ఈ రెండు నెలల్లో ఫిర్యాదులు చేసే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగింది.



టెక్నాలజీ ప్రభావం..

''45 శాతం వయోవృద్ధులు ఒంటరితనం, కుటుంబ అనుబంధాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం వృద్ధుల మానసిక సమస్యలు కూడా కారణం అవుతున్నాయ''ని అంటున్నారు మనస్తత్వ నిపుణులు. నవీన పోకడలను ఇష్టపడని నిన్నటి తరం, పాతతరం అనుభవాలను లెక్క చేయని కొత్తతరం మధ్య ఘర్షణ తలెత్తుతుంది.పైగా టెక్నాలజీ మత్తులో ఖర్చుల భారం పెరిగి నిన్నటి తరాన్ని పోషించడం నేటి తరానికి భారంగా మారింది. ఫలితంగా 45 శాతం మంది పెద్దవాళ్లు కుటుంబ సభ్యులు తమను సరిగా చూడటం లేదనే ఫిర్యాదులు చేశారు.

ఆలంబన అవసరం!

వృద్ధుల జీవితకాలం పెరగడంతో జాతీయ జనాభాలో వారి వాటా గణనీయంగా పెరిగింది. నేడు అన్ని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలలో వృద్ధులకు స్నేహపూర్వక ఆలంబన కోసం నిబంధనలు చేర్చవలసిన ఆవశ్యకత పెరిగింది. అందుకే, వృద్ధుల సంక్షేమ, సాధికారతలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పథకాలలో వారికి వాటా లభించేలా నిబంధనలు చేయాలని జాతీయకమిషన్‌కి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

''వృద్ధుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం, సమాజంలో వృద్ధుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా వారిని ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకురావాల''ని ఏజ్ వెల్ ఫౌండేషన్ చైర్మన్ హిమాన్షు రథ్ పేర్కొన్నారు. ''దేశ వ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంఘిక ఆర్థిక దృక్పథం కారణంగా నిన్నటి తరం సమాజంలో అత్యంత దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది''అని రథ్ పేర్కొన్నారు.

''వృద్ధులకు సంబంధించిన విషయాలు మాకు అన్ని అంశాల్లోనూ ప్రధాన సవాల్‌గా మారాయి. ఆధునిక వ్యవస్థ పాత సంప్రదాయాన్ని భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది. ఆధునిక వేగవంతమైన జీవనశైలిలో అభివృద్ధి చెందుతున్న ధోరణులతో తమను తాము సర్దుకునేందుకు వృద్ధులు కష్టపడుతున్నార'ని ఈ ఫౌండేషన్ పేర్కొంది.

వృద్ధులకు ఆసరాగా...

ప్రస్తుత కాలంలోనూ 60 ఏళ్ల వయసు పై బడిన వారు ఆర్థిక స్వతంత్రాన్ని చేజిక్కుంచుకోవచ్చని ఈ ఫౌండేషన్ సూచనలు ఇస్తోంది. ఒంటరిగా నివసిస్తున్న వయోవృద్ధులకు జాతీయ సంస్థ ఎయిమ్స్ ఉచిత ఆరోగ్య సలహాలు, సూచనలు ఇస్తోంది. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జాతీయ నిధి నుంచి వృద్ధుల ఆర్థిక స్వావలంబనకు నిధులను కేటాయిస్తున్నార'ని రథ్ పేర్కొన్నారు. జాతీయ కమిషన్ వృద్ధులకు ప్రధానమంత్రి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా అవకాశాలను కల్పిస్తోంది. విశ్రాంత జీవనం గడుపుతున్న వృద్ధులు దీనిని సద్వినియోగం చేసుకొని మలి వయసులోనూ ఓ కొత్త జీవితం గడిపేందుకు తగు దారులను వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఎన్.ఆర్.

ఫ్యామిలీ డాక్టర్

హోమియో కౌన్సెలింగ్

కండ పెరిగింది... కరిగించడం ఎలా?



డాక్టర్
శ్రీకాంత్ మోర్లావర్
సీఎండి
హోమియోకేర్
ఇంటర్నేషనల్
హైదరాబాద్

నా వయసు 28 ఏళ్లు. కొంతకాలంగా నా ముక్కులో కండలా పెరిగింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటోంది. తరచూ జలుబు వంటి సమస్యతో బాధపడుతున్నాను. డాక్టర్‌ను సంప్రదిస్తే నేసల్ పాలిప్స్ అని శస్త్రచికిత్స చేయాలని అంటున్నారు. ఆపరేషన్ లేకుండానే హోమియోలో చికిత్స అందుబాటులో ఉందా?

- సమీర్, కర్నూలు

ముక్కు లోపలి భాగం, సైనస్‌లు (కపాలంలోని గాలితో నిండిన కుహరాలు) ఒక విధమైన మృదువైన శ్లేష్మపు పొరతో కప్పబడి ఉంటాయి. ఈ పొర ఒక విధమైన పల్చటి ద్రవాన్ని విడుదల చేస్తుంది. ఈ ద్రవం ముక్కు, సైనస్‌లను తేమగా ఉంచుతూ, ఊపిరి పీల్చుకున్నప్పుడు శరీరంలోకి ప్రవేశించే దుమ్ము–ధూళితోపాటు ఇతర సూక్ష్మజీవులను చిన్న వెంట్రుకల్లాంటి (సీలియా) నిర్మాణాల సహాయంతో గొంతులోకి, ముక్కులోకి చేర్చి... ఆ తర్వాత బయటకు పంపేస్తుంది. ఇది ముక్కులో జరిగే సాధారణ ప్రక్రియ. ముక్కులోని ఆ శ్లేష్మపు పొర దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్‌కు గురైతే, అది గురుత్వాకర్షణశక్తి కారణంగా కిందికి వేలాడటం వల్ల పాలిప్స్ ఏర్పడతాయి. ఇవి ఒకటిగా లేదా చిన్న చిన్న పరిమాణాల్లో గుంపుగా ఏర్పడవచ్చు. అలా ముక్కులో ఉన్న మృదువైన కండ పెరుగుదలనే నేసల్ పాలిప్స్ అంటారు. అవి క్రమంగా పెరిగి ముక్కు రంధ్రాలకు అడ్డుగా నిలిచే అవకాశం ఉంది.

కారణాలు: ఈ సమస్యకు గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. అయితే తరచూ ఇన్ఫెక్షన్స్ గురికావడం, ఆస్తమా, దీర్ఘకాలిక సైనస్ ఇన్ఫెక్షన్లు, అలర్జిక్ రైనైటిస్, వంశపారంపర్య కారణాల వంటి అనేక అంశాలన్నీ ఈ సమస్యను ప్రేరేపిస్తాయి.

లక్షణాలు:
- ముక్కు కారడం, ముక్కులు మూసుకుపోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది; నోటి ద్వారా శ్వాస తీసుకోవాల్సి రావడం.
- గురక రావడం, వాసన, రుచిని గుర్తించే శక్తి తగ్గడం.
- తలనొప్పి, ముఖం లేదా నుదురు భాగంలో నొప్పిగా ఉండటం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

చికిత్స: హోమియోలో నేసల్ పాలిప్ సమస్యతో పాటు మిగతా శ్వాసకోశ సమస్యలన్నింటినీ జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ సిమిలియం చికిత్స ద్వారా నయం చేయవచ్చు. రోగనిరోధక వ్యవస్థకు బలం చేకూర్చడం ద్వారా సమస్య మళ్లీ తిరగబెట్టకుండా శాశ్వతంగా సమస్యను తగ్గించవచ్చు.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

ఒక అమ్మాయి అంటే నాకు చాలా ఇష్టం. కానీ, ఆ అమ్మాయికి నేనంటే ఇష్టంలేదు. ఆ అమ్మాయి బాగా చదువుతుంది. నేను సరిగా చదవను. అంతగా బాగుండను. కానీ ఆ అమ్మాయి అంటే నాకు ప్రాణం. ఆ విషయం ఆ అమ్మాయికి తెలియదు. ఏదో వెంట పడుతున్నా అనుకుంటోంది. తన గురించి ఆలోచించి ఆలోచించి పిచ్చిపట్టేలా ఉంది. ఎలా ఆ అమ్మాయికి నా ట్రూ లవ్‌ని తెలపాలి. ఒకవేళ చెబుదామని పిలిస్తే పట్టించుకోకుండా వెళ్లిపోతుంది. సలహా ఇవ్వండి!!

- తేజ

నీ మీద నీకు ఉన్న అండర్ స్టాండింగ్ సూపర్!!

'తిడుతున్నారా సార్!'

మెచ్చుకుంటున్నాను.

'ఎందుకో అలా అనిపించడం లేదు!!'

అనిపించాలి.. తనని తాను మన్మథుడు కన్నా తక్కువగా ఎవరూ అంచనా వేసుకోని ఈ రోజుల్లో...

'సార్.. అక్కినేని నాగ్ లా... గా.. నా.. సార్?'

యా!! అద్దం ముందు నిలబడితే మహేష్ బాబు కంటే నథింగ్ లెస్ అనుకునే టైమ్‌లో...

'టైమ్‌లో..'

లుక్స్‌లో..

బుక్స్‌లో.. ఫెయిల్యూర్ క్యాండిడేట్ అని అర్థం చేసుకున్నాడు.

'మరి అమ్మాయి కూడా క్యాండిడేట్స్‌ను సెలెక్ట్ చెయ్యడం కష్టం కదా సార్..?'

లుక్స్ మార్చలేము కాబట్టి, బుక్స్ విషయంలో శ్రద్ధ తీసుకుంటే కుఛ్ భీ హోసక్తా హై!

'అంటే, క్యాండిడేట్ బాగా చదువుకుంటే కుఛ్ కుఛ్ హోసక్తా హై!! అంటారు?'

అందందేముంది.. అరటిపండును తొక్క చూసి డిసైడ్ చెయ్యము.. అలాగే అందం కూడా!!

'ఔట్‌సైడ్ బ్యూటీ లేకున్నా.. ఇన్‌సైడ్ బ్యూటీ ఉంటే... ఓకే అంటారు, వహ్ వా! వహ్ వా!!'

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

5			8		2		4	
		1		3	4	6		
9			5			3		
2		7		9	6		5	
		5				4		
	8		3	7		9		2
		2			9			6
		4	6	2		5		
	3		1		8			4

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

8	2	4	3	1	9	6	7	5
9	3	5	7	8	6	2	1	4
6	7	1	2	5	4	8	9	3
5	8	6	1	9	3	4	2	7
1	4	3	8	7	2	9	5	6
2	9	7	6	4	5	1	3	8
4	5	8	9	3	1	7	6	2
3	1	2	4	6	7	5	8	9
7	6	9	5	2	8	3	4	1





17
'ఇంద్ర' సిన్మా మ్యూజికల్‌గానూ హిట్టే. దీనికి మణిశర్మ స్వరకర్త. కానీ, 'అయ్యయ్యయో అయ్యయ్యయో అయ్యయో.. చలికాలం చంపేస్తుందయ్యో' పాట మాత్రం మరో సంగీత దర్శకుడిది. ఆయనెవరో తెలుసా?
ఎ) ఆర్పీ పట్నాయక్ బి) చక్రి
సి) ఎం.ఎం. కీరవాణి డి) కోటి




14
విజయనిర్మల దర్శకత్వంలో కృష్ణ హీరోగా నటించిన మొదటి సినిమా 'మీనా'. నిర్మాతలకు ఐదు రెట్లు లాభాలు తీసుకొచ్చిన ఈ సినిమా కలెక్షన్స్ ఎంతో తెలుసా? చిన్న హింట్: 'మీనా' బడ్జెట్ 6 లక్షలు!
ఎ) 25 లక్షలు బి) 30 లక్షలు
సి) 36 లక్షలు డి) 40 లక్షలు



ప్రేక్షకులకు సి...
మహేశ్‌...
చూపించ...
సిక్స్...






12
ఓ సినిమాలో చిరంజీవి లేడీ గెటప్ వేసి, హీరోయిన్ సుహాసినితో డ్యాన్స్ చేశారు. లేడీ గెటప్‌లో కనిపించింది కాసేపే అయినా ఆ సినిమా ఏదో చెప్పకోండి?
ఎ) చంటబ్బాయి బి) మంచు పల్లకి
సి) ఇంటిగుట్టు డి) మంచి దొంగ



15
నటి రాధికకు నటి నిరోషా ఏమవుతారు?
ఎ) చెల్లెలు బి) అక్క
సి) వదిన డి) మరదలు

2
'కిక్'... రవితేజతో పాటు ప్రేక్షకులకూ మాంచి కిక్కిచ్చిన సినిమా. అయితే... రవితేజ కంటే ముందు ఈ కథ మరో హీరో దగ్గరకు వెళ్లింది. ఈ కథను మిస్ చేసుకున్న ఆ హీరో ఎవరో చెప్పకోండి!
ఎ) అల్లు అర్జున్ బి) ఎన్టీఆర్
సి) నాని డి) గోపీచంద్





4
దివ్యాంగులు చేసిన ఫైట్ సాయిధరమ్ తేజ్ నటించిన ఓ సినిమా క్లైమాక్స్‌కి స్పెషల్ అట్రాక్షన్‌గా, హైలైట్‌గా నిలిచింది. ఆ సినిమా ఏది?
ఎ) విన్నర్ బి) తిక్క
సి) రేయ్ డి) సుప్రీమ్

16
'దిల్' సినిమాలో నితిన్ వాయిస్ ఆయనది కాదు. నితిన్‌కు ఓ హీరో డబ్బిం... చెప్పారు! ఆయనెవరో చెప్పకోండి!
ఎ) నవదీప్ బి) శివాజీ
సి) సాయికుమార్ డి) మనోజ్ నంద...

20
30 ఏళ్లుగా తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తున్న స్టార్ హీరో చిన్నప్పటి ఫొటో ఇది. ఆయనెవరో చెప్పకోండి!
ఎ) చిరంజీవి బి) బాలకృష్ణ
సి) నాగార్జున డి) వెంకటేశ్





9
'కత్తులతో కాదు కం...
- బాలకృష్ణ ప...
ఈ డైలాగ్ ...
ఎ) సమరసింహారెడ్డి...
సి) సీమ సింహం ...

10
మహాత్మా గాంధీ జీవితకథతో హా... అనే సినిమా రూపొందింది. 55వ ... ఆ సినిమాకు ఎనిమిది అవార్డులొ... అందులో 'గాంధీ'గా నటిం...
ఎ) బెన్ కింగ్‌స్లే బి) రో...
సి) రస్సెల్ క్రూ డి) ...

6
ఈ హీరోయిన్‌కి న్యూస్ పేపర్స్‌లో వచ్చిన ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను కట్ చేసి దాచుకోవడం చాలా ఇష్టమట!
ఎ) అనుష్క బి) సమంత
సి) రాశీఖన్నా డి) లావణ్యా త్రిపాఠి

మీరు 6 సమాధానాల కంటే తక్కు...
10 సమాధానాల వరకూ చెప్పగ...
15 సమాధానాల వరకూ చెప్పగ...
20 సమాధానాలూ చెప్పగలిగితే...

మూడు గంటల్లో డైరెక్షన్ ఛాన్స్



● రవిచంద్రన్, సుమయ

రవిచంద్రన్, సుమయ జంటగా ఆది పినిశెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ శేఖర్ మూవీస్ పతాకంపై ఎస్. చంద్రశేఖర్ ఓ చిత్రం నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్‌లను హైదరాబాద్‌లో విడుదల చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ– ''ఆది పినిశెట్టి చెప్పిన కథ నచ్చడంతో ఆలస్యం చేయకుండా సినిమా చేసేందుకు ఒప్పుకున్నా. ఆ వెంటనే సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాం. మిగతా విషయాలను మా చిత్రం శతదినోత్సవ వేడుకల్లో చెబుతా'' అన్నారు. ''కథ చెప్పిన మూడు గంటల్లోనే చంద్రశేఖర్ గారు నాకు డైరెక్షన్ ఛాన్స్ ఇచ్చారు. తమిళ దర్శకులు బాల అంటే నాకు ఇష్టం. ఆయనలా విభిన్నమైన సినిమాలు చేయాలనుకుంటున్నా. ఈ చిత్రం వైవిధ్యంగా ఉంటుంది. 'బిచ్చగాడు' సినిమా స్థాయిలో మా సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు ఆది పినిశెట్టి. ''నటనకు అవకాశం ఉన్న మంచి పాత్ర చేస్తున్నా'' అని రవిచంద్రన్ చెప్పారు. ''కథ, నా పాత్ర చాలా బాగున్నాయి'' అన్నారు సుమయ.

నాకన్నా ఎక్కువ సుకుమార్‌గారు...

''సుకుమార్‌గారికి 'రంగస్థలం' షూటింగులో మా 'దర్శకుడు' సినిమాను చూపించారు. ఫోన్ చేసి గోదావరి యాసలో 'బానే చేశావ్‌రా, వాయిస్ బాగుంది' అన్నారు. ఐయామ్ హ్యాపీ. టీమంతా సినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నాం'' అన్నారు అశోక్. ఆయన హీరోగా జక్కా హరిప్రసాద్ దర్శకత్వంలో బీఎన్‌సీఎస్పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తిలతో కలసి సుకుమార్ నిర్మించిన 'దర్శకుడు' ఈ నెల 4న విడుదలవుతోంది. ఈ సందర్భంగా అశోక్ చెప్పిన సంగతులు...



● అశోక్

● సుకుమార్‌గారు మా బాబాయే. 'ఆర్య–2' టైమ్‌లో వస్తే ఆయన టీమ్‌లోకి తీసుకోలేదు. '1 నేనొక్కడినే'కి నేను రాసిన స్క్రిప్ట్ వెర్షన్ నచ్చి, అసిస్టెంట్‌గా తీసుకున్నారు. నేను హీరో కావాలనుకోలేదు. హరిప్రసాద్‌గారు, బాబాయ్ స్నేహితులు. సుకుమార్‌గారికి హరిప్రసాద్‌గారు చెప్పిన కథ నచ్చడంతో ఆయన్నే డైరెక్షన్ చేయమన్నారు. ● ఓ రోజు హరిప్రసాద్‌గారు 'ఒరేయ్! నేనూ, సుక్కు ఓ నిర్ణయం తీసుకున్నాం. 'దర్శకుడు'లో నువ్వే హీరో' అన్నారు. నేను హీరో అనగానే, నాకన్నా ఎక్కువ సుకుమార్‌గారు షాకయ్యారట. 'నలుగురిలో నిల... డులే. కొత్తవాళ్లను తీసు... 'అశోక్‌తో నేను చేయిం... నేను మాత్రం ఛాన్స్ వ... స్వార్థంతో ఒప్పేసుకున... ఫ్యాషన్ డిజైనర్‌గా నటి... మధ్య నడిచే ప్రేమకథే... యాటి... టున్నా... కుడు'... మాను... పాటల... గారు... లేయా... చేస్తే ... నేనేదో... కుడికి... సినిమ... పెట్టా... అర్జున్... వల్ల సి... థ్యాంక్... ఆయన... ఇష్టం.

సాక్షి ఫ్యామిలీ
సినిమా
వైఎస్ఆర్ జిల్లా
మంగళవారం 1-8-2017

కూతుళ్లకు తండ్రెప్పుడూ హీరోనే

ఫొటో చూస్తే అల్లు అర్జున్ ఫాదర్‌హుడ్‌ని బాగా ఎంజాయ్ చేస్తున్నట్లు అనిపిస్తోంది కదూ. ముద్దుల కూతురు అర్హాని గాల్లోకి ఎగరేసి, ముచ్చటపడిపోతున్నారు బన్నీ. చిన్నారి అర్హా చిరునవ్వులు చిందిస్తూ కనువిందు చేసిన వేళ కెమెరా క్లిక్‌మంది. స్టిల్ అదిరింది.


• అల్లు అర్జున్, అర్హా

"కూతుళ్లకు ఫస్ట్ లవ్ ఎవరంటే అది డాడీయే. అలాగే వాళ్లకు డాడీ ఎప్పుడూ హీరోనే" అంటూ ఫొటో కింద తండ్రీ కూతుళ్ల అనుబంధం గురించి పేర్కొన్నారు బన్నీ. సింప్లీ సూపర్బ్ కదూ.

ఈజీగా.. కూల్‌గా...


• మహేశ్‌బాబు

'సినిమాలో ఈ సీన్ ఎంతసేపు ఉంటుందన్నది కాదన్నయ్యా... ప్రేక్షకులకు థ్రిల్ ఇస్తుందా? లేదా?' అన్నదే ఇంపార్టెంట్ అన్నట్టు మహేశ్‌బాబు 'స్పైడర్' షూటింగ్ చేశారట. ఫర్ ఎగ్జాంపుల్... ఇందులో మహేశ్, విలన్‌గా చేస్తున్న తమిళ హీరో భరత్ మధ్య ఓ స్టంట్ సీక్వెన్స్‌ను వియత్నాంలో తీశారు. ఈ ఒక్క స్టంట్‌ను పది హేను రోజులు చిత్రీకరించారు. అదీ దన్నింగ్‌లో ఉన్న రోలర్ కోస్టర్ మీద! రోలర్ కోస్టర్‌పై రైడింగే కష్టమంటే ఫైటింగ్ ఇంకెలా ఉంటుందో ఊహించుకోండి... చాలా కష్టం కదా! అయినా, మహేశ్ చాలా ఈజీగా, కూల్‌గా కంప్లీట్ చేశారని చిత్రబృందం పేర్కొంది. పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఈ స్టంట్ క్లైమాక్స్‌లో వస్తుందట. ఇటువంటి సీన్స్‌తో ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసేలా యాక్షన్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ 'స్పైడర్'ను తీర్చిదిద్దారట. 'ఠాగూర్' మధు సమర్పణలో ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో చివరి పాటను నేటి నుంచి యూరప్‌లో చిత్రీకరించనున్నారు. మరోపక్క ప్రచార కార్యక్రమాలను మహేశ్ ముమ్మరం చేశారు. సినిమాలో ఒక్కో పాటను విడుదల చేయదలచినట్లు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా రేపు 'బూమ్ బూమ్' పాటను విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు హ్యారీస్ జయరాజ్ స్వరకర్త.

బోయపాటికి అణువణువూ సినిమాయే - వీవీ వినాయక్


• శరత్‌కుమార్, మిర్యాల రవీందర్‌రెడ్డి, వీవీ వినాయక్, బోయపాటి శ్రీను, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్, దేవిశ్రీ ప్రసాద్, జగపతిబాబు

"ట్రైలర్ అదిరింది. 'భద్రతత' ఇంటర్వెల్ బ్లాక్ చూసినట్టుంది. సాయి ఫైట్స్, డ్యాన్సులు బాగా చేస్తాడని తెలుసు. ఈ ట్రైలర్‌లో 'నువ్వు ఏదిస్తే వీణ్ణి చంపేస్తా' అనే డైలాగ్ బాగా చెప్పాడు" అన్నారు దర్శకుడు వీవీ వినాయక్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ (సాయి), రకుల్ జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన సినిమా 'జయ జానకి నాయక'. దేవిశ్రీ ప్రసాద్ సంగీతమందించిన ఈ సినిమా పాటల్ని వీవీ వినాయక్ విడుదల చేశారు. చిత్రనిర్మాత కుమార్తె ద్వారక, దర్శకుడు కుమారుడు హర్షిత్‌లు ట్రైలర్‌ను విడుదల చేశారు. వినాయక్ మాట్లాడుతూ– "రవీందర్‌రెడ్డి స్టైల్ బిజినెస్ చేస్తాడు గానీ... మనిషి గోల్డ్. బోయపాటికి అణువణువూ సినిమాయే. అదంతా ట్రైలర్‌లో కనిపించింది. 'అల్లుడు శీను' ట్రైలర్ చూసి సాయితో సినిమా చేస్తానని ముందు కొచ్చారు. ఇందులో ఏడు పాటలుంటే ఏడూ బాగున్నాయి" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ– "నా తండ్రిని, తల్లిని, అన్నను ఎలా ప్రేమించానో... అమ్మాయిని అలానే ప్రేమించా' అనే క్యారెక్టర్ హీరోది. మన సమాజానికి ఏది అవసరమో, ఆడవారికి ఎవరి నుంచి ఇబ్బంది ఉందో... దాన్ని పర్‌ఫెక్ట్‌గా కాయిన్ చేస్తూ, ఇలాంటి కుర్రాడు సమాజానికి కావాలని చూసినోళ్లు అనుకోవాలని తీశా. సాయి అద్భుతంగా చేశాడు. దేవిశ్రీ సూపర్ సాంగ్స్ ఇచ్చాడు" అన్నారు. సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ– "నాకు సొంత అన్నయ్య ఉంటే అది బోయపాటిగారే. నా రెండో సినిమా అంతగా ఆడకున్నా నాకు మద్దతిచ్చారు. ఆయన తలచుకుంటే పెద్ద స్టార్స్‌తో తీయగలరు. కానీ, నన్ను నమ్మి నాతో సినిమా చేసి సపోర్ట్ చేసినందుకు థ్యాంక్స్. నా కారులో, జిమ్‌లో దేవిశ్రీ పాటలే వినిపిస్తాయి. మాకు వండర్‌ఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. నా డ్రీమ్‌ను ఆయన డ్రీమ్‌లా తీసుకుని ఫుల్‌ఫిల్ చేసిన మా నాన్నకు థ్యాంక్స్" అన్నారు. "బోయపాటిగారు యాక్షన్, ఎమోషన్స్ ఈక్వల్‌గా చూపిస్తారు. ఈ సిన్మాలో ఆయన మార్క్ యాక్షన్, ఎమోషన్ తగ్గకుండా గొప్ప ప్రేమకథను చూపించారు. కథ నుంచి పాటలు, చిత్రీకరించిన సన్నివేశాల నుంచి నేపథ్య సంగీతం వచ్చాయి. నాకు మంచి పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చే ఛాన్సిచ్చారు" అన్నారు దేవిశ్రీ ప్రసాద్. "తెలుగులో స్టార్స్‌ని ఎంత గౌరవిస్తారో... టెక్నీషియన్స్‌ని అంతే గౌరవిస్తారు. ఆ నమ్మకంతోనే ఓ స్టార్‌తో సినిమా ఎలా తీస్తామో... సాయి హీరోగా బోయపాటిగారి దర్శకత్వంలో ఈ సినిమాను అంతకు మించి తీశాం. సాయి భవిష్యత్తులోనూ ఇలానే కష్టపడుతూ పెద్ద స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా" అన్నారు మిర్యాల రవీందర్‌రెడ్డి. "బోయపాటి మా హెడ్‌మాస్టర్. ప్రతిరోజూ ఓ అసైన్‌మెంట్‌లాగా, ఆర్టిస్టులను లైనులో నిలబెట్టి, ఆయన సీన్‌ను వివరించే తీరు ముచ్చటగా ఉండేది. ఆయనెవ్వరో అంటారని నిలబడలేదు. ఇవాళ ఏం ఛాలెంజ్ ఇవ్వబోతున్నాడనే ఎగ్జయిట్‌మెంట్‌తో పని చేశాం. ఈ సినిమా మరో 'లెజెండ్' అన్నారు జగపతిబాబు. ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొన్నారు.



...షాకయ్యారు!

...బడడానికి సిగ్గుపడతాడు. వాడేం చేస్తా...కుందాం' అన్నారట. హరిప్రసాద్‌గారు ...చుకుంటా' అనడంతో హీరోనయ్యా. ...చ్చినప్పుడు వదులుకోవడం ఎందుకనే ...న్నా. ● ఇందులో నేను దర్శకుడిగా, ఈషా ...ంచాం. సినిమా నేపథ్యంలో మా ఇద్దరి ... మా 'దర్శకుడు'. నా బాడీ లాంగ్వేజ్, ...టిట్యూడ్ సుకుమార్‌గారిలా ఉన్నాయం...న్నారు కొందరు. ● సాయికార్తీక్‌గారు 'దర్శ... థీమ్ సాంగును ముందే చేశారు. సిని...గా, హీరో క్యారెక్టర్‌నూ డిఫైన్ చేసే...ది. షూటింగుకు ముందు సుకుమార్ ...'నటనలోకి దిగుతున్నావ్! బిడియం వది...లి. ఎక్కువ నటించొద్దు. నీలా బిహేవ్ ...వాలు' అన్నారు. నేనది ఫాలో అయ్యా. ...బాగా నటించానని చెప్పను. మా దర్శ... కావల్సింది ఇచ్చాను. మా నిర్మాతలు ...గా క్వాలిటీగా ఉండాలని బాగా ఖర్చు...రు. ● ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు ...మా సినిమా ఫంక్షన్స్‌కు రావడం ...సినిమా జనాల్లోకి వెళ్లింది. వాళ్లకు ...క్స్. సుకుమార్‌గారు పర్సనల్ కాబట్టి... ...న కాకుండా దర్శకుల్లో రాజమౌళిగారంటే ... ఇష్టమైన హీరో చిరంజీవిగారు.


...ఒక్కటే జిందగీలో లావణ్య!


• లావణ్యా త్రిపాఠి

ఎవరిది ఒక్కటే జిందగీ? అంటే... హీరో రామ్‌ది. రామ్ హీరోగా 'నేను శైలజ' ఫేమ్ కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది కదా. అందులో రామ్ జిందగీలోకి లావణ్యా త్రిపాఠి వస్తున్నారట! అదేదో అనుపమా పరమేశ్వరన్, మేఘా ఆకాశ్‌లు రామ్ లైఫ్‌లో ఉన్నట్టు చిత్రబృందమే ప్రకటించింది. అయితే... ఇప్పుడు మేఘా ఆకాశ్ ఈ జిందగీ నుంచి తప్పుకున్నారట. ఆమె స్థానంలోకి లావణ్యను తీసుకున్నారని సమాచారం. సో... రామ్‌కు జోడీగా కిశోర్ తిరుమల సినిమాలో అనుపమ, లావణ్య నటిస్తున్నారన్న మాట. అన్నట్టు... ఈ సినిమాకు 'ఉన్నది ఒక్కటే జిందగీ' టైటిల్ పరిశీలనలో ఉందట. కృష్ణచైతన్య సమర్పణలో స్రవంతి మూవీస్, పీఆర్ సినిమాస్ పతాకాలపై 'స్రవంతి' రవికిశోర్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ కొంతవరకు పూర్తయింది. ఈ నెల 6న ఊటీలో కొత్త షెడ్యూల్ మొదలు కానుంది. అక్కడ జరిగే భారీ షెడ్యూలుతో చిత్రీకరణ మొత్తం పూర్తవుతుంది. ఆ షెడ్యూల్‌లోనే లావణ్య ఎంటర్ అవుతారట. దసరాకి ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు.














1
...క్స్‌ప్యాక్ చూపించాలని కొన్నాళ్లు ...బాబు జిమ్‌లో కష్టపడ్డారు. కానీ, ...వలేదు. ఏ సినిమా కోసం మహేశ్ ...ప్యాక్ చేయాలనుకున్నారు?
ఎ) 1 నేనొక్కడినే బి) ఆగడు
సి) దూకుడు డి) అతిథి

3
'ప్రభాస్‌తో సినిమా షూటింగులో ఓ చిన్న విషయమై గొడవపడ్డా. అప్పట్నుంచి అతనితో మాట్లాడడం మానేశా' అని పబ్లిగ్గా స్టేట్‌మెంట్ ఇచ్చిన హీరోయిన్ ఎవరు?
ఎ) నయనతార బి) రిచా గంగోపాధ్యాయ
సి) శ్రియ డి) కంగనా రనౌత్

5
'సిరిమల్లె పువ్వా... సిరిమల్లె పువ్వా' ఈ పాట ఎక్కడ విన్నా 'పదహారేళ్ళ వయసు'లో శ్రీదేవి నవ్వే గుర్తొస్తుంటుంది. మరి, ఈ పాటలోని తొలి చరణం ఏ వాక్యంతో మొదలవుతుంది?
ఎ) నా వాడు ఎవడే నా తోడు ఎవడే... ఎన్నాళ్లకొస్తాడే
బి) తెల్లారబోతుంటే నా కల్లోకి వస్తాడే
సి) సిరిమల్లె పువ్వా సిరిమల్లె పువ్వా చిన్నారి చిలకమ్మా
డి) కొండల్లో కొనల్లో కోయన్న ఓ కోయిల

7
'ఖైదీ నంబర్ 150' కోసం చిరంజీవి ఎన్ని కిలోలు బరువు తగ్గారు?
ఎ) 10 బి) 20
సి) 25 డి) 30

8
'100% లవ్'తో హిట్ అందుకున్న నాగచైతన్య, తమన్నా... తర్వాత 'తడఖా'లోనూ జోడీగా నటించారు. కానీ, 'తడాఖా'కి ఫస్ట్ ఛాయిస్ తమన్నా కాదు. ఆమె ప్లేస్‌లో ముందు అనుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా?
ఎ) హన్సిక బి) కేథరిన్
సి) తాప్సీ డి) కాజల్ అగర్వాల్

9
...టిచూపుతో చంపేస్తా' ...వర్‌ఫుల్‌గా చెప్పిన ...ఈ సిన్మాలోనిది?
... బి) నరసింహ నాయుడు
...డి) పల్నాటి బ్రహ్మనాయుడు

...వుడ్‌లో 'గాంధీ' ...ఆస్కార్ అవార్డుల్లో ...చ్చాయి. అయితే... ...చిందెవరు?
...రోషన్ సేత్
...మిల్ స్మిత్

11
'లేడీస్ టైలర్' సినిమా మాటల రచయిత మంచి హాస్య నటుడు కూడా! ఆయనెవరో తెలుసా?
ఎ) బ్రహ్మానందం
బి) కృష్ణ భగవాన్
సి) తనికెళ్ల భరణి
డి) ఎల్బీ శ్రీరామ్

13
కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, ఏయన్నార్ హీరోలుగా నటించిన సినిమా ఏది? చిన్న హింట్: అందులో ఎన్టీఆర్ క్రిమినల్, ఏయన్నార్ పోలీస్!
ఎ) పరివర్తన బి) సంసారం
సి) రామకృష్ణులు డి) సత్యం శివం

18
30 ఏళ్ల సినిమా కెరీర్‌లో వెంకటేశ్ ఫస్ట్ టైమ్ 'గురు'లో ఓ పాట పాడారు. వెంకీ పాడిన పాట ఏది?
ఎ) నే జరా మొరటోణ్ణి రా...
బి) ఏయ్ పటాకే.. పటాకే...
సి) జింగిడి... జింగిడి...
డి) నీకేమి తక్కువ... నిన్నే నువ్ గుర్తించవా?

19
19) బాలకృష్ణ స్టెప్పులేస్తున్న ఈ స్టిల్ ఏ సిన్మాలోనిది?
ఎ) మంగమ్మగారి మనవడు
బి) ముద్దుల కృష్ణయ్య
సి) భానుమతిగారి మొగుడు
డి) సీతారామకల్యాణం

...క్కువ చెబితే... మీకు సినిమా అంటే ఇష్టం
...లిగితే... మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్
...లిగితే... మీకు సినిమా అంటే పిచ్చి
...... ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

సమాధానాలు
1) ఎ 2) బి 3) డి 4) డి
5) బి 6) ఎ 7) బి 8) బి 9) ఎ
10) ఎ 11) సి 12) ఎ 13) డి
14) బి 15) ఎ 16) బి
17) ఎ 18) సి 19) డి
20) సి

మనుషులకు మాదిరిగానే పంటలకు కూడా వయసుకు తగిన పౌష్టికాహారాన్ని తగిన మోతాదులో అందించాలి!
- డా. చో హన్ క్యు(దక్షిణ కొరియా), ప్రపంచ ప్రకృతి సేద్య ఉద్యమకారుడు

సాగుబడి

'సాక్షి' అందిస్తున్న 'సాగుబడి' కథనాలపై స్పందించదలచారా? అయితే, ఫేస్‌బుక్‌లో sakshi saagubadi గ్రూప్‌ను చూడండి.

ఆశ్లేష కార్తె : ఆగస్టు 3 నుంచి

విత్తన బంతుల తయారీకో పరికరం!



సేంద్రియసేద్యంలో విత్తన బంతుల తయారీ వినియోగం ఇటీవల కాలంలో పెరిగింది. అయితే చేతులతో విత్తన బంతులను తయారు చేయటం కొంచెం శ్రమతో కూడుకున్న పని... సమయం వృథా అవటం వంటి సమస్యలున్నాయి. అధిక సంఖ్యలో వీటిని తయారు చేయాలంటే కూలీల ఖర్చు పెరుగుతుంది. సీజన్‌లో కూలీలకొరత కూడా ఎక్కువే. ఈ ఇబ్బందులను అధిగమించి తక్కువ సమయంలో తక్కువ శ్రమతో నాణ్యమైన విత్తన బంతులను తయారు చేసుకునే పరికరం రైతులకు అందుబాటులోకి వచ్చింది. ఈ పరికరాన్ని గిరిజనులతో కలసి అడవుల పరిరక్షణకు కృషి చేస్తున్న సందీప్ హజారే అనే మధ్యప్రదేశ్‌కు చెందిన సామాజిక కార్యకర్త రూపొందించారు. ఈయన నరికివేతకు గురయిన అడవి భూముల్లో తిరిగి పచ్చదనం పెంచేందుకు విత్తన బంతుల తయారీని చేపట్టారు. వేలాది ఎకరాల్లో మొక్కలు పెంచాలంటే అధిక సంఖ్యలో విత్తన బంతుల అవసరం ఉండటంతో ఆయన ఈ పరికరాన్ని రూపొందించారు. ఈ పరికరాన్ని ఎవరైనా సులభంగా తయారు చేసుకోవచ్చు.

విత్తన బంతులు చేసేదిలా..

20 లీటర్ల మినరల్ వాటర్ బాటిల్‌ను తీసుకోవాలి. దానికి మధ్యలో సైకిల్ పళ్ల చక్రాన్ని అమర్చాలి. నేలపైన రెండు చిల్లకొయ్యలు పాతి ఇరుసు చిల్లలో వచ్చేలా అమర్చాలి. బాటిల్‌లో తొలుత విత్తనాలు వేసి వాటిపై నీటిని చిలకరించాలి. తరువాత పొడిమట్టిని వేసి నీళ్ల పిచికారీ చేసి పరికరాన్ని గుండ్రంగా తిప్పాలి. దీంతో క్యాన్ లోనే చిన్న చిన్న విత్తన బంతులు తయారవుతాయి. వీటిని నేరుగా పొలంలో చల్లుకోవచ్చు. లేదా ఎండబెట్టి నిల్వ చేసుకొని అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. రైతులకు ఖర్చును తగ్గించి సమయాన్ని ఆదా చేసే విత్తన బంతుల పరికరాన్ని రూపొందించిన సందీప్ హజారేను గత 30 ఏళ్లుగా దుక్కి దున్నకుండా ప్రకృతి సేద్యం చేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన అభ్యుదయ రైతు రాజు టైటస్ అభినందించారు. తాను కూడా ఈ పరికరాన్ని ఉపయోగించి విత్తన బంతులను తయారు చేస్తానని తెలిపారు.

పశువులు.. పిల్లల ఆరోగ్య నేస్తాలు!



పశువులకు దగ్గరగా మెలిగే పిల్లలకు ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలున్నాయని తాజా పరిశోధనల్లో తేలింది. పిల్లలకు అలర్జీ వ్యాధులు సోకకుండా పశువులతో సహవాసం చేసే సూక్ష్మజీవులు కాపాడతాయని యూనివర్శిటీ ఆఫ్ జ్యూరిచ్ పరిశోధనలో వెల్లడైంది. ఉబ్బసం, అలర్జీ సమస్యలతో బాధపడుతున్న వెయ్యి మంది పిల్లల నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షించారు. పశువులకు, పొలం పనులకు దూరంగా ఉండే వారితో పోల్చితే.. పశువులకు దగ్గరగా మెలిగే చిన్నారుల్లో ఉబ్బసం, అలర్జీల తీవ్రత చాలా తక్కువగా ఉన్నాయని, పశువులతోపాటు ఉండే సూక్ష్మజీవులే ఇందుకు కారణమని గుర్తించారు. దీంతోపాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడం ద్వారా అలర్జీలు రాకుండా అరికట్టే గ్లైకోలిన్ న్యూరామినిక్ ఆసిడ్ (ఎన్ఈయూ5 జీసీ) కూడా పశువులతో దగ్గరగా మెలిగే బాలల్లో అధిక మోతాదులో ఉన్నట్టు కనుగొన్నారు. ఎన్ఈయూ5 జీసీ పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి, అలర్జీ వ్యాధుల ముప్పును తప్పిస్తుంది. దీన్ని ఎలుకల మీద ప్రయోగించినప్పుడు వాటి ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడి, ఆస్మా లక్షణాలు తగ్గాయి. ఎన్ఈయూ5 జీసీ శ్వాసకోశ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే, ఇది కేవలం పాడి పశువుల్లోనే ఉత్పత్తవుతుంది. ఆహారంగా తీసుకున్న పాడి ఉత్పత్తుల్లోని గ్లైకోప్రొటీన్స్ ద్వారా మానవ శరీరం వీటిని గ్రహిస్తుంది.

6న కొర్నెపాడులో మిరప, పత్తి సాగుపై శిక్షణ

రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6(ఆదివారం)న గుంటూరు జిల్లా కొర్నెపాడులో పత్తి, మిరప ప్రకృతి సేద్యంపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నది. సీనియర్ రైతులు లావణ్య, ధర్మారం బాజి రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతోపాటు కషాయాలు, ద్రావణాల తయారీపై కూడా శిక్షణ ఇస్తారు. వివరాలకు 0863 – 2286255, 97053 83666, 96767 97777 నంబర్లలో సంప్రదించవచ్చు.

వారెవా.. పులిసిన పెరుగు ద్రావణం!

పంటతోపాటు పాడి కూడా ఉన్న రైతు ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడగలుగుతాడన్న విషయం అనాదిగా మనకు తెలిసిన విషయమే. అయితే, 10-15 రోజులు పులియబెట్టిన పెరుగును చిలికి నీటిని కలిపి తయారు చేసిన పుల్ల మజ్జిగతో చక్కని ప్రకృతి వ్యవసాయోత్పత్తులు పండించవచ్చని బిహార్ రైతులు చెబుతున్నారు. యూరియా, డీఏపీ, ఫాస్ఫేట్ వంటి ఎటువంటి రసాయనిక ఎరువులు, రసాయనిక పురుగుల మందులు కూడా చల్లకుండా.. జీవామృతం కూడా వాడకుండా.. కేవలం 'పెరుగు ఎరువు'తోనే నిశ్చింతగా అనేక ఏళ్లుగా పంటలు పండిస్తుండడం విశేషం... పంటలకు, భూమికి సకల పోషకాలను అందించడంతో పాటు పురుగుమందుగా కూడా 'పెరుగు ఎరువు' ఉపయోగపడుతున్నదని ఒకరిద్దరు కాదు బిహార్‌లోని అనేక జిల్లాల్లో వేలాది మంది రైతులు తమ అనుభవంగా చెబుతున్నారు.. ఈ 'పెరుగు ఎరువు' ఆవిష్కరణతో తమ పంటలు బాగా పండుతున్నాయని, తమ కడుపులో చల్ల కదలకుండా ఉందని వారంటున్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తలు సైతం పెరుగు ఎరువు ప్రభావశీలతను గుర్తించి, పరిశోధనలకు సిద్ధమవుతున్నారు.



10-15 రోజులు నిల్వ చేసిన పెరుగు ద్రావణంతో పంటలకు సకల పోషకాలు.. చీడపీడలకూ చెక్!

రసాయన ఎరువులు, కీటకనాశనులకు బదులుగా వాడుతున్న వేలాది మంది బీహార్ రైతులు


కూరగాయ పంటలు, పండ్ల తోటల సాగుతో అధికాదాయం

బిహార్ రైతు శాస్త్రవేత్త దినేష్ కుమార్ ఆవిష్కరణ

పరిశోధనలకు ఉపక్రమిస్తున్న శాస్త్రవేత్తలు

పంటల పెరుగుదలకు, చీడపీడల సమర్థ నియంత్రణకు 'పులిసిన పెరుగు ద్రావణం' మంచి ఎరువని బిహార్ రైతులు భావించటంతో పెరుగు ద్రావణాన్ని ఉపయోగించే రైతుల సంఖ్య అక్కడ తామర తంపరగా పెరుగుతోంది. ఉత్తర బిహార్ ప్రాంతంలోని ముజఫ్ఫర్‌పూర్, వైశాలి, సమస్తిపూర్, బేగుసరాయ్, దర్భంగా వంటి జిల్లాల్లోని సుమారు 90 వేల మంది రైతులు తమ పంటల సాగులో పెరుగు ద్రావణాన్ని వాడుతున్నారు. 60 వేల మంది రైతులు ఖరీఫ్, రబీ రెండు పంటల్లోనూ పెరుగు ద్రావణాన్ని వాడుతున్నారు. రైతుల అనుభవంలో మంచి ఫలితాలు రావటంతో దీన్ని వాడే రైతుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ముజఫ్ఫూర్ జిల్లాలోని మచ్చాయ్ అనే గ్రామానికి చెందిన దినేశ్ అనే రైతు శాస్త్రవేత్త ఈ పెరుగు ద్రావణాన్ని ఆవిష్కరించారు. ఆయన ఆ ప్రాంతంలోని రైతు సమాఖ్యల సంఘానికి అధ్యక్షుడు. 2011లో ఆయన పెరుగు ద్రావణాన్ని తయారు చేశారు. యూరియా, డీఏపీ, భాస్వరం ఎరువులకు బదులుగా పెరుగు ద్రావణాన్ని వాడుతున్నారు. ముఖ్యంగా యూరియాకు బదులు పెరుగు ద్రావణాన్ని విస్తృతంగా వాడుతున్నారు. ఈ పెరుగు ద్రావణాన్ని దినేశ్ తొలుత తన గ్రామానికి చెందిన ఐదారుగురు రైతులతో కలసి వాడారు. ఫలితాలు బాగుండడంతో ఇతరులకు నేర్పిస్తున్నారు.

పెరుగు ద్రావణాన్ని నీటిలో కలిపి 40 రోజుల వయసు నుంచి పైరుపై పిచికారీ చేస్తారు. వానపాముల ఎరువుతో కలిపి మొక్కల వేర్ల వద్ద, పాదుల్లోనూ వేస్తారు. ఫలితాలు బావుండటంతో పెరుగు ద్రావణం గురించి రైతు సంఘాల ద్వారా ఆ ప్రాంతమంతటా ప్రచారం కల్పిస్తున్నారు. రైతులకు పెరుగు ద్రావణం తయారీపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో పెరుగు ద్రావణం వాడే రైతుల సంఖ్య లక్షకు చేరువలో ఉంది.



ఢిల్లీకి చెందిన పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు వారి కుటుంబాలకు సేంద్రియ పంట ఉత్పత్తుల కోసం వారి పొలాల్లో పెరుగు ద్రావణాన్ని వాడి పంటలను సాగు చేస్తున్నారని దినేశ్ చెప్పారు. అయితే ఇప్పటి వరకు పెరుగు ద్రావణంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎలాంటి పరిశోధనలు చేయకపోవటం వల్ల దీనికి ఇంకా శాస్త్రవేత్తల ఆమోదం లభించలేదు. భారత వ్యవసాయ పరిశోధన మండలి, రాజేంద్రప్రసాద్ కేంద్రియ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పెరుగు ద్రావణం పనితీరుపై పరిశోధన జరిపేందుకు ఆసక్తి చూపుతున్నారని దినేశ్ అంటున్నారు.

శాస్త్రవేత్తల ఆమోదముద్ర పడితే రైతులు పెరుగు ద్రావణం వాడకం గణనీయంగా పెరుగుతుందని దాంతో ఆ మేరకు రసాయనిక ఎరువుల వాడకం బాగా తగ్గుతుందని భావిస్తున్నారు. పెరుగు ద్రావణాన్ని మరింత వ్యాప్తిలోకి తెచ్చేందుకు దినేశ్ విశేష కృషి చేస్తున్నారు.

రెండు కిలోల పెరుగు ద్రావణం 25 కిలోల యూరియాకు సమానం

పెరుగు ద్రావణం వల్ల నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ప్రధాన పోషకాలు పైరుకు అందుతాయని దాని రూపకర్త చెపుతున్నారు. 2 కిలోల పెరుగు ద్రావణంతో 25 కిలోల యూరియాకు సమానమైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఎకరాకు అవసరమైన ద్రవ రూప రసాయన ఎరువుల కోసం రూ. 1,100 వరకు ఖర్చు చేస్తున్నారు. అయితే, వీటికి బదులు రెండు లీటర్ల పాలతో పెరుగు ద్రావణం తయారు చేసుకోవచ్చు.

పెరుగుతున్న దిగుబడులు..

దీని వాడకం వల్ల పంటలకు ఎలాంటి హాని ఉండదని దినేశ్ తెలిపారు. మొక్కలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆయన చెబుతున్నారు. 'పెరుగు ద్రావణం' వాడకం వల్ల రసాయన ఎరువులకు, క్రిమిసంహారకాలకు పెట్టే ఖర్చు రైతుకు ఆదా అవుతోంది, యూరియా వంటి రసాయన ఎరువులతోపోల్చితే ఇది చాలా చౌకగా లభిస్తోంది.. మంచి ఫలితాలు రావటం.. ఏటా రెండు పంటలను సాగు చేసే భూముల్లోనూ పంట దిగుబడులు పెరుగుతుండటం వంటి కారణాల వల్ల ఎక్కువ మంది రైతులు పెరుగు ద్రావణం వాడేందుకు మొగ్గు చూపుతున్నారు' అన్నారాయన. కూరగాయలు, మామిడి పంటల్లో పెరుగు ద్రావణం వాడకం వల్ల సాగు ఖర్చు తగ్గి దిగుబడులు పెరిగాయని మచ్చాయ్‌కు చెందిన జగర్‌నాత్ ప్రసాద్, అజిత్ కుమార్, కిరణ్మయి అనే రైతులు తెలిపారు.

బిహార్ రైతు లోకంలో అమితాసక్తిని రేకెత్తిస్తున్న ఈ ఆవిష్కరణ.. విస్తారంగా పొలాల్లో పంటలు సాగు చేసే రైతులతోపాటు.. నగరాలు, పట్టణాల్లో మేడలపైన సేంద్రియ ఇంటిపంటలు సాగు చేసుకునే అర్బన్ ఫార్మర్స్‌కు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

- సాగుబడి డెస్క్ ('విలేజ్ స్క్వేర్' సౌజన్యంతో..)

పులిసిన పెరుగు ద్రావణం ఇలా..



పులిసిన పెరుగు ద్రావణాన్ని తయారు చేసుకోవటం సులభం. తొలుత రెండు లీటర్ల పాలను తోడు పెట్టుకోవాలి. తయారైన పెరుగును మట్టి కుండలో వేయాలి. అందులో రాగి లేదా కంచు లోహంతో తయారు చేసిన అట్లకాడ లేదా గంటె లేదా చెంచాను వేసి 10–15 రోజుల పాటు నిల్వ ఉంచాలి. పెరుగు రంగు తెలుపు నుంచి ఆకుపచ్చగా మారిన తర్వాత తగినంత నీటిని కలిపితే.. పులిసిన పెరుగు ద్రావణం తయారైనట్టే. దీన్ని బిహారీ రైతులు 'తుటియా' అని పిలుస్తున్నారు.

చెట్లపైకి ఎగబాకే పిచికారీ యంత్రం!

- **రిమోట్‌తో 200 మీటర్ల దూరం నుంచి దీన్ని నడపొచ్చు..**
- **70 అడుగుల ఎత్తయిన కొబ్బరి, పామాయిల్, వక్క చెట్లపై మందు ద్రావణం పిచికారీకి అనుకూలం**
- **ఆవిష్కరించిన గ్రామీణ శాస్త్రవేత్త గణేశ్ శెట్టికి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అవార్డు**





వక్కను తిన్నవారికి దాని ఘాటుకు కొంచెం కళ్లు తిఱగటం సహజం. దాన్ని తిన్నవారికి మాత్రమే కాదు 20 అడుగుల పైగా ఎత్తు పెరిగిన వక్కచెట్లపై మందు ద్రావణం పిచికారీ చేసేసరికి గతంలో రైతులకు అలాంటి అనుభూతే కలిగేది. వక్కతోటల్లో మందు ద్రావణం పిచికారీని సులభం చేసేందుకు గణేష్‌శెట్టి అనే గ్రామీణ శాస్త్రవేత్త రిమోట్‌తో పనిచేసే యంత్రాన్ని తయారుచేసి రైతులకు శ్రమను తగ్గించాడు. కర్ణాటకలో వక్క తోటలకు ప్రసిద్ధి చెందిన చిక్‌మగ్‌లూరు ఆయన స్వగ్రామం. అక్కడి రైతులు ఈ యంత్రం సహాయంతో వక్క, కొబ్బరి, పామాయిల్ చెట్లపై ఎలాంటి శ్రమలేకుండా సులభంగా ద్రావణాలను పిచికారీ చేస్తున్నారు.

స్నేహం కోసం..

గణేష్ ఎలక్ట్రీషియన్‌గా పని చేసేవాడు. ఖాళీ సమయాల్లో సైన్స్ ప్రాజెక్టులు చేయటంలో విద్యార్థులకు సహాయపడేవాడు. వారికోసం పలు యంత్రపరికరాలు అలవోకగా తయారు చేసిచ్చేవాడు. దీన్ని గమనించిన కొందరు స్నేహితులు వక్క తోటల్లో మందుల పిచికారీ విషయంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చెప్పి వాపోయారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు యంత్రాన్ని రూపొందించాలని స్నేహితుడిని కోరారు. గణేష్ తొలుత వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించేలా విద్యుచ్ఛక్తితో పనిచేసే యంత్ర పరికరాన్ని తయారు చేశాడు. తరువాత పెట్రోల్‌తో నడిచే యంత్రం తయారుచేశారు.

7 నిమిషాల్లో 60 అడుగులు ఎగబాకుతుంది!

ఇది రిమోట్‌తో పనిచేస్తుంది. 200 మీటర్ల పరిధిలో ఎక్కడనుంచయినా యంత్రాన్ని రిమోట్‌తో పనిచేయించవచ్చు. దీని తయారీలో 54 సీసీ పెట్రోల్ ఇంజిన్‌ను వాడారు. రబ్బరుతో చేసిన కాళ్లు, ఇనుప గొలుసును దీనికి అమర్చారు. ఇవి గొంగళిపురుగు కాళ్లలా చెట్టును పట్టుకుంటాయి. వీటి సహాయంతో యంత్రం చెట్లపైకి ఎగబాకుతుంది. ద్రావణాల పిచికారీ చేసేందుకు యంత్రంపై భాగంలో నాజిల్‌ను అమర్చారు. ద్రావణాన్ని సరఫరా చేసే పైపును ఈ నాజిల్‌కు అనుసంధానించారు. 50–70 అడుగుల ఎత్తు గల చెట్ల పైకి ఎగబాకి అక్కడ నుంచే కీటకనాశనులను, ద్రావణాలను చెట్లపై పిచికారీ చేస్తుంది. 7 నిమిషాల్లో 60 అడుగుల ఎత్తు గల చెట్లపైకి ఎగబాకుతుంది.

తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ!

ఈ యంత్రాన్ని చిక్‌మగ్‌ళూరు ప్రాంతంలోని రైతులు వక్క, కొబ్బరి, పామాయిల్ తోటల్లో కీటకనాశనులు, ద్రవ రూప ఎరువుల పిచికారీలో ఉపయోగిస్తున్నారు. వక్క తోటల్లో పిచికారీకి.. విడతకు సుమారు రూ. 1,200 వరకు ఖర్చవుతోంది. ఈ యంత్రం వల్ల కూలీల మీద ఆధారపడటం తగ్గి రైతుకు ఖర్చు తగ్గుతోంది. ముఖ్యంగా చెట్లపైకి ఎగబాకేటప్పుడు రైతులకు గాయాలవటం, పై నుంచి కిందపడటం వంటి ప్రమాదాలు తప్పాయి. వక్క, కొబ్బరి తోటల్లో చెట్లకు తాత్కాలిక ఉపశమనం కోసం నీటిని పిచికారీ చేసేందుకు కూడా ఈ యంత్రపరికరాన్ని వాడుతున్నారు. వక్క తోటల్లో రైతుల శ్రమను తగ్గించే సృజనాత్మక యంత్రాన్ని ఆవిష్కరించినందుకు ఈ ఏడాది మార్చిలో జరిగిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అవార్డుల ప్రదానోత్సవంలో గణేష్ శెట్టి అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ యంత్రం ధర రూ. 60 వేలు. రవాణా ఖర్చులు అదనం. గణేష్ శెట్టిని 094833 36180, 094490 42710 నంబర్లలో సంప్రదించవచ్చు. నెల రోజుల్లో తయారు చేసి ఇస్తారు.

- సాగుబడి డెస్క్

6న మర్రిముచ్చాలలో ప్రకృతి సేద్యంపై శిక్షకుల శిబిరం

ప్రకృతి సేద్యం చేస్తూ.. తోటి రైతులకు శిక్షణ ఇచ్చేందుకు ఇష్టపడే రైతు శిక్షకుల (ట్రైనర్స్)కు గ్రామభారతి సంస్థ పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనుంది. సిద్దిపేట జిల్లా మర్రిముచ్చాల గ్రామంలోని ప్రకృతి వ్యవసాయదారుడు సామ ఎల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 6వ తేదీన శిక్షణ ఇస్తారు. గ్రామభారతి అధ్యక్షులు, వ్యవసాయ శాఖ మాజీ సంయుక్త సంచాలకులు సూదిని స్తంభాద్రిరెడ్డి, తదితరులు శిక్షణ ఇస్తారు. ఈ వ్యవసాయ క్షేత్రం సిద్దిపేట నుంచి కరీంనగర్ వెళ్లే రహదారిలో 12 కి.మీ. దూరంలోను.. దుద్దెడ టోల్‌ప్లాజా నుంచి జన గామ రోడ్‌లో 4 కి.మీ. దూరంలోనూ ఉంటుంది. ఆసక్తిగల ప్రకృతి వ్యవసాయదారులు ముందుగా పేర్లు నమోదు చేయించుకోవడానికి సామ ఎల్లారెడ్డి (99597 42741)ని సంప్రదించవచ్చు.

బసంపల్లిలో 7న గో ఆధారిత ప్రకృతిసేద్యంపై శిక్షణ

అనంతపురం జిల్లాకు చెందిన ప్రకృతి వ్యవసాయదారుడు తాడిమర్రి నాగరాజు దేశీ గో ఆధారిత ప్రకృతిసేద్యంపై రైతులకు ఆగస్టు 7న (ప్రతినెలా మొదటి సోమవారం) అనంతపురం జిల్లా సీకే పల్లి మండలం బసంపల్లి గ్రామంలో శిక్షణ ఇస్తారు. ఆసక్తి గల రైతులు ముందుగా ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలి. ప్రవేశ రుసుము రూ. 100. ఇతర వివరాలకు నాగరాజు (94407 46074), పార్థసారథి (96633 67934), పి. లక్ష్మయ్య (94405 66069)లను సంప్రదించవచ్చు.

పగిలిన వాటర్ క్యాన్లలో ఆకుకూరల సాగు!



'పెరటికి స్థలం లేదు. కూరగాయలు పెంచుకుందామంటే ఇబ్బంది అవుతుంది. అందుకే బయట మార్కెట్‌లో కూరగాయలు కొనాల్సి వస్తుంది..' ఇవీ ఇళ్ల వద్ద పెరడు లేని వారి వద్ద నుంచి తరచూ మనకు వినిపించే మాటలు. తనకు పెరటి స్థలం లేకపోయినా తన వాటర్ ప్లాంట్ డాబాపైన వాడేసిన వాటర్ క్యాన్లలో ఆకుకూరలు పండిస్తూ ఆరోగ్యాన్ని పొందుతున్నారు పటాకుల శ్రీనివాసరావు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం మంతెన గ్రామానికి చెందిన శ్రీనివాసరావు ఆ గ్రామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు కూడా. పగిలిపోయిన వాటర్ క్యాన్లలో మట్టిని నింపి ఆరేళ్లుగా తమ వాటర్ ప్లాంట్ మేడపైన సేంద్రియ ఆకుకూరల పెంపకాన్ని సాగిస్తున్న శ్రీనివాసరావు 'సాక్షి'తో తన అనుభవాలు పంచుకున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''మా స్వగ్రామం మంతెన. ఐదెకరాల పొలం ఉంది. పీఏసీఎస్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నాను. వ్యవసాయంతో పాటుగా గోసాల–ఈడుపుగల్లు సెంటరులో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నా. మంచినీటిని సరఫరా చేసే 20 లీటర్ల క్యాన్లు తరచూ పగిలి నీరు కారిపోవటం జరుగుతుండేది. పగిలిన క్యాన్లను ప్లాస్టిక్ సామాగ్రి కొనే వారికి అమ్మేవాళ్లం. నేను చాలా కాలంగా 'సాక్షి' పాఠకుడిని. ఆరేళ్ల క్రితం ఓ రోజు 'ఇంటిపంట' శీర్షికలో పెరటి స్థలం లేకపోతే కూరగాయల సాగు ఎలా చేపట్టవచ్చో వివరిస్తూ కథనం ప్రచురించారు. ఆ కథనాన్ని చూస్తే వాటర్ ప్లాంట్ డాబా పై అంతస్తున ఆకుకూరలు పెంచితే బావుంటుందనే ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడవుగా వాటర్ క్యాన్లలో మట్టి నింపి ఆకుకూరలు పెంచటం మొదలుపెట్టాను. ఏటా జూన్, జులై నెలల్లో విత్తనాలు చల్లుతాను. మార్చి వరకూ మా ఇంటికి, ఇరుగు పొరుగుకు అవసరమైన ఆకుకూరలు సమకూరుతున్నాయి. తోటకూర, మెంతికూర, పాలకూర, చుక్క కూర, బచ్చలికూరలను సుమారు ఆరు సంవత్సరాలుగా సాగు చేస్తున్నా. ప్రస్తుతం 50కి పైగా 20 లీటర్ల క్యాన్ల పైభాగాన్ని కత్తిరించి ఆకుకూరల పెంపకానికి వాడుతున్నాను.

నల్లమట్టి, పశువుల ఎరువు, వేప గింజలు, ఆకుల పొడి..

వాటర్ క్యాన్లలో మట్టి, సేంద్రియ ఎరువు, వేప గింజలు, ఆకు పొడి మిశ్రమం వేసుకోవాలి. క్యాన్లలో మట్టి, ఎరువు, వేప ఆకు, గింజల మిశ్రమం పోసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. వేసవిలో నల్లమట్టిని సేకరించుకోవాలి. నల్లమట్టి, సేంద్రియ ఎరువు, వేప గింజలు, ఎండు ఆకుల పొడిని కలిపి బాగా ఎండబెట్టుకోవాలి. ఇలా చేయటం వల్ల మట్టిలో ఉండే శిలీంద్రాలు చనిపోతాయి. సేంద్రియ ఎరువుతో మట్టికి బలం పెరుగుతుంది. వేప గింజలు, ఆకుల మిశ్రమంతో మట్టికి పురుగును నియంత్రించే సామర్థ్యం పెరుగుతుంది. ఒక్కో క్యాన్‌లో 10 కిలోల నల్ల మట్టి, 2 కిలోల మాగిన పశువుల ఎరువు, 150 నుంచి 200 గ్రాముల వేప గింజలు, ఆకుల పొడి మిశ్రమం పోసుకోవాలి. మిశ్రమం సిద్ధం కాగానే కావాల్సిన ఆకు కూరల విత్తనాలు చల్లుకోవచ్చు.

మాకు బుడమేరు కట్ట సమీపంలో ఐదెకరాలు పొలం ఉంది. బుడమేరు కట్ట వెంబడి వేప చెట్లు అధికంగా ఉన్నాయి. వేసవిలో చెట్టు ఆకులు, వేపగింజలు సేకరిస్తాను. రెండేళ్లుగా ఈ విధంగా సేకరిస్తున్నా. ఇలా సేకరించిన ఆకులు, గింజలను బాగా ఎండబెట్టి గోనె సంచుల్లో నిల్వ కడతాం. పొలం గట్టున ఉన్న వేప చెట్లను తొలగించకుండా వదిలిపెట్టాం. వేప ఆకులు, గింజలు పొలంలో పడి , వాటిని నీటిలో కుళ్లబెట్టి దమ్ము చేయటం వల్ల భూమికి కూడా సూక్ష్మ పోషకాలు అందుతాయని భావిస్తాం. వాటర్ ప్లాంటు వద్ద ఆకు కూరలు వారంలో మూడు సార్లు కోతకు వస్తుంది. ఇంటితో పాటుగా, మా బంధువులకూ అందిస్తుంటాం. ఇంటి వద్ద ఉన్న కొద్దిపాటి స్థలంలో తీగ జాతికి చెందిన పొట్ల, కాకర, బీర, చిక్కుడు పాదులు పెంచాను. పొలం గట్టును పూర్తిగా శుభ్రం చేసి ఏటా బెండ, వంగ, పచ్చిమిర్చి, టమోటా, కంది మొక్కలను పెంచుతాము. మొన్న వర్షాలకే విత్తనాలు నాటాం. వారంలో మహా అయితే ఒక రోజు మాత్రమే బయటి కూరగాయలు కొంటాం.''

- ఈడా. శివప్రసాద్, సాక్షి, కంకిపాడు, కృష్ణా జిల్లా





శ్రీనివాసరావు టెర్రస్ కిచెన్ గార్డెన్‌లో ఆకుకూర మొక్కలు. (ఇన్‌సెట్‌లో) వేప గింజలు, ఆకుల పొడి



సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలతో ఆరోగ్యం!

ఆరేళ్లుగా సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలనే ఇంటిలో వాడుతున్నాం. ఇరుగు పొరుగుకూ ఇస్తున్నాం. మట్టి మిశ్రమంలో వేపగింజలు, ఆకుల మిశ్రమం కలపటం, అడపాదడపా మొక్కల కుదుళ్లలో వేపగింజల పొడి వేయటం వల్ల పురుగులు, తెగుళ్లు ఆశించవు. సేంద్రియ ఆకుకూరలు, కాయగూరలు రుచిగా ఉంటాయి.

– పటాకుల శ్రీనివాసరావు (9848 65 7977), మంతెన, కృష్ణా జిల్లా

ట్రెండ్



పెరుగుతున్న పండుటాకులు!

ఇంట్లో నాయనమ్మ, అమ్మమ్మ, తాతయ్యలు, అమ్మా నాన్నలు.. పిల్లలకు భారంగా మారారు. ఆరు పదుల వయసు దాటిన వారి హక్కులను విస్మరించడమే గాక కనీస అవసరాలను కూడా తీర్చడం లేదు. కుటుంబసభ్యులు వృద్ధులను వదిలివేయడం లేదంటే వృద్ధులే కుటుంబాల నుంచి బయటకు రావడం ప్రస్తుత సమాజంలో ప్రధానంగా కనిపిస్తున్న సమస్య. ఇది మన దేశ సామాజిక అభివృద్ధికి గొప్ప ముప్పు అని జాతీయకమిషన్ పేర్కొంటుంది.

కిందటి జూన్, జూలై నెలల వయోవృద్ధుల సంక్షేమ పట్టికను పరిశీలిస్తే 50,000 మంది పెద్దలు తమ కుటుంబాల నుంచి విడిపోయి ఒంటరి జీవితం గడుపుతున్నారు. గతంతో పోల్చితే తమను సరిగా చూడటం లేదని కుటుంబంలోని వ్యక్తుల మీద ఈ రెండు నెలల్లో ఫిర్యాదులు చేసే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగింది.



టెక్నాలజీ ప్రభావం..

''45 శాతం వయోవృద్ధులు ఒంటరితనం, కుటుంబ అనుబంధాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం వృద్ధుల మానసిక సమస్యలు కూడా కారణం అవుతున్నాయ''ని అంటున్నారు మనస్తత్వ నిపుణులు. నవీన పోకడలను ఇష్టపడని నిన్నటి తరం, పాతతరం అనుభవాలను లెక్క చేయని కొత్తతరం మధ్య ఘర్షణ తలెత్తుతుంది. పైగా టెక్నాలజీ మత్తులో ఖర్చుల భారం పెరిగి నిన్నటి తరాన్ని పోషించడం నేటి తరానికి భారంగా మారింది. ఫలితంగా 45 శాతం మంది పెద్దవాళ్లు కుటుంబ సభ్యులు తమను సరిగా చూడటం లేదనే ఫిర్యాదులు చేశారు.

ఆలంబన అవసరం!

వృద్ధుల జీవితకాలం పెరగడంతో జాతీయ జనాభాలో వారి వాటా గణనీయంగా పెరిగింది. నేడు అన్ని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలలో వృద్ధులకు స్నేహపూర్వక ఆలంబన కోసం నిబంధనలు చేర్చవలసిన ఆవశ్యకత పెరిగింది. అందుకే, వృద్ధుల సంక్షేమ, సాధికారతలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పథకాలలో వారికి వాటా లభించేలా నిబంధనలు చేయాలని జాతీయకమిషన్‌కి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

''వృద్ధుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం, సమాజంలో వృద్ధుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా వారిని ప్రధాన జనజీవన ప్రవంతిలోకి తీసుకు రావాల''ని ఏజ్ వెల్ ఫౌండేషన్ చైర్మన్ హిమాన్షు రథ్ పేర్కొన్నారు. ''దేశ వ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంఘిక ఆర్థిక దృక్పథం కారణంగా నిన్నటి తరం సమాజంలో అత్యంత దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది''అని రథ్ పేర్కొన్నారు.

''వృద్ధులకు సంబంధించిన విషయాలు మాకు అన్ని అంశాల్లోనూ ప్రధాన సవాల్‌గా మారాయి. ఆధునిక వ్యవస్థ పాత సంప్రదాయాన్ని భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది. ఆధునిక వేగవంతమైన జీవనశైలిలో అభివృద్ధి చెందుతున్న ధోరణులతో తమను తాము సర్దుకునేందుకు వృద్ధులు కష్టపడుతున్నార'ని ఈ ఫౌండేషన్ పేర్కొంది.

వృద్ధులకు ఆసరాగా...

ప్రస్తుత కాలంలోనూ 60 ఏళ్ల వయసు పై బడిన వారు ఆర్థిక స్వతంత్రాన్ని చేజిక్కించుకోవచ్చని ఈ ఫౌండేషన్ సూచనలు ఇస్తోంది. ఒంటరిగా నివసిస్తున్న వయోవృద్ధులకు జాతీయ సంస్థ ఎయిమ్స్ ఉచిత ఆరోగ్య సలహాలు, సూచనలు ఇస్తోంది. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జాతీయ నిధి నుంచి వృద్ధుల ఆర్థిక స్వావలంబనకు నిధులను కేటాయిస్తున్నార'ని రథ్ పేర్కొన్నారు. జాతీయ కమిషన్ వృద్ధులకు ప్రధానమంత్రి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా అవకాశాలను కల్పిస్తోంది. విశ్రాంత జీవనం గడుపుతున్న వృద్ధులు దీనిని సద్వినియోగం చేసుకొని మలి వయసులోనూ ఓ కొత్త జీవితం గడిపేందుకు తగు దారులను వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఎన్.ఆర్.

ఫ్యామిలీ డాక్టర్

హోమియో కౌన్సెలింగ్

కండ పెరిగింది... కరిగించడం ఎలా?

నా వయసు 28 ఏళ్లు. కొంతకాలంగా నా ముక్కులో కండలా పెరిగింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటోంది. తరచూ జలుబు వంటి సమస్యతో బాధపడుతున్నాను. డాక్టర్‌ను సంప్రదిస్తే నేసల్ పాలిప్స్ అని శస్త్రచికిత్స చేయాలని అంటున్నారు. ఆపరేషన్ లేకుండానే హోమియోలో చికిత్స అందుబాటులో ఉందా?

- సమీర్, కర్నూలు

ముక్కు లోపలి భాగం, సైనస్‌లు (కపాలంలోని గాలితో నిండిన కుహరాలు) ఒక విధమైన మృదువైన శ్లేష్మపు పొరతో కప్పబడి ఉంటాయి. ఈ పొర ఒక విధమైన పల్చటి ద్రవాన్ని విడుదల చేస్తుంది. ఈ ద్రవం ముక్కు, సైనస్‌లను తేమగా ఉంచుతూ, ఊపిరి పీల్చుకున్నప్పుడు శరీరంలోకి ప్రవేశించే దుమ్ము-ధూళితోపాటు ఇతర సూక్ష్మజీవులను చిన్న వెంట్రుకల్లాంటి (సీలియా) నిర్మాణాల సహాయంతో గొంతులోకి, ముక్కులోకి చేర్చి... ఆ తర్వాత బయటకు పంపేస్తుంది. ఇది ముక్కులో జరిగే సాధారణ ప్రక్రియ. ముక్కులోని ఆ శ్లేష్మపు పొర దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్‌కు గురైతే, అది గురుత్వాకర్షణశక్తి కారణంగా కిందికి వేలాడటం వల్ల పాలిప్స్ ఏర్పడతాయి. ఇవి ఒకటిగా లేదా చిన్న చిన్న పరిమాణాల్లో గుంపుగా ఏర్పడవచ్చు. అలా ముక్కులో ఉన్న మృదువైన కండ పెరుగుదలనే నేసల్ పాలిప్స్ అంటారు. అవి క్రమంగా పెరిగి ముక్కు రంధ్రాలకు అడ్డుగా నిలిచే అవకాశం ఉంది.

కారణాలు: ఈ సమస్యకు గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. అయితే తరచూ ఇన్ఫెక్షన్స్ గురికావడం, ఆస్తమా, దీర్ఘకాలిక సైనస్ ఇన్ఫెక్షన్లు, అలర్జిక్ రైనైటిస్, వంశపారంపర్య కారణాల వంటి అనేక అంశాలన్నీ ఈ సమస్యను ప్రేరేపిస్తాయి.

లక్షణాలు:
- ముక్కు కారడం, ముక్కులు మూసుకుపోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది; నోటి ద్వారా శ్వాస తీసుకోవాల్సి రావడం.
- గురక రావడం, వాసన, రుచిని గుర్తించే శక్తి తగ్గడం.
- తలనొప్పి, ముఖం లేదా నుదురు భాగంలో నొప్పిగా ఉండటం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

చికిత్స: హోమియోలో నేసల్ పాలిప్ సమస్యతో పాటు మిగతా శ్వాసకోశ సమస్యలన్నింటినీ జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ సిమిలియం చికిత్స ద్వారా నయం చేయవచ్చు. రోగనిరోధక వ్యవస్థకు బలం చేకూర్చడం ద్వారా సమస్య మళ్లీ తిరగబెట్టకుండా శాశ్వతంగా సమస్యను తగ్గించవచ్చు.



డాక్టర్ శ్రీకాంత్ మోర్లావర్
సీఎండి
హోమియోకేర్ ఇంటర్నేషనల్
హైదరాబాద్

లవ్ డాక్టర్

నన్నడగొద్దు ప్లీజ్

ఒక అమ్మాయి అంటే నాకు చాలా ఇష్టం. కానీ, ఆ అమ్మాయికి నేనంటే ఇష్టంలేదు. ఆ అమ్మాయి బాగా చదువుతుంది. నేను సరిగా చదవను. అంతగా బాగుండను. కానీ ఆ అమ్మాయి అంటే నాకు ప్రాణం. ఆ విషయం ఆ అమ్మాయికి తెలియదు. ఏదో వెంట పడుతున్నా అనుకుంటోంది. తన గురించి ఆలోచించి ఆలోచించి పిచ్చిపట్టేలా ఉంది. ఎలా ఆ అమ్మాయికి నా ట్రూ లవ్‌ని తెలపాలి. ఒకవేళ చెబుదామని పిలిస్తే పట్టించుకోకుండా వెళ్లిపోతుంది. సలహా ఇవ్వండి!!

- తేజ

నీ మీద నీకు ఉన్న అండర్ స్టాండింగ్ సూపర్!!

'తిడుతున్నారా సార్!'

మెచ్చుకుంటున్నాను.

'ఎందుకో అలా అనిపించడం లేదు!!'

అనిపించాలి.. తనని తాను మన్మథుడు కన్నా తక్కువగా ఎవరూ అంచనా వేసుకోని ఈ రోజుల్లో...

'సార్.. అక్కినేని నాగ్ లా... గా.. నా.. సార్?'

యా!! అద్దం ముందు నిలబడితే మహేష్ బాబు కంటే నథింగ్ లెస్ అనుకునే టైమ్‌లో...

'టైమ్‌లో..'

లుక్స్‌లో..

బుక్స్‌లో.. ఫెయిల్యూర్ క్యాండిడేట్ అని అర్థం చేసుకున్నాడు.

'మరి అమ్మాయి కూడా క్యాండిడేట్స్‌ను సెలెక్ట్ చెయ్యడం కష్టం కదా సార్..?'

లుక్స్ మార్చలేము కాబట్టి, బుక్స్ విషయంలో శ్రద్ధ తీసుకుంటే కుఛ్ భీ హోసక్తా హై!

'అంటే, క్యాండిడేట్ బాగా చదువుకుంటే కుఛ్ కుఛ్ హోసక్తా హై!! అంటారు?'

అందందేముంది.. అరటిపండును తొక్క చూసి డిసైడ్ చెయ్యము.. అలాగే అందం కూడా!!

'ఔట్‌సైడ్ బ్యూటీ లేకున్నా.. ఇన్‌సైడ్ బ్యూటీ ఉంటే... ఓకే అంటారు, వహ్ వా! వహ్ వా!!'



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

5			8		2		4	
		1		3	4	6		
9			5			3		
2		7		9	6		5	
		5				4		
	8		3	7		9		2
		2			9			6
		4	6	2		5		
	3		1		8			4

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

[illegible]

స్క్రీన్ టెస్ట్



17
'ఇంద్ర' సిన్మా మ్యూజికల్‌గానూ హిట్టే. దీనికి మణిశర్మ స్వరకర్త. కానీ, 'అయ్యయ్యయో అయ్యయ్యయో అయ్యయో.. చలికాలం చంపేస్తుందయ్యో' పాట మాత్రం మరో సంగీత దర్శకుడిది. ఆయనెవరో తెలుసా?
ఎ) ఆర్పీ పట్నాయక్ బి) చక్రి
సి) ఎం.ఎం. కీరవాణి డి) కోటి

14
విజయనిర్మల దర్శకత్వంలో కృష్ణ హీరోగా నటించిన మొదటి సినిమా 'మీనా'. నిర్మాతలకు ఐదు రెట్లు లాభాలు తీసుకొచ్చిన ఈ సినిమా కలెక్షన్స్ ఎంతో తెలుసా? చిన్న హింట్: 'మీనా' బడ్జెట్ 6 లక్షలు!
ఎ) 25 లక్షలు బి) 30 లక్షలు
సి) 36 లక్షలు డి) 40 లక్షలు

3
'ప్రభాస్‌తో సినిమా షూటింగులో ఓ చిన్న విషయమై గొడవపడ్డా. అప్పట్నుంచి అతనితో మాట్లాడడం మానేశా' అని పబ్లిగ్గా స్టేట్‌మెంట్ ఇచ్చిన హీరోయిన్ ఎవరు?
ఎ) నయనతార బి) రిచా గంగోపాధ్యాయ
సి) శ్రియ డి) కంగనా రనౌత్

1
ప్రేక్షకులకు సిక్స్‌ప్యాక్ చూపించాలని కొన్నాళ్లు మహేశ్‌బాబు జిమ్‌లో కష్టపడ్డారు. కానీ, చూపించలేదు. ఏ సినిమా కోసం మహేశ్ సిక్స్‌ప్యాక్ చేయాలనుకున్నారు?
ఎ) 1 నేనొక్కడినే బి) ఆగడు
సి) దూకుడు డి) అతిథి

7
'ఖైదీ నంబర్ 150' కోసం చిరంజీవి ఎన్ని కిలోలు బరువు తగ్గారు?
ఎ) 10 బి) 20
సి) 25 డి) 30

11
'లేడీస్ టైలర్' సినిమా మాటల రచయిత మంచి హాస్య నటుడు కూడా! ఆయనెవరో తెలుసా?
ఎ) బ్రహ్మానందం
బి) కృష్ణ భగవాన్
సి) తనికెళ్ల భరణి
డి) ఎల్బీ శ్రీరామ్

12
ఓ సినిమాలో చిరంజీవి లేడీ గెటప్ వేసి, హీరోయిన్ సుహాసినితో డ్యాన్స్ చేశారు. లేడీ గెటప్‌లో కనిపించింది కాసేపే అయినా ఆ సినిమా ఏదో చెప్పుకోండి?
ఎ) చంటబ్బాయి బి) మంచు పల్లకి
సి) ఇంటిగుట్టు డి) మంచి దొంగ

13
కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, ఏయన్నార్ హీరోలుగా నటించిన సినిమా ఏది? చిన్న హింట్: అందులో ఎన్టీఆర్ క్రిమినల్, ఏయన్నార్ పోలీస్!
ఎ) పరివర్తన బి) సంసారం
సి) రామకృష్ణులు డి) సత్యం శివం

5
'సిరిమల్లె పువ్వా... సిరిమల్లె పువ్వా' ఈ పాట ఎక్కడ విన్నా 'పదహారేళ్ళ వయసు'లో శ్రీదేవి నవ్వే గుర్తొస్తుంటుంది. మరి, ఈ పాటలోని తొలి చరణం ఏ వాక్యంతో మొదలవుతుంది?
ఎ) నా వాడు ఎవడే నా తోడు ఎవడే... ఎన్నాళ్ళకొస్తాడే
బి) తెల్లారబోతుంటే నా కల్లోకి వస్తాడే
సి) సిరిమల్లె పువ్వా సిరిమల్లె పువ్వా చిన్నారి చిలకమ్మా
డి) కొండల్లో కొనల్లో కోయన్న ఓ కోయిల

2
'కిక్'... రవితేజతో పాటు ప్రేక్షకులకూ మాంచి కిక్కిచ్చిన సినిమా. అయితే... రవితేజ కంటే ముందు ఈ కథ మరో హీరో దగ్గరకు వెళ్లింది. ఈ కథను మిస్ చేసుకున్న ఆ హీరో ఎవరో చెప్పుకోండి!
ఎ) అల్లు అర్జున్ బి) ఎన్టీఆర్
సి) నాని డి) గోపీచంద్

15
నటి రాధికకు నటి నిరోషా ఏమవుతారు?
ఎ) చెల్లెలు బి) అక్క
సి) వదిన డి) మరదలు

18
30 ఏళ్ల సినిమా కెరీర్‌లో వెంకటేశ్ ఫస్ట్ టైమ్ 'గురు'లో ఓ పాట పాడారు. వెంకీ పాడిన పాట ఏది?
ఎ) నే జరా మొరటోణ్ణి రా...
బి) ఏయ్ పటాకే.. పటాకే... సి) జింగిడి... జింగిడి...
డి) నీకేమి తక్కువ... నిన్నే నువ్ గుర్తించవా?

4
దివ్యాంగులు చేసిన ఫైట్ సాయిధరమ్ తేజ్ నటించిన ఓ సినిమా క్లైమాక్స్‌కి స్పెషల్ అట్రాక్షన్‌గా, హైలైట్‌గా నిలిచింది. ఆ సినిమా ఏది?
ఎ) విన్నర్ బి) తిక్క
సి) రేయ్ డి) సుప్రీమ్

19
19) బాలకృష్ణ స్టెప్పులేస్తున్న ఈ స్టిల్ ఏ సిన్మాలోనిది?
ఎ) మంగమ్మగారి మనవడు
బి) ముద్దుల కృష్ణయ్య
సి) భానుమతిగారి మొగుడు
డి) సీతారామకల్యాణం

16
'దిల్' సినిమాలో నితిన్ వాయిస్ ఆయనది కాదు. నితిన్‌కు ఓ హీరో డబ్బింగ్ చెప్పారు! ఆయనెవరో చెప్పుకోండి!
ఎ) నవదీప్ బి) శివాజీ
సి) సాయికుమార్ డి) మనోజ్ నందన్

20
30 ఏళ్లుగా తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తున్న స్టార్ హీరో చిన్నప్పటి ఫొటో ఇది. ఆయనెవరో చెప్పుకోండి!
ఎ) చిరంజీవి బి) బాలకృష్ణ
సి) నాగార్జున డి) వెంకటేశ్

9
'కత్తులతో కాదు కంటిచూపుతో చంపేస్తా' - బాలకృష్ణ పవర్‌ఫుల్‌గా చెప్పిన ఈ డైలాగ్ ఈ సిన్మాలోనిది?
ఎ) సమరసింహారెడ్డి బి) నరసింహ నాయుడు
సి) సీమ సింహం డి) పల్నాటి బ్రహ్మనాయుడు

10
మహాత్మా గాంధీ జీవితకథతో హాలీవుడ్‌లో 'గాంధీ' అనే సినిమా రూపొందింది. 55వ ఆస్కార్ అవార్డుల్లో ఆ సినిమాకు ఎనిమిది అవార్డులొచ్చాయి. అయితే... అందులో 'గాంధీ'గా నటించిందెవరు?
ఎ) బెన్ కింగ్‌స్లే బి) రోషన్ సేత్
సి) రస్సెల్ క్రో డి) విల్ స్మిత్

6
ఈ హీరోయిన్‌కి న్యూస్ పేపర్స్‌లో వచ్చిన ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను కట్ చేసి దాచుకోవడం చాలా ఇష్టమట!
ఎ) అనుష్క బి) సమంత
సి) రాశీఖన్నా డి) లావణ్యా త్రిపాఠి

8
'100% లవ్'తో హిట్ అందుకున్న నాగచైతన్య, తమన్నా... తర్వాత 'తడఖా'లోనూ జోడీగా నటించారు. కానీ, 'తడాఖా'కి ఫస్ట్ ఛాయిస్ తమన్నా కాదు. ఆమె ప్లేస్‌లో ముందు అనుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా?
ఎ) హన్సిక బి) కేథరిన్
సి) తాప్సీ డి) కాజల్ అగర్వాల్

మీరు 6 సమాధానాల కంటే తక్కువ చెబితే... మీకు సినిమా అంటే ఇష్టం
10 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్
15 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే పిచ్చి
20 సమాధానాలూ చెప్పగలిగితే... ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

సమాధానాలు
1) ఎ 2) బి 3) డి 4) డి
5) బి 6) బి 7) ఎ 8) బి 9) బి
10) ఎ 11) సి 12) ఎ 13) డి
14) బి 15) ఎ 16) బి
17) ఎ 18) సి 19) డి
20) సి

సాక్షి ఫ్యామిలీ
సినిమా
వైఎస్‌ఆర్ జిల్లా
మంగళవారం
1-8-2017

15 ఏళ్లకు తండ్రైనప్పుడూ హీరోనే

ఫొటో చూస్తే అల్లు అర్జున్ ఫాదర్‌హుడ్‌ని బాగా ఎంజాయ్ చేస్తున్నట్లు అనిపిస్తోంది కదూ. ముద్దుల కూతురు అర్హాని గాల్లోకి ఎగరేసి, ముచ్చటపడిపోతున్నారు బన్నీ. చిన్నారి అర్హా చిరునవ్వులు చిందిస్తూ కనువిందు చేసిన వేళ కెమెరా క్లిక్ మంది. స్టిల్ అదిరింది.



● అల్లు అర్జున్, అర్హా

"కూతుళ్లకు ఫస్ట్ లవ్ ఎవరంటే అది డాడీయే. అలాగే వాళ్లకు డాడీ ఎప్పుడూ హీరోనే" అంటూ ఫొటో కింద తండ్రీ కూతుళ్ల అనుబంధం గురించి పేర్కొన్నారు బన్నీ. సింప్లీ సూపర్బ్ కదూ.


ఈజీగా.. కూల్‌గా...

'సినిమాలో ఈ సీన్ ఎంతసేపు ఉంటుదన్నది కాదన్నయ్యా... ప్రేక్షకులకు థ్రిల్ ఇస్తుందా? లేదా? అన్నదే ఇంపార్టెంట్' అన్నట్టు మహేశ్‌బాబు 'స్పైడర్' షూటింగ్ చేశారట. ఫర్ ఎగ్జాంపుల్... ఇందులో మహేశ్, విలన్‌గా చేస్తున్న తమిళ హీరో భరత్ మధ్య ఓ స్టంట్ సీక్వెన్స్‌ను వియత్నాంలో తీశారు. ఈ ఒక్క స్టంట్‌ను పదిహేను రోజులు చిత్రీకరించారు. అదీ రన్నింగ్‌లో ఉన్న రోలర్ కోస్టర్ మీద! రోలర్ కోస్టర్‌పై రైడింగే కష్టమంటే ఫైటింగ్ ఇంకెలా ఉంటుందో ఊహించుకోండి... చాలా కష్టం కదూ! అయినా, మహేశ్ చాలా ఈజీగా, కూల్‌గా కంప్లీట్ చేశారని చిత్రబృందం పేర్కొంది. పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఈ స్టంట్ క్లైమాక్స్‌లో వస్తుందట. ఇటువంటి సీన్లతో ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసేలా యాక్షన్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ 'స్పైడర్'ను తీర్చిదిద్దారట. 'ఠాగూర్' మధు సమర్పణలో ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో చివరి పాటను నేటి నుంచి యూరప్‌లో చిత్రీకరించనున్నారు. మరోపక్క ప్రచార కార్యక్రమాలను మహేశ్ ముమ్మరం చేశారు. సినిమాలో ఒక్కో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా రేపు 'బూమ్ బూమ్' పాటను విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు హ్యారీస్ జయరాజ్ స్వరకర్త.



● మహేశ్‌బాబు

బోయపాటికి అణువణువూ సినిమాయే - వీవీ వినాయక్



● శరత్‌కుమార్, మిర్యాల రవీందర్‌రెడ్డి, వీవీ వినాయక్, బోయపాటి శ్రీను, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్, దేవిశ్రీ ప్రసాద్, జగపతిబాబు

''ట్రైలర్ అదిరింది. 'ఛత్రపతి' ఇంటర్వెల్ బ్లాక్ చూసినట్టుంది. సాయి ఫైట్స్, డ్యాన్సులు బాగా చేస్తాడని తెలుసు. ఈ ట్రైలర్‌లో 'నువ్వు ఏడిస్తే వీణ్ణి చంపేస్తా' అనే డైలాగ్ బాగా చెప్పాడు" అన్నారు దర్శకుడు వీవీ వినాయక్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ (సాయి), రకుల్ జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన సినిమా 'జయ జానకి నాయక'. దేవిశ్రీ ప్రసాద్ సంగీతమందించిన ఈ సినిమా పాటల్ని వీవీ వినాయక్ విడుదల చేశారు. చిత్రనిర్మాత కుమార్తె ద్వారక, దర్శకుడు కుమారుడు హర్షిత్‌లు ట్రైలర్‌ను విడుదల చేశారు. వినాయక్ మాట్లాడుతూ- "రవీందర్‌రెడ్డి స్టీల్ బిజినెస్ చేస్తాడు గానీ... మనిషి గోల్డ్. బోయపాటికి అణువణువూ సినిమాయే. అదంతా ట్రైలర్‌లో కనిపించింది. 'అల్లుడు శీను' ట్రైలర్ చూసి సాయితో సినిమా చేస్తానని ముందు కొచ్చారు. ఇందులో ఏడు పాటలుంటే ఏడూ బాగున్నాయి" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ- "నా తండ్రిని, తల్లిని, అన్నను ఎలా ప్రేమించానో... అమ్మాయిని అలానే ప్రేమించా' అనే క్యారెక్టర్ హీరోది. మన సమాజానికి ఏది అవసరమో, ఆడవారికి ఎవరి నుంచి ఇబ్బంది ఉందో... దాన్ని పర్‌ఫెక్ట్‌గా కాయిన్ చేస్తూ, ఇలాంటి కుర్రాడు సమాజానికి కావాలని చూసినోళ్లు అనుకోవాలని తీశా. సాయి అద్భుతంగా చేశాడు. దేవిశ్రీ సూపర్ సాంగ్స్ ఇచ్చాడు" అన్నారు. సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ- "నాకు సొంత అన్నయ్య ఉంటే అది బోయపాటిగారే. నా రెండో సినిమా అంతగా ఆడకున్నా నాకు మద్దతిచ్చారు. ఆయన తలచుకుంటే పెద్ద స్టార్స్‌తో తీయగలరు. కానీ, నన్ను నమ్మి నాతో సినిమా చేసి సపోర్ట్ చేసినందుకు థ్యాంక్స్. నా కారులో, జిమ్‌లో దేవిశ్రీ పాటలే వినిపిస్తాయి. మాకు వండర్‌ఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. నా డ్రీమ్‌ను ఆయన డ్రీమ్‌లా తీసుకుని ఫుల్‌ఫిల్ చేసిన మా నాన్నకు థ్యాంక్స్" అన్నారు. "బోయపాటిగారు యాక్షన్, ఎమోషన్స్ ఈక్వల్‌గా చూపిస్తారు. ఈ సిన్మాలో ఆయన మార్క్ యాక్షన్, ఎమోషన్ తగ్గకుండా గొప్ప ప్రేమకథను చూపించారు. కథ నుంచి పాటలు, చిత్రీకరించిన సన్నివేశాల నుంచి నేపథ్య సంగీతం వస్తాయి. నాకు మంచి పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చే ఛాన్సిచ్చారు" అన్నారు దేవిశ్రీ ప్రసాద్. "తెలుగులో స్టార్స్‌ని ఎంత గౌరవిస్తారో... టెక్నిషియన్స్‌నీ అంతే గౌరవిస్తారు. ఆ నమ్మకంతోనే ఓ స్టార్‌తో సినిమా ఎలా తీస్తామో... సాయి హీరోగా బోయపాటిగారి దర్శకత్వంలో ఈ సినిమాను అంతకు మించి తీశాం. సాయి భవిష్యత్తులోనూ ఇలానే కష్టపడతూ పెద్ద స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా" అన్నారు మిర్యాల రవీందర్‌రెడ్డి. "బోయపాటి మా హెడ్‌మాస్టర్. ప్రతిరోజూ ఓ అసెంబ్లీలాగా, ఆర్టిస్టులను లైనులో నిలబెట్టి, ఆయన సీన్‌ను వివరించే తీరు ముచ్చటగా ఉండేది. ఆయనేదో అంటారని నిలబడలేదు. ఇవాళ ఏం ఛాలెంజ్ ఇవ్వబోతున్నాడనే ఎగ్జయిట్‌మెంట్‌తో పని చేశాం. ఈ సినిమా మరో 'లెజెండ్'" అన్నారు జగపతిబాబు. ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొన్నారు.

మూడు గంటల్లో డైరెక్షన్ ఛాన్స్



● రవిచంద్రన్, సుమయ

రవిచంద్రన్, సుమయ జంటగా ఆది పినిశెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ శేఖర్ మూవీస్ పతాకంపై ఎస్. చంద్రశేఖర్ ఓ చిత్రం నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్‌లను హైదరాబాద్‌లో విడుదల చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ- ''ఆది పినిశెట్టి చెప్పిన కథ నచ్చడంతో ఆలస్యం చేయకుండా సినిమా చేసేందుకు ఒప్పుకున్నా. ఆ వెంటనే సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాం. మిగతా విషయాలను మా చిత్రం శతదినోత్సవ వేడుకల్లో చెబుతా'' అన్నారు. ''కథ చెప్పిన మూడు గంటల్లోనే చంద్రశేఖర్ గారు నాకు డైరెక్షన్ ఛాన్స్ ఇచ్చారు. తమిళ దర్శకులు బాల అంటే నాకు ఇష్టం. ఆయనలా విభిన్నమైన సినిమాలు చేయాలనుకుంటున్నా. ఈ చిత్రం వైవిధ్యంగా ఉంటుంది. 'బిచ్చగాడు' సినిమా స్థాయిలో మా సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు ఆది పినిశెట్టి. ''నటనకు అవకాశం ఉన్న మంచి పాత్ర చేస్తున్నా'' అని రవిచంద్రన్ చెప్పారు. ''కథ, నా పాత్ర చాలా బాగున్నాయి'' అన్నారు సుమయ.

నాకన్నా ఎక్కువ సుకుమార్‌గారు షాకయ్యారు!

''సుకుమార్‌గారికి 'రంగస్థలం' షూటింగులో మా 'దర్శకుడు' సినిమాను చూపించారు. ఫోన్ చేసి గోదావరి యాసలో 'బానే చేశావ్‌రా, వాయిస్ బాగుంది' అన్నారు. ఐయామ్ హ్యాపీ. టీమంతా సినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నాం'' అన్నారు అశోక్. ఆయన హీరోగా జక్కా హరిప్రసాద్ దర్శకత్వంలో బీఎన్‌సీఎస్‌పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తితో కలసి సుకుమార్ నిర్మించిన 'దర్శకుడు' ఈ నెల 4న విడుదల వుతోంది. ఈ సందర్భంగా అశోక్ చెప్పిన సంగతులు...

- సుకుమార్‌గారు మా బాబాయే. 'ఆర్య-2' టైమ్‌లో వస్తే ఆయన టీమ్‌లోకి తీసుకోలేదు. '1 నేనొక్కడినే'కి నేను రాసిన స్క్రిప్ట్ వెర్షన్ నచ్చి, అసిస్టెంట్‌గా తీసుకున్నారు. నేను హీరో కావాలనుకోలేదు. హరిప్రసాద్‌గారు, బాబాయ్ స్నేహితులు. సుకుమార్‌గారికి హరిప్రసాద్‌గారు చెప్పిన కథ నచ్చడంతో ఆయన్నే డైరెక్షన్ చేయమన్నారు.
- ఓ రోజు హరిప్రసాద్‌గారు 'ఓరేయ్! నేనూ, సుక్కు ఓ నిర్ణయం తీసుకున్నాం. 'దర్శకుడు'లో నువ్వే హీరో' అన్నారు. నేను హీరో అనగానే, నాకన్నా ఎక్కువ సుకుమార్‌గారు షాకయ్యారట. 'నలుగురిలో నిలబడడానికి సిగ్గుపడతాడు. వాడేం చేస్తాడులే. కొత్తవాళ్లను తీసుకుందాం' అన్నారట. హరిప్రసాద్‌గారు 'అశోక్‌తో నేను చేయించుకుంటా' అనడంతో హీరోనయ్యా. నేను మాత్రం ఛాన్స్ వచ్చినప్పుడు వదులుకోవడం ఎందుకనే స్వార్థంతో ఒప్పేసుకున్నా.
- ఇందులో నేను దర్శకుడిగా, ఈషా ఫ్యాషన్ డిజైనర్‌గా నటించాం. సినిమా నేపథ్యంలో మా ఇద్దరి మధ్య నడిచే ప్రేమకథే మా 'దర్శకుడు'. నా బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ సుకుమార్‌గారిలా ఉన్నాయంటున్నారు కొందరు.
- సాయికార్తీక్‌గారు 'దర్శకుడు' థీమ్ సాంగును ముందే చేశారు. సినిమానూ, హీరో క్యారెక్టర్‌నూ డిఫైన్ చేసే పాటది. షూటింగుకు ముందు సుకుమార్ గారు 'నటనలోకి దిగుతున్నావ్! బిడియం వదలేయాలి. ఎక్కువ నటించొద్దు. నీలా బిహేవ్ చేస్తే చాలు' అన్నారు. నేనది ఫాలో అయ్యా. నేనేదో బాగా నటించానని చెప్పను. మా దర్శకుడికి కావల్సింది ఇచ్చాను. మా నిర్మాతలు సినిమా క్వాలిటీగా ఉండాలని బాగా ఖర్చు పెట్టారు.
- ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్... మా సినిమా ఫంక్షన్స్‌కు రావడం వల్ల సినిమా జనాల్లోకి వెళ్లింది. వాళ్లకు థ్యాంక్స్. సుకుమార్‌గారు పర్సనల్ కాబట్టి... ఆయన కాకుండా దర్శకుల్లో రాజమౌళిగారంటే ఇష్టం. ఇష్టమైన హీరో చిరంజీవిగారు.



● అశోక్

...ఒక్కటే జిందగీలో లావణ్య!

ఎవరిది ఒక్కటే జిందగీ? అంటే... హీరో రామ్‌ది. రామ్ హీరోగా 'నేను శైలజ' ఫేమ్ కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది కదా. అందులో రామ్ జిందగీలోకి లావణ్యా త్రిపాఠి వస్తున్నారట! ఆల్రెడీ అనుపమా పరమేశ్వరన్, మేఘా ఆకాశ్‌లు రామ్ లైఫ్‌లో ఉన్నట్టు చిత్రబృందమే ప్రకటించింది. అయితే... ఇప్పుడు మేఘా ఆకాశ్ ఈ జిందగీ నుంచి తప్పుకున్నారట. ఆమె స్థానంలోకి లావణ్యను తీసుకున్నారని సమాచారం. సో... రామ్‌కు జోడీగా కిశోర్ తిరుమల సినిమాలో అనుపమ, లావణ్య నటిస్తున్నారన్న మాట. అన్నట్టు... ఈ సినిమాకు 'ఉన్నది ఒక్కటే జిందగీ' టైటిల్ పరిశీలనలో ఉందట. కృష్ణచైతన్య సమర్పణలో స్రవంతి మూవీస్, పీఆర్ సినిమాస్ పతాకాలపై 'స్రవంతి' రవికిశోర్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ కొంతవరకు పూర్తయింది. ఈ నెల 6న ఊటీలో కొత్త షెడ్యూల్ మొదలు కానుంది. అక్కడ జరిగే భారీ షెడ్యూల్‌తో చిత్రీకరణ మొత్తం పూర్తవుతుంది. ఆ షెడ్యూల్‌లోనే లావణ్య ఎంటర్ అవుతారట. దసరాకి ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు.



● లావణ్యా త్రిపాఠి